# తెలుగు కవిత్వంలో మధ్యాక్కర - ఒకపరిశీలన

పరిశోధన
దోనెపూడి లక్ష్మీకాంతమ్మ

పర్యవేక్షణ
డాక్టర్ నడుపల్లి శ్రీరామరాజు

హైదరాబాదు విశ్వవిద్యాలయానికి పిహెచ్.డి. పట్టాకోసం
సమర్పించిన సిద్ధాంత వ్యాసం
జూన్ 2000

Dept. of Telugu
University of Hyderabad
Central University (P.O.)
Hyderabad - 500 046

Date : 1-7-2000

# CERTIFICATE

*This is to certify that I, D. Lakshmi Kanthamma have carried out the Research embodied in the present dissertation for the full period prescribed under Ph. D. ordinances of the University. My topic of the Ph. D. Programme is* **'TELUGU KAVITHVAM LO MADHYAKKARA - OKA PARISEELANA'.**

*I declare to the best of my knowledge that no part of this dissertation was earlier submitted for the award of research degree of any University / Institution.*

D. Lakshmi Kanthamma
**D. Lakshmi Kanthamma**
Roll No. 93 HTPH 03

**Supervisor**

R. Srihari
Head of the Dept.

Dr. R. SRIHARI
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD-500 134

Dean of the School
3/6/

DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad
Hyderabad-500 134

# కృతజ్ఞతలు

పరిశోధనలో సహకరించిన అందరికీ ....

## ముందుమాట

నిత్య నూతనమైన సాహిత్యంలో అభివ్యక్తీకరణ రూపాలు కూడా నవ్యంగానే ఉంటాయి. మొదట్లో పద్య రూపంలో వెలువడిన సాహిత్యం రాను రాను వచనంలో అనేక పోకడలు పోయింది. పద్యం ఓ పక్కగా దాని అస్తిత్వాన్ని నిలుపుకుంటూనే ఉంది. వచనం విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్న సమయంలోనూ చాలామంది పద్య కవిత్వం రాశారు. విశ్వనాథ వారిలో మేరు పర్వతంగా కనిపిస్తాడు. ఇటువంటి విశ్వనాథ - మధ్యాక్కరను విశేషంగా వాడాడు. పద్య కవితా ధారలో మిలుకు మిలుకు మంటూ కనిపించే మధ్యాక్కర- ఆధునిక కాలంలో ఇంతటి ప్రాచుర్యాన్ని ఎలా పొందింది. అనే సందేహం కలగడం. ఈ పరిశోధనకు పురికొల్పింది. నన్నయ- ఎఱ్ఱనల మధ్య కాలంలో మధ్యాక్కర లక్షణంలో తేడా రావడం, చెప్పుకోదగ్గ విషయం. దీనిపై ఆధునిక కాలంలో పండితుల మధ్య పలు చర్చలు జరిగాయి. ఇవి కూడా మధ్యాక్కరపై పరిశోధన చేయాలనే ఆసక్తిని రేకెత్తించాయి. మందగతిలో మధ్యాక్కర నడుస్తుందనే పండితాభిప్రాయాన్ని నిజం కాదని చెప్పడానికే విశ్వనాథ ఈ పద్యాన్ని విస్తారంగా వాడాడనిపించింది.

అందుకే దీని అనుపానులను అన్వేషించే దిశగా ప్రథమాధ్యాయం సాగింది. ఛందశ్శాస్త్ర స్వరూప స్వభావాల్ని పరిచయం చేసి, దాని ప్రయోజన వికాసాల్ని రేఖామాత్రంగా చెప్పాను. ఛందస్సుపై ఆధునిక దృక్పథం తెలిపేందుకు ప్రయత్నించాను. దేశీయ భావనలను ప్రకటించడానికి దేశీయచ్ఛందస్సే అనువుగా ఉంటుం-దంటాడు విశ్వనాథ. అందుకే మార్గ-దేశి అనే రెండు ప్రధాన స్రవంతులుగా సాగుతూ వచ్చిన ఛందశ్శాస్త్రంలో దేశి నాము ప్రాధాన్యాన్ని వివరిస్తూ. దాంట్లో అక్షరాల స్థానం ఏమిటో చెప్పాను. అక్షర లక్షణాలు వివరించి, పంచాక్షరాలను పరిచయం చేసి, తెలుగు-కన్నడ అక్షరాలకున్న సామ్య భేదాలను పరిచయం చేశాను. పల్లెపాటలు, జానపద గీతాలలో ఈ పద్య వృత్తాలు ఎలా దాగి ఉన్నాయో వెలికి తీసే ప్రయత్నం చేశాను. ద్విపద-తరువోజ. మధ్యాక్కర ల మధ్య తేడాలు విడమరిచాను.

కవి స్వేచ్ఛగా భావవ్యక్తీకరణ చెయ్యడానికి మధ్యాక్కర మొదట్నుంచీ ఓ వాహికగా పనికొస్తూ ఉంది. ప్రాచీన కాలంలో ఛందస్సులో వచ్చిన మార్పుల కారణంగా మధ్యాక్కర గతిలో మార్పులు కలిగాయి. ఫలితంగా ఆధునిక కాలంలో జాతిలక్షణంపై చర్చ మొదలైంది. శాసనాల్లోనూ, నన్నయ భారతంలోనూ మధ్యాక్కరకు పంచమగణాద్యక్షరం యతిగా ఉండేది. ఎఱ్ఱన కాలం నుంచీ నాల్గో గణాద్యక్షరంగా యతిని పాటించడం మొదలుపెట్టారు. ఈ పరిణామానికి కారణాలు వెతికే ప్రయత్నం ప్రథమాధ్యాయంలో చేశాను. నన్నయ- ఎఱ్ఱనల మధ్యాక్కరలపై గిడుగు సీతాపతి, టేకుమళ్ల రాజగోపాలరావు మొదలైన విమర్శకుల అభిప్రాయాల్ని సమీక్షించాను.

భారతంలో మధ్యాక్కరలు; విశ్వనాథ మధ్యాక్కరను ప్రయోగించిన తీరు అనేవి రెండో అధ్యాయంలో ప్రధానాంశాలు. నన్నయ నుంచి ఆధునికుల వరకు ఉన్న కవుల మధ్యాక్కరలను

ప్రయోగించిన తీరు పరిశీలిస్తే - ఒక్క భావాలను ప్రకటించే శక్తి మత్తకోకిలకు ఉందని తెలుస్తుంది. ప్రబోధము, స్తుతి, వేదన, వినయం, భయాలకు, సన్నివేశ, వస్తు, కథా వర్ణనలకు నన్నయ మత్తకోకిలను వాడటం కనిపిస్తుంది.

విశ్వనాథ యుద్ధవర్ణనలకు, కథాగమనానికి, రతి, శోక, క్రోధాది భావాల ప్రకటనకు మత్తకోకిలను ప్రయోగించారు. కేవలం మత్తకోకిలను మాత్రమే వాడినా - సంక్షిప్తంగా రామాయణ కథ అవగాహన చేయించడం - విశ్వనాథ మత్తకోకిలలతో చేసిన మరో ప్రయోగం. మత్తకోకిల ఛందస్సులో అనేక విధానాలు పాటించి విశ్వనాథ దీనికి విస్తృతి కల్పించారు. గణానుకూల పద ప్రయోగం, పద్య పాదాన్ని రెండు సమభాగాలుగా విరవడం - మొదలైనవి విశ్వనాథ చేసిన విశిష్ట ప్రయోగాలు.

విశ్వనాథ మధ్యాక్కరలు అనే గ్రంథం రాసి వేదన, విషాదాలకు ఈ ఛన్దం బాగా సహకరిస్తుందని నిరూపించారు విశ్వనాథ.

ఆధునిక కాలంలో అనేక మంది కవులు మధ్యాక్కర పద్యాన్ని వాడారు. శతకాలు, ముక్తకాలు రాశారు. సామాజిక అసమానతలను ఎత్తిచూపడానికి, చారిత్రకాంశాలు చెప్పడానికి, స్తుతికి, భక్తికి మధ్యాక్కరను ప్రయోగించారు. ఆరుద్ర, నాయని సుబ్బారావు, కొడెల సుబ్బన్న, బాలయ్య, శాంతశ్రీ, బూనెప్పాడి వెంకయ్య, జి.వి. సుబ్బారావు మొదలైన వారు మధ్యాక్కరలో పలు ప్రయోగాలు చేశారు. వీటిని రేఖామాత్రంగా పరిచయం చేశాను. ప్రయోగ వైవిధ్యానికే ప్రాధాన్యం ఇవ్వడంలా. ఆధునిక కాలంలో వచ్చిన అన్ని మధ్యాక్కర పద్యాల్ని విశ్లేషించడం కుదరలేదు. అందువల్ల ఈ పరిశోధన పరిధిలో రాని మధ్యాక్కర గ్రంథాలు కొన్ని ఉన్నా - వాటిని వదిలేయక్క తప్పలేదు. "ప్రస్తుత పరిశోధనలో తెలుగు కవిత్వంలో మధ్యాక్కర - ఒక పరిశీలన అనే శీర్షిక కింద దాని లక్షణం గురించి, ప్రాచీన ఆధునిక కాల సాహిత్యాలలో దాని రచన గురించి.

# విషయసూచిక

## లక్షణభాగం


1. ఛందః పరిచయం - స్వరూపం 1
    - 1.1. ఛందస్సు - పుట్టుక 1
    - 1.2. ఛందశ్శబ్ద నిర్వచనం 2
    - 1.3. ఛందః ప్రశస్తి 4
    - 1.4. ఛందస్సు - ఆధునిక దృక్పథం 7
    - 1.5. ఛందోప్రయోజనాలు. 7
    - 1.6. ఛందోవికాసం 8
2. మార్గ - దేశి 11
    - 2.1. వాఙ్మయం తొలిదశ 11
    - 2.2. మార్గ-దేశిల ప్రాచీనత్వం 11
    - 2.3. కవిత్వంలో మార్గ-దేశి 13
    - 2.4. మార్గ-దేశి ఛందస్సులు 14
    - 2.5. ఉపసంహారం 16
3. ఆకరాలు 18
    - 3.1. లక్షణగ్రంథాలలో ఆకరాలు. 18

3.2. అక్కరల లక్షణాలు. 19

3.2.1. మహాక్కర 19

3.2.2. మధ్యాక్కర 20

3.2.3. మధురాక్కర 21

3.2.4. అంతరాక్కర 22

3.2.5. అల్పాక్కర. 23

3.3. కన్నడ-తెలుగు అక్కరలకు గల సామ్యాలు-భేదాలు 23

4. మధ్యాక్కర - లక్షణ చర్చ. 27

4.1. పరిచయం 27

4.2. జానపద గేయాలు- మధ్యాక్కర 27

4.3. ద్విపద- తరువోజ- మధ్యాక్కర 31

4.4. మధ్యాక్కరలో యతిస్థానం 34

4.4.1 పంచమగణాద్యక్షరం యతి 35

4.4.1.1. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ 35

4.4.1.2. పాటిబండ మాధవశర్మ 36

4.4.1.3 సంగనభట్ల నరసయ్య 36

4.4.1.4. సూర్యదేవర రవికుమార్ 37

4.4.2. చతుర్థ పంచమ గణాద్యక్షర యతులు 38

4.4.2.1. రేడుగు సీతాపతి 38

4.4.2.2. విశ్వనాథ సత్యనారాయణ 39

4.4.3. చతుర్థగణాద్యక్షర యతి 40

4.4.3.1. కోవెల సంపత్కుమార 40

4.5. సమన్వయం. 41

5. మధ్యాక్కర - యుద్ధమల్లుని శాసనం 44

5.1. శాసన మధ్యాక్కరలు 44

5.2. గణభంగ పదాలు 47

5.3. పరిష్కారం 49

5.4. సారాంశం. 49

6. మధ్యాక్కర - నన్నయ - ఎఱ్ఱన 51

6.1. లక్షణ విరుద్ధ పాదాలు 51

6.1.1. రేడుగు సీతాపతి 52

6.1.2. ఓరుమాళ్ళ రాజగోపాలరావు 54

6.1.3. వఝ్ఝల చినసీతారామశాస్త్రి 55

6.1.4. దివాకర్ల వేంకటావధాని 55

6.1.5. కోవెల సంపత్కుమార, మాధవశర్మగార్లు. 57

# లక్ష్య భాగం


7. భారతంలో మధ్యాక్కరలు 61

7.1. వృత్త నిర్వహణ - ఔచిత్యం 61

7.2. నన్నయ మధ్యాక్కరల ప్రయోగం 63

7.2.1. ప్రబోధలు 64

7.2.2. స్తుతి. 67

7.2.3. వేదన - 68

7.2.3.1. తన దుఃఖాన్ని ప్రకటించటం. - 68

7.2.3.2. పరుల కొరకు దుఃఖించటం - 69

7.2.4. విస్మయం - 70

7.2.5. భయం - 72

7.2.6. స్త్రీల పాత్ర ప్రకటనం - 73

7.2.7. వర్ణనలు - 74

7.2.7.1. సన్నివేశ వర్ణన - 74

7.2.7.2. వస్తు వర్ణన - 74

7.2.7.3. కథా వర్ణన - 75

7.3. భాషా ఛందో విశేషాలు. - 77

7.3.1. విశేషణ పద ప్రయోగం - 77

7.3.2. శిష్టేతర పదాలు - 78

7.3.3. ప్రశ్నార్థక క్రియాపద రచన 79

7.3.4. సంభాషణాత్మక రచన 79

7.3.5. సమాసరచన 80

7.3.6. అలంకారాలు 81

7.4. సమీక్ష 82

8. విశ్వనాథ రామాయణ కల్పవృక్షం - మధ్యాక్కరలు 84

8.1. పరిచయం 84

8.2. వస్తుపరిశీలన 85

8.2.1. వర్ణనలు 85

8.2.1.1. దృశ్యవర్ణన 85

8.2.1.2. వస్తువర్ణన 86

8.2.1.3. సన్నివేశవర్ణన 87

8.2.1.4. వ్యక్తివర్ణన 87

8.2.1.4.1. అంగదుడి వర్ణన 88

8.2.1.4.2. జాంబవంతుడి వర్ణన 88

8.2.1.5. యుద్ధవర్ణన 89

8.2.1.5.1. సంపాతి ప్రజంఘుల పోరు 89

8.2.1.5.2. వజ్రముష్టి మైందుల పోరు 90

8.2.1.5.3 సుగ్రీవ కుంభకర్ణుల పోరు .90

8.2.1.5.4. వాలి సుగ్రీవుల యుద్ధం .91

8.2.1.6. సూర్యోదయ వర్ణన .92

8.2.1.7. సూర్యాస్తమయ వర్ణన 93

8.3. కథాగమనం 94

8.3.1. పరశురాముని గర్వభంగ ఘట్టం 94

8.3.2. సీతాపహరణ ఘట్టం 102

8.3.3. భగవంతుని అభయ హస్తం 103

8.4. భావ ప్రకటన .105

8.4.1. క్రోధభావం 106

8.4.2. రతి 107

8.4.3. శోకం 108

8.4.3.1. తారా విలాపం 108

8.4.3.2. అంగద విలాపం 109

8.4.3.3. సుగ్రీవుని విలాపం 110

8.4.3.4. వానరుల విలాపం 110

8.4.4. హాసం 111

8.4.5. జుగుప్స 112

8.4.6. విస్మయం 113

8.4.7. భయం 115

8.5. మధ్యాక్కర నుపయోగించిన సందర్భాలు 116

8.5.1. బాలకాండ 116

8.5.1.1. ధనుష్ఖండం 116

8.5.1.2. కళ్యాణఖండం 117

8.5.2. అయోధ్యకాండ 117

8.5.2.1. అభిషేకఖండం 117

8.5.2.2. ప్రస్థానఖండం 118

8.5.2.3. పాదుకాఖండం 118

8.5.2.4. అనసూయఖండం 118

8.5.3. అరణ్యకాండ 119

8.5.3.1. పంచవటిఖండం 119

8.5.3.2. జటాయు:ఖండం 119

8.5.3.3. శబరిఖండం 119

8.5.4. కిష్కింధకాండ 120

8.5.4.1. సుగ్రీవఖండం 120

8.5.4.2. గజపుష్పిఖండం 120

8.5.4.3. నియమపాలనఖండం 121

8.5.4.4. సమీకరణా ఖండం 121

8.5.4.5. అన్వేషణ ఖండం 122

8.5.5. సుందరకాండ 122

8.5.5.1. పూర్వరాత్రఖండం 122

8.5.5.2. సంధ్యా ఖండం 122

8.5.6. యుద్ధకాండ 123

8.5.6.1. సంశయ ఖండం 123

8.5.6.2. కుంభకర్ణఖండం 123

8.5.6.3. ఇంద్రజిత్ ఖండం 123

8.5.6.4. ఉపసంహరణ ఖండం 124

8.5.7. మధ్యాక్కర రామాయణం 124

8.6. భాషా ఛందో విశేషాలు 125

8.6.1. పద్యపాదం రెండు సమభాగాలుగా విరగటం 125

8.6.2. గణానుకూల పద ప్రయోగం 126

8.6.3. సమాస రచన 127

8.6.3.1. పరుషాక్షరాల ప్రయోగం 127

8.6.3.2. సరళాక్షరాల ప్రయోగం 128

8.6.4. వ్యస్త పద రచన 128

8.6.5. క్రియా పదాధిక్యం 130

8.6.6. నామ పదాధిక్యం 130

8.6.7. సర్వనామాధిక్యం 131

8.6.8. సంబోధనలు 131

8.6.9. ఆశ్చర్యార్థకాలు 132

8.6.10 అలంకారాలు 133

8.6.11. వృత్త పద్య ఆభాస రచన 135

8.7. సమీక్ష 136

9. విశ్వనాథ మధ్యాక్కరలు 137

9.1. పరిచయం 137

9.2. మధ్యాక్కరలు - ప్రకాశిత 140

9.2.1. శ్రీగిరి శతకం 142

9.2.2. శ్రీ ద్రాక్షారామ శతకం 143

9.2.3. శ్రీకాళహస్తి శతకం 143

9.2.4 కులస్వామి శతకం 144

9.2.5 వేములవాడ శతకం 145

9.2.6 నెకరంకల్లు శతకం 145

9.2.7 భద్రగిరి శతకం 146

9.2.8 శేషేంద్ర శతకం 147

9.2.9 మున్నంగి శతకం 148

9.2.10 సంతాన వేణుగోపాల శతకం 148

9.3. కవితా తత్త్వం 149

9.4. కావ్యగత వస్తువు 152

9.4.1. ఆత్మతత్త్వం 153

9.4.2. ఆత్మ జ్ఞానం 155

9.4.3. ఆత్మ సంస్కారాలు 159

9.4.4. ఆత్మానాత్మ వివేకం 160

9.4.5. జీవుని వేదన 163

9.4.6. ఉపనిషత్ప్రతిపాదిత పరబ్రహ్మతత్త్వం 165

9.4.7. సృష్టి స్వరూపం 170

9.4.8. ఇంద్రియలోలత 173

9.4.9. జీవుని స్వరూపం 175

9.4.10 యోగవిద్యా సమన్వయం/ ప్రకటన 176

9.4.11. భక్తిభావ స్వరూపం 178

9.4.11.1. దాస్యభక్తి 179

9.4.11.2. సర్వస్వార్పణం 180

9.4.11.3. మానసపూజ 181

9.4.11.4. శివకేశవాభేదం 181

9.4.12. లోకవృత్త పరిశీలన 182

9.4.13. సారాంశం 183

9.5. భాషా ఛందో విశేషాలు 185

9.5.1. సమాస మధ్యంలో యతి 185

**9.5.1. (బి) పాదాంత యతి ———— 185**

9.5.2. పదం చివర యతి - 185

9.5.3. పదమధ్యంలో యతి. 186

9.5.4. సమాస రచన 187

9.5.5. వ్యస్తపద రచన 187

9.5.6. లోకోక్తులు - సామెతలు 189

9.5.7. పలుకుబడులు 191

9.5.8 నుడికారము 191

9.5.9. క్రియాపద ప్రయోగం 192

9.5.10. నామపదాధిక్యం 192

9.5.11. [illegible] 193

9.5.12. సర్వనామాధిక్యం 193

9.5.13. అన్యభాషాపదాలు 195

ఇతరులు - మధ్యాక్కరలు 196

10.1. మధ్యాక్కర - సామాజికాంశం - తుమ్మల 198

10.1.1. పరిచయం 198

10.1.2. నాటి రాజనైతిక స్థితి - నౌకాలీ దురంతాలు 201

10.1.3. బీహారులో అల్లర్లు 202

10.1.4. నౌకాలీలో హిందువులకు అభయదానం 203

10.1.5. ముస్లింలీగ్ 203

10.1.6. గాంధీజీ దారుణ హత్య 205

10.2. మధ్యాక్కర - సామాజికాంశం - ఆరుద్ర 208

10.2.1. పరిచయం 208

10.2.2. గణయతిప్రాసలు 211

10.3.3. ఇతివృత్తం 217

10.3.3.1. గతమంతా నిష్ఫలం 218

10.3.3.2. విగ్రహారాధన ఒక వెర్రి 219

10.3.3.3. శీలాపహరితాంగన అన్యాయం 220

10.3.3.4. పాండవులది అధర్మయుద్ధం 221

10.3.3.5. సత్యవ్రతం న్యాయమయింది. 221

10.3.3.6 గంగాజలమే పవిత్రమా? 222

10.3.3.7. రామదాసు సద్గురుసాయిన్న కైంకర్యం చేయుట 223

10.3.3.8. ముక్తికై కాశీలోనే మరణించనక్కరలేదు. 224

10.3.3.9. మోహా రక్తపు టేయలు పొందించాడు 225

10.3.3.10. మాంత్రికత్వం ఒక ఎండమావి. 226

10.3.3.11. సామాజిక సమస్యలు. 227

10.3.4. ఉపసంహారం. 229

11. మధ్వాకరర - ముక్తకాలు - జి.వి. సుబ్బారావు 231

11.1. పరిచయం 231

11.2. ఇతివృత్తం 232

11.2.1. జీతవగప్పు 233

11.2.2. వైరాగ్యభావన 233

11.2.3. అరిషడ్వర్గాలు 233

11.2.4. బంధ విముక్తి 234

11.2.5. భక్తి 234

11.2.6. శబ్దదృష్టాంతం 235

11.2.7. వినయం 235

11.2.8. హాలాహలపానం 236

11.2.9. హరిహరాద్వైతం 237

11.2.10. ఆత్మనింద 237

11.2.11. మధురభక్తి 238

11.3. కావ్యహేతువులు 238

11.4. విశ్వనాథచ్ఛాయలు 239

11.5. ఆరుద్ర స్ఫూర్తి 240

11.6. నవీనత 240

11.7. ముగింపు 240

12. మధ్యాక్కర - స్మృతికావ్యం - నాయని సుబ్బారావు 242

12.1. పరిచయం 242

12.2. శోకవిహ్వలత 243

12.3. సర్వత్ర పుత్రదర్శనం 244

12.4. కరుణ 245

12.5. ఛందోనిర్వహణ 246

13. మధ్యాక్కర - భక్తికావ్యం - సుప్రసన్న 247

13.1. పరిచయం 247

13.2. ఛందస్సు 247

13.3. ఆత్మపరిచయం 248

13.4. విశ్వనాథ ప్రభావం 249

13.5. స్వామి ప్రత్యక్షదర్శనం 249

13.6. ఉపసంహారం 250

13.7. స్వామి స్వరూపం 252

13.7.1. దశావతారాల అవతరణం 254

13.7.2. స్వామి విభవం 254

13.7.3. స్వామి చిరునవ్వు 257

13.7.4. స్వామి చరణయుగళం 258

13.7.5. స్వామి కృపామూర్తి 262

13.7.6. శరణాగతి 262

14. మధ్యాక్కర - భక్తి కావ్యం - బాలయ్య 265

A 14.1. పరిచయం 265

14.2. ఛందో విశ్లేషణ 266

14.3. దేవీ స్వరూపం 267

14.4. దేవీస్తుతి 269

B యాదగిరి లక్ష్మీనృసింహ మధ్యాక్కరలు 270

15. మధ్యాక్కర - భక్తి కావ్యం - శాంతిశ్రీ 273

15.1. పరిచయం 273

15.2. ఛందస్సు 273

15.3. కవితా లక్షణం 274

15.4. ఆధ్యాత్మిక భావలహరి 274

15.4.1. భక్తి 274

15.4.2. విజ్ఞానం 274

15.4.3. వైరాగ్యం 275

15.5. సత్యసాయి మాహాత్మ్యం 275

16. మధ్యకర - చారిత్రకం - వెంకయ్య 277

16.1. పరిచయం 277

16.2. చరిత్రనుండి ఒక సువర్ణపత్రం 277

16.3. 'స్వాదవయ్యగలు' వీరగాథ 281

16.4. బాజీ ప్రభువు 282

16.5. ఇష్టదైవము - దేవమాత 284

16.6. రమణాస్తుతి. 284

16.7. సారాంశం. 285

17 సింహావలోకనం 285

18 ఉపయుక్త రచనల సూచి. 286

# లక్షణభాగం

## 1. ఛందః పరిచయం- స్వరూపం

### 1.1. ఛందస్సు- పుట్టుక:-

మానవుడు తాను పొందిన అనుభూతిని వాస్తవంగా బహిర్గతం చేస్తాడు. అప్పుడప్పుడు అది రాగ ప్రయుక్తమైన గేయ రూపంలో వెలువడుతుంది. అలా అప్రయత్నంగా వెలువడిన భావ వీచికయే కవిత్వానికి తొలిరూపం. ఆదికవి అయిన వాల్మీకి మహర్షి నోటినుండి కవిత్వం ఈవిధంగా వెలువడిందని ప్రతీతి. క్రౌంచపక్షుల వియోగాన్ని సహించలేని వాల్మీకి తన శోకాన్ని —

"మా నిషాద ప్రతిష్ఠాం త్వమగమశ్శాశ్వతీ సమాః
యత్క్రౌంచ మిథునాదేకం అవధీః కామమోహితం"

బాల 2-15

"ఓ బోయవాడా! ఏ కారణం వలన నీవు క్రౌంచ మిథునం నుండి మగపక్షిని చంపావో ఆ కారణం చేతనే శాశ్వతంగా అనేక సంవత్సరాలు ఖ్యాతిని పొందవు" అనే భావాన్ని పై శ్లోక రూపంలో వ్యక్తం చేశాడని, అదే లౌకికచ్ఛందోరూపానికి మొదటి లక్ష్యమనే అందరకూ తెలిసిన అంశం. అదేవిధంగా పల్లె ప్రజలు పని పాటలు చేసుకొనే సమయంలో శ్రమను పోగొట్టుకొనేందుకు అక్కడ జరిగిన సంఘటనలనే పాటలుగా పాడుతూ ఉంటారు.

అలా జనపదులు పాడుకొనే పాటలే జానపద గేయాలైనాయి. వీటిని జానపదగేయాల నుంచి ఛందస్సు పుట్టటానికి మొదటి లక్షణాలుగా గ్రహించవచ్చు. అక్షరఛందస్సు మార్గఛందస్సు కాగా మాత్రాఛందస్సు దేశి అని గుర్తింపబడుతోంది. పరిణామం చెందిన ఛందోరీతులు కావ్యరచనలో ప్రవేశించగా వాటిని విశ్లేషించి లక్షణాలను రూపొందించి చెప్పటం ద్వారా దేశి ఛందశ్శాస్త్రం పుట్టింది. మార్గ-దేశిల మిశ్రమ ఛందస్సు తెలుగులో వ్యాప్తిలో ఉంది.

## 1.2. ఛందశ్శబ్ద నిర్వచనం:-

"ఛందాంసి ఛాదనాత్"[1] అని నిరుక్తంలో యాస్కుని నిర్వచనం. ఛందస్సు భావాలకు తొడుగులాంటిదని భావం. "ఛందయతి ఆహ్లాదయతి ఇతి ఛందః"[2] ఆహ్లాదమును కలుగ జేయునది ఛందస్సు. ఛందోహీనమైన శబ్దం శ్రవణసుభగత్వాన్ని కలిగి యుండదు. కనుక ఆహ్లాదకారి కాజాలదు. శ్రవణపేయత్వము వలననే ఛందస్సు ఆహ్లాదకారి అవుతోంది. ఈ విధంగా పై నిర్వచనాలలో ఛందస్సు

---

(1) నిరుక్తం. 8-3-11 యాస్కుడు. పుట. 364

(2) అమరకోశము. 3. 20.

భావాలకు తోడుగుంటాయని, ఆహ్లాదాన్ని కలిగించేవని చెప్పబడింది.

'ఛందస్సు' అనే సంస్కృత పదానికి, Scando అనే లాటిన్ పదానికి సంబంధం ఉన్నది. Scando అంటే విభజించటం, ఛేదించటం. పద్యాలు గేయాలు ఒక లయలో నిర్మింపబడితే లాక్షణికులు వాటిలోని లయబద్ధతను మాత్రీకరిస్తారు. అలా విడదీసి చూపబడిన మాత్ర సముచ్ఛయమే ఛందశ్శాస్త్రం. 'యదక్షర పరిమాణం తచ్ఛందః' "ఛందోఽక్షర సంఖ్యావచ్ఛేదక ముచ్యతే" అనే వాక్యాలు విచ్ఛేద రూపమే ఛందస్సు అనే అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. లయానుసారి అయిన విభజన ఛందో లక్షణం కావటం వల్ల 'Scando' మరియు ఛందస్సు అన్న శబ్దాలు ఒకే కుటుంబానికి చెందినవని చెప్పవచ్చు. ఇలా ఛందశ్శబ్దం విచ్ఛేదనాత్మక లయానుసరణాత్మ ఆహ్లాదకారి అవుతున్నది.(1) వైదిక సంప్రదాయాన్ననుసరించి పండితులకు వేదం ప్రమాణం. అలాగే వేదాన్ని అనుసరించిన వైదిక సాహిత్యం ప్రమాణం. 'ఛందః పాదౌతు వేదస్య' అని ఉన్న వాక్యాన్ని బట్టి వేదం తరతరాలుగా

---

(1) తెలుగులో దేశిచ్ఛందస్సు పరిణామ వికాసదశలు. నరసయ్య సంగనభట్ల. పుట: 7

గానసంగీతానికి ఛందస్సు పాదం వంటిది. ఆ విధంగా ఛందశ్శాస్త్రానికి ప్రముఖమైన గౌరవం కలిగింది.

### 1.3. ఛందః ప్రశస్తి :-

"ఛందః పాదౌతు వేదస్య"[1] ఛందస్సును వేదానికి పాదాలుగా భావించారు. తరతరాలుగా వేదం మానవాళికంతా వ్యాప్తి చెందటానికి ఛందస్సే కారణమైంది. అంటే వేదఋషుల భావాలు ఛందోబద్ధమవడం. ఈ విధంగా మనిషి గమనానికి పాదాలు ఏ విధంగా ఆధారమవుతాయో ఆ విధంగా వేదం ఒక యుగం నుండి మరో యుగానికి వ్యాపించడానికి ఛందస్సు పాదం వలె సహకరించిందని చెప్పబడింది. ఛందస్సు లేని శబ్దం ఉండదు. "ఛందోహీనో న శబ్దోఽస్తి న ఛందశ్శబ్దవర్జితం"[2] శబ్దాలన్నీ ఛందోరూపంలో ఉంటాయని శబ్దానికి ఛందస్సుకు ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ వాక్యం తెలియజేస్తోంది. మానవాళికంతా బహిర్గతమైన భాష ఏదో ఒక లయకు ఒదిగి ఉండే అవకాశం ఉంది. "శబ్దస్స్వభావతః"[3].

---

(1) పాణినీయశిక్ష – 41

(2) నాట్యశాస్త్రం – భరతముని. XIV.44.

(3)

శబ్దానికి ఛందస్సు శరీరం వంటిదని భరతుని నిర్వచనం. శబ్దాలన్నీ ధ్వని రూపంలో వెలువడుతాయి. ధ్వని లయాత్మకంగా ఉంటుంది. లయయే ఛందస్సు. అందుచేత శబ్దానికి ఛందస్సు శరీరంలాంటిదని చెప్పబడింది.

కడు కవితా మహిమకు నివి
రెడు కవికొచ్చుదువు తెలుగెఱింగనగాకె
కడదమునుండి వచ్చు బెడగద
రెడు కబ్బవలె పెప్పునుయ్యి పరి జ్ఞానవతాలనే.(1)

అని రేచన ఛందశ్శాస్త్రాన్ని ప్రశంసించాడు.

"విద్యలలో నల సుత్తమ
విద్యా కవిత్వము మరి కవిత్వము ఛందో
వేద్యము ........"(2)

ఛందోవేత్త కానివాడు కావ్యవేత్త కాలేడని అనంతుడు చెప్పాడు.

"ఛందోబద్ధమైన పద్యం చదువుకోవడంలో ఒక తృప్తి ఉంది. వచన కవిత్వం వలన ఈ తృప్తి నశించింది."(3) అనే ఒక అభిప్రాయం.

---

(1) కవిజనాశ్రయము. రేచన. సంజ్ఞాధికారము.

(2) ఛందోదర్పణము. అనంతుడు.

(3) వాఙ్మయ సమాలోచనం - 'కవిత్వము ఛందస్సు'. హనుమంతరావు కారాటాని. పుట: 37

ఛందస్సులో ఉండే ధర్మం శ్రావ్యత. శ్రావ్యత కవిత్వంలో ఛందస్సులోని లయవల్ల సాధించబడుతుంది. ఛందశ్శాస్త్రంలో అక్షరాలలోనూ మాత్రలలోనూ ఏర్పడిన గణాల కూర్పులో పద్యానికి లక్షణం చెప్పబడుతుంది. పద్యలక్షణావిర్భావానికి పూర్వదశలో పద్యానికి ప్రాణభూతంగా చెప్పుకునే లయ ఉండి ఉంటుందని ఊహించవచ్చు. “సమ విస్తారము చేత సమభారము కల వర్ణముల సంయోజనము, తదావృత్తి లయకు కారణమగుచున్నది.”[1] అని కొవెల సంపత్కుమారాచార్య వివరించారు. ఈ నేపథ్యంలో లయ మాతృకగా పద్యవ్యవస్థ ఆవిర్భవించి ఉంటుంది.

జీవనానికి ఆహ్లాదాన్ని కలిగించేవి సౌందర్య దృష్టి, రసానుభవము. శ్రోత్రేంద్రియం ద్వారా లభించే రసానందానుభవానికి కారణం నాద సౌందర్యం. నాద సౌందర్యానికి ప్రధాన కారణం లయ. లయానుకూలంగా విభక్తమైన వాక్యమే ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. ఇదే ఛందస్సు. ఈవిధంగా కవిత్వానికి, సౌందర్య సంపాదకమైన ఛందస్సుకు ముఖ్య ప్రయోజనం ఆహ్లాదకత్వం. ఛందస్సహితమైనప్పుడు భాష శక్తివంతమై లయాన్వితమై శ్రావ్యదాయియై రసానందదాయకమౌతుంది. కొంచెం స్ఫుటంగా

---

[1] తెలుగు ఛందో వికాసము. సంపత్కుమారాచార్య. కొవెల. పుట: 5

లైన పదాల కూర్పుకు ఛందస్సు మెరుగులు పెట్టి రసోద్దీపనానికి సహాయకారి కాగలుగుతుంది.

1.4. ఛందస్సు- ఆధునిక దృక్పథం :-

కవిత్వానికి ఛందస్సు సర్వ పరిష్కారం వంటిదని ఛందో బంధాల బస్తీలను ఛట్ ఫట్ మని తెంచుతామని ఆధునిక కవులు పలికిన సందర్భం సౌందర్య దృష్టి కంటె భిన్నమైనది. ఆ అభిప్రాయాన్ని ఛందశ్శాస్త్రంపై నిందగా తీసుకోరాదు. ఛందో విరహితంగా కూడా కవిత్వం ఉండవచ్చును. కాబట్టి పై విధమైన అభిప్రాయం ఏర్పడింది.

1.5. ఛందో ప్రయోజనాలు :-

సమర్థుడైన కవి. రసానుకూలంగా భాషనూ భావాన్నీ, భావగతిని మలచుకొని, ఛందస్సును వశపరచుకొని పద్యరచన చేస్తాడు. అట్టివారికి ఛందో నియమాలు అవరోధాలుగా ఉండవు. తమ ప్రతిభా పాటవాల ప్రదర్శనకు అవకాశాలుగా వినియోగపడతాయి. మహాకవులు ఏ ఛందస్సును చేపట్టినా బుద్ధిగమ్యమైన కవిత్వాన్ని కర్ణపేయంగా చెబుతారు. టెన్నిస్ ఆటలో క్రీడాకారులు నెట్‌కు తగలకుండా బంతిని కొట్టి తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారు. ఆటకు నెట్ అవరోధం కాదు. అసలు నెట్ అనేదే లేకపోతే టెన్నిస్ ఆట ఎవరైనా ఆడతారా? దీనివలన కవిత్వానికి ఛందస్సు

అవరోధం కాదని సహకారి అని తాత్పర్యం. ఛందస్సు ధారణాశక్తికి బాగా ఉపయోగిస్తుంది. ఛందోబద్ధమైన పద్యాలను ధారణపట్టినట్లుగా గద్యాన్ని ధారణ పట్టలేము. గేయము, పద్యము ఛందోబద్ధంగా ఉంటాయి కాబట్టి వచనం కంటే బాగా కంఠస్థానుకూలమై ఉంటాయి. కంఠస్థపట్టడం వల్ల లేఖక సవరణలు తెచ్చుకోవడం సులభమవుతుంది. పద్యాన్ని రచించడంలో గణనిర్ణయం వల్ల సౌలభ్యం ఉంటుంది. పద్యం, గేయం శ్రోతలకు శ్రవణానందాన్ని కల్గిస్తాయి. తరతరాలుగా ఒక విషయాన్ని భాషలో ఏమాత్రం మార్పు చెందకుండా ఉంచడానికి ఛందస్సు ఉపయోగపడుతుంది. అందుచేత గహనాలైన అనేక శాస్త్ర గ్రంథాలను మన పూర్వులు ఛందోబద్ధం చేశారు. ఇలా సౌందర్య దృష్టితో పాటు ఛందస్సుకు ప్రయోజన దృష్టి కూడా ఉన్నది.

## 1.6. ఛందో వికాసం:-

పద్యం పుట్టడానికి పూర్వదశ గేయమే అని అందరూ అంగీకరించిన అభిప్రాయం. కవిత్వం పుట్టిన తొలి దశలో మాత్రాగణబద్ధాలై సంగీత ప్రాధాన్యం కలవియైన గేయాలు తెలుగులో నిర్మింపబడి ఉంటాయి. 'తుమ్మెద పదాలు, ప్రభాత పదాలు, నివాళి, శంకర, వాలేసు, గొబ్బి, వెన్నెల పదాలు మొదలైనవి జన వ్యవహారంలో ఉన్నట్లు పాల్కురికి సోమనాథుని

① పండితారాధ్య చరిత్ర. సోమన పాల్కురికి. వాదప్రకరణం. పుట: 513

పేర్కొన్నారు: ఇలాంటి సంగీత వ్యవస్థలోనైన ఈ పాటలలో సంగీత లక్షణాలైన లయ తాళగతులు ఉన్నాయి. తరువాత కాలంలో సంగీతపు పోకడలను ఛేదించుకొని స్వతంత్ర వ్యక్తిత్వాన్ని రూపు దిద్దుకున్న పద్యలక్షణం ఛందశ్శాస్త్రంగా ఏర్పడింది.

"ఈ దేశీపద్యాలలో కాలఖండ ప్రాధాన్యంగల పాటలను భాషా ప్రాతిపదిక మీద సంస్కరించే ప్రయత్నం నుంచి ఛందో వ్యవస్థ రూపొందటం మొదలైంది. భాషలో అక్షరాల ఉచ్చారణకు పట్టే కాలాన్ని నిర్ణయించటం ఈ ప్రయత్నంలో మొదటి అంశం. ఒక మాత్రా కాలంలో ఉచ్చరించబడే అక్షరాన్ని మాత్రగా ఛందో వ్యవస్థ నిర్ణయించుకున్నది. ఒక మాత్ర కాలం మించితే అది రెండు మాత్రలు. ఈవిధమైన నిర్ధారణ కేవలం ఛందోనియమ సౌకర్యం కోసం మాత్రమే కాగా ఏకమాత్రా కాలికమైతే అది లఘువు. అంతకు మించితే అది గురువు. ఈవిధంగా కాలఖండంలోని కాల మాత్రలను లఘు గురువులుగా అక్షర రూపంలోకి మార్చి కాలఖండాన్ని మాత్రా గణంగా ఛందో వ్యవస్థ నిర్ణయించింది. దీనివల్ల కాలపరిమితిని మన్నిస్తూనే భాషా స్వరూపాన్ని రక్షించే విధానం నెలకొల్పబడింది. కాగా కాల మాత్రలు అక్షర మాత్రలుగా పరిగణింపబడటంవలన ఛందో వ్యవస్థ తన విస్తృతి ఆరంభించింది."[1] ఇలా మాత్రాబద్ధమైన

---

① చంద్రావతీ సారస్వత పరిషత్తు. సం.1 తెలుగు ఛందో వైభవం. సంప. సంపత్కుమార, కావలి. పుట: 43, 44.

గేయవ్యవస్థనుంచి అక్షరబద్ధమైన పద్యవ్యవస్థ పుట్టింది. "కొంత సంస్కృతి వృద్ధి పొందిన తరువాత పాడుకొనుటకే కాక చదువుకొనుటకును తగినట్టి రచనలు గావించు ప్రయత్నముల ఫలితముగా పద్యము లేర్పడినవని ఊహించవచ్చు."[1] పై వాక్యాల ఆధారంగా మతాంశిక దశలో వ్యాప్తిలో ఉన్న గేయాల నుండే పఠన లక్షణం గల పద్యాలు పుట్టాయని ఊహించవచ్చు. గేయ వ్యవస్థ నుంచి పద్యవ్యవస్థలోకి ఛందస్సు పరిణామం చెందినట్లు భావించవచ్చు.

(1) తెలుగులో ఛందోరీతులు. సీతాపతి, గిడుగు. పుట: 160.

# 2. మార్గ - దేశి

## 2.1. వాఙ్మయం - తొలిదశ:-

సుందరమైన దృశ్యాన్ని చూసి ఆనందంతో మనస్సు ఉప్పొంగగా ఆదిమానవులు చిందులు వేస్తూ పదాలను ఆలపిస్తారు. అట్లా ఉద్భవించిన సాహిత్యానికి ఆది పాట. లిపి లేని భాషలకు కూడా పద వాఙ్మయం ఉండటం ఇప్పటికీ మనం గమనించవచ్చు. నన్నయకు పూర్వమే పదసాహిత్యం ఉన్నట్లు సాహిత్యచరిత్ర వలన తెలుస్తోంది. పాల్కురికి సోమన తన పండితారాధ్యచరిత్రలో పదకవితా లక్షణాన్ని గురించి పేర్కొన్నాడు. అయితే వెలువడిన ఈ పదముల లక్షణం మనకు గ్రంథరూపంలో లభించటం లేదు. తరువాతి కాలంలో తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనమనే పేరుతో పదాలు రచించి పదకవితను పెంపుగావించాడు. క్షేత్రయ్య మొదలైన వారు ఈ పదకవిత అభివృద్ధి పొందడానికి దోహదం చేశారు.

## 2.2. మార్గ-దేశిల ప్రాచీనత్వం

మార్గ- దేశి భేదాలు చాలాకాలంగా వాడుకలో ఉన్నవే. ఇవి సంగీత నృత్య పదాలుగా పరిచితం. మతంగుడు, శార్ఙ్గదేవుడు, హేమచంద్రుడు, పెదకోమటి వేమారెడ్డి మొదలైన వారు వీటిని సంగీత పరంగా వివరించారు.

సంగీత పరంగా పరిశీలించినప్పుడు బ్రహ్మాదులచే మార్గదర్శితము చేయబడినది, భరతాదులు ప్రయోగించినది మార్గమని, తత్తద్దేశము లందు జనరంజకమైనది దేశి అని శార్ఙ్గదేవుడు నిర్వచించాడు. రాగములను గూర్చి ఈ భేద వివరణలో —

కామాచార ప్రవర్తిత్వం దేశీరాగస్య లక్షణం
నియమేతు సతి తత్ర మార్గత్వ మనులక్షితం.(1)

ఇవి మార్గ దేశి లక్షణాలను శార్ఙ్గదేవుడు వివరించాడు. నియమరూప రహితమైనది 'దేశి' అని అట్లుగాక నియమ బద్ధమైనది 'మార్గ' అని పై శ్లోకం ద్వారా తెలుస్తోంది. నియమ రాహిత్యము, జనరంజకత్వము దేశిలక్షణములుగాను లక్షణ నియంతత్వం మార్గగాను నిర్ధారించవచ్చు.

ఈవిధంగా సంగీత పరంగా ప్రసిద్ధిచెందిన మార్గ దేశి భేదాలను తెలుగులో సాహిత్యపరంగా మొదట ప్రవేశ పెట్టినవాడు నన్నెచోడుడు. వృషధూర్జటి పండితుడు, శివకవులు వీనిని సాహిత్యపరంగా ప్రస్తావించారు. మార్గఛందస్సుకు చెందిన వృత్త పద్యాలలో ఒకే లక్షణం కనిపించగా దేశి ఛందస్సుకు చెందిన జాత్యుపజాతి పద్యాలలో లక్షణంలో.

---

(1) సంగీతరత్నాకరం. శార్ఙ్గదేవుడు. శ్లో. 22, 23.

ఇన్ని నాళ్ళ విశిష్టత కనిపిస్తుంది. ఇది మార్గ దేశి సంప్ర దాయాల అనుసరణకు నిదర్శనం.

## 2.3. కవిత్వంలో మార్గ-దేశి.

"సంస్కృత భాషా సాహిత్య ప్రభావాని భాసింపజేయుచూ, ఉభయ భాషా పండితులకు ఉద్దేశింపబడి వారి ఆదరాభిమానములను అనివార్యముగా అపేక్షించునట్టి ప్రౌఢ కవిత మార్గకవిత అనియు ప్రత్యక్ష సంస్కృత ప్రభావమును ప్రతిబింబింపజేయక కథావస్తువు, వర్ణనలు, భావము, భాష, యతులు, అలంకారాలు, కవిసమయములు, ఛందస్సు, సాహిత్య ప్రక్రియలు మొదలగు వానిలో దేశిలక్షణములను ప్రధానముగా ఆరోపించుకొని దేశీయ ప్రజా జీవితమునకు సన్నిహితముగా జన సామాన్యములో వ్యాప్తి కొరకు ఉద్దేశింపబడిన ప్రాకృతిక దేశి కవిత అనియు, స్థూలముగా నిర్వచించవచ్చును."[1] అని మార్గ-దేశి విభేదాల వైలక్షణ్యాన్ని సూచిస్తూ వివేచించారు.

మార్గకవిత సంస్కృత సాహిత్యలక్షణాన్ని అనుసరించి దేశిభాషయందు రచింపబడిన కవిత కాగా దేశీయ ఛందస్సులో రచింపబడి దేశీయ సంప్రదాయానువర్తియై సాగెడి కవిత

---

① దాక్షిణాత్య సాహిత్య సమీక్ష (మొదటి సంపుటం) నాగయ్య. జి. పుట: 100

దేశి కవిత. "మును మార్గకవితలోకంబున నవెలయగ" అని నన్నెచోడుడు పలకటంలో నన్నయాదుల పూర్వముగల స్థితిని గూర్చి చెబుతున్నాడని అనుకోవాలి. అప్పటికి తన దృష్టిలో ఉన్న కన్నడ భాషలోని మార్గపద్ధతిని ఉద్దేశించి చెప్పి ఉంటాడు. చాళుక్య రాజు మొదలైనవారు అంతకు పూర్వం దేశికవితకు ప్రోత్సాహమిచ్చారు. తరువాత కాలంలో క్రమంగా మార్గకవిత బయలు దేరింది. ఈ విధంగా కవిత్వపరంగా మార్గ దేశి భేదాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంలో నన్నయాదుల మార్గం మార్గ సంప్రదాయం కాగా పాల్కురికి సోమన్న అన్నమయ్య మొదలైనవారు దేశి సంప్రదాయం వారైనారు.

## 2.4. మార్గ- దేశి ఛందస్సులు :-

మార్గ దేశి కవితా రీతులు రెండు వేరు వేరు అయినా వీటిలో ఒకదాని ప్రభావం మరొకదానిపై ఉంది. ఆచార్య టి. కోదండరామయ్య గారి అభిప్రాయం దీనికి ఉపబలకంగా ఉంది. 'మార్గ. దేశి భేదములకు కాలమొకటే నిర్ణాయక ప్రభావము కాదు. ఏ కవియైనను కవిత్వమైనను పూర్తిగా మార్గ కవిత్వశాఖకును పూర్తిగా దేశికవిత్వశాఖకును చెందుటకు వీలుండదు'.[1]

---

① దేశికవితోద్యమంలో పాల్కురికిసోమన సాహిత్యం. కోదండరామయ్య. టి. పుట: 273.

'కేవలం సంస్కృత ఛందో గ్రంథములలో ప్రసిద్ధములై అక్షర గణాదులతో కూడిన ప్రస్తారాదులు మార్గమనియు, దేశీయములైన కందము, గీతము మొదలైన మాత్రాగణబద్ధములైన పద్యములు దేశికవితకు చెందినవనియు బండారు తమ్మయ్యగారు భావించారు.' (1) రావూరి దొరసామిశర్మగారు కూడా దేశీయాలైన మాత్రాఛందస్సుల నుండి పుట్టిన జాతిపద్యాలు గల రచన దేశికవిత అని భావించినట్లు వారి వాక్యాల వలన తెలుస్తోంది. "నన్నయకు పూర్వమే దేశికవిత ఆవిర్భవించి విలసిల్లింది. దేశికవితా వాఙ్మయము నష్టమై శాసనరూపమాత్రముగా కొంచెము మిగిలి తన అస్తిత్వమును చాటిచెప్పు దేశీయమగు మాత్రాఛందస్సు నుండి పుట్టిన జాతిపద్యముల రచన దేశికవిత. దేశికవిత పద కవిత పద్యకవిత అని ఇరుతెరంగులు. అందు పద్యకవితకే గౌరవం లభించింది. నన్నయ కన్నడ కవుల మార్గమనుసరించి సంస్కృత కర్ణాట ప్రాకృత పైశాచికాంధ్ర భాషా కవిరాజశేఖరుడగు నారాయణ భట్టు సాయమున సంస్కృత వృత్తములను, వానితో పాటు అప్పటికి ప్రచారములో ఉన్న దేశీయ వృత్తములను కలిపి భారతమును తెనుగున రచించెను". (2)

---

(1) మార్గ - దేశి కవితలు. తమ్మయ్య, బండారు. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

(2) తెలుగుభాషలో ఛందోరీతులు. దొరసామిశర్మ, రావూరి. పుట : 119

## 2.5. ఉపసంహారం :—

"స్థూలంగా చెప్పుకొన్నచో సాహిత్యమునకు సంబంధించినంత వరకు మార్గఛందస్సులనగా సంస్కృతమునకు సంబంధించినవి. దేశిఛందస్సులనగా దేశీయ (ప్రాంతీయ) మైన తెలుగు ఛందస్సులని చెప్పవచ్చు"① నని సంపత్కుమారాచార్య నిర్వచించారు. అక్షర గణబద్ధములైన సంస్కృత వృత్తముల లాంటి రచన మార్గ అనీ, మాత్రా గణబద్ధములైన జాతి పద్యముల రచన దేశి అనీ చెప్పవచ్చు. నన్నయకు పూర్వమే తెలుగులో దేశిపద్య రచన కలదనటానికి శాసనాధారాలున్నాయి. ఆ శాసనాలలో సీసం, తరువోజ, అక్కర మొదలైన దేశిపద్యాలున్నాయి. తెలుగుతో పాటుగా కన్నడంలో కూడా మార్గ-దేశి కవితలున్నాయి. నన్నయ మార్గ-దేశి పద్యములు రెండింటినీ ఉపయోగించాడు. మార్గ కవిత సంస్కృత సాహిత్య లక్షణానుసారంగా దేశభాషలో రచింపబడిన కవిత. దేశికవిత దేశీయ ఛందస్సులో రచింపబడినదై దేశీయ సంప్రదాయానుసారియై హృదయరంజకమై వెలసిన కవిత. దేశిఛందస్సులలో ఒకభాగం అక్కరలు. తెలుగు కవిత్వంలో ఎక్కువగా మార్గ దేశిల కలయికను చూస్తాం. చంపూ కావ్యాలలో మార్గకు చెందిన వృత్తపద్యాలు

---

① ఆంధ్రమహాభారతం, అనుశాసనికపర్వం. పీఠిక. సంపత్కుమారాచార్య! కోవెల. పుట: 129.

దేశికి చెందిన జాత్యుపజాతి పద్యాలు రెంటిని రచించటం జరుగుతుంది. కేవలం గేయవాఙ్మయం దేశిచ్ఛందస్సు క్రిందకు వస్తుంది. శతకాలలో వృత్తపద్య శతకాలున్నట్లే దేశికి చెందిన జాతిపద్య శతకాలు కూడా ఉంటాయి. ఆవిధంగా చంపూ కావ్యాలలో జాతిపద్యమైన మధ్యాక్కర కన్పిస్తుంది. కొందరు మధ్యాక్కర పద్యంలో శతకాలు కూడా రచించారు.

—o—

# 3. అక్కరలు

అక్కరలు జాతి పద్యాలు. చంద్రగణాల ఉపయోగం తెలిసినవి. కన్నడ తెలుగు భాషలలో ఉన్నాయి.

## 3.1. లక్షణ గ్రంథాలలో అక్కరలు :-

కన్నడ లక్షణ గ్రంథాలలో క్రీ.శ. 850 ప్రాంతానికి చెందిన నృపతుంగుడు రచించిన కవిరాజమార్గము మొదటిది. ఇది అలంకార శాస్త్ర గ్రంథమైనా దీనిలో ఛందో విషయాలూ ఉన్నాయి. దీనిలో బెదండె, చత్తాణ, మొదలైన కావ్య ప్రక్రియలను పేర్కొని, అక్కడే అక్కరికె, చౌపది ఇత్యాది దేశిచ్ఛందో రీతులు కూడా వివరించారు.

కన్నడ ఛందో గ్రంథాలలో ప్రసిద్ధి చెందినది నాగవర్మ ఛందోంబుధి. దీనిలో కర్ణాటక విషయజాతి వృత్త ప్రకరణము అను పంచమాధికారంలో కన్నడమునకు మాత్రం సంబంధించిన బ్రహ్మ, విష్ణు, రుద్రగణాలు. ఇవి అక్కరలు, త్రిపదీభేదాలు ఏళె, చౌపది, ఛందోవతంస, అక్కరికె, మదనవతి, గీతికె, ఉత్సాహ, షట్పది ఇత్యాది పద్యాల వివరణలున్నాయి.

జయకీర్తి రచించిన సంస్కృత ఛందోనుశాసనంలో అక్కడక్కడ కన్నడ ఛందో రీతులున్నాయి. 8 అధికారాలున్న ఈ గ్రంథంలో సప్తమాధికారంలో అల్లు, అంతర, మధ్యమ, సమాన

మహాక్కరములనే ఐదు అక్కర భేదాలను పేర్కొన్నాడు.

అక్కరనామానికి కన్నడ ప్రకృతము అక్కర. అందువల్ల కన్నడ లక్షణశాస్త్రజ్ఞులు పిరి, దాఱె, నడువణ, ఎడె, కిఱు అనే దేశ్య శబ్దాలను చేర్చి పిరియక్కర, దాఱెయక్కర, నడువణక్కర, ఎడెయక్కర, కిఱుయక్కర అని పేర్లు పెట్టారు.

తెలుగు లాక్షణికులు అక్కర, అక్కరము అని గ్రహించి మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, అంతరాక్కర, అల్పాక్కర అనే మిశ్ర సమాసాలను చేశారు. రెండు భాషలలోను పేర్లు వేరుగా ఉన్నప్పటికీ లక్షణాలు మాత్రం సమానమే.

**3.2. అక్కరల లక్షణాలు:-** కన్నడ తెలుగులలో అక్కరలకు ఛందో గ్రంథాలలో చెప్పబడిన లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**3.2.1. మహాక్కర:-** కన్నడములో ఛందోంబుధి యందు పిరియక్కరకు నాగవర్మ చెప్పిన లక్షణం ఇట్లా ఉంది. నాలుగు పాదాలలో 1 బ్రహ్మగణం 5 విష్ణుగణాలు 1 రుద్రగణం వరుసగా ఉండాలి. 2, 4 గణ స్థానాలలో విష్ణుగణాలకు బదులు బ్రహ్మగణాలు రావచ్చు. ప్రాస నియమం ఉంది.

తెలుగు ఛందోగ్రంథాలలో మహాక్కరకు 1 సూర్యగణం 5 ఇంద్రగణాలు 1 చంద్రగణం అని లక్షణం చెప్పబడింది.

కవిజనాశ్రయం :-

అమరబ్రహ్మ వర్ణు/ రెండును, జలగ నాలవ చోట విరతి, యాదిత్యుమీద
నమరపతి రెండు మూడు నాల్గైదు నాలుగు చోట్లను నిల్ప సొలుపు మీర
నమరఁ జేయుచుఁ జంద్రు నేడవ చోట నడికిన యేడు గణములలోన
క్రమము తప్పక యప్పుడు బెద్దయక్కర మెప్పుగ గవిజనాశ్రయుడు సెప్పె.

జా.ఛ్య. పుట : 119.

1 సూ. 5 ఇం. 1 చం. వరుసగా ఉండేటట్లు నాలుగు పాదాలు ఉండాలి. ప్రాసనియమం ఉంది. 4వ గణాద్యక్షరం యతి. విన్నకోట పెద్దన,(1) చిత్రకవి పెద్దన,(2) అనంతుడు,(3) అప్పకవి(4) మొ॥ వారు రేచనను అనుసరించే అక్కరల లక్షణాలు చెప్పారు.

**3.2.2. మధ్యాక్కర :-**

కన్నడంలో నాగవర్మ చెప్పిన ప్రకారం దారెయక్కర

---

(1) కావ్యాలంకార చూడామణి. పెద్దన, విన్నకోట.

(2) లక్షణ సారసంగ్రహము. పెద్దన, చిత్రకవి.

(3) ఛందోదర్పణము. అనంతామాత్యుడు.

(4) అప్పకవీయము, అప్పకవి, కాకునూరి.

లక్షణం ఇట్లా ఉంది. 2 విష్ణు, 1 బ్రహ్మ, 2 విష్ణు, 1 బ్రహ్మ, ఉంటాయి.

కవిజనాశ్రయం:-

సురరాజు సురరాజుగూడి – సూర్యులో నాడబడి మాలియు
గరి వెలుప్ప విప్పాటు నాలు – గణముల మధ్యతలంబు
సురుచిరముగను సుశల్ల – శోభితయాసు వెల్ల గాగ
విరచింప బండె బ్రాహ్మలు – వెలయు గవిజనాశ్రయుండు.

కావ్య. పు. 120.

ద్విపద పాదంలో ఇంద్రగణాలు 1 సూర్యగణం, 2 ఇంద్ర గణాలు 1 సూర్యగణం మొత్తం ఆరుగణాలుండాలి. 4వ గణం ప్రథమాక్షరం యతిస్థానం. ప్రాసనియమం ఉంది.

### 3.2.3. మధురాక్కర:-

నాగవర్మ ఛందోంబుధి ప్రకారం మధురాక్కర లక్షణం ఇది - 1 బ్రహ్మగణం, 3 విష్ణుగణాలు, 1 రుద్రగణం.

కవిజనాశ్రయం:-

రవి దివిజ రాజశోల్లేవి - రాజ దేవాధి దేవ
కువలయ ప్రియులప్పాటు - గూడ నేను గణములు
నవిరళముగ బ్రావడి మధు - రాక్కరంబు ధరలోన
కవిజనాశ్రయుడెఱింగించె - గవులకింపు జనియింప

కావ్యా. పుట: 120

ప్రతి పాదమున సూర్యగణమొకటి, ఇంద్రగణాలు మూడు, చంద్రగణం ఒకటి మొత్తం 5 గణాలుంటాయి. ప్రాస నియమం ఉంది. 4వ గణాద్యక్షరం యతిస్థానం.

### 3.2.4. అంతరాక్కర :-

కన్నడంలో ఎడెయక్కరం ప్రతిపాదం లోను 1బ్రహ్మగణం, 2విష్ణుగణాలు, 1రుద్రగణం ఉండాలి.

కవిజనాశ్రయం:-

ఇనుఁడొకఁడు సూర్యేంద్రయుగ - మొందుండొకఁడుం
బానర యుండు చంద్రుఁడగుచు - పూర్వంబు భంగి
నవగ నాల్గింట యతి త్రి - కాంక్షంబు వర్ణ
మనుప మాదాంత రాక్కర - కావ్యంబు కవి!

ఛాన్ద. ప్రకీ: 12

ప్రతిపాదమున 1సూర్యగణం 2ఇంద్రగణాలు, 1చంద్ర గణం వరుసగా వస్తాయి. మూడవగణం మొదటి అక్షరం యతిస్థానం. ప్రాస ఉంది.

తెలుగు ఉపజాతి పద్యాలలోని తేటగీతిలో 1వ 2వ 2సూర్యగణాలు ఉంటాయి. 2సూర్యగణాలు 6మాత్రలుగల చంద్రగణంతో సమానం కాబట్టి అంతరాక్కరకు తేటగీతికి సామ్యం కనిపిస్తుంది.

3.2.5. అల్పాక్కర:-

నాగవర్మ ఛందోంబుధిలో కిందియక్కరకు చెప్పిన లక్షణమిది. ప్రతిపాదంలో 2 విష్ణుగణాలు 1 చంద్రగణం ఉండాలి.

కవిజనాశ్రయం:-

ఇంద్రుండు మరియొక్కఁడు - యింద్రుగూడి
చంద్రులో నాడబడి - చనిన సరణి
నింద్రులల్పాక్కరం - బది యెందుఁ
జంద్రావతంస! కవిజనా - శ్రయకవీంద్ర!

ఛందో. పుట: 12

ప్రతిపాదమున 2 ఇంద్రగణాలు 1 చంద్రగణం.
మూడవ గణాద్యక్షరానికి యతిమైత్రి. ప్రాస ఉంది.

3.3. కన్నడ-తెలుగు అక్కరలకు గల సామ్యాలు - భేదాలు:-

అక్కరలకు కన్నడ తెలుగులలో ఈ క్రింది విశేషమైన సామ్య భేదాలు కనిపిస్తున్నాయి. (1) కన్నడంలో తెలుగులో అక్కరలు వేరువేరు పేర్లతో ఉన్నా గణవ్యవస్థలో మాత్రం ఒకే రకంగా ఉన్నాయి. (2) కన్నడంలో ప్రాచీన కాలం నుండి పిరియక్కర ప్రచారంలో ఉంది. తెలుగులో ప్రాచీన కాలం నుండి మధ్యాక్కరకు వ్యాప్తి ఎక్కువగా ఉంది. (3) అక్కరలలో అన్ని చంద్రగణాల ఉపయోగం

ఇంత వీ పద్యాలలోనూ కనిపించదు. అక్కరలలో కూడా మధ్యాక్కరలో చంద్రగణాలు లేవు. (4) కన్నడ శాసనాలలో మధ్యాక్కరలు లేవు. తెలుగు శాసనాలలో మధ్యాక్కరలు ఉన్నాయి.

డా॥ కే. సర్వోత్తమరావు గారు ఈ క్రింది భేదసాదృశ్యాలను చూపారు.[1]

(1) ఆంధ్ర వాఙ్మయమున ఆటవెలది, తేటగీతులకు ప్రచారము ఎక్కువగుటవల్ల అంత్యాక్కర అల్పాక్కరలు మరుగున పడ్డాయి. (2) కన్నడమున అక్కరలకు ప్రాస మాత్రమే ముఖ్యంకాగా తెలుగు అక్కరలకు యతి ప్రాసలు రెండూ ముఖ్యమైనాయి. (3) కన్నడాంధ్ర అక్కరలను పోలినవి తమిళమునందును కనిపించు-టవలనను, దేశీయ గణవ్యవస్థ ఉండుట వలనను అక్కరలు దేశిచ్ఛందోరీతులని నిర్ణయించవచ్చు. (4) ప్రాచీన కన్నడ సాహిత్యమున మధ్యాక్కరలు కనిపించవు. తాని మదన తిలకమను గ్రంథమున మాత్రము ఒక దాని యక్కర యున్నది"

నన్నయభారతంలో మధ్యాక్కర, మధురాక్కరలు తప్ప వేరే అక్కరలు లేవు. అంతకుముందు శాసనాలలో

---

(1) దాక్షిణాత్య దేశిచ్ఛందోరీతులు - తులనాత్మక పరిశీలన. సర్వోత్తమరావు. డా॥ కే. పుట: 229.

మధ్యాక్కర ఒకటే ప్రయోగింపబడింది. తరువాత ఎల్లన ఒక మధ్యాక్కరను ప్రయోగించాడు. అయినా లాక్షణికులు 5 విధాలయిన అక్కరలకు లక్షణం చెప్పారు. ఆధునిక యుగంలో విశ్వనాథ ఆరిగి మధ్యాక్కరలకు ప్రాధాన్యం కల్పించారు. కన్నడంలో ఇటువంటివి కనిపించవు. నన్నయ, ఎల్లన పద్యాలలోని యతిస్థాన భేదం, నన్నయ మధ్యాక్కరలలోని లక్షణ విలక్షణాలు ఛందశ్శాస్త్ర పరిశోధనలో కొత్త చూపుకు దారితీసింది. కన్నడంలో పిరియక్కర తెలుగులో మధ్యాక్కర ఎక్కువగా ప్రచారంలో ఉన్నాయి. దీన్నిబట్టి ఈ అక్కరలు ఒక భాష నుండి మరియొక భాషలోకి వచ్చాయని చెప్పడం కన్నా దేశిచ్ఛందస్సు నుండి రెండు భాషలలోనూ ఏక కాలంలో స్వతంత్రంగా ప్రచారంలోకి వచ్చాయని చెప్పవచ్చు. ఒకే కుదురు నుండి వచ్చిన రెండు ఛందోవ్యవస్థలు ఇవి - అని పేర్కొనవచ్చు.

మధ్యాక్కర కూడా ఆంధ్రసాహిత్యంలో ఇటీవల వరకు తగిన ప్రాముఖ్యాన్ని పొందకపోయింది. దీని సౌందర్యం తెలియకపోవటమే ఇందుకు కారణమని దివాకర్ల వేంకటావధాని గారు — " మధ్యాక్కరలో గతి మందమయినా మందము.

యతిప్రాసలున్నను అది వచనము వలెనే నడచును:
అందుచేతనే దానిని పూర్వకవులు ఉపేక్షించి యుందురు.
ఉపేక్షితమైన ఈ వృత్తములో వేయికి పైగా పద్యములు వ్రాసి
దానికి గమన సౌష్ఠవము కల్పించి తిరిగి ప్రతిష్ఠ గావించిన
వారు శ్రీ విశ్వనాథవారే."[1] ముద్రితేతర లక్షణాలు ప్రాచుర్యాన్ని
పొందలేకపోవటానికి గల కారణాలను ఇంకా అన్వేషించవలసి ఉంది.
20వ శతాబ్దంలో ముద్రితేతరాలో 10 శతకాలు, రామాయణ కల్ప
వృక్షంలో 300కి పైగా ముద్రితేతరాలు రచించారు విశ్వనాథ.
వీరి తర్వాత కొందరు మొ|| కవులు ముద్రితేతరాలు రచించారు.
దీన్నిబట్టి నన్నయ తర్వాతి కవులు దీని ఆదరించకపోవడానికి
కారణాలు ఇదమిత్థంగా చెప్పలేము.

—o—

# 4. మధ్యాక్కర - లక్షణచర్చ

**4.1. పరిచయం:-** కర్ణాటాంధ్ర ఛందస్సులలో కనిపిస్తున్న మధ్యాక్కర నన్నయకు ఇంచుమించు నూటపాతిక సంవత్సరాలకు పూర్వమే (క్రీ.శ. 898-934) బెజవాడ యుద్ధమల్లుని శాసనంలో రచించబడింది. ఆ శాసనమంతా మధ్యాక్కర పద్యాలలోనే వ్రాయబడింది. దీనిని బట్టి ఇది చాలా ప్రాచీనమైన ఛందస్సు అనీ, కవులకు అభిమాన పాత్రమైన పద్యం అనీ తెలుసుకోవచ్చు. తరువాత భారతంలో నన్నయ్య - 39 మధ్యాక్కరలు, ఎఱ్ఱన - 1 మధ్యాక్కర వ్రాశారు. మధ్యాక్కరలతో పాటుగా నన్నయ ఒక మధురాక్కర, ఎఱ్ఱన రెండు మధురాక్కరలు రచించారు.

తెలుగులో మిగిలిన అక్కరల కంటె మధ్యాక్కర కాకర దానికే ఎక్కువ ప్రాధాన్యం కలగటానికి మధ్యాక్కర లక్షణం జానపద గేయాలకు సన్నిహితంగా ఉండటమే కారణం కావచ్చు.

**4.2. జానపద గేయాలు - మధ్యాక్కర :-**

మధ్యాక్కరకు జానపదగేయం మూలమనీ, అది గేయచ్ఛందమనీ మొదట సూచించినవారు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు.[1] వారు తమ అమ్మగారు పాడగా విన్నారని ఈ క్రింది పాటను

---

(1) తెలుగు మెరుగులు. తెనుగుతోటదనము(వ్యా). ప్రభాకరశాస్త్రి. వేటూరి. పుట. 42

ఉదహరించారు.

అంతట రాములవారూ అంగన సీతను గూడీ
సంతసముందుచు వేసా స్త్రీపురయువతు చనుదెంచి
తమ్ముల తోడను గలసి నెమ్మది రాజ్యము నేలే
ధర్మముతో ప్రజలెల్లా తామరతంపర లైరి

ఇందులో సూర్యాగణాలన్నీ పాడటానికి అనుగుణంగా నిర్ధారింపబడి ఉన్నాయి. "స్త్రీల పాటలలో ఇట్టి చరణములు పందల కొలదిగా నుండును. కాని పద్యము నాలుగు పాదములు కలదిగా ఉండవలెనను సంస్కృత సంప్రదాయము ననుసరించి రెండేసి చరణములను నాల్గుపాదములు గల యొక పద్యముగా జేసి దానికి మధ్యాక్కర అని పేరుపెట్టుట సంభవించినది"① అని దివాకర్ల వెంకటావధాని గారి అభిప్రాయం.

ఇలాంటివే మరికొన్ని జానపద గేయాలు ఉన్నాయి.

చిమిలా, సిరిచాప, లోనె, ఉత్తరా, నేరేడుపండు, కాంటి చిమురుదీపె కాష్టు, పెట్టె, సిరిగంధం, బొట్టుపెట్టె మంచిగంధం చుక్క, పూలు, గొల్లలు, సీసాసు, కాని అందియం, దీపాయి, బాతి, అరిసెలు, తాడేమి, లచ్చి②

---

① నన్నయ భారతము. వెంకటావధాని, దివాకర్ల. పుట: 210.

② త్రివేణి. జానపద గేయ సంకలనం పుట: 205

(2) జొన్నల్లి పుట్టిన, కోరి, జొన్నల్లి, పెరిగిన, కోరి
అన్నతే, సిన పొన్న, లకింద, నేనుతే, సిననిమ్మ, లకింద[1]

(3) గబ్బు గబ్బు లాసు, కొనే, సంతకై, యా సర్పాసు బండి
పక్కప, తొక్క లాసు, కొనే, పచ్చపై, రారా తెండి వాడు[2]

పైన తెలిపిన జానపదగేయాలు మధ్యాక్కరకు దగ్గర గానానుకూలతను కలిగి ఉన్నాయి. పై పాటల్లో ఒకటవ పాటలో రెండవపాదం, రెండవ పాటలో రెండవపాదం, మూడవపాటలో ఒకటవపాదంలో చివరి సూర్యగణం గానానుకూలంగా లేదు. కాని కొద్దిమార్పుల చేత వీటిని మధ్యాక్కరలుగా గుర్తించడానికి వీలుంది. ఒక వృద్ధుని ఎగతాళి చేస్తూ పిల్లలు పాడిన ఈ క్రింది పాట కూడా మధ్యాక్కరకు దగ్గరగా ఉంది.

బోడి నాకరకాయ బొట్టు
తమ్ముళ్ళ పొయ్య జుట్టు
జుట్టుకు మద్దెల గట్టు
కట్టుకుంటే ఒట్టు జెట్టు.

స్త్రీల పాటలకు సంబంధించిన ఈ క్రింది సమర్త పాటలో

---

(1) త్రివేణి. జానపదగేయ సంకలనం. పుట: 57

(2) పుట: 142

కూడా మనం మధ్యాక్కరల లక్షణాన్ని చూడవచ్చు

ముష్టియనుచు పొడ్రమ్మా
సుందరాంగులు చూడ్రమ్మారె
నవ్వేమ్ముట గాదు, నామారె ఇ గణం
నాతి సర్వత్ర లాడె, నమారె ఇ గణం.
యవ్వనంబు చాల, దమారె "
ఏమెరుగని బాలనేమారె.
తెల్లచీర, రవిక్కి, నమారె — "
లోయజా, క్షీరగ, దమారె

ఈ పాటలో కూడా రెండవ ఇంద్రగణస్థానం సూర్యగణం ఉండటం, సూర్యగణస్థానంలో 'గగ'ములుండటం గమనించవచ్చు. దీన్ని బట్టి మధ్యాక్కరలు జానపదగేయాల మాతృకలని నిశ్చయంగా చెప్పవచ్చు.

మధ్యాక్కరను పోలిన లక్షణాలు జానపద గేయాల్లో కనిపించడం వల్ల, అటువంటి జానపద గేయాలలోని పద్య కావ్యాల్లోకి రాకపోవడం వల్ల మధ్యాక్కర నన్నయ తర్వాత ఎక్కువ ప్రాచుర్యంలోకి రాలేకపోయిందని చెప్పవచ్చు.

## 4.3. ద్విపద- తరువోజ- మధ్యాక్కర:-

పాల్కురికి సోమన ద్వారా కావ్యప్రయోగ గౌరవం పొందిన దేశిచ్ఛందం ద్విపద. ద్విపద పాదంలో 3 ఇంద్రగణాలు, 1 సూర్యగణం ఉంటాయి. మూడవ గణాద్యక్షరం యతి. ద్విపదను రెట్టింపు చేస్తే తరువోజ అవుతుంది. తరువోజ పాదంలో 3 ఇం 1 సూ 3 ఇం 1 సూ ఉంటాయి. ఈ తరువోజ మనకు మనకు లభించిన అత్యంత ప్రాచీన దేశీయచ్ఛందం. పండరంగుని అద్దంకి శాసనం (క్రీ.శ. 844) లో తరువోజ ఉంది. తరువోజలో 5,7 గణాద్యక్షరాలకు యతిచెల్లుతుంది. మధ్యాక్కరకు 2 ఇం 1 సూ 2 ఇం 1 సూ. ఉండటం లక్షణం. 4లేక 5వ గణాద్యక్షరం యతిస్థానం.

తరువోజలో ఒకొక్క ఇంద్రగణాన్ని తగ్గిస్తే మధ్యాక్కర ఏర్పడుతుంది. అదేం ద్విపదలోని ఇం. తగ్గిస్తే మధ్యాక్కర పాదంలోని ఉత్తరభాగం ఏర్పడుతుంది. ద్విపదలో మధ్యాక్కరకు సంబంధం ఉండటం వల్లనే తెలుగులో మధ్యాక్కరకింతదానికి ప్రయోగం ఉన్నదని కోవెల సంపత్కుమారాచార్య చెప్పారు. 'తెలుగులో మధ్యాక్కర యొక్కదాన్నే ప్రయోగాలు ఉండుటకు కారణమున్నది. ఈ అక్కరకు ద్విపదలో సంబంధము కొంచెము ఉండుటయే కారణము. ఒకొక్క ఇంద్రగణము

తగ్గించి రెండు ద్విపద పాదములనొక పాదముగా చేసినట్లు మధ్యాక్కర ఏర్పడుచున్నది. ద్విపదయందు యతిస్థానము పాదములోని చివర ఇంద్రగణము యొక్క అద్యక్షరమగుచున్నది. ఈ పద్ధతి ప్రకారము మధ్యాక్కర యందు కూడ పాదమందలి చివరి ఇంద్రగణము యొక్క ప్రథమాక్షరమే యతిస్థానమగుచున్నది. అనగా 5వ గణము యొక్క అద్యక్షరము మధ్యాక్కరకు యతిస్థానము."[1] అని కేవలం గణ విషయంలోనే కాక యతి విషయంలో కూడా పోలిక చూపారు

ద్విపద, తరువోజలతో మధ్యాక్కరలకు గల సంబంధాన్ని మరొకవిధంగా కూడా చూపవచ్చు. ద్విపద, తరువోజలకు యతి సరిగ్గా పాదమధ్యంలో ఉంది. మధ్యాక్కర లక్షణంగల స్త్రీలపాటలలో కూడా 4వ గణాద్యక్షరమే అనగా పాదమధ్యంలోనే యతిస్థానం. లాక్షణికులు చెప్పినట్లుగాను, జానపద గేయాల్లో ఉన్నట్లుగాను ఎట్లైన కూడా మధ్యాక్కరను సగానికి విరిచి 4వ గణాద్యక్షరాన్ని యతిగా పాటించాడు.

రెండు చరణాలను కలిపి ఒక పాదంగా చేసే లక్షణం దేశిఛందస్సుల్లో కనిపించే ఒక లక్షణం. మధ్యాక్కరలోనూ

ఆదే వర్తించింది. పూర్వపదాన్ని రెట్టింపు చేస్తే మధ్యాక్కర ఏర్పడుతుంది. తరువోజ లగపులలో కూడా ఇలాగే ఉంది. ద్విపదను రెట్టింపు చేస్తే తరువోజ. ద్విపదను రెట్టింపు చేసి ఒకొక్క ఇంద్రగణం తగ్గిస్తే మధ్యాక్కర లక్షణానికి సరిపోతుంది.

"ద్విపదలో చతుర్మాత్రా గణాలతో పాటు పంచమాత్రా గణాలు కూడా ఉన్నాయి. ఈ కారణం చేతనే ద్విపద[1] తరువోజ, మధ్యాక్కరలుగా పరిణామం చెందింది. 'మధ్యాక్కర లోని సూర్యగణాల ముందొక్కొక్క ఇంద్రగణమును చేర్చినచో అది తరువోజ పాదమగుచున్నది. ఈ రెండు ఇట్లు తమలో తామును కాని ఇతర పద్యాలతోను దగ్గరి సంబంధాన్ని కలిగి ఉన్నాయి."[2] అని తరువోజకు మధ్యాక్కరకు ఉన్న సంబంధాన్ని చర్చించారు. "తరువోజ పాదంపై ఒక రకంగా సాగిన ప్రయోగ ఫలితం సీసపాదమైతే, మరొక రకంగా సాగిన ప్రయోగ ఫలితం మధ్యాక్కర అని, మధ్యాక్కరను ద్విపద పరిణామంగా చెప్పేందుకు అవకాశం ఉన్నా పాదమధ్యంలో త్రిమాత్రాగణమున్నది తరువోజలోనే కనుక తరువోజమొంది

---

① తెలుగు ఛందో వికాసము. సంపత్కుమారాచార్య. కోవెల. పుట : 112

② " పుట : 192

ప్రయోగంగానే మధ్యాక్కరను గ్రహించడంలో సౌకర్యమున్నదని ①
కొవెల సంపత్కుమారాచార్య రాశారు. ద్విపద, తరువోజ,
మధ్యాక్కరల సంబంధాన్ని సంక్షిప్తంగా ఈవిధంగా చూడవచ్చు.

ద్విపద :- 3 ఇంద్రగణాలు, 1 సూర్యగణం.

తరువోజ :- 3 ఇం 1 సూ, 3 ఇం 1 సూ.

మధ్యాక్కర :- 2 ఇం 1 సూ, 2 ఇం 1 సూ.

ఇలా ద్విపద, తరువోజలలోని గణాలను రెట్టింపు చేయడం, లేక తగ్గించటం మొదలైన మార్పులు చేయడం ద్వారా మధ్యాక్కర ఏర్పడుతుందని గ్రహించవచ్చు.

## 4.4. మధ్యాక్కరలో యతిస్థానం :-

లక్షణకర్తలు మధ్యాక్కరలకు యతి స్థానాన్ని నాల్గవ గణాద్యక్షరంగా నిర్దేశించారు. యుద్ధమల్లుని శాసనంలో యతి ఐదవ గణాద్యక్షరంగా ఉంది. నన్నయ కూడా శాసనాన్ని అనుసరించి యతిస్థానాన్ని పాటించాడు. ఎర్రన లాక్షణికమతాన్ని అనుసరించాడు. రెండింద్రగణాలపై ఒక సూర్యగణం మొదటి దళంలోను,

---

① తెలుగు ఛందస్సుపై కొన్ని వెలుగులు. సంపత్కుమారాచార్య. కోవెల. పుట: 54

మరల రెండింట్ల గణాలపై ఒక సూర్యగణం రెండవ ధళంగానూ ఉండటం చేత రెండు దళాలు సమాన గణాలు కలిగి ఉంటాయి. కాబట్టి నాల్గవ గణాద్యక్షరానికి యతి చెల్లించటం సమంజసమని లక్షణకర్తలు భావించారు. మధ్యాక్కర యతిస్థానాన్ని గురించి లాక్షణికుల అభిప్రాయాలు ఇట్లా ఉన్నాయి.

4.4.1. పంచమగణాద్యక్షర యతి:-

మధ్యాక్కరలో యతిస్థానం చతుర్థ పంచమ గణాద్యక్షరాలపై ఉండటానికి గల కారణాలను చర్చిస్తూ పంచమ గణాద్యక్షరం యతిస్థానంగా ఉండటాన్ని సమర్థించిన వారి అభిప్రాయాలు ఇవి-

① రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ:-

"మధ్యాక్కరను పంచమాత్రల నడక కలదిగా భావించి మూడవ ఆరవ గణములు మూడు మాత్రలుగా తక్క ఏడు మాత్రలు కలవిగానే పఠించుట న్యాయము. మూడవ, ఆరవ గణములు చెరి రెండు మాత్రలు విశ్రాంతి నిచ్చును. యతుల్యములని అక్కరలు, రూపక తాళగతిలో 4-2 గా పంచి పాడబడుచుండెడి వేమో. కనుకనే 5వ గణాద్యక్షరం యతిస్థానమయ్యెను. గణ మాత్రలు సమముగా పంచినచో 3-3 అయి యతిస్థానం రెండవసగం

మొదటికి వచ్చును. మధ్యాక్కరయందలి యతిస్థాన భేదమునకు ఇది కారణమని భావించుచున్నాను[1] రూపకతాళగతి ననుసరించి నన్నయ యతి పాటించి ఉండవచ్చునని రాళ్ళపల్లివారి అభిప్రాయం.

(2) పాటిబండ మాధవశర్మ:- నన్నయ పంచమగణాద్యక్షరానికి యతిమైత్రి పాటింపజేసి అఖండతను భాసింపచేయదలచుకొని ఉండవచ్చునేమో."[2] అనేది వీరి అభిప్రాయం. నన్నయను సమర్థించినా ఆరవ గణాద్యక్షరము యతిస్థానంగా ఉండటమే మేలయిన మతంగా తోస్తున్నది.

(3) సంగనభట్ల నరసయ్య:- నన్నయ మధ్యాక్కరలో నాల్గవ గణాద్యక్షరమున కాకుండా 5వ గణాద్యక్షరమున యతిని నిలపటానికి కారణం అతనికు ముందు సంప్రదాయంగా పాడుకునే గేయాల్లో అట్టి లయలు ఉండేవేమోనని ఊహించినట్లు తెలుస్తోంది. "గిడుగువారు చెప్పిన విధానము జానపద గీతములందు ప్రసిద్ధమైనవే. వారన్నట్లు ఏదైనా ఇట్టి గేయ సంప్రదాయము నన్నయకు పూర్వము నుండియే ప్రచారములలో నుండియుండును".[3] అని బృహత్తమని పాఠం ను

---

(1) తెలుగు ఛందోవికాసం (అనుబంధం)లో చేర్చు. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి. పుట. 336.

(2) ఆంధ్రమహాభారతము. ఛందః శిల్పం. మాధవశర్మ, పాటిబండ. పుట. 378

(3) తెలుగులో దేశిఛందస్సు ప్రారంభవికాసదశలు. నరసయ్య, సంగనభట్ల. పుట. 260, 261

ఉదాహరణగా చూపారు.

శ్రీరామ భూపాల దూ.... పట్టాభి

షేకుడై కొలువుండు గా.....

పై పాటలో ప్రథమ పంచమ గణాద్యక్షరాలకు (శ్రీ-షే) లకు యతి పాటించబడింది. అట్లాగే మధ్యాక్కరకు యతిని పాటించి ఉండవచ్చునని వారి ఊహ.

④ సూర్యదేవర రవికుమార్:-

మధ్యాక్కర పాదంలో చతుర్థ గణాద్యక్షరంపై కాక పంచమ గణాద్యక్షరంపై నన్నయ యతిని ఎందుకు పాటించారో వివరించారు ఇలా - "నన్నయ పద్యాలనుబట్టి ఆ కాలంలో మధ్యాక్కర పాదం రెండు దళాలుగా కాక మూడు దళాలుగా విభజింపబడుతుండేది. అందు మొదటి దళంలో 2 ఇంద్రగణాలు, రెండవ దళంలో 1 సూర్యగణం, 1 ఇంద్రగణం, మూడవదళంలో 1 ఇంద్రగణం 1 సూర్యగణం ఉండేవి. నన్నయ వ్రాసిన ఈ క్రింది మధ్యాక్కర పాదాలలో రెండవ దళంలో 1 ఇం, 1 సూర్యగణం ఉన్నాయి.

(1) భూపాల నీకుని | కామలయందు | బుట్టిన సుతుడు

(2) అమరంగ ధర్మువు | రక్షించు బ్రేల | ననిశత్రులను

(3) చలియుడై నిజనాథు | డంఠీవదాన | చనియెను వ్యాఘ్ర

(4) పరగ నాకారణ | మున నిట్టిరు:ఖ | భారము దాల్చె.

మధ్యాక్కర మూడు దళాలలో విభజించబడని భావిస్తే, మూడు దళాల

మొదటి అక్షరాలకు యతి చెల్లాలి. కాని రెండవ దళంలో గణాలు పరస్పరం మారుతుండటంవల్ల ఈవిధంగా యతి చెల్లించటం కుదరదు. "అందుచేత మధ్యాక్కరల పాదంలో పంచమ గణాద్యక్షరమే యతిస్థానంగా స్వీకరింపబడింది." ① అని మధ్యాక్కర పాదాన్ని మూడు దళాలుగా విభజించి మూడవ దళం మొదటి అక్షరాని? యతిని పాటించి ఉండవచ్చునని చెప్పారు.

## 4.4.2. చతుర్థపంచమగణాద్యక్షర యతులు

① గిడుగు సీతాపతి.- యతి పాదమధ్యంలో అనగా నాల్గవ గణాద్యక్షరంగా ఉండటమే శ్రావ్యమని వీరు చెప్పారు. మరి నన్నయ అట్లా ఎందుకు వాడలేదో వివరిస్తూ - "నన్నయకు ఈ శ్రావ్యత అక్కరలోకి పోయిన దనగలమా? ఆ కాలంలో మధ్యాక్కరను నడిపే విధానంలో భేదమున్న దని నేననుకొందును. మొదటి నాలుగు గణాలు ఒక పట్టుగా ద్విపదవలె నడిపించి శేషించిన రెండు గణాలను రెండవ పట్టుగా చదివిన యెడల వినసొంపుగానే యుండును!" అని చెప్పారు. దానికి ఉదాహరణగా బొబ్బిలి పాటలోని పాదాన్ని చూపారు. అందులో పాదానికి 26 మాత్రలు. అందులో మొదటి ఖండంలో 8మాత్రల గణాలు రెండు. అంటే 16మాత్రలు కలిగినది ఒక ఖండం. తరువాత 10 మాత్రలు కలది ఒక ఖండం —

---

① తెలుగులో ఛందోరీతులు. వేంకటసీతాపతి, గిడుగు. పుట : 218, 219.

విజయనగరములను, ఏత్వేమధ్య,

విజయరామరాజు

"మధ్యాక్కరలు కూడా చివర అక్షరం కొంత పొడిగించి గుర్తు చేసి పాడుతునే వారు కాబోలు. అప్పుడు ఒక్కొక్క పాదము 26 మాత్రలు కలది కాగలదు

తన దివ్య, శక్తిన, ప్ర్భగమంచే, విడిచి, ఆనన్గని పొథ్రా
అంగెనే, సాను ది, కుకనకుల, యమలు, ధనిలవేమున" (1)

అని ఉదాహరణలు చూపారు.

② విశ్వనాథ సత్యనారాయణ :-

"నన్నయగారి యతిస్థానమును మార్చి తిక్కనార్యయత్ర చెప్పినాడు. నిజానికి మధ్యాక్కర తరువోజ వంటిది. ఇతర పద్యముల యొక్క రెండు చరణముల కాదు పెట్టుట. రెండు సూర్యగణముల కొక్క యింద్రగణము. మరల నిట్లే. ఇది యొక చరణము. నన్నయగారు యతి వేసినను తిక్కనార్యయత్ర ననుసరించి యెర్రనగారు వేసినను గణాదియందే వేసిరి. గణ మధ్యమందు వేయలేదు. గణాది యందు యతిస్థానము గలిగిన పద్యపు శోభ వేరు. గణమధ్యమందు యతిస్థానము గలిగిన పద్యపద్ధతి వేరు." (2)

---

① తెలుగులో ఛందో రీతులు. వేంకటలక్ష్మీ సంపత్. గిడుగు. పుట. 218, 219.

② తెలుగు ఛందో వికాసం. విశ్వనాథ సత్యనారాయణ పీఠిక [illegible] పంచులుమార్గ, కావెల. పుట XIV

వీరి అభిప్రాయం ప్రకారం యతి చతుర్థగణాది అయినా పంచమగణాది అయినా గణాది కావడం చేత పెద్ద విశేషమేమీ లేదు.

### 4.4.3. చతుర్థ గణాద్యక్షర యతి:-

① కోవెల సంపత్కుమారాచార్య:- "నన్నయగారు తాము రచించిన 39 మధ్యాక్కరలలో 11 పాదములందు ఐదవ గణాది యందు యతి చెల్లించుటతో పాటు నాల్గవ గణాది యందును యతి చెల్లించినారని చెప్పి 11 పాదములు అచ్చి ఆ పాదముల మొత్తము 39 మధ్యాక్కరల పాదముల దృష్ట్యా తక్కువే కావచ్చును. కాని వీటి యందు నాల్గవ గణాదిని యతి చెల్లుట చూడగా ఈ పద్ధతి నన్నయగారికి అసమ్మతము కాకపోవచ్చుననియు దీనికి తగినట్లు కవిజనాశ్రయకర్త మాత్రమిట్లు చతుర్థ గణాదిని చెప్పుటకు కారణము పై పాదముల పరిశీలనము గావచ్చును. దానితో బాటు మధ్యాక్కర అన్న పేరును బట్టి, తరువాళ్ళను బట్టి నడిమికి పాదమును విరిచి యతి చెల్లుట పద్యపాదమునకాతే సమభాగము కలిగియుండును"① నాల్గవ గణాద్యక్షరం యతిగా ఉండటమే బాగుంటుందని వీరి మాటలవల్ల తెలుస్తోంది.

---

① ఆంధ్ర మహాభారతము - (సంశోధిత ముద్రణము) అనుశాసనపర్వము. పీఠిక. పుట:35.

## సమన్వయం :-

① ఎఱ్ఱన లాక్షణికులు నిర్దేశించిన రీతిలో నాల్గవ గణాద్యక్షరంపై యతిని పాటించాడు. ఉదా:-

అసదృశ తేజుడు బ్రాహ్మణానీక సహితుడై కడఁగి
వసుమతి యందు నధర్మ వర్తులై యున్న మ్లేచ్ఛులను
మసలక నిజశక్తి జేసి - మడియించి ధర్మంబు నిలిపి
వసునిభుం డొనరించు జేసి వాజిమేధము నిష్ఠమెప్పు
(అరణ్య. 4.310)

② నన్నయ 5వ గణాద్యక్షరం పైన యతిని నిలిపాడు

ఉదా:-
ధరణి జరాచర భూత సంఘంబు - లమృతమహిమన్
నరసంబు లొప్పుచు మనికి కలిగిన - యెడారు గర్భ
స్ఫురగ ప్రవర్తిత జీవ సంజీవ - ప్రాణ దేవంబు
తరుణ గాంధర్వునకు నిచ్చె నఖిల లోకహితంబు పొంటె
ఆది. 2.135

③ శాసనంలో పంచమ గణాద్యక్షరయన్నే యతిగా పాటించారు.

స్వస్తి నృపాంకుశాత్యంత వల్లభ సత్యత్రినేత్ర
విస్తర శ్రీయుద్ధమల్లుడనవద్య - విఖ్యాత కీర్తి
ప్రస్తుత రాజాశ్రయుండు త్రిభువన - భరణుండు సకల
వస్తు సమేతుండు రాజులు సలిపెడి భూ - వల్లభుండగ్గి.

④ విశ్వనాథ సత్యనారాయణగారు నన్నయ, తిక్కనల నియమాలను రెంటినీ ఆదరించి మధ్యాక్కరలలో చతుర్థపంచమ గణాద్యక్షరాలపై యతిమైత్రిని పాటించారు.

ఒకనాడు గౌతమునాస్త్రి - వెంద్యాన - వెలనరంగ గాల్చు
ఒకనాడగస్త్య మహర్షి - కుంభజుని - యాదిబల్లారు
ఒకనాడు సాధ్యయువన్ని - యమునకలు - నమిసి వెత్తురుల
మఱియొకనాడు నెలచూలుసంచు - మత్తుల - మంద్రరాక్షసులు

(బాల. అవ. 47)

యతిస్థానాన్ని నియమించటం వల్ల పద్య గమనం తెలుస్తుంది. యతిస్థానాన్ని మారిస్తే పద్యపు నడక మారుతుంది. అంటే పద్యపు నడక తీరునుబట్టి యతిస్థాన నిర్ణయం జరుగుతుంది.

మధ్యాక్కరకు చెప్పిన లక్షణం ఆ పద్యపాదాన్ని రెండు సమభాగాలుగా విభజిస్తుంది. ఒక పద్యపాదాన్ని రెండు సమభాగాలుగా విభజించినప్పుడు, రెండు దళాలలోని గణాలు సమానమైనప్పుడు మొదటి దళం మొదటి అక్షరానికి, రెండవ దళం రెండవ అక్షరానికి యతిని కూర్చటం సహజంగా ఉంటుంది. సాసనం, నన్నయల ద్వారా యతిని పాటించటం వల్ల అఖండత భాసిస్తుంది: మధ్యాక్కరలోని మొదటినాల్గు

గణాలు ఒక్కపట్టుగా ద్విపదవలె చదివి. చివరి రెండు
గణాలు రెండవ పట్టుగా చదివేందుకు వీలుకలుగుతుందనే
ఇదుసుమారి అభిప్రాయం కూడా స్వీకరించబడింది.

# 5. మధ్యాక్కర-యుద్ధమల్లుని శాసనం

మధ్యాక్కరలు మొట్టమొదట మనకు లిఖిత పూర్వకంగా శాసనాలలో కనిపిస్తున్నాయి. గుణగ విజయాదిత్యుని తమ్ముడు యుద్ధమల్లుడు బెజవాడలో కుమారస్వామికి ఒక గుడి కట్టించాడు. ఆ సంగతి చెప్తూ 'మధ్యాక్కరలు' అనే ఛందస్సులో శాసనం వేయించాడు. ఈ శాసనం మల్లేశ్వర స్వామి ఆలయంలో ఉంది. మధ్యాక్కరలు ఈ కాలంలో ప్రచారంలో ఉన్నవి. ఈ శాసన పద్యాలను మొట్టమొదట ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక వారు 1892-93 సం॥లలో 6వ సంపుటంలో ప్రకటించారు. యుద్ధమల్లుని బెజవాడ శాసన కాలం క్రీ.శ. 898-934. ఆ శాసనంలోని మధ్యాక్కరలు ఇవి—

① స్వస్తినృపాంకుశాత్యంత, వత్సల, సత్యత్రి, నేత్ర
విస్తర, శ్రీయుద్ధ, మల్లుం డనవద్య, విఖ్యాతకీర్తి
ప్రస్తుత, రాజాశ్రయుండు, త్రిభువనాభరణుండు, సకల
వస్తుస, మేతుండు, రాజ, సల్కిభూ. వల్లభుం డర్థిఁ గన్న

② పరసంగ, బెజవాడం, గొమర, స్వామికి, భక్తిమై గుడియు
నిరుపమ, యుతస్నప, ధామ్ముం. దెత్తించె, నైగి డెక్కెన, మఱియు

గారగల్గా, కాలలున్న, విడిసి, బృన్దంబు, గానియుణ్డు, వారు
గరిగాత, యబ్బార, కాపి, ప్రచ్చిన, ప్రాపంబు. నాల్గు
(3). వెలయుంగ, నియెబ్బాళ్లు, బిస్సి, మలనుక్తై, విడిసిన, వోల
గలతాన, పతులును, రాజు, పట్టంబు గట్టిన పతియు
నల[illegible], [illegible], వెల్లి, [illegible], నన్నపే, ధంబు
ఘలంబు పె, క్షింబిన, లంగం, బలుపిన, పాపంబు, దమకు
(4) జనమత. [illegible], [illegible], [illegible], [illegible], [illegible]
[illegible], [illegible], [illegible], బెంచ్చుత, [illegible]
[illegible]
గనిమల్ల, న్వైత్రించె, నడియు, మఠంబునుం, గాత్ర్ కే, యునకు
(5) రమణాలా, బెజవాడ, కెల్ల, బెడంగును, రక్షయుం, గాను
న్దమలాల, మల్లప, రాజు, వేలెలు, దానుంగ, ల్పైంచ్చెం
గ్రమంబున, దానికి, కలన, బిడ్డుల్ని, గావెలగ, మూడు
నమరంగ, శ్రీయుద్ధ, మల్లిన్వైత్రించె, నమిత తే, జుండు.[1]

యుద్ధమల్లుని శాసనంలోని విషయం ఇది—

(1) యుద్ధమల్లుడనే రాజు విఖ్యాత కీర్తికలవాడు. సకల వస్తువులు

---

(1) [illegible] ప్రతి 160-161

కలవాడు. అతనికి జయముసగాక.

② ఈవాడు బెజవాడలోని కుమారస్వామికి భక్తుడై గడి మఠము కట్టించాడు. గారగలు కాక మరియొకరు ఇందులో ఉండే కాశిలో చంపినంత ఒట్టు.

③ ఈ ఒట్టును లేసవేసి అప్పుడు ఉండేవారిని ఆ పూరి అధికారులు వారిని వెళ్ళగొట్టాలి. అట్లా చేస్తే అశ్వమేధం చేసినంత ఫలం. చేతపోతే లింగం బిడ్డలు కొట్టినంత పాపం.

④ జనములారా! చేబ్రోలునుండి బెజవాడ యాత్రకు వచ్చిన కుమార స్వామి తామునా-చారు మెచ్చిన ఒకరేడ మెచ్చి ప్రత్యక్షమైన వానికి మల్లడు గడి, మఠము కట్టించాడు.

⑤ బెజవాడకు రక్షగా తమ తాత తాను దాన్ని కట్టించామని ఆయుద్ధమల్లుడు చెప్పాడు.

ఈ మధ్యాక్కరల తర్వాత -

తన ధరుసేనే, వాపబడి, కాచు, నృపతు, లకున్న, . . . .

అనే అసంపూర్ణ మధ్యాక్కర వాక్యముంది.

4వ మధ్యాక్కరకు, 5వ మధ్యాక్కరకు నడుమ -

" దినిఖైబ్రోలు యేలెడు వారి తిరంబొలు వారు

బిందుసాటి గారగలును బెట్టు వేయుగాను జనయాస్థితి

సేకొని కాయుమారె జీవని దారు నిల్పినావారు
స్థితి దప్పి యెడపుట పాపంబు గానీ" ①

అనే వచనం ఉంది.

**5.2. గణభంగ పాదాలు**

శాసన మధ్యాక్కరలలోని పాదాలలో కొన్నిచోట్ల గణభంగం కనిపిస్తోంది. ఆ గణభంగం ఉన్న పదాలు ఇవి-

1వ పద్యం :- మల్లెడ్డి - గగ
కీర్తినే - గగ
రెడ్డినే - గగ

2వ పద్యం :- గామర స్వామి - స
భక్తర్డై - వ
ధావలం - గగ
మార్తంబు - జ
కాసి ప్రచ్ఛిన - గగ

3వ పద్యం :- నలరుంద - సగ
ఫలంబుపే - జగ
లింగం - గగ

---

① వానవాంశ [illegible]
సమగ్రాంధ్ర సాహిత్యం [illegible]

4వ పద్యం :- సుఖకోట్లు కొట్లు - యల

మిన్ను - గగ

బయన్జ్ - జ

గనిమల్ల - సగ

మధ్యంబునం - జగ

5వ పద్యం :- చెడంగును - జల

'గాను' స్వమతాత - గగ

'దానంగ' ట్టింబ్బం - మ

ట్టిం బ్బిం - గగ

(గ్ర)మంబున - జల

సమరంగ - సగ

'మల్లు' క్లైత్రోబె - గగ

మొత్తం సూర్యగణాల స్థానంలో 10చోట్ల 'గగ', ఒకచోట 'స' ఒకచోట 'జ' గణం ఉన్నాయి.

ఇంద్రగణ స్థానంలో 'జల, జగ, సగ, మ' గణాలు రెండుచోట్ల, 'యల, జగ' గణాలు ఒకచోట ఉన్నాయి.

5.3

<u>పరిష్కారం</u> :- జయంతి రామయ్య పంతులుగారు, చిలుకూరి నారాయణరావుగారు, కొమర్రాజు లక్ష్మణరావుగారు, C. రామకృష్ణమా చార్యులు గారు మొదలైన పండితులు ఈ శాసన మధ్యాక్కరలను ప్రకటించటే, వాటిలోని గణభంగాలను వర్ణించారు.

గగ, స, సగ, య గణాలను సూర్యేంద్ర గణాలుగా గ్రహించితే కొన్ని పదాలు పరిష్కారమౌతాయి. మిగిలిన వాటికి దివాకర్ల వేంకటావధానిగారు ఆధునికలిపిననుసరించి సవరణ చేసి చూపారు.

1. మత్తంబు (జ) - మత్తము (న)
2. ఫలంబుపే (జగ) - ఫలముపే (నగ)
3. సులుకొండ్లు (యల) - సులుగొండ (సల)
4. బయన్ని (జ) - బైయున్ని (భ)
5. మత్తంబునుం (జగ) - మత్తమును (సల)
6. బెడంగును (జల) - బెడగును (నల)
7. గ్రమంబున (జల) - గ్రమమున (నల)

5.4 <u>సారాంశం</u> :- సామాన్య సమాచారాన్ని, చరిత్రను తెలిపేందుకు మధ్యాక్కరను శాసనాలలో ఉపయోగించారు. ఆ కాలంలో ఇతర పద్యాలలో లాగా మధ్యాక్కరను కూడా అన్ని రకాల భావాలను

వ్యక్తీకరించడానికి ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఇతర శాసనాలలో ఉపయోగించిన తరువోజ, సీసం మొ॥ పద్యాల లాగా మధ్యాక్కర కూడా కనిపిస్తోంది. పరిచ్ఛిన్నమైన యుగంలో ఉన్నా ఇతర పద్యాలలాగే ఇది కూడా వ్యాప్తిలో ఉంది.

# 6. మధ్యాక్కర - నన్నయ - ఎఱ్ఱన

రాజానుమతంతో విద్వజ్జనుల అనుగ్రహంతో నన్నయ భారత రచనకు ఉపక్రమించాడు. భారతంలో ఆది సభాపర్వాలు, అరణ్య పర్వంలో 142వ పద్యం వరకూ రచించాడు. దానిలో సంస్కృత వృత్తాలతో పాటుగా దేశీయపద్యాలను కూడా రచించాడు. దేశీయ పద్యాలలో మధ్యాక్కరలు కొంత విశేషాన్ని సంతరించుకున్నాయి. ఇవి జాతి పద్యాలు. అక్కరలు ఐదు రకాలు. ఐదు అక్కరలలో మధ్యాక్కరకే తెలుగు సాహిత్యంలో ప్రయోగం ఎక్కువగా ఉంది. దీనిని శాసనాలలో ఉపయోగించారు. నన్నయ ఎఱ్ఱనలు ఉపయోగించారు. శాసనాలలో -5, నన్నయ భారతభాగంలో - 39, ఎఱ్ఱన భారతభాగంలో -1 ఉన్నాయి. దీనిని బట్టి నన్నయ మధ్యాక్కరలను ఎక్కువగా రచించినట్లు తెలుస్తోంది.

## లక్షణ విరుద్ధ పాదాలు :

నన్నయ రచించిన 39 మధ్యాక్కరలలో లాక్షణికులు చెప్పిన - పాదానికి 2ఇం1సూ 2ఇం1సూ అనే లక్షణం వర్తించని పాదాలు కొన్ని ఉన్నాయి. వాటిని గురించి పూర్వ పరిశోధకుల వివరణలు ఇలా ఉన్నాయి.

రేడుగు సీతాపతి! వీరు తమ తెలుగు లో
ఛందో రీతులు అనే పుస్తకంలో అక్కరలను గురించి
చర్చిస్తూ నన్నయ మధ్యాక్కర పాదాలు కొన్ని లక్షణాను
గుణంగా లేవని ప్రకటించారు. వారు చూపిన పాదాలు ఇవి:-

1. తనదివ్యశక్తి నవ్యాశయముల విడిచి - తనుసని నాడు
ఆది. 2-112

2. సంసురు కులమణి 'కర్ణైకధారుణి' - నాథునే సుతుడు
సభా. 2-182

3. అమరంగ ధరుణవు 'రక్షించు (బ్రతి' - నని శత్రులందు
అర. 1-225

4. కలుసకొలరింగియుపాయ 'పూర్ణమున - (గడగి తత్ప్రీ
అర. 1-234

5. అరుణా సరోరుహ 'దళమృదులంబు' - లైన యాత్రరులకి
అరణ్య. 3-299

6. పరగనాకారణాయున 'నిట్టి దు:ఖ' - భారము దాల్చి.
అరణ్య-3-299

7. అంగె నీశాను దిక్కునకు 'నీయమును' - ఉనిల వేగమున
అరణ్య. 3-373

8. లూనేనె నుత్తరము మించు 'ధరణి - యుద్ధ ధరణలుందు
అరణ్య. 4-3

9. 'పదుంత్ర' బోవెడు సుతుల నూర్ధ్వర - బడయుంగ వలదా
10. 'పదుంత్ర' నూర్ధ్వరకెనయగు సుతుల - బడయుంగ వలదా
అర - 3-348

11. నీపరోక్షంబున రాజు 'శావనె' - నెమిసెనిట్లోగ
ఆది. 4-175

12. ఏమేమని మున్న 'పూరించుదమ' రుద్రు - నిందని వెఱచి
అర - 2-255

గిడుగు సీతాపతిగారు పై పన్నెండు పాదాలను చూపించి వీటిని లక్షణ సమన్వయం చెయ్యడానికి ఈ క్రింది మార్గాన్ని సూచించారు. "కన్నడ పిరియకక్కరలను, దానికి సరియైన తెలుగు మహాక్కరలను మొదట నుండవలసిన బ్రహ్మగణము గాని, (సూర్యగణముగాని) తన స్థలము మార్చుకొని రెండవ గణముగా గాని 4వ గణముగా గాని ఉండవచ్చునని లాక్షణికులు చెప్పినారు. అట్లే దాని అక్కరలో 3వ గణమయిన బ్రహ్మ గణమున్ను మధ్యాక్కరలో మూడవగణముగా ఉండు సూర్య గణమున్ను 2వ గణముగానో 4వ గణముగానో ఉండవచ్చు నన్న అనుమతి ఉండెనేమో? ఉండునన్న యెడల 'ఒక్క పదుండ్రు బాలెడు...' అను మధ్యాక్కర (అర-II-348) తప్ప తక్కిన మధ్యాక్కర పాదములన్నీ లక్షణసమన్వయ మగునట్లు చెప్పగలను![1] అని పైన చూపిన 12 పాదాలలో 10 పాదాలకు లక్షణసమన్వయం చేసి చూపారు.

1. తనదివ్యశక్తిసన్మానమునఁ 'విడిచి' - తన్మునినాథు
2. అమరంగ ధర్మము రక్షించు 'క్షితి' - వనికట్లలందు
3. గలుసటెఱింగి యుపాయ పూర్వమున' - గడిగి తత్సిద్ధి
4. అరుణ సరోరుహదళ మృదులంబు' - తైన యుత్తరునో

---

① తెలుగులో ఛందోరీతులు - సీతాపతి, గిడుగు - పుట: 207

5. పరగ నీకారణమున నిట్టి 'దుఃఖి' - భారము దాల్చి
6. అరిగె నీ సాన. దితిజు నను నీ 'యనుజు' - దనిలవేగమున
7. లోనేగె 'నుత్తర'ము మించి ధరణిని - లప్పుడు ధర్మజుండు
8. నీ పరోక్షంబున రాజుగా 'వలయు' - నెమ్మి నిల్వగ
9. ఏమేమి మున్ను పూజింతుము రుద్రు - నిందని వేడ్క
10. నంగరు కుల పాలికరుడై ధారుణి - సాధనీ సుతుడు

'పదుంద్రు బోతైడు....' అన్న పద్యంలో ఉన్న రెండు పాదాలు సమన్వయం కావటంతదని వదిలేస్తున్నా.

## టేకుమళ్ల రాజగోపాలరావు

కన్నడ లక్షణాన్ని అనుసరించి నన్నయ మధ్యాక్కరలను రచించి ఉంటాడని ఊహించారు. దీని వలన 3వ గణము సూర్యగణము గా ఉండవలసినది 'స'గణం గాని, 'గగ'ము గాని కావచ్చు. ఇది కేవలం 3వ గణానికే 6వ గణానికి వర్తించటం లేదు. 6వ గణంలో సూర్యగణ స్థానంలో నన్నయ మధ్యాక్కరలలో గగ, స గణములు లేవు. వీరి ప్రతిపాదనను రిదుగు పేటాపతి " కర్ణాటక లక్షణము ననుకరించి గగమో సగణమో నిల్పవచ్చునని రాజగోపాల రావుగారు చెప్పినారు. వారు చెప్పినది నాకు సమ్మతమే. దానిబట్టి

కొన్ని పాదములు లక్షణసమన్వితములు కాగలవు"(1) అని అంగీకరించి ఈ క్రింది పాదాలను సమన్వయం చేసి చూపారు.

(1) సంగరకులు హాని కరుడై ధారుణిలో - సాధనీసుకుడు

(2) సమరంగ ధర్మువు రక్షిం చుంబ్రీతి - నని గట్రులందు.

## వజ్ఝల చిన సీతారామ శాస్త్రి

వీరు సగ, మ, జగ, యల, జ, జల - అనే ఆరింటినీ ఇంద్రగణాలుగా గగ, స, జ - అనే మూడింటిని సూర్యగణాలుగా పరిగణిస్తే, సర్వయ మధ్యాక్కరలకు లక్షణం సరిపోతుందని భావించారు. 'దీని వలన ఏ వచన వాక్యమైనా మధ్యాక్కర కావచ్చునన్నంత వరకూ అతి వ్యాప్తి దోషానికి ఆస్పదమైనదని(2) గిడుగు సీతాపతిగారు వీరి అభిప్రాయాన్ని విమర్శించారు.

## దివాకర్ల వేంకటావధాని

గిడుగు సీతాపతిగారు చూపిన

---

(1) తెలుగులో ఛందోరీతులు. సీతాపతి, గిడుగు. పుట. ౨౦౫

(2) " " పుట. ౨౦౬.

12 పాదాలే కాక మరి 4 పాదాలను కూడా దివాకర్ల వేంకటావధాని గారు లక్షణవిరుద్ధమైనవిగా గుర్తించారు.

① తనుమధ్య తానాకు 'కన్యక' సురనది - తటమున నన్ను
ఆది. 4 - 141

② భూపాల నీకు నికోమలి యందు - బుట్టిన సుతుడు
ఆది. 4 . 176

③ చలితుడై నిజనాథుడరిగిన దాన - చనియెనన్నార్త
అర. 2-148.

④ వాయు మార్గగగనపాని గమన వేగము - మందమైయుండ
అర. 3-386.

వీటికి లక్షణ సమన్వయాన్ని చూపడానికి దివాకర్ల వేంకటావధాని గారు "అర్థమునకుగాని, నన్నయ భాషా ప్రయోగ పద్ధతికిగాని వైరుధ్యము లేకుండ స్వల్పమైన మార్పు చేసి లక్షణానుగుణముగ సవరించుట కవకాశమున్నది!" ① అని కొన్ని పాదాలను సవరించారు. వారు సవరించిన పాదాలివి-

① తనుమధ్య తానాకు 'కన్య' సురనది-తటమున నన్ను · (కన్యక)

② తనదివ్యశక్తి నపాపములు 'విడ్చి' తన్మునినాథు (విడిచి)

---

① నన్నయ భారతం. వేంకటావధాని, దివాకర్ల. పుట. 914

③ నంగురుకుల హాని 'కరుండు' ధారుణీనాథ నీసుతుడు (కరుడై)

④ కలుగదె 'ఱేంగియు' పాయు 'పూర్వము' కడగి తల్లిబుద్ధి (ఱేఁగియు, పూర్వమున)

⑤ చలితుడై నిజనాథు దరికి 'సందాన' చనియె నన్వార్త (సదాన)

⑥ 'పదుగుర' భూతెడు సుతుల సూర్యుర బడయంగవలతా (పదుండ్ర)

⑦ 'పదుగుర' సూర్యుర కైనయగు సుతుల బడయంగ వలతా (పదుండ్ర)

⑧ పరగ నాకారణ్య'మునవిటుల' దుఃఖభారము దాల్చి (మునవిట్టి)

⑨ మాయావియగువాని గమన వేగంబు మందమై యుండు

(కొన్ని ప్రతులలో నిట్లే యున్నది. అర. పు.130)

⑩ ఆనేగె 'నుత్తరమించి' ధరణీతుడు ధరణిజుండు (ఉత్తరముమించి)

పైపది పాదాలను సవరించి స్వల్పమాత్రమైన సవరణతు లాంగనివిగా మిగిలిన ఆరు పాదాలను చూపించారు.

**కోవెల సంపత్కుమారాచార్య, మాధవశర్మగార్లు**

వీరిద్దరు అవధానిగారు సవరించకుండా వదిలిన పాదాలను ఇట్లా సవరించారు.

| లక్షణ విరుద్ధ పాదాలు | సంపత్కుమారాచార్యగారు | మాధవశర్మగారు |
|---|---|---|
| ① నీ కోర్కెమలయందు | నీ కోర్కెమలి వలన | నీ కోర్కెమల వలన |
| ② రాజులు గావలయు | గావలయు రాజులు | గావలయు రాజులు |

| | | |
|---|---|---|
| (3) ధరణి వురక్షించు ప్రీతి | ధరణి వు ప్రతిరక్షించు | ధరణివు ప్రతిరక్షించు |
| (4) మున్ను పూజించుము రుద్రునిం దని వేడి | పూజించుము మును రుద్రునందని | మున్ను పూజించు ముగ్రునిందని |
| (5) దళమ్ము దలంబు లైన యుత్తరుణో | పత్రమ్ము దులంబు ... నుత్తరుణో | దళమ్ము దులము లైనట్టి యుత్తరుణో |
| (6) నీ యనుము లనిల - | నీ తమ్ము లనిల - | నీ తమ్ములనిల. |

లక్షణ విరుద్ధమైన 16 పాదాలకు పండితులు తమ తమ రీతులలో సూచనలు చేసి లక్షణ సమన్వయానికి యత్నించారు. పూర్వ పండితుల చర్చలను ప్రస్తావిస్తూ — గిడుగు సీతాపతి, దివాకర్ల వెంకటావధానుల సూచనలను మాత్రమే గ్రహిస్తే అని (16) పాదాలు సమన్వయింపబడుతాయనే అభిప్రాయాన్ని ఎస్. ఎస్. రాజు గారు[1] వ్యక్తీకరించారు.

కేవలము మధ్యాక్కరల విషయంలోనే ఇటువంటి లక్షణ వైరుధ్యం కనిపిస్తుంది. దీనికి కారణాలను ఇట్లా ఊహించవచ్చు.

## నన్నయ మధ్యాక్కరలలోని యతిస్థానం

---

[1] తెలుగులో ఛందోవికాసము — శ్రీరామరాజు, వడుపల్లి — పుట : 341

యుద్ధమల్లుని మధ్యాక్కరల యతిస్థానంతో పోలి ఉండడం,
ఎఱ్ఱన మధ్యాక్కరలలోని యతిస్థానం కవిజనాశ్రయ లక్షణాన్ని
పోలి ఉండటం, నన్నయ మధ్యాక్కరలలో కొన్ని పాదాలలోని గణాలు
కవిజనాశ్రయ లక్షణానికి లొంగక పోవడం, నన్నయకు పూర్వం
ఛందో గ్రంథాలున్నట్లుగా ఆధారాలు లభించడం, పాల్కురికి
సోమన ద్విపదకు కావ్యగౌరవాన్ని కల్పించడం, ఉదాహరణ
కావ్య ప్రక్రియను ప్రారంభించడం, ఈ రెంటి ద్వారా దేశిచ్ఛందస్సుకు
విలువను కల్పించడం, నన్నయకు ముందే పద్యం సుప్రతిష్ఠితంగా
ఏర్పడినట్లు తెలియడం, నన్నయ తర్వాత మధ్యాక్కరలకు
ప్రయోగం తగ్గిపోవడం, క్రమంగా తరువోజకు కూడా
ప్రయోగం తగ్గిపోవడం, నన్నయ తర్వాత భారతాన్ని రచించిన
తిక్కన మధ్యాక్కరలు రచించక పోవడం, కవిజనాశ్రయం
లోనూ, కావ్యాలంకార చూడామణిలోను చెప్పబడిన సూర్యేంద్ర
చంద్ర గణాలు కన్నడంలోని బ్రహ్మ విష్ణు రుద్ర గణాలకు సరి
పోతున్నాయి. తెలుగు పద్యాలకు లాక్షణిక సమ్మతమైన
సూర్యేంద్ర చంద్ర గణాలు ఛందోదర్పణ, అప్పకవీయాల్లో చెప్ప
బడ్డాయి. ఇటువంటి కారణాల వల్లనే నన్నయ తరువాత
ఛందస్సులో పరిణామం వచ్చి ఉంటుందని ఊహించవచ్చు.

నన్నయ తరువాత వచ్చిన లక్షణ గ్రంథాలలో నన్నయ మధ్యాక్కరలను లక్ష్య సమన్వయం చేయడం కన్నా వాటిని యథాతథంగా స్వీకరించడం సముచితంగా ఉంటుందనవచ్చు.

# లక్ష్యభాగం

# 7. భారతంలో మధ్యాక్కరలు

తెలుగులోని పూర్వ సాహిత్యాన్ని పరిశీలిస్తే మధ్యాక్కరలను నన్నయ ఒక్కడే మహాభారతంలో ఉపయోగించినట్లు కనిపిస్తోంది. నన్నయను అనుసరించి రచన చేసిన ఎఱ్ఱన అరణ్యపర్వశేషంలో ఒక్క మధ్యాక్కరను రచించాడు. ఆధునిక కాలంలో మధ్యాక్కరకు ఒక విశిష్ట స్థానాన్ని కల్పించింది శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు. మరికొంద రాధునికులు కూడా మధ్యాక్కరలలో రచనలు చేసారు.

## 7.1. వృత్త నిర్వహణౌచిత్యం

కావ్యాలలో వస్తు రస భావాలకు తగిన వృత్తాలను అక్కడక్కడ కవులు ప్రయోగించినట్లు తెలుస్తోంది. సాధారణంగా వర్ణనకు సీస పద్యాన్ని, శౌర్య పరాక్రమాలను వర్ణించేందుకు శార్దూల మత్తేభాలను, చిన్న చిన్న భావాలకు సూక్తులకు కందం, గీతం వంటి పద్యాలను రచించినట్లుగా గమనించవచ్చు. అంటే ఆ వర్ణనకు ఆ పద్యం తగినదని కవులు భావించటమే అందుకు కారణం కావచ్చు. ఇలా రచించాలనే నియమం ఏదీ లేదు. దీనికి భిన్నంగా కూడా కవులు రచించారు. సందర్భోచితంగా వృత్తాలను నిర్వహించటాన్నే వృత్తౌచిత్యం అన్నారు. వృత్తౌచిత్యాన్ని గురించి ప్రస్తావించిన

వాడు క్షేమేంద్రుడు. ఈయన గ్రంథం సువృత్త తిలకం. ఈ గ్రంథంలో ఏయే వృత్తాలు ఎక్కడెక్కడ ప్రయోగించాలో చెప్పబడింది.

ఆరంభే సర్గబంధస్య కథా విస్తార సంగ్రహే
శమోపదేశ వృత్తాంతే సంతః శంసత్యనుష్టుభమ్
వసంత తిలకం భాతి సంకరే వీరరౌద్రయోః
కుర్యాత్ సర్గస్య పర్యంతే మాలినీం ద్రుతతాలవత్.[1]

మొదలైన విధంగా కొన్ని వృత్తాలకు చెప్పాడు. "ఛందో మర్మజ్ఞులయిన వారు రసమును వర్ణనలను దృష్టియందుంచుకొని వానికి తగిన వృత్తములనే ఉపయోగింతురు. శాస్త్ర కావ్యమునందు దీర్ఘవృత్తములను వాడుచుందురు. కావ్య శాస్త్రమునందు వృత్తములు రసమునకు తగినవిగా నుండవలయును. ఒకానొకప్పుడు శక్తిమంతుడగు కవి అయోగ్యవృత్తములను కూడ యోగ్యవృత్తములుగా చేయుచుండును."[2] అని అన్నాడు. కొందరు కవులు కొన్ని వృత్తాలకు ప్రసిద్ధి చెందారు. ఉదాహరణకు కాళిదాసు మందా

---

[1] సువృత్త తిలకం - క్షేమేంద్రుడు. మూడవ విన్యాసం. 16,19.

త్రాంతకు ప్రసిద్ధి. 'సాహేగ పవనాదీనాం వర్ణనే స్రగ్ధరం మతా' అని క్షేమేంద్రుడు చెప్పినా కాళిదాసు శాకుంతలంలో స్రగ్ధరను మంగళశ్లోకంగా రాశాడు. క్షేమేంద్రుని నియమాలకు భిన్నంగా కవుల ప్రయోగాలు అనేకం ఉన్నాయి. ఎన్ని నియమాలు చెప్పినా క్షేమేంద్రుడు కూడా కవి ప్రతిభకే వృత్త ప్రయోగ విషయాన్ని వదిలి పెట్టారు. కాబట్టి కవి స్వేచ్ఛగా వృత్తాలను ఉపయోగించవచ్చు.

## 7. 2. నన్నయ మత్తకోకిలల ప్రయోగం

నన్నయ విశేష వృత్తాలను ఉపయోగించటంలో పాటించిన ఔచిత్యాన్ని గురించి చెబుతూ విశ్వనాథ వారు ఇలా అన్నారు- "నన్నయగారు తమ కావ్యమునందు భిన్న భిన్న వృత్తములు వాడును. వృత్తములు వాడినచోటనెల్ల నర్థమో భావమో విలక్షణముగా నుండవలయును. కథ మారుట, కథలో నొక ఘట్టము యొక్క ప్రత్యేకత మొదలైన ప్రయోజనములనపేక్షించి యే వృత్తములు మారును"[1] "కోపము, పశ్చాత్తాపము, దుఃఖము, ప్రబోధము, పరిదేవనము, అధిక్షేపము, విస్మయము,

---

① ప్రసన్న కథాకలితార్థయుక్తి. సత్యనారాయణ, విశ్వనాథ. పుట: 169.

నింద, స్తుతి, ఉత్సాహము, రతి, విభావ వర్ణనము మున్నగు పెక్కు విషయములందు (నన్నయసూరిచే) అక్కరలు ప్రయోగింపబడినవి. అయినను వస్తురస భావములకు తగిన తీరున ఈ యక్కరలు నిర్మింపబడినవని పరిశీలించి తెలుసుకొనవచ్చును." ① అని మాధవ శర్మగారు చెప్పారు. నన్నయ మధ్యాక్కరలను ఏయే సందర్భాలలో ఉపయోగించాడో చూస్తే మనకాయన రచనా విధానం గోచరిస్తుంది.

## 7.2.1. ప్రబోధము

(1) పాండవులు ద్వైత వనంలో ఉన్న సమయంలో ధర్మరాజు తన సోదరులతో అడవిలోనా క్రూరమృగాలు ఉన్నాయని, వారంతా జాగరూకులై ఏమరక ఉండాలని, శత్రువులు మాయలు పన్ని తమకు అపకారం తలపెట్టవచ్చునని కనుక అప్రమత్తులై ఉండవలసిందని ప్రబోధిస్తాడు. ఈ భావాన్ని నన్నయ ఈ క్రింది మధ్యాక్కర పద్యంలో ప్రకటించాడు.

ఇది మహోగ్రాటవి సింహ శరభోరగేంద్ర శార్దూల
మద గజాకీర్ణంబు దీనిలోన నేమరకుండవలయు

---

① ఆంధ్ర మహాభారతము ఛందః శిల్పము. మాధవశర్మ. పాటిబండ. పుట. 382.

పదియును నుంగాక పరప్రయోగ మాయలు గలవె యిట్టికే
మది నుండునది యున్న నన్నకిట్లను మఘవనందనుండు.

అరణ్య. 1-134.

మహాగ్రాటవి, సింహ, శరభ, శార్దూల మొ॥ పదాలు అడవి యొక్క భయంకరత్వాన్ని తెలుపుతున్నాయి.

(2) పాండవులు అరణ్యంలో ఉన్న సమయంలో ద్రౌపది ధర్మరాజుతో హితోక్తులు పలుకుతుంది. ధర్మజుని ధర్మబుద్ధిని కొనియాడుతుంది. ఆయనకు ఆయన ధర్మమే రక్షగా ఉంటుందని అంగీకరిస్తూనే శత్రువుల పట్ల మరీ అంత క్షమాగుణం పనికిరాదంటుంది. వారితో సంధిగాని, సఖ్యము గాని సాధ్యము గాదని మృదువుగా చెబుతుంది ఈ విషయాన్ని నన్నయ ఈ క్రింది మధ్యాక్కరలో చెప్పారు.

క్షమయ యుండఁ జిత్తంబు నిల్పి నిర్గత కల్మష బుద్ధి
క్రమమున ధర్మువు నంద వర్తిల్లు కరుణాత్మ నిన్ను
సమరంగ ధర్మువు రక్షించు ప్రీతి నని శత్రులందు
శమబుద్ధి సేయంగఁ జనునె నీకు నజాతశత్రుండ

అరణ్య. ప్రథ. 225.

శత్రువుల యందు క్షమాగుణం పనికిరాదని మృదువుగానే ధర్మజుని ప్రబోధిస్తుంది.

3) ద్రౌపది ధర్మరాజుకి కర్తవ్యానుష్ఠానాన్ని చేసేందుకు చెప్పే మాటలు 2 మధ్యాక్కరలలో ఉన్నాయి. తిలల నుండి తైలము, కట్టెల నుండి నిప్పు ప్రయత్నిస్తేనే వస్తాయి. ప్రయత్నం చేయక కేవలం నిష్క్రియుడై దైవాన్ని నమ్మిన వానికి కార్యసిద్ధి లభ్యమౌందా? అనే భావం ఈ క్రింది మధ్యాక్కరలో వెల్లడయింది.

తిలలందు తైలంబు కాష్ఠములయందు దహనంబు నెగ్గ
గలుగుటెట్టొకొ యుపాయ పూర్వమున గడగి తత్సిద్ధి
యొలయుత యుత్సాహవంతుడు వడయు నట్లనుత్సాహ
మొలసి దైవపరుడడి వడయంగను నోపునె యెందు.

అరణ్య. 1-234

దైవకృప కూడా ఉండాలి. దైవము అనుకూలింపక ఎవరూ ఏమీ చేయలేరు. ప్రయత్నం చేయుటమే మన విధి. మనపని మనం చేస్తే దైవం పని దైవం చేస్తాడు. రైతు పొలం దున్ని విత్తనాలు జల్లి పొలాన్ని సిద్ధం చేసి ఉంచుతాడు. వర్షం కురిస్తే పంట పండుతుంది. వర్షన్నుగ్రహించక పోతే రైతేమీ చేయలేడు. తన ప్రయత్నం తాను చేయటం తప్పు. తాను చేయగల దానిని చేయకుండా ఊరుకోవచ్చునా అనే భావాన్ని నన్నయ కింది

మధ్యాక్కరలో చెప్పాడు. కర్తవ్యానికి తోడు దైవకృప కూడా తోడు కావాలనే భావం ఇక్కడ ప్రకటిత మవుతోంది.

కడునిమ్నగా దున్ని బీజములు సల్లి కర్షకుండున్న
దడయక వర్షంబు గురిసి కావించు తత్ఫల సిద్ధి
నడుమ పర్జన్యు డనుగ్రహింపని నాడేమి సేయు
గడగి చేయంగల దాని జేయును గాక కర్షకుడు.

అరణ్య. 1-235.

### 7.2.2. స్తుతి

ద్రౌపది తన పరిభవమును గూర్చి శ్రీకృష్ణునితో చెప్పిన తరువాత కృష్ణుని యొక్క పరమాత్మ తత్త్వాన్ని ప్రకటిస్తూ స్తుతిస్తుంది.

అనివాని వృత్తులై పుణ్యచరిత్రులై యాత్మ ప్రబోధ
వినిహిత చిత్తులై సర్వధర్మార్థ విదులయి తృప్తి
దనరెడు రాజర్షివరులకును, యోగధరులకు సాధు
జనులకు గతి నీవ నిత్య కారుణ్య సర్వశరణ్య

అరణ్య. 1.134

కరుణా పూర్ణుడవు, సర్వలోక. శరణ్యుడవు అయిన నీవే

గలిచి పలిచి అని స్తుతిస్తుంది.

## 7.2.3 వేదన

### 1. తన దుఃఖాన్ని ప్రకటించడం

శకుంతల నిండు సభలో దుష్యంతుడు తనను నిరాకరించినప్పుడు తన దౌర్భాగ్యాన్ని తానే దూషించుకుంటూ శోకవివశురాలై వాపోతుంది పుట్టినప్పుడే నేను తల్లిచే తండ్రిచే పరిత్యజించబడ్డాను. అయ్యో! ఇప్పుడు భర్తచే తిరస్కరింపబడిన దాన్ని అవుతున్నాను. ఇన్ని మాటలెందుకు? ఇది నా విధి, నేను గతజన్మంలో చేసుకున్న పాపం. గతంలో నా నోచిన నోములు ఇలా ఉన్నాయి. లేకపోతే ఇలా ఆత్మీయులైన వారందరిచేతా విడువబడిన దానినై విధివంచితను మిగులుతానా? అని శకుంతల దుఃఖిస్తుంది. శోకాన్ని, దీనాలాపాలను నన్నయ కింది మధ్యాక్కరలో వర్ణించారు.

తనయుక పుట్టిన నాఁడ తల్లిచే తండ్రిచే విడువ
బడితినిప్పుడు పతిచేతను విడువబడియెద నాకా
నుడువులు వేయు నింకేల యిప్పాటి నోములు తొల్లి
కడఁగి నోచితిని గాకేమి? యనుచును గుందె డెందమున.

(ఆది. 4-102)

విడువబడితిని. విడువబడియెద, నడువులు వేయు నింకేల, యిప్పటినోములు (దొల్లి కడగి నోచితినిగాతే' ఇలా తల రాతను గూర్చి తలపోసి తన కర్మను తాను తిట్టుకొని విలపించే ఘట్టం యిది.

## 2. పరుల కోసం దుఃఖించడం

(అ) అర్జునుడు ధర్మజుని ఆజ్ఞానుసారం వెళ్ళి, ఏళ్ళు గడిచిపోయినాయి. కానీ జాడ లేదు. భీముడికి తమ్ముడిని చూడాలనే కాంక్ష మొదలైంది. 'తపసుకోసం వెళ్ళిన వాడు ఇన్నాళ్ళదాకా ఎందుకు రాలేదు. ఇంత ఆలస్యం ఎందుకు అయింది? పార్థుణ్ణి చూడకుండా మనం ఉండలేకపోతున్నాం. క్షణం ఒక యుగంగా ఉంది. అతణ్ణి చూడాలని తహతహగా ఉంది'' అన్న భీముని మాటలను నన్నయ ఈ క్రింది మధ్యాక్కరలో రచించారు.

వేనవేసంబున నరిగి పార్థుండు నిష్ఠతోఁ దపము
మానుగాఁ జేయుచు నున్నవాఁడేల మసలెనో రాక
వాని ధరస్థితిఁ జూసి యున్న యవ్వత్సరములు యుగస
మానంబులైనవి మనకు నతని సమాగమ కాంక్ష.

అరణ్య. 1-392

అరణ్యవాసానికి తమతో పాటు వచ్చిన ద్రౌపది

కారడవిలో కఠినశిలలపై నడుస్తూ తానుకూడా బాధలకు గురి అవుతుంది ద్రౌపది పడే కష్టాలను బాధిస్తాయని హృదయం వ్యక్తమవుతుంది. "ఈ ద్రౌపది అత్యంత సుకుమారి ఈమె చరణాలు అతిమృదువైనవి. కమలముల వంటి పాదాలు అడవిలో కఠినశిలలపై నడిచేటప్పుడు రాపిడి చెంది బొబ్బలు కంది వాచిపోయినాయి. ఈమెకు ఎంతటి కష్టం కలిగింది. ఈమె ఇన్ని కష్టాలను తానితెచ్చుకున్నది నా కారణంగానే కదా! అనే ధర్మరాజుని భావన ఈ క్రింది మధ్యాక్కరలో వర్ణింపబడింది.

అరుణసరోరుహ మృదులంబులైన యుత్తరుణి
చరణతలంబులు గాడిగ రాలపై జనుచునికి చేసి
పరుసంబులై కడునెఱ్ఱనైనవి పదానియు తాఁకి
పరగనాతారణమున నిట్టి దుఃఖభారము దాల్చె

అరణ్య. 3.299

ద్రౌపది అనుభవించే కష్టాలు తనకు బాధాకరంగా ఉన్న సంగతి సరే ఆ కష్టాలకు తాను కారకుడన్న సంగతి ఎక్కువగా బాధిస్తోందని అంటాడు ధర్మరాజు.

## 7.2.4. విస్మయం

(1) అరణ్యవాసంలో ఒకనాడు భీముణ్ణి ఒక

కొండచిలువ పట్టుకుంది. 'భీముడు అసమాన బలోపేతుడు. అట్టి మహాబలశాలి ఒక అజగరానికి పట్టుబడటమేమిటి? ఇది ఎలా జరిగింది? ఆశ్చర్యంగా ఉందే' అని జనమేజయుడు వైశంపాయనమునితో అంటాడు. అసంభవమైన విషయాన్ని సంభవమైనదిగా చూపినప్పుడు కలిగే విస్మయాన్ని మధ్యాక్కర పద్యంలో వర్ణించాడు నన్నయ -

పదివేలగజముల బలముగలవాడు పేర్పెసలాడు
గదనంబు జేసి యనేక యక్షరాక్షసుల నిర్జించి
యదితి సౌర్యమ్న తండ్రైన వాడు వ్యాళాధిపుడేల
పదపడి నిగ్రహీతుండయ్యె దానాకరు పన్నగు చేత

అరణ్య. 4-103

(2) ఋతుపర్ణుడు నలుని రథచోదన నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యచకితుడౌతాడు. మిక్కిలి దూరంగా కనిపిస్తున్న రూపాలన్నీ క్షణకాలంలో సమీపించటం, మరుక్షణంలో వెనుక భాగంలో అత్యంత దూరంలో కనిపించటం - ఇది వేగాధిక్యతకు పరాకాష్ఠ. అశ్వహృదయమనే విద్య తెలిసిన నలుడు రథం తోలుతుంటే ఆ రథ వేగాన్ని చూసి ఋతుపర్ణుడు 'ఇది సూర్యుని రథమా! ఇతడు సూర్యుని రథసారథియైన

ఎనూరుడా?' అని భావించి అబ్బుర పడతాడు. ఆ అద్భుత రథ వేగాన్ని మందగమనం గలదిగా భావింపబడే మధ్యాక్కర ఛందస్సులో వర్ణించి పాఠకుల్ని విస్మయావహుల్ని చేశాడు.

ఎదురను దవ్వుల జూచిన పాదపులెల్ల దక్షణము
కదియగా నవ్వల యంతయును దవ్వాయి కనబడకుండ
నిడి దివేశ్వరుల రథమో యనూరుడో యితడంచుచూపరు
హృదయమునను గడు విస్మయంబందెనిక్ష్వాకుకులుడు.

అరణ్య 2-169.

అసమాస రచన, చిన్న పదాలు, యతిస్థానంలో విరుపుదలల ద్వారా మనోవేగాన్ని మించిన రథవేగాన్ని వర్ణించడం విశేషం.

## 7.25 భయం

నియోగపద్ధతిలో సంతానాన్ని ఉత్పాదించేందుకు వేదవ్యాసుడు అంతఃపురంలో ఉన్న అంబ వద్దకు వచ్చాడు. వచ్చినప్పుడు ఆయనరూపం ఇలా ఉంది. ఆయన తపస్వి. కృశించిన శరీరం కలవాడు. నీలపీత మిశ్రిత వర్ణమైన కపిల వర్ణం గల జీబురు గడ్డం, జడలుకట్టి

దుబ్బుగ ఉన్న జుట్టు, పింగళ నేత్రాలు, సన్నని నల్లని పొడవైన శరీరం. ఇదీ ఆయన రూపం. ఆ తపస్వి ఆకారాన్ని చూడగానే ఆమెకు జుగుప్స, దానితో పాటు భయం కలిగి కళ్ళు మూసుకుంది. ఈ భావాన్ని క్రింది మధ్యాక్కర లో చూడవచ్చు.

అవసరజ్ఞుండయు వ్యాసుడేతెంచె నంతనత్తపసి
కపిల గడ్డంబును గపిల జడలును గపిల కన్నులును
దవిలిన యన్నవ వల్లనైన దీర్ఘంపు దనువును జూచి
యువిద కన్నుంగవ మొగిచి తెలవక యుండె భయమున

ఆది. 4-252.

## 7.2.6 స్వీయపరాక్రమప్రకటనం (ఆత్మవిశ్వాసం)

అర్జునుడు కర్ణుణ్ణి అధిక్షేపిస్తూ అతని పౌరుషాన్ని రెచ్చగొడుతూ పలికిన పలుకులను మధ్యాక్కర లో చెప్పాడు –

విను నీ చెప్పిన వానిలో పల వెవ్వడు గాను
గానీన! సర్వ శస్త్రాస్త్ర విద్యల గడు బ్రసిద్ధుండ
భూనుత! బ్రహ్మాస్త్ర తేజోధికుడ నిన్ను బోరిలో వ్రచ్చ
గానున్న వీరుండ నిందుదక్కి లోగక దక్కి నిలువుము.

ఆది. 7-200

నేను సస్త్రాస్త్ర విద్యాలయందు ఆరితేరినవాణ్ణి. బ్రహ్మ తేజస్సులతో నిండిన వాణ్ణి. నిన్ను యుద్ధంలో ఓడించేందుకు సిద్ధంగా ఉన్నవాణ్ణి అని అర్జునుడు కర్ణుణ్ణి ధిక్కరిస్తాడు.

## 7.2.7. వర్ణనలు

### 1. సన్నివేశ వర్ణన

లక్క యింట కాలిపోయినవారు పాండవులే అని వారణావత పౌరులు భావిస్తారు. ఎందుకంటే ఆ ప్రాంగణంలో చిత్రస్త్ర తన పిడుగురు కొడుకులతో కాలి బూడిద అయింది. పాండవులపై అతిశయ [illegible] భావంగల ఆ పౌరులు శోకిస్తారు. ఈ సన్నివేశం క్రింది మధ్యాక్కరలో వర్ణించబడింది.

పెద్దైన ఘనస్తంబు వాయుదర్పుచే యుబ్బడిలో వడిగ
యేవురు గొడుకులతోడ నందాక యుంతి యాలవ్వ
పావక దగ్ధమై యున్న జూచి యప్పౌరులు దాని
భావించి కుంతియు సుతులు నని శోకపరవశులగుచు.

ఆది. 6-165.

### 2. వస్తువర్ణన

నందినీ ధేనువు వర్ణనను నన్నయ ఈ క్రింది మధ్యాక్కరలో వర్ణించారు.

మృదు రోమములును శంకునిభ కర్ణముతో మెత్తని పలువ
పొదుగును నిడుద చన్నులును గలుగుచక్కై పొలుచు కొమ్ముల్
సదమల శరదిందు శంఖనిభమైన చాయయును గలుగు
మొదవది నిద్దపు సన్నపు పెరదిమ్ము పలు లక్ష్మీ వశమున.

26-7-98.

ఎక్కువ లఘువులుండటం వల్లను, ఎక్కువ సంయుక్తాక్షరములు లేకుండా సరళముగ ప్రయోగింపబడటం వల్ల పద్యంలో మృదుత్వం, సౌకుమార్యం వ్యక్తమౌతున్నాయి. ఈ మధ్యాక్కరలో నందినీ ధేనువు రూపం కళ్ళకు కట్టినట్లు వర్ణించబడింది. ఆ ధేనువు రోమములు మృదువైనవిగా ఉన్నాయి. వెన్నెలవలె శంఖమువలె దానిరంగు తెల్లగా ఉంది. కర్ణములు విశాలముగా ఉన్నాయి. పొదుగు మెత్తనిదై పెద్దదిగా ఉంది. పొదుగుకు అందాన్ని చేకూరుస్తూ పొడవైన చన్నులున్నాయి. కొమ్ములు పొట్టివై అందం ఒలకపోస్తున్నాయి. అటువంటి ఆవు అది.

## 3. కథావర్ణన

దుఃఖకరమైన వశిష్ఠుని మరణాయత్నాన్ని వర్ణించడానికి నన్నయ మధ్యాక్కరల నెన్నుకున్నాడు. ఈ ఘట్టంలో రెండు మధ్యాక్కరలున్నాయి.

వదలక మరణార్థియై యిచ్చ మునినాథవరుడు దానికి
నదిని శతద్రూహ్వతి (ప్ర)వేశించిన నమ్మునినంటి
నదియొండె శతవిధంబులఁ బఱచుట యయి యిప్పలంబయిన
నదియొండె గంగ శతద్రు నామమై యున్నది యొప్పై.

ఆది. 7-121

పై పద్యంలో వశిష్ఠుని మరణవాంఛ, శతద్రు నదికి ఆ పేరు వచ్చుటకు గల కారణం, శతద్రు ఆ మునిని రక్షించుటకు వర్ణింపబడింది. మొదటి ప్రయత్నం విఫలమవగా ఆ ముని రెండవ ప్రయత్నంగా తన అవయవాలను తాళ్ళతో బంధించుకొని ఇంకొక నదిలో దుమకడం. ఆ నది ఆ ముని తాళ్ళను తొలగజేయటం, అప్పటినుండి 'విపాశ' అనే పేరుతో ఆ నది ప్రసిద్ధిగాంచటాన్ని మరొక మధ్యాక్కరలో చెప్పారు.

ఘనపాశముల జేసి యెల్ల యంగముల గట్టి బంధించి
కొని యొకట నది జొచ్చి మునిగినను వంతగూర్చి యున్నది యది
తన దివ్యశక్తిన పాశముల విడిచి తమ్మునినాథు
బనుగానఁ దీరంబు సేరఁబెట్టి విపాశ నాఁ బరగె.

ఆది. 7-122

రెండు నదులలో వశిష్ఠ మహర్షి దుమకటం, రెండు నదులకు పేరు రావటం అనేవాటికి మధ్యాక్కర ఉపయోగించారు.

రుద్రకోటి నామ హేతువర్ణనం కూడా ఇలాంటిదే.

ఏమేము మున్న పూజింపుదుము రుద్రునిందని వేడ్క
లోన మునికోటి దారున్న వీసుడం దాలుతును బ్రేతి
గా మరిలో గోటి రుద్ర రూపములతే గావించె నదియు
భూమి ప్రసిద్ధమై రుద్రకోటి నాఁ బోలుచు వెలంగె

అరణ్య. 2-255

## 7.3. భాషాఛందోంశాలు

### 1. విశేషణపదప్రయోగం.

మధ్యాక్కర పద్యాన్ని అలవోకగా ఎక్కడా కుంటుపడనీయకుండా నడిపి ఎఱ్ఱన పద్యనిర్మాణ నిపుణతను వన్నె తెచ్చిన విధం ఈ క్రింది మధ్యాక్కరలో చూడవచ్చు.

పదివేల గజముల బలము గలవాడు, పొలుపు స్త్రీలోడు
గదనంబు సేసి. యమునేత యక్షరాక్షసుల నిర్జించి,
యుదిత సౌందర్యన్యుడంకైన వాడు, వృకోదరుడు....

అరణ్య 4-103

పై పద్యంలో 2 నామవిశేషణాలు, 2 క్రియా విశేషణాలు వేసి పద్యానికి కొత్త దనాన్ని ఆపాదించాడు.

సమాసించకాత్రైన విశేషణాలను ప్రయోగించి మధ్యాక్కరను రచించిన తీరు ఈ క్రింది మధ్యాక్కరలో చూడవచ్చు.

అనిననివృత్తులై పుణ్యచరితులై ఆలసి ప్రబోధ
వనిహిత చిత్తులై సర్వధర్మజ్ఞవిదులయి . . . .

ధారాశుద్ధి కుంటుపడకుండా అశ్లిష్ట మనోహర సమాసాలతో ఇలా మధ్యాక్కరను నిర్వహిస్తూ వెంటనే అదే పద్యంలో — "రాజర్షి వరులకును, యోగధరులకు, సాధుజనులకు" అంటూ విభక్తిసహితమైన నామవాచకాలను ప్రయోగించాడు.

'వృద్ధు రామములను శంతనునిభ కర్ణములే . . . .'

అనే పద్యంలోను, కపిల గడ్డంబును గపిల జడలును . . . . . . . అనే పద్యంలోను విశేషణాలతో కూడిన రచనను చూడవచ్చు.

## 2. ఆచ్ఛిక పదాలు

" తడయక పుట్టిన నిండు తల్లిచే, దండ్రిచే విడువ
బడితి నిప్పుడు పతిచేతను విడువబడియెద నాకొర . . . .

ఆది. 4-102.

తల్లిచే, తండ్రిచే, పతిచేతను. అనే శబ్దాలలో తృతీయా విభక్తిని

జోడించిన నామాల ఆవృత్తి కారణంగా పద్యానికి సొగసు చేకూరింది. శతాంతాల యొక్క దుఃఖాన్ని వర్ణించే సందర్భంలో విశేషక పదాలను జోడించి మధ్యాక్కరకు జీవం పోశాడు నన్నయ.

## 3. ప్రశ్నార్థక క్రియాపద రచన

ఒకే క్రియను వ్యవధానంగా ఆవృత్తం చేయటం ఒక ప్రత్యేకత.

పదుండ్రు కొడుకుల సుతుల నూర్వుర బడయంగ వలెనా?
పదుండ్రు నూర్వుర కేవయు సుతుల బడయంగ వలెనా?
వదలక వేవురు సుతుల బడయంగ వలెనా? వేవురను
గదియంగ మత్తములు నాకేల వలెనా? కమలాయతాక్షి.

అరణ్య. 2. 348.

ప్రశ్నార్థక క్రియాపదాలతో అంతమయ్యే నాలుగు వాక్యాలను నాలుగు పాదాలలో ఒదిగిపోయేట్లుగా రచించడం పై పద్యంలోని ప్రత్యేకత.

## 4. సంభాషణాత్మక రచన

పద్యగత భావానికి తగిన క్రియాపదాలను ప్రయోగించి సంభాషణాత్మక వాక్యాలతో ఈ క్రింది మధ్యాక్కరను రచించారు.

ఎందుండి వచ్చితి ఋషికుమార!
ఏ నెన్నడు నిట్టి సుందరాకారు మునిసుతు నిందాక జూచి
ఎఱుగను.
ఇందుండుమీరావు అని
కృష్ణమృగచర్మకు నాసనము నందుండగా బనిచె.

చిన్న చిన్న వాక్యాలు నాలుగు రాసి మధ్యాక్కరను రచించిన తీరు పై పద్యంలో గమనించవచ్చు.

సమాస రచన ...

మధ్యాక్కరలలో సాధారణంగా ఎక్కడైనా వ్యస్తపద ప్రయోగమే కనిపిస్తుంది. నన్నయ మధ్యాక్కరల లో కూడా ఇదే లక్షణాన్ని చూడవచ్చు. ద్వైతవనంలో అప్రమత్తులై ఉండాలని ధర్మరాజు తమ్ముళ్ళకు – "ఇది మహోగ్రాటవి సింహశరభోగ్రనాగేంద్ర శార్దూల మద గజాకీర్ణంబు ....." అని చెప్తాడు. ఇటువంటి 2, 3 సందర్భాలు మినహా మిగిలిన నన్నయ మధ్యాక్కర పద్యాలన్నింటిలో అసమాస రచనే కనిపిస్తుంది. సంభాషణలు, సంబోధనలు మధ్యాక్కరలో సులభంగా ఒదుగుతాయని నన్నయ నిరూపించాడు. ఈ రెండంశాలు

సుదీర్ఘ సమాస రచనతో నాగ్గా అంటే అంతే పదాలనే అపేక్షిస్తాయి. అందువల్లే అసమాసరచన పేలవంగా కనిపిస్తుంది.

## అలంకారాలు

సౌందర్య విలసితమైన కవిత్వంలో పాఠకులను ఓలలాడించిన నన్నయ తన మధ్యాక్కరలలో ఉపమాలంకార శోభితమైన పద్యాలు రచించాడు.

"అంగారములు గాను వేడి యుష్ణఫలాలు పోలలత
తుంగ ద్రుమ ప్రకరంబు గయ్యారా విధూమాద్రి కాల్చు
సంగారకారు బోలంగ ....." సభా. 2-182

బొగ్గుల కోసం పూలు పండ్లతో నిండి ఉన్న చెట్లను కాల్చివేసే వాడిలాగా,

"..... సమకట్టినర్థిలో భంబు
సంగురు కులమని కరుడుధారుణో నాధ వినుము"
సభా. 2-182.

నీ సుతుడైన దుర్యోధనుడు దురాశతో కురుకులానికి హాని తలపెడుతున్నాడు అని మొదటి రెండు స్వర పాదాలలో ఉపమానాన్ని, తరువాత ఒకటిన్నర పాదంలో ఉపమేయాన్ని సంఘటించారు.

"తిలలందు తైలంబు ....." అనే పద్యంలో కూడా నువ్వులనుండి నూనె, కట్టెలనుండి అగ్ని ప్రయత్నించి సాధించినట్లు అని పోలిక చెప్పాడు.

దమయంతి చెదికాంతకు తన వృత్తాంతాన్ని తెల్పే సందర్భంలో —

"జలధిపైని మత్స్యంబు జూడనుండి నిర్భయుడయి చనిన
బలికోడు నీడయు బాగె నేను బాయక యరసె..."

అరణ్య. 2-117

పక్షిని నీడవలె అనుసరించడాన్ని ఉపమానంగా చెప్పాడు.

మాంధాత వర్షాన్ని కురిపించే సందర్భంలో —

"తన దివ్య పృథు సాయకముల సామజావలి నేయునట్లు
మేఘ సంచయముల నేసి భూమికి సరియించె వర్షములు..."

ఏనుగలమీదికి బాణాలనేసినట్లు మేఘముల మీదికి బాణాలు వేసి వర్షం కురిపించాడు.

**సమీక్ష**

నన్నయ మధ్యాక్కరలను పరిశీలించి చూస్తే ప్రార్థనము, స్తుతి, వేదన మొ॥ భావాలు సన్నివేశ, ప్రకృతి, కథావర్ణనలు కనిపిస్తాయి. అలంకారాలు, కొద్దిగా

సమాస రచన, ఎత్తుగడ వ్యస్తపద రచన, సంభాషణాంతర్గత రచన కూడా ఈ పద్యాలలో కనిపిస్తాయి. గణానుకూల పద ప్రయోగము. పూర్వోత్తర పాదాల కలయిక కూడా లక్షణమే.

# 8 విశ్వనాథ రామాయణ కల్పవృక్షం మధ్యాక్కరలు

8.1. పరిచయం:- విశ్వనాథ వారు "నేను ఏమి వ్రాస్తానో నేను తెలుసుకొని వ్రాస్తాను. నేను వ్రాసిన దానిని అనంత విషయములు చూపించి వ్రాస్తానని, అనాదినుంచి ఈ దేశంలో ఒకటి జ్ఞానమని పింయుతుంటూ వస్తున్నది. ఈ జ్ఞానం నా పాఠకులకు కల్పించి నేను సఫలుణ్ణై వాళ్ళను జ్ఞానవంతులను చేస్తున్నాననే భావం నాకున్నది."[1] అని తమ రచన గురించి ఆయన ప్రకటించుకున్నారు. దీనివలన రచనలపట్ల వారికున్న నిశ్చయభావం తెలుస్తోంది. నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, నాచన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, తెనాలి రామకృష్ణుడు మున్నగు మహాకవుల లక్షణాలన్నీ కలబోసి పుచ్చుకొని జీర్ణించుకున్నారు. ఆంధ్ర సాహిత్యరంగంలో హిమాలయోత్తుంగ శృంగంగా నిల్చియున్న విశ్వనాథ వారు నన్నయ, తిక్కన తనకావేశించారని చెప్పుకున్నారు. ఆయన రచించిన రామాయణ కల్పవృక్షం కథాకథన వైచిత్రి, లోకచిత్రణ శబ్దచమత్కారదృష్టి, మొదలైన వాటిలో అనంత వైవిధ్యం కలిగిన ఛందశ్శిల్ప విన్యాసాలతో మనకు దర్శనమిస్తుంది.

---

① విశ్వనాథ కవితా వైభవం; నేను-నా సాహిత్య రచనలు. మహతి. పు. 46

నన్నయ మధ్యాక్కరలను విశ్వనాథ ఆదర్శంగా స్వీకరించారు. వీరు తమ రామాయణ కల్పవృక్షంలో 40 మహాక్కరలను, 53 మధురాక్కరలను, 18 అంతరాక్కరలను, 18 అల్పాక్కరలను 306 మధ్యాక్కరలను రచించారు. పద్య సంఖ్యను బట్టి విశ్వనాథవారు మధ్యాక్కరకు ప్రత్యేక స్థానాన్నిచ్చారని తెలుస్తోంది. అంతేగాక తెలుగు సాహిత్యంలో మధ్యాక్కరకు ఒక విశిష్ట స్థానాన్ని కల్పించే ఉద్దేశంతో ప్రసిద్ధి చెందిన దేవుళ్ళ పేర్లతో పది మధ్యాక్కర శతకాలను, అనగా వేయి పద్యాలను రచించి సహస్రముఖముల మధ్యాక్కర ఛందస్సౌందర్యాన్ని ప్రకటించారు. వీటిని అనుశీలించడం ద్వారా మధ్యాక్కర రచనలో విశ్వనాథవారి మార్గం తెలుస్తుంది. మొదట రామాయణ కల్పవృక్షంలో మధ్యాక్కరను వాడిన తీరును పరామర్శించవలసి ఉంది.

## 8.2. వస్తు పరిశీలన

### 8.2.1. వర్ణన

**8.2.1.1. దృశ్యవర్ణన** దేవతలు బ్రహ్మ వద్దకు వచ్చి రాక్షసుల దుష్కృత్యాలను గూర్చి మొరపెట్టుకొనే సందర్భంలో విశ్వనాథ వారు ఒక మధ్యాక్కరను రచించారు. దానిలో రాక్షసులు మున్యాశ్రమాలను విధ్వంసం గావించిన విధం వర్ణింపబడింది. ఆ మధ్యాక్కర ఇది :

ఒకనాడు గౌతము నాశ్రమోద్యాన మొనరంగ గాల్చి
యొకనాడగస్త్య హోమార్చి ఉప్పుని యొండి చల్లార్చి
యొకనాడు గాధేయు వహ్ని యుమునలో నుమిసి నెత్తురుల
మకిలయెతా నెలంచియు నించి మత్రిల మంద్ర రాక్షసులు.

బాల. అవతార. 47

వరుసగా మూడు పాదాలలో పాదాదిన ఒకనాడు అనే పదాన్ని వాడటంవల్ల, పాదాంతంలో అసమాపక క్రియలు వాడటం వల్ల రాక్షసుల దుష్కృత్యాల కొనసాగింపు, ఆగడాల తీవ్రత వ్యక్తమౌతున్నాయి.

**8.2.1.2. వస్తువర్ణన** రాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు ఖరదూషణాది రాక్షసులను సంహరించాడు. రాక్షస వధానంతరము తిరిగి మునిజనుల పుణ్యాశ్రమాలు పూర్వవైభవంతో అలరారాయి. హోమధూమాలు లేచాయి. తీయని వీణారావం సామగానంలాగా వినిపించసాగింది. చల్లని గాలులు వీచనారంభించాయి.

లోలయూతయూపల వెన్నెలతోడి బంధుర వాసనాత్త
ములు హోమధూమముల్ పొలిచె మునిలోక పుణ్యాశ్రమముల
కలిత వీణారావ మధుర క్రమరేఖా సామగాన
మొలసి చల్లని గాలి తరగలూగిస లూగిసతేగాంగ

అరణ్య. పంచ. 458

మున్యాశ్రమంలోని ప్రశాంత వాతావరణ వర్ణన ఇందులో ఉంది.

**8.2.1.3. సన్నివేశవర్ణన.** సీతాపహరణానంతరం రామలక్ష్మణులు సీతాన్వేషణార్థై బయలు దేరారు. దారిలో ఒకచోట యుద్ధం జరిగిన ఛాయలు కనిపించాయి. ఇవిగో విరిగిపోయిన తోరణాలు, ఇదిగో తునిగిన ధనుస్సు, ఇక్కడ ముక్కలైన రథము, ఇవిగో సీత నగలనుండి జారిపడిన కనకబిందువులు అని రాముడు లక్ష్మణునికి చూపిస్తున్న దృశ్యం క్రింది మధ్యాక్కరలో కన్నులకు కట్టినట్లు రచించారు.

కరిచామరగ్రాహిణులు మటెవ్వరో! హేమభూషితులు
శ్రీ చంద్రమ సమైన వదన సీమలు చెలువారు వారు
నీ చక్రమాతులు నడ్డు యిరుసును నీ బండి పలక
క్రాచిన బంగారు ఘూంత కాంత చక్రముగ్గల తీరు

అరణ్య. శబరి - 124

**8.2.1.4. వ్యక్తివర్ణన.** వానర సైన్యం సముద్రాన్ని దాటి లంకానగర ప్రాకార సమీపంలో విడిసి ఉంది. రావణాసురుడు ఒక పర్వతాన్ని ఎక్కి చూశాడు. కపిసైన్యం కనుచూపుమేర దాటి ఉంది. రావణుడు పక్కనే ఉన్న సారణునితో ఈ కపిసేన పరిమాణమెంత? అని అడిగితే అతను లెక్క చెప్పాడు. ఆ లెక్క రావణునికి అందలేదు. అప్పుడు

ఈ కపిసేనలో పెక్కుపేర్పుగలవారిని చెప్పుమంటే సారణుడు కపి వీరులలో చెప్పుకోదగ్గ వారిని గురించి వర్ణించి చెప్పాడు. ఈ కపివీరులను వివరిస్తూ ౨౫ ముఖ్యాతర పద్యాలలో వర్ణించారు. వీనిలో అంగదుడిపై ౨, జాంబవంతుడిపై ౩ పద్యాలున్నాయి.

## అంగదుడి వర్ణన

అకటా! వాలితనూజు డాతడు హేమకాంత మూర్తి
యువరాజ్యందున వాలిముకుటము నుండి తానూడి పడెనన
బాక్రక నాలుగు సంద్రములందు మునకలు పెట్టి
నొక్క జామున జాలువాడు మహాబాహుడు నిర్భయుండు

యుద్ధ. సంఖ్య. 114

ఈ పద్యంలో అంగదుడు వాలికి పోలి ఉన్నాడని చెప్తూ అతని పరాక్రమాన్ని వర్ణించాడు. ఇటువంటిదే దీని తరువాత పద్యం కూడా.

## జాంబవంతుడి వర్ణన

జటిలుడై ధూమ్రవర్ణనకు ననుజాతుండా జాంబవంతుండు
కటికబలము వాడు కృతయుగంబున గడిగిన యసుర
ఘటలను సురబలములను కయ్యాన ఘటలపై గిరుల
ఘటియించి చంపిన వాడు కదలదుగ్ర మహాహవముల

అరణ్య. సంఖ్య. 125.

పై పద్యంలో జాంబవంతుని పరిచయము, పరాక్రమము వర్ణించబడ్డాయి. 126, 127 పద్యాలలో కూడా అతని పరాక్రమము వర్ణించారు. కపి వీరుల శౌర్యాన్ని తెలిపే ఈ ఘట్టంలో వ్యక్తి వర్ణన కనిపిస్తుంది.

### 8.2.1.5. యుద్ధవర్ణన.

యుద్ధ వర్ణనలు చేయడంలో విశ్వనాథ అందెవేసిన చెయ్యి. యుద్ధ స్థాయీ స్వభావాలను కళ్ళకు కట్టేట్లు చిత్రించారు. వీరి వర్ణనలు ఎప్పటికప్పుడు కొత్తగా కనిపిస్తాయి. యోధుల శౌర్య ధైర్యాలను, యుద్ధరంగ వాతావరణాన్ని వర్ణించటానికి విశ్వనాథ ఇతర ఛందస్సులతోపాటు మధ్యాక్కరను కూడా ప్రయోగించి తమ పద్యనిర్వహణ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

### 8.2.1.5.1. సంపాతి ప్రజంఘుల పోరు.

మేఘనాథుడు యుద్ధానికి సైన్య సమేతుడై వచ్చాడు. లంకా నగరం యొక్క ఉత్తర ద్వారాన్ని తెరుచుకొని రాక్షస సైన్యం కపిసేనపై విరుచుకు పడింది. ఇరు పక్షాలకు మొదట దొమ్మి అయి పిదప ద్వంద్వ యుద్ధం ప్రారంభమైంది. ఆ యుద్ధవర్ణన —

సంపాతియనే గపిస్వామిఁ బ్రజంఘు రాక్షసుండెదిరించె
యంపవానను ముందు వానరాధీశు దావానలైన

గాంపిలో నిదుచు బోయు దాశోగ్ర రూక్షాక్షములను
దుంప నాగలి వాలె నసుర తండములు ద్రుతుడయి యేసె

యుద్ధ. సంకయ. ౨౪౦

సంపాతి ప్రజంఘుల పోరు వర్ణితమైంది. రాక్షసమాయలతో చేసిన యుద్ధం దీనిలో ఉంది.

8.2.1.5.2 వజ్రముష్టి, మైందుల పోరు.

మైందుండు వజ్రముష్టియును మేటండు మహిత రాక్షసుడు
కంది యన్యోన్యంబు ముష్టిఘాతములకా యుద్ధమాడ
మైందునినాత తన్నుతన్నె మత్తిల్లి మాట దానవుడు
మైందుండు వానిబట్టి మస్తంబు మలయించి చంపె

యుద్ధ. సంకయ. ౨౫౦.

మైందుడు వజ్రముష్టి పరస్పరం ముష్టిఘాతాలతో చేసిన యుద్ధంలో వజ్రముష్టి మరణించటం దీనిలో వర్ణింపబడింది.

8.2.1.5.3. సుగ్రీవ కుంభకర్ణుల పోరు

యుద్ధం జరుగుతోంది. కుంభకర్ణుని నిద్రలేపారు. వాడు వచ్చి కపిసైన్యాన్ని చిందర వందర చేశాడు. సుగ్రీవుడు ఎదురునిల్చి యుద్ధం చేశాడు. కుంభకర్ణుడు ఒక రాయి ఎత్తి సుగ్రీవుడిమీద వేశాడు. సుగ్రీవుడు మూర్ఛపోయినాడు. మూర్ఛిల్లిన సుగ్రీవుని కుంభకర్ణుడు ఎత్తుకొని లంకలోకి ఎగిరి

పోతుండగా సుగ్రీవుడికి స్పృహ వచ్చింది. పగబట్టిబుస్సుమని తోచే త్రాచుపాముల్లాగా లేచి కుంభకర్ణుని ముక్కును నోటితో కొరికాడు. చెవులను గోళ్లతో పీకాడు —

గలగల కిలకిల కుంభకర్ణుండు కదగి సుగ్రీవు
బలవంతముగ లాగి నేల బడ వైవ వాడునువాట
గల ముక్కులతో చెవులందుగల చెవు తెగనూడివచ్చె
మలకి యసుర నేలబెట్టి మట్టిగింప వానిదలచె

యుద్ధ. కుంభకర్ణ. 380

కుంభకర్ణుని ముక్కు సుగ్రీవుని నోట్లోకి ఊడివచ్చింది. చెవులు చేతుల్లోకి వచ్చాయి. యుద్ధం చేసే వ్యక్తి మానసికస్థితి, అనాలోచిత తరగని జడిలా వెల్లడవుతున్నాయి.

### 8.2.1.5.4 వాలి సుగ్రీవుల యుద్ధం

వాలి సుగ్రీవులిద్దరూ సమానబల, పరాక్రమాలు కలవారని తెలియజేసే విధంగా రచించారో క్రింది మధ్యాక్కర —

రెండు భూధరముల వోలె, రెండు వారిధి తరంబులట్లు
రెండు వరాహములనగ, రెండేచు మృగరాజులట్లు
రెండు వాహినులట్లు రెండు రెండు వార్ధిఖులన్నయట్లు
దండి వీరులు పోరి రన్యాదములు లద్వైత శౌర్యనిధులు.

కిష్కింధ. మాపుర. 399.

వీరిరువురు చేసిన ద్వంద్వ యుద్ధం 10 మధ్యాక్కరలలో అత్యంత మనోజ్ఞంగాను, ఆసక్తికరంగాను వర్ణింపబడింది. [కిష్కింధ. నూపుర. 395-402] యుద్ధంలో ఉన్న వీరుల బల్లెలను చిత్రంగాను పదాలతో చిత్రించారు మధ్యాక్కరలలో. యుద్ధవర్ణనకు తారాస్థాయిగా మాటపై పై ఘట్టాలు చూపడం జరిగింది. ఇంకా ప్రహస్తుడు - నలుడు, అనిప్రభుడు - ద్వివిదుడు, మహోదరుడు - జాంబవంతుడు మొ॥ వారు చేసిన యుద్ధాలు కూడా మధ్యాక్కరలలోనే వర్ణితమైనాయి. యుద్ధవర్ణన చేయడానికి కవులు సామాన్యంగా సమాసభరితమైన మత్తేభ శార్దూలాలను ఉపయోగిస్తారు. కాని విశ్వనాథ తేలిక లలిత పదాలతో మధ్యాక్కరలలో వర్ణించారు. ఇది మధ్యాక్కర పై ఆయనకు గల అభిమానానికి, అధికారానికి నిదర్శనం.

### 8.2.1.6 సూర్యోదయ వర్ణన

కథకు నేపథ్యంగా ఉండే రీతిలో సూర్యోదయాన్ని విశ్వనాథ వారు మధ్యాక్కరలో వర్ణించారు.

వైవస్వతంబైన వెలుగు పొత్తిళ్ళనాభాగంబునందు
శోణవర్ణరేఖతో బాలచె సౌమిత్రి శాంతాప్యమందు
భావించె మేఘనాథుండు బవర మాబటువ యయ్యనిలడు
నావు గింజంత్తైన యేల నంటాగు నావ్యవధంబు

యుద్ధ. ఇంద్రజిత్. 402

ఇంద్రజిత్తు ఒకరాత్రివేళ రథమెక్కి యుద్ధరంగానికి వచ్చాడు. లక్ష్మణాదులు అతనితో రాత్రి అంతా యుద్ధం చేసారు. ఇంతలో సూర్యోదయం అయింది. తూర్పు దిశగా బంగారు కిరణాలతో భానుడు ఉదయించాడు. ఆ కాంతి కాంతులతో కూడిన లక్ష్మణుని ముఖంపై భాసించింది. ఇంత యుద్ధం చేసినా లక్ష్మణుడు నువ్వు గింజంతైనా నొప్పి లేదని లక్ష్మణుని చూసిన ఇంద్రజిత్తు భావించేటట్లు లక్ష్మణుని ముఖమండలం మీద ప్రతిఫలించిన అరుణకిరణ కాంతి ఉంది.

### 8.2.1.7. సూర్యాస్తమయ వర్ణన.

ఇంద్రజిత్తు యుద్ధం చేస్తుండగా చీకటి పడింది. ఆ సమయాన్ని విశ్వనాథ మధ్యాక్కరలో ఇలా వర్ణించారు.

చీకట్లు తూర్పుదిక్కుల రవి వెలగ పశ్చిమ దిక్కుల చెం
చెంకట్లుగా వెలుగుచుండె చదలు జలధరాభములు
రాకాసి పసను బలవు రంజిల్లు రాత్రి జృంభించె
నాకాన తారకల భయము నందిన యట్లు లల్లాడ.

యుద్ధ. ఇంద్రజిత్. 404

పశ్చిమ దిక్కున చీకట్లు ముసురుకుంటున్నాయి. ఆ కాలంలో

మేఘాలు నల్లగా వేలుతున్నాయి. రాక్షస సేనకు రాత్రివేళ బలం విజృంభింప సాగింది. ఆ రాక్షస సేనా విజృంభణ చూసి భయపడి కంపిస్తున్నాయా అన్నట్లు తారకలు మినుకు మినుకుమని అల్లాడుతున్నాయి.

## 8.3. కథాగమనం

### 8.3.1. పరశురామ గర్వభంగ ఘట్టం.

శ్రీరాముడు శివధనుర్భంగం కావించాడు. సీతారాముల వివాహానికి రంగం సిద్ధమైంది. దశరథుడు బంధువులతో, మంత్రి పురోహిత సామంతులతో మిథిలానగరానికి వచ్చేశాడు. అప్పుడు పరశురాముడు వచ్చి ముంగిట నిల్చి ధనుష్టంకారం కావించాడు. ఆ సన్నివేశాన్ని విశ్వనాథ మధ్యాక్కరలో వర్ణించారు.

సానంద పరిణయ సాధు సామ్రాజ్య సంభాషణముల
బూని వశిష్ఠుల గూర్చి భూపతి ముస్థకై పలుక
గా నెంచులోన ముంగిటను ఘనమేఘ గర్జయునాగ
ధానుష్క ధనురుగ్ర రావ ధార్ష్ట్యంబు దర్పంబు లొలచె

బాల. ధనుష్షు. 386

పరశురాముడు కేరుటకు ప్రవేశించి — "ఎవడురా శివుని విల్లు పువ్వు లాగా ఎత్తి ముక్కలు చేసినవాడు? ఆ మొనగాడు ఎవడురా?

అని ప్రశ్నించే విశ్వనాథ మరొక మధ్యాక్కర రచించారు-

ప్రమథులు కైలాసనాథ పాద సంబంధ మస్తకులు
ప్రమథులు కోప ప్రభావ పాటిత స్వర్గ్య మస్తకులు
ప్రమథులచే "నాశ" ప్రకటరావము పలికించునట్టి
యముడు జాలని క్షత్రబంధు వెవడురా? యెవడురా వాడు?

బాల. ధనుస్సు. 407

అని విజృంభించి మాటలాడే పరశురామునికి నమస్కరించి శ్రీరాముడు ఆ శివధనుస్సును విరిచిన వాడిని నేనే అని సమాధానం మధ్యాక్కరలో చెప్పుడు -

ఎవ్వడు ప్రమథుల నేల హేరంబు ప్రాకారియయ్యె
నెవ్వని కతమున స్వామి దృక్కతి యింతగా విచ్చె
నెవ్వడు శివఫాల విధృతి హేతువై యెగసెనో వాడు
క్రొవ్వి శివద్రోహ పక్షము కాన్పట్టి కోడెదు నేను.

బాల. ధనుస్సు. 413.

పరశురాముని ప్రవేశం, ఆయన ఆకారవర్ణన, పరశురామునిప్రశ్న, దానికి రాముడిచ్చిన సమాధానం మధ్యాక్కరలోనే ఉన్నాయి. రాముని సమాధానం విన్న పరశురాముడు సంతోషించి శివధను ఖండనం ఎట్లా కావించావో ఆకథ విన్పించమని అడిగితే, రాముడు మళ్ళీ మధ్యాక్కరలో ఇట్లా జవాబిచ్చాడు -

చేతిలో బాణి జ్యాకోటి జెండించు జెట్టెంతవిల్లు
చేతిలో నాడుగునా? లక్ష్మీ పిడ్డి తజ్జమ్మగ మెట్టు
చేతిరు? మంజూష నేరహించిన యీపెద్దవిల్లు
చేతలారికతని గాంచోలు చేతిలో ఛిన్నమై విరిసె.

బాల. ధనుస్సు. 418.

ఈ పలుకులు పరశురామునికి మళ్ళీ కోపం తెప్పించాయి. "రాయితే ఈ వైష్ణవ ధనుస్సు ఎక్కుపెట్టి, బాణం విడు. అలా చేసావా నీతో ద్వంద్వ యుద్ధం చేస్తాను" అన్నాడు. ఈ మాటలు ఇతర వృత్తాలలో ఉన్నాయి. అప్పుడు దశరథుడు, వశిష్ఠుడు, జనకుడు, లక్ష్మణుడు భార్గవరాముణ్ణి అనునయింప జేస్తూ పలికిన పలుకులు కూడా మధ్యాక్కరలలో వ్రాయబడ్డాయి. ఇవి కథాగమనానికి ఒక మలుపు ఇచ్చేందుకు దోహదాలుగా ఉన్నాయి. రాముని సమాధానం కథాగమనానికి సంబంధించినది కాగా దశరథుడు మొదలైన వారి పద్యాలు కథాగమనంలోనే ప్రార్థనా పూర్వకాలై ఉన్నాయి. అదే ఘట్టంలో వారి అభ్యర్థనను నిరాదరిస్తూ పరశురాముడు. రామునికి తనవద్దనున్న హరివిల్లు హరువిల్లునకు ధీటయినదని తన వింటి ప్రాశస్త్యాన్ని చెప్పాడు. ఈ సందర్భంలో విశ్వనాథ మధ్యాక్కర రాశారు–

నీ విఱిచిన యట్టి విల్లు నీశ్వర నిభృతాంగు మెఱిశి
కై వేల్పు లిచ్చిరి త్రైపురాసుర పరిశా దాహమున
నా వింటి కెనఁ జేసె దేవుఁ డా వింటి దసి ఝూఁకావిల్లె
యీవు వంచి శరమ్ముగాని యెక్కుదు ముద్దివైష్ణవము

బాల. ధనుస్సు. 434.

పరశురాముడు తన గాథను రామునికి వినిపించు ఘట్టంలో —

గాడ్డంట నర్జును పొగరు కోదండ కోటి నిష్ఠ్యూత
ముక్తిన శరపాళి వాని యుదురు సైన్యోద్ధతి నార్పి
గిట్టి దాలకోని యుంటి కలిగిన నన్నుఁ గిర్తించెఁ దల్లి
గద్దనే తెదు రాజుఁ జంపఁగా దని కలఁగె మా తండ్రి

బాల. ధనుస్సు. 462.

తెన్నాలు సమాధి గతుఁడయి కైవల్యబుద్ధి
నున్న మా తండ్రి మస్తకము నరియోట నుడుకుమాయమ్మ
మున్నుగాఁ బలుపలుఁ గోసి ములుపొరుత పోయిరి తల్లి
నన్ను రామా! రామా! నాయనా! నాయనా! యంచు నేడ్వ

బాల. ధనుస్సు. 466

ఈ రెండు మధ్యాక్కరలను కథా పర్యవసానంలో మంచి ఘట్టాలుగా ఎంచి ప్రయోగించారు. శ్రీరాముడు పరశురాముని అర్థం చేసుకొని చెప్పిన ముఖ్యమైన మాటలను మధ్యాక్కరలోనే రాశారు —

నీకెరగలేక కాద్భుతంబు నీవనె నృపలోకమెల్ల
సాకసా నిర్వాది యొకర్ణసారులు చంపంగవసునె
చేకొని తలచిన యంత చేయంగ చేవయు వలదె
కాంత నీకింత కోపమ్ము గలిగించు కారణంబుండె

బాల. ధనుస్సు. 473.

పరశు రాముడు శ్రీరాముడికి ధనుస్సు ఇచ్చి ఎక్కుపెట్టమనే ఘట్టం తర్వాత ఒక ముఖ్యమైన మలుపు –

నీ వెక్కుపెట్టరవేని నీ క్రింద నేనోడినట్లు
యావల శరమేయుకుందా? యప్పటి యామాటు-చాటు
శ్రీ వైష్ణవము మహాధనువు చేతికిచ్చెదను కైకొనుము
నీ విశ్వమోహన కరము నిరిక్షించు వీరదాకార

బాల. ధనుస్సు. 476.

శ్రీరాముడు పరశురాముడందించిన వైష్ణవ ధనువును స్వీకరించి బాణం సంధించి, బాణాన్ని ఎవరికి వేయమంటావని అడిగేది మరొక ముఖ్యఘట్టం. ఇకఁడ రెండు మధ్యాక్కరలున్నాయి.

బ్రాహ్మణుండవు నినుగూర్చి బాణంబు పరిగింపరాదు
జిహ్మగమ్మున నీపదంబు ఛేదింపఁ జింతింతునొండె
బ్రహ్మలోకము తీవ్ర ఘనతపంబునఁ బడించినవియు
జిహ్మగంబుల నుగ్రశరము చేతను ఛేదింతునొండె

బాల. ధనుస్సు. 484.

గాధిసంతతికి నీవుగాని దక్కలుంచుట్టమవుదు
సాధించి యుద్ధాన నిన్నుఁ జంపంగ జాలను నేను
వేధించి నీపాదములను విశిఖమ్ము విడువుమంచనేదా?
సాంఘుభవత్తపోలోక సంతాన సంహారమనేదా

బాల. ధనుస్సు. 485.

పై రెండు ముద్రాకరలు రామబాణమహిమను తెలియజేసేవిగా ఉన్నాయి. రాముని ప్రశ్నకు పరశురాముని సమాధానం ముద్రాకరలలోనే ఉంది.

కేవలము తపస్సుచేత గెలిచిన కీర్తిలోకములు
నీవు ఛేదింపుము బాగు నీకుగాని సుంత తగదు
నీవు చేవిల్లందినప్పుడె నీవు శాక్షివటంచు నేను
భావమందెతిగితిఁ బరశుపత్రశోభానేత్ర యుగళ

బాల. ధనుస్సు. 489.

వదలుము శరము మహేంద్ర పర్వత ప్రత్యంతగాత్రిఁ
గదలుదు నేను మనోజ్ఞ కల్హార కమనీయనేత్ర!
వదలుము శరమన్న వదలె బాణంబు బాలరాఘవుడు
కదలెఁ బరశురాముఁడంత గమన వేగ చటుల మూర్తి

బాల. ధనుస్సు. 491.

పరశురాముడు వెళ్ళిన తరువాత దశరథుడు రాముని ముద్దాడి—

కల్యాణపీఠంబు మీఁద గండంబు గడచివచ్చితివి
శల్పంబు పరశుధ ఘాతముల చదురదృష్టమున నాడ్డితివి

కల్యాణరామ! నా గర్భతంతువంబు! కన్నార తండ్రి!
బాల్యంబునందె గండములు పాసి ప్రాంబ్రతికిన బిడ్డ!

బాల. ధనుస్సు. 495.

అని గండం గడిచి బయటపడిన తన బిడ్డను చూచి ఆనంద బాష్పాలు రాలుస్తాడు.

భార్గవ రాముని వల్ల క్షత్రియులు తలెత్తలేక పోయిన ఘట్టం పరిసమాప్తమై మరల క్షత్రియులు పూర్వ వైభవంలో తలెత్తుకొని తిరిగే స్థితిని కల్పించిన ఘనత శ్రీరామునిదే అని కొనియాడుతూ —

లోకంబునందు రాజన్యలోకంబు లోకువై పోయె
నే కదా! భృగురాముని నామ మింత యెందేని విప్పడిన
నీ కటంబున నింతను దలయెత్తి యెందేని యుండిదుగ
మాకయ్యెనో రామచంద్ర! మన్నించి మా దెస జూడు:

బాల. ధనుస్సు. 499.

బంధువులు చెప్పిన పై మాటలు మధ్యాక్కరలుగా ఉన్నాయి. ఈ ఘట్టానికి ఇదే ఫలశ్రుతి. ఇలా 'పరశురామ గర్వభంగం' ఘట్టం అంతటా విశ్వనాథ వారు మధ్యాక్కరలను ఎక్కువగా ప్రయోగించారు. ఈ విషయాన్ని విశ్వనాథ వారు — "ఈ ఘట్టములో మధ్యాక్కరల బాహుళ్యము కలదు. జాగ్రత్తగా చూచినచో పరశురాముడు ప్రధానముగా మధ్యాక్కరలనాశ్రయించుచున్నాడు. అతని నెదిరించి మాటాడిన వారెల్లరు మధ్యాక్కరలు వాడినారు."① అని పరశురామునికి మధ్యాక్కరకు సంబంధం ఉందని రాశారు. పరశురామ, శ్రీరాములు సమానులన్న విషయాన్ని తెలపడానికి సమాన వృత్తాలు వాడినట్లుగా

① కల్పవృక్ష రహస్యాలు — సత్యనారాయణ, విశ్వనాథ. పుట: 131

ఈ క్రింది వాక్యాలవల్ల తెలుస్తోంది. "తదుపరి రెండు మధ్యాక్కరలు కలవు. మొదటిది పరశురాముని వాక్యము. రెండవది శ్రీరామచంద్రుని వాక్యము. దానికిది సమాధానము. అందుకనియే సమాన వృత్తము." (1)

ఈ ఘట్టంలో దశరథుని నోటివెంట మొదటిసారిగా భయముతో ఒక మధ్యాక్కర వచ్చింది. తరువాత ఆంత ఘట్టం జరిగేంతవరకు ఆయన నోటివెంట మాట రాలేదు. దీనవదనుడై ప్రాంజలించి అభయమిమ్మని ప్రార్థించి భీతమనస్కుడై ఉంటాడు. పరశురాముడు వెళ్ళిన తరువాత లక్ష్మణుడు పిలువగా వచ్చి రాముని ముద్దాడి మరొక మధ్యాక్కరను ప్రయోగించాడు. భయపడినవేళ భయము తీరినవేళ ఆయన మధ్యాక్కరనే చెప్పాడు.

పరశురాముని వల్ల కలిగిన భయము రాజలోకానికి పూర్తిగా తీరిపోయిందనే విషయాన్ని తెల్పడానికి కూడా మధ్యాక్కరే ప్రయోగింపబడిందని విశ్వనాథ చెప్పారు. "చివరకు రాజబంధువులు కూడ మధ్యాక్కరనే వాడుదురు. "లోకములనందు రాజన్యలోకము" అన్న వృత్తము పరశురాముని భయమంత పూర్తిగా తీరిపోయినదని అర్థము." (2)

పరశురాముని పరుష వాక్కులను ప్రకటించటానికి రాముని వినయపూర్వక సమాధానానికి, రాముణ్ణి అర్థం చేసుకున్న పరశురాముని భావప్రకటనకు, పరశురాముడు తన చరిత్రను ప్రకటించటానికి, రామ పరశురాముల సంభాషణకు, బంధువులు రాముని కీర్తిని కొనియాడడానికి ఇటువంటి ఉదాత్త విషయాలను

---

(1) కల్పవృక్షరహస్యములు. సత్యనారాయణ, విశ్వనాథ. పుట: 131

(2) " " " పుట: 132

ప్రకటించడానికి మధ్యాక్కరను రచించినట్లు తెలుస్తోంది.

కథాగమనానికి సంబంధించి ఇంకా సీతాన్వేషణ ఘట్టంలో లేదా ఒక కీలకమైన ఘట్టంలో మరికొన్ని మధ్యాక్కరలను రచించారు.

## 8.3.2. సీతాపహరణ ఘట్టం

రావణుడు సీతను అపహరించి తీసికొని పోయేటప్పుడు సనాతనులు తదితర దేవతలు, కేవలభావస్థితులు, విచారకాని స్థిరూపులు తమ మనోభావాలను విశ్లేషించిన రీతిని విశ్వనాథ 17 మధ్యాక్కర పద్యాలలో పరమ రమ్యంగా కూర్చి కథాగమనానికి వన్నె తెచ్చారు. ఉదాహరణకు రెండు పద్యాలు:

ఈ పురుషుండు నీస్త్రీయు నిద్దరే యింతియు బతియు
నే పురుషుండు నే స్త్రీయు నెందుకా ఎలకాలందు.
ఆ పురుషుండు నా స్త్రీయు నా దేశ మాకాల మావి
ధా పరిస్థితులును తద్విధాన సంబంధ జీవకళలు.

అరణ్య. జటాయువు 237

స్త్రీ బలాత్కారాపహరణ ప్రవృత్తి నెట్టి జీవులో యే వ్య
ధా బుద్ధులో యే యనూహ్య ధర్మ పథ భ్రష్టులో త్రి
ధా బద్ధ నిత్యభావనలో దారుణాలోచనలు నిందుడుగా
స్త్రీ బంధురమ్ము మర్యాద సిగ్గు దాక్షిణ్యమ్ము చచ్చు.

అరణ్య. జటాయువు - 249

ఇది కథాగమనంలో అత్యంత ముఖ్యమైన ఘట్టం. సీతనెత్తి కొని పోతున్న రావణునితో యుద్ధం చేసి జటాయువు నేలకూలాడు. సీత అటూ ఇటూ పరుగులు తీసి తప్పించుకో జూసింది. రావణుడు వెన్నంటి ఆమెను పట్టుకున్నాడు. ఆ ఘట్టంలో సమస్త ప్రకృతి విలవిలలాడిపోయింది. రావణాసురుడు సీతను అపహరించడం అనే మూర్తమైన ఘట్టాన్ని, అధర్మం ధర్మాన్ని మింగేస్తుందనే అమూర్త విషయానికి పోలికగా చెప్పారు. అంతేకాక రామాయణకాలంలో రాముని (స్త్రీ) బలాత్కారం అనే విషయానికి సూచనగా కూడా ఉంది. అధర్మాన్నెదిరించగల శక్తి ఉన్న దేవతలంతా చూస్తూ ఊరుకున్నారు. తాను అల్పశక్తిగల జటాయువు మాత్రం అధర్మాన్నెదిరించి గెలవలేక మరణిస్తాడు. భవిష్యత్కాల సూచన దీనిలో ఉంది.

కపిసేనలను సుగ్రీవుడు సీతాన్వేషణకై పంపిస్తూ నాలుగు దిక్కులకు వెళ్ళేవారికి ఆయా దేశాల గురించి చెప్పడం, కపివీరుల పరాక్రమాలు యుద్ధకాండలో వర్ణించబడ్డాయి.

## 8.3.3. భగవంతుని అభయహస్తం

రావణుని వలన బాధలు భరించలేక దేవతలు విష్ణువుతో మొరపెట్టుకున్నారు. వారి విన్నపం దాదాపు 100

పద్యాల ద్వారా వివిధ వృత్తాలలో సాగింది. అప్పుడు శ్రీహరి దేవతలకు అభయ ప్రదానం చేయడం మాత్రం మధ్యాక్కరలో ఉంది.

దశరథ క్ష్మాత్రిశ గర్భ ధాత్రి నందనుఁడనై పుట్టి
దశకంధరుని కంఠనాళ దళన కృత్యంబుననే చెర్చి
దశసహస్రాబ్దములకు ధరణీ ధర్మ సంధానంబుఁ జేసి
ప్రశమితాసురుఁడనై మీఁదు బాములు బాయంగఁ జేతు.

బాల. అవతార. 102.

అసమైన రక్తరుచిచే పెర్చి యధిక సుర్యామందింప
వెసఁ జిన్నరక్తరుచిచే పిన్న పిన్నవౌ వేళ్ళుల మీఁదఁ
ప్రసరింతు తమ బాహు పంచిమ వార్శోరఁ బ్రైచిన్నయెల్ల
గసిదీర మర్దింతు దైత్యకంఠ, సంఘాతంబు లరల.

రామాయణ కావ్యంలో రాముడు నాయకుడు. నాయకుని పుట్టుకకు కారణభూతమైన ఒక ఘట్టంలో రామాయణ కథకంతటికీ మూలభూతమైన పద్యాన్ని మధ్యాక్కరలో వ్రాయటం విశేషం. మొదటి పద్యంలో ప్రతి పాదాంతంలో అసమాపక క్రియను వాడి, నాల్గవ పాదాంతంలో మాత్రం 'చేతు' అనే నిశ్చయార్థక క్రియను వాడటం వల్ల భగవంతుని కృత నిశ్చయత్వం వెల్లడౌతోంది. ఈ ఘట్టానికి

సంబంధించి విశ్వనాథ వారు — " ఈ రామాయణము మధ్యాక్కరలన్నీ తెలుగు ఛందస్సునకు మంగళ భూమి. ఇది భగవంతుని వాగ్దానము. ఆయన తెలుగుఛందస్సులో సమాధానము చెప్పినాడు. ఈ గ్రంథమంతటను ప్రధానముగా తెలుగుజీవితము తెలుగుల యాచారములుండును. అన్నిపాత్రలు తెలుగువారివలె నటించును. ఇది మధ్యాక్కరలలో సూచింపబడినది."[1] అని చెప్పారు. పై వాక్యాలను బట్టి వీరు మధ్యాక్కరను దృష్టిలో ఉంచుకొనే రచన చేసారని తెలుస్తోంది. మధ్యాక్కర దేశిఛ్ఛందస్సుకు చెందినది కావటం చేత దేశీయాలైన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, మనస్తత్వాలు మొదలైన దేశిలక్షణాలన్నీ మధ్యాక్కరలలో ప్రకటించి ఔచిత్యాన్ని పాటించారు.

## 8.4. భావప్రకటన

"ప్రాక్పశ్చిమగీతమున రసము వేయిరెట్లుగాప్పది నవకథాకృతిని మించి"[2] అని చెప్పుకొని రామాయణమును ఒక రసవత్కావ్యముగ తీర్చిదిద్దిన. విశ్వనాథ రసనిష్పత్తి కొరకు మధ్యాక్కరలను వ్యవహారభాషతో, లోకోక్తులతో శోభితం చేసి సౌందర్యా

---

1) కల్పవృక్ష రహస్యాలు. సత్యనారాయణ, విశ్వనాథ. పుట: 42

2) రామాయణకల్పవృక్షము. (బాల) " " పుట: 1

పేతమైన విలక్షణతను సమకూర్చారు. రసపోషణకు మూలమైన భావ ప్రకటనకు మందగమనయుగల మధ్యాక్కర ఎట్లా ఉపకరించిందో విస్తృతంగా చేసిన పరిశీలన ఇది.

**8.4.1. క్రోధభావం** శివధనుర్భంగము కావించి శ్రీరాముడు సీతను పరిణయమాడబోయే సమయంలో పరశురాముడు ఒక చేతిలో గండ్రగొడ్డలి మరొక చేతిలో వైష్ణవధనువు ధరించి మహోగ్ర భావంతో ప్రళయకాలానల స్వరూపంతో దుస్సహమమై తేరిపారచూడలేని వెల్గుని కాంతులతో వచ్చి నిల్చుని, అందరూ నతమస్తకులై అధిక భయముతో భక్తితో అర్ఘ్య పాద్యములీస్తే స్వీకరించి "కైలాసనాథుడయిన శివుని విల్లు విరిచిన ఆ వీరుడెవడురా! అని అడిగే ఘట్టంలో వ్రాసిన మధ్యాక్కర పద్యంలో క్రోధపూరితుడైన పరశురాముని స్వభావ ప్రకటన కనిపిస్తుంది.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . .
ప్రమథుల చేతఁ "హా" ప్రకట రావమ్ము పల్కించినట్టి
యముడ జాలని క్షత్రబంధువెవఁడురా! యెవఁడురా వాఁడు?

బాల. ధనుస్సు. 407.

ఇటువంటి భావం మధ్యాక్కరలలో మరెక్కడా కనిపించదని చెప్పవచ్చు.

**8.4.2. రతి** రామలక్ష్మణులు సీతాన్వేషణ చేస్తూ కబంధుని సూచననను సరించి పంపాసరస్సు యొక్క తీర ప్రాంతానికి రాగానే అక్కడి చల్లని పిల్లగాలులు, తరులతా సుమాదులు, పచ్చని చెట్లు, తుమ్మెదల ఝంకృతులు, తళుకు బెళుకు మనే సీతాకోక చిలుకలు మొ॥ వాటి కారణంగా సీతావిరహార్తుడైన రాముని హృదయంలో సీత ఎడబాటు వలన ఏర్పడిన బాధ కొంత తగ్గినట్లుంది. ఆయన కళ్ళలో విలాస సన్నని కోమల భావరేఖ కనిపించింది. అదనెరిగిన మన్మథుడు రామునిపై పుష్పబాణం సంధించి విడిచాడని చిన్నపినాథ పరమ సుందరంగా ఒక మధ్యాక్కరలో రచించారు.

మొదలోని దులసి పేరాకటి, మెత్తని మును విభూతి,
వడి దియ్యవిల్లుని కుసుమబాణుండు బాణంబు చివర
సడలు రేకుల తమ్మిపూవు సంధించి, క్ష్మాసుతావిరహ
జడుమీద రామునిమీద ఝల్లివల్లి సారించి విడిచె

అరణ్య. శబరి. 332.

ఉదాద్యక్షరం యతిస్థానంగా స్వీకరించడం, చిన్నచిన్న పదాల పొందిక, పరుషాక్షర పద ప్రయోగ రాహిత్యం, కుసుమబాణుడు, తమ్మిపూవు మొ॥ పదాల ప్రయోగం - వీటివల్ల కోమలమైన రతిభావం వ్యక్తమౌతుంది.

8.4.3. శో/50 శ్రీరాముడు వేసిన బాణం వాలి వక్షస్థలాన్ని తాకగానే ఘోరాశని పాతం వల్ల కనకమయ పర్వతం వ్రయ్యలై ముక్కలు ముక్కలై పడిపోయినట్లు వాలి నేలకూలాడు. కపిరాజ్య మంతా దుఃఖసముద్రంలో మునిగిపోయింది. అందరూ పెద్దగా రోదనలు చేయసాగారు. వాలిని వధించిన రాముణ్ణి చూసిన వాలి భార్యకు కోప దుఃఖ గౌరవ నిరాదరణ భావాలన్నీ నేత్రాలలో ఉద్దీప్తమైనాయి. వాలి కళేబరాన్ని వాహకులు శిబికపై తీసికొని పోయే సమయంలోను, వాలి దేహాన్ని చితిపై కాల్చేటప్పుడు ఆమె గట్టిగా విలపించింది. అంగదుడు, సుగ్రీవుడు విలపించారు. ఇంతకుముందు కపిలోకం అంతా గుంపులు గుంపులై ఊరేగిన దానికి రాత్రంతా దుఃఖించారు. ఈ విలాపాలన్నింటినీ మధ్యాక్కరలలోనే రాసారు.

## 8.4.3.1. తారావిలాపం

ఓ మహారాజ! నీకు నాకనాటి యువిదను నాకు
స్వామి! తీరె ఋణంబు నీవు చనినావు స్వర్గభూములకు
నా మనోనాథ కాకుత్స్థ నాథ! దుర్వారాచ శైల
రామేయ వహ్నిదగ్ధ! మహావీర! యతిలోక సార్వ!

కిష్కిం. గజ పుష్పి. 396

వాలి సౌశీల్యాన్ని తలచుకుంటూ దుఃఖించటం పై పద్యంలో కని పిస్తుంది.

గోలభ్యుండుబ్బి ముఖులు తూళనౌ కుటిలశత్రువుల
తెలగా పరిమార్చి దేవహేళి సుమాలికే హరమల్లు
హేలనానిల్చి నాతారయేనిదె యేసుదెంబులిని
బాలాయనుచు బల్కు నాసుభము చాత్రైమందేపోవు.

కిష్కింధ. గజపుష్పి. 398

ఈ పద్యంలో వాలి తారపట్ల చూపె ప్రేమను తలచుకొని దుఃఖించడం కనిపిస్తుంది.

8.4.3.2. అంగదవిలాపం

ఆయన యన్నచో నాభయంబున కవధి లేదాయె
ఆయనకేమొ నాయందున ప్రేమ కవధి లేదాయె
ఆయన యొక్కడే పోతు భవాంభోమహారాణియనిన
నాయన యనుకొన్నజాలు నావంటి నలుసైన జీవి

కిష్కింధ. గజపుష్పి. 400

తండ్రికి పుత్రుని పట్ల గల ప్రేమ, పుత్రునికి తండ్రియందు గల భయము ప్రకటితము. శోకంలో మళ్ళీ మళ్ళీ ఏడ్వటాన్ని పాదాదిలో ఆయన అనే పదాన్ని పునరావృత్తి చేయడం వల్ల వ్యక్తం చేసారు.

### 8.4.3.3. సుగ్రీవుడి విలాపం

ఓయన పాయె నంబ కటకటా! దుఃఖమందిన నేను
మాయలకే వలువరు నన్నీ మాదిరి మలన కృత్యంబు
చేయించి చంపి యేడ్చుటను జేయుదు సిగ్గుమాలినటు
నా యీ మహాఘంబు తీరునా వేయినోటి లింగములు

కిష్కింధ. గజపుష్టి. 402

పశ్చాత్తాపాన్ని ప్రకటించడం దీనిలో ఉంది. కరుణరస సన్నివేశ ప్రకటనకు మధ్యాక్కర వాహిక అయింది.

### 8.4.3.4. వానరుల విలాపం

అయ్యయ్యో కిష్కింధయిక సౌంధ్యమ్ము నందు మున్గినది
ప్రయత్నమైనది పురి శోభవనములో వాప్యుల సొబగు
కయ్యు తొసినది వైతరణి కపిలోక కనక దుర్గమున
బ్రయ్యి వెట్టిరి మమ్ము నగోప వలువులు భాస్కర దేవతలు

కిష్కింధ. గజపుష్టి. 311

తరువాతి నాలుగు పద్యాలు కూడా వానరుల శోకాన్ని తెలిపే మధ్యాక్కరలే. ఎక్కువ దుఃఖాన్ని అనుభవించేవారిలో కొంత ఏడుపు కొన్ని మాటలు మళ్ళీ కొంత ఏడుపు ఉంటుంది. ఈ భావాన్ని వ్యక్తీకరించటానికి కొన్ని పదాలను పునరుక్తి చేయడం, కొన్ని

చిన్న చిన్న సమాసాలను, కొన్ని అసమాసాలను వేసి వ్యక్తీకరించారు.

ఈ భావం (అయోధ్య. మునిశాప. 210,211 పద్యాలలో) ముని కుమారుని దశరథుడు తెలియక బాణంతో కొట్టి చంపగా వృద్ధ ముని దంపతులు కుమారుని గూర్చి విలపించే సన్నివేశంలో, భరతుడు శ్రీరాముడు అడవికేగటం తనకు తెలియదని, తన దోషం లేదని కౌసల్యకు చెప్పి దు:ఖించే సన్నివేశంలోను (అయోధ్య. మునిశాప 439-442), వాలి మరణించగా కపులు దు:ఖించే సన్నివేశం లోను (కిష్కింధ. గజపుష్ప. 311-314), తార, అంగద, సుగ్రీవుల విలాపాల సన్నివేశంలోను కనిపిస్తుంది.

## 8.4.4. హాసం

ముక్కు, మోము, నోరు పొట్టలోపల ఉన్నట్లుగా కబంధరాక్షసుని వర్ణన రెండు మధ్యాక్కరలలో ఉంది. ఆ వర్ణన హాస్యరస స్ఫోరకంగా ఉంది.

తలలోనఁ గన్నులునే నోరు, తమిరెగాఁ దలయు మొందెముఁ
కలపఁగా నిలు నింతమేఁకయుఁ, గాళుల కరములు లట్టిట్టు,
తలపగా నిదియింతపు వికృతపుబొమ్మ తన మెల్లఁగంటు
పొలములఁబెట్టిన దృష్టిబొమ్మలపోలికై తనరు.

అరణ్య. నవరి. 264

కాలుసేతులును గాలికిని గదలాడగను సర్పసంచయ
లోలక్షణంబా! హాస్యమయిన యూహ సముద్భవంబయిన
నీలోభి మానవకోటి యెసలారు నెపతంబు చూడ
పాలినే నిట్టిరూపాన వనములోపలఁ గనంబడుచు.

అరణ్యా. కబం. 265.

పై పద్యాలలో హాస్యభావం ఆకారవర్ణన ద్వారా ఉద్భవించింది. కబంధుని వికృతరూప వర్ణన, దిష్టిబొమ్మలాగా ఉందని పోల్చడం ఉన్నాయి. హాస్యాన్ని కూడా మధ్యాక్కరను ఉపయోగించారు.

## 8.4.5. జుగుప్స

సుగ్రీవ కుంభకర్ణుల యుద్ధవర్ణనలో సుగ్రీవుడు కుంభకర్ణుని ముక్కును తన నోటితోను, చెవులను చేతిగోళ్ళతోను గట్టిగా పట్టుకొనగా కుంభకర్ణుడు సుగ్రీవుణ్ణి బలవంతంగా లాగి నేలమీద పడవేశాడు. కుంభకర్ణుని ముక్కు సుగ్రీవుని నోటివెంట, చెవులు చేతుల వెంట ఊడి వచ్చాయి. ఈ బీభత్స దృశ్యాన్ని విశ్వనాథ కళ్ళకు కట్టినట్లుగా ఒక మధ్యాక్కరలో వర్ణించారు.

గలగల కిలకిల కుంభకర్ణుండు కడకి సుగ్రీవు
బలవంతముగ లాగి నేలపైన బడవైవ వాడును నోట
గల ముక్కుతో జేతులందు గల చెవ్వులతో నూడివచ్చె
మలకి యసుర నేలబెట్టి మట్టిగింపగ వాని వలచె

యుద్ధ- కుంభకర్ణ. 380

## 8.4.6 విస్మయం

1. రావణుడు సీతనెత్తుకొని పోతున్న సమయంలో జటాయువు ఎదిరించి, పోరాడి, రావణు చేతిలో అసువులు బాసినప్పుడు సీత జటాయువు కొరకు దుఃఖించింది. రావణుడు దూరాన పాదాలు ఎడంగా పెట్టి నిల్చుని ఇరువది చేతులు వెనుకకు పెట్టి ఇరవై కన్నులతో ఆమె వంక తీక్ష్ణముగా చూస్తూ దానవమాయ వ్యాపింపజేశాడు. ఆ మాయ సీతపై పని చేయలేదు. రావణుడు క్రోధంతో సీతను వెంబడించి ఆమె హాహాకారములు చేస్తుండగా పట్టుకొని ఆకాశానికి ఎగిరి వెళ్ళిపోయాడు. ఈ సందర్భంలో రావణుడు వ్యాపింపజేసిన దానవమాయ ఎలా ఉందో వర్ణిస్తూ విశ్వనాథ రెండు మధ్యాక్కరలు రాశారు.

అలుపంపు గాలులు సమ్మూర్ఛ చుమ్మర్లై యుట్లెయలని
నిలుచున్న చోటున నూర్ధ్వనిమిషమ్ము నిట్ప్రలతములే కదల
కలసంధ్య పడి సంత దప్పుగా నైన, గదలిక తోత
వెలసెనూర్ధ్వ ప్రసారము వికృత దర్శ్యా కరాభము.
గాలియే యొక పెద్ద పక్షిగా రెక్కగళు నంటుకొన్న
నోటిపై జ్వాలలు క్రమ్మ యూర్ధ్వ యుప్పురంబెగయు
పోలికే దనుజేశు వస్త్రముల కొసల మూర్ధజంబులను
హేలాశీభాకృతి దానవేశ్వరుండె సగె ఘనమ్ముగ

అరణ్య. జటాయువు. 26,27

అల్పమైనగాలులు రావణుని చుట్టివేసికట్టింది. ఆగాలియే ఒక పెద్ద జ్వాలగా దశకంఠుణ్ణి అంటుకొన్నట్లుగా ఉంది. అతని శరీరం నుండి జ్వాలవెగసినట్లు అతని వస్త్రముల యంచులు శిరోజముల కొనలు అరుణవర్ణము దాల్చినట్లు తోచింది. ఇందులో ఆశ్చర్యమును కలిగించే రాక్షసమాయ వర్ణించబడింది.

**2.** వాలిని ఒకే బాణంతో రాముడు సంహరించాడు. రాముని బాణాన్ని వాలి శరీరం నుండి పెకలించారు కపులు. ఆ బాణాన్ని చూసి ఆశ్చర్యచకితులై వారన్నమాటలు ఒక మహాకావ్యంలా ఉన్నాయి.

ఈదృశబాణమ్ము చూడనే తరమెవ్వారి కెపుడు
పొదలుచు ధాత్రిపైకిఁ బట్టిన బంగారు కంటె
యాదైత్యుఁ గాలయమ యుద్ధమునాఁడు హరియించి దాఁచి
యాదిత్యమయముగా మలచియున్నాళ్ళ కీతఁడు తెచ్చె.

కిష్కింధ. గజపుష్పి. 308.

హిరణ్యాక్షుడనే వాడు తన కాలితో భూమిని పైకి పట్టి ఎత్తుకపోగా విష్ణుమూర్తి వరాహరూపంలో వాణ్ణి సంహరించాడు. ఆ హిరణ్యాక్షుని కొరకు హరించి దాచి యుష్మదీ బాణంగా తీసికొని తెచ్చాడా! రాముడు అని విస్మయమును పొందారు కపిసైనికులు.

## 8.4.7. భయం

త్రిశిరుడూ, మహోదరుడూ, దేవాంతకుడు అంగదుడి మీదికి యుద్ధానికి వచ్చారు. కపివీరులు వారితో చేసిన యుద్ధం 9 మధ్యాక్కరలలో వర్ణింపబడింది. ఆ యుద్ధ వర్ణన భయాన్ని కలిగించే రీతిగా సాగింది. ఈ ఘట్టంలో ఉదాహరణకు 2 పద్యాలు :

పరిఘంబుతో దేవాంతకుండు పావని వక్షంబు పొడవ
బరువుగా ఁ దావని మీద పట్టుడి ఉగులనాస్త్రబద్ధ
తెలిచి నార్ద్దేవాంతకుండు త్రిశిఖ ధాత్రిపయి నంతన త్రి
శిరుడు పావని మీద గురియ జేయగా శితబాణచయము.

పరిఘంతో దేవాంతకుడు పావనిపై దూకె బావు
తరుణంబు నిలుండ వాని తలపైని ధాత్రీధరము శి
ఖరమున జేలి శూలంబుగా వాడి కలిగి దిగబడ
బరించె వాడును గాలుత బడ్డట్లు పర్వతాల లాలి.

యుద్ధ. ఇంద్రజిత్. 27.28.

ఇవే గాక హర్షము (ప్రమోదసీ. విభీషిత. 294-301) ఉత్సాహము (కిష్కింధ. సమారంభం. 245-249, సుందర. పూర్వరాత్రి. 7.) మొ॥ భావాలను కూడా మధ్యాక్కరల పద్యాల్ని ప్రయోగించారు.

## 8.5. మధ్యాక్కరనుపయోగించిన సందర్భాలు

రామాయణ కల్పవృక్షంలో మధ్యాక్కర పద్యాన్ని ఏయే సందర్భాల్లో రచించారో ఈ క్రింద చూడవచ్చు.

### 8.5.1. బాలకాండ

**అవతార:** ① దేవతలు విష్ణుమూర్తితో రాక్షసుల దుశ్చర్యలను గూర్చి విన్నవించుకోవడం (47)

② విష్ణుమూర్తి తాను దశరథ తనయునిగా జనించి రాక్షస సంహారం చేస్తానని వాగ్దానం చేయటం (102,103)

**ధనుస్సు:** ③ శివధనుర్భంగం తరువాత దశరథుడు వశిష్టునితో ఆనందంగా మాట్లాడటం (386)

(4) పరశురాముడు వచ్చి శివధనుస్సును విరిచింది ఎవరని గద్దించటం (407)

(5) ఆపని చేసింది తానేనని శ్రీరాముడు సమాధానం చెప్పటం (413,418)

(6) పరశురాముణ్ణి దశరథాదులు శాంతించవలసిందని ప్రార్థించటం. (424 టు 430)

(7) పరశురాముడు శ్రీరాముణ్ణి తన వైష్ణవ ధనుస్సు వంచమని అడగటం (434)

(8) పరశురాముడు తన వైష్ణవ ధనుస్సును గూర్చిన వివరాలు రాముడికి చెప్పడం (437, 462, 466)

(9) శ్రీరాముడు పరశురాముణ్ణి మెచ్చుకోవటం (473)

(10) పరశురాముడు ధనుస్సును రాముని చేతికి అందించటం (476)

(11) ధనుస్సును ఎక్కుపెట్టి ఎక్కడ వేయమంటారని శ్రీరాముడు పరశురాముని అడుగుట (484, 485)

(12) పరశురాముని సమాధానం (489, 491)

(13) భయము తీరిన దశరథుడు శ్రీరాముని ముద్దాడుట (495)

(14) బంధువులు శ్రీరాముని కీర్తించుట (499)

కళ్యాణ: (15) దశరథుడు వశిష్ఠునితో సీతారాముల కళ్యాణమును గూర్చి సంభాషించుట (2)

## 8.5.2. అయోధ్యకాండ

8.5.2.1. **అభిషేక ఖండం.** (1) కైకేయి మందిరంలో ఉన్న దశరథుని వద్దకు రావలసిందని శ్రీరామునికి కబురు రాగా ఆయన బయలు దేరాడు. రథంమీద వెళుతున్న శ్రీరాముణ్ణి చూసి కోసల ప్రజలు ఆనందపడుట. (295 to 301)

(2) అరణ్యవాసానికి వెళుతున్న రాముని కౌసల్య ఆశీర్వదించి జాగ్రత్తలు చెప్పుట. (465 to 469)

ప్రస్థానఖండం. (3) జానకిని అడవికి రావద్దని, అడవిలో ఉండే కష్టాలను గూర్చి జానకికి వివరించడం (31 to 37)

(4) శ్రీరాముడు అడవికి పోయేముందు దాన ధర్మాలు చేయుటం. (140)

(5) రామునితో అడవికి తరలవెడుతున్న లక్ష్మణునికి సుమిత్ర వీడ్కోలు ఇవ్వటం. (277)

మునిశాపఖండం (6) మునికుమారుని దశరథుడు తెలియక బాణంతో కొట్టి చంపగా వృద్ధముని దంపతులు కుమారుని గూర్చి విలపించుట (210, 211)

(7) శ్రీరాముడు అడవికేగుట తనకు తెలియదని తనదోషం లేదని భరతుడు కౌసల్యకు చెప్పి దుఃఖించుట. 439 - 442

పాదుకాఖండం (8) భరతుడు చిత్రకూటమున ప్రాయోపవేశమునకు సిద్ధపడుట (453)

(9) శ్రీరాముడు భరతునికి నచ్చచెప్పుట. (457)

(10) భరతుని సమాధానము (458)

(11) ఋషులు భరతునితో చెప్పిన మాటలు (473, 474)

నసూయాఖండం (12) అరణ్యవాసంలో శ్రీరాముడు నదిలో దూకి మొసలితో పోరాడుట. (33)

(13) చిత్రకూటమున సీతారాముల వర్ణన (46, 47)

## 8.5.3 అరణ్యకాండ

దశవర్షఖండం ① అగస్త్యుడు వింధ్య పర్వతాన్ని సంబోధించుట. (306)

పంచవటీఖండం ② విరాధుడు రాముని ధిక్కరించి పలుకుట (446)

③ ఖరదూషణుల వధానంతరము మునిపాత్రమాల పూర్వ వైభవాన్ని పొందటం. (458)

జటాయుఃఖండం ④ మాయా సన్యాసియై వచ్చిన రావణుడు సీతతో చెప్పిన మాటలు (45, 47, 48)

⑤ రావణుని దానవ మాయ (216, 217)

⑥ రావణుడు సీతను అపహరించుకొని పోతున్న సమయంలో త్రయీ దేవతలు పలికిన వారి ఆలోచనలు (237 to 253)

శబరిఖండం ⑦ శ్రీరాముడు అడవిలోని చెట్లను సంబోధించి సీత జాడ చెప్పమనుట. (73 to 76)

⑧ ప్రస్రవణ పర్వతాన్ని సంబోధించి శ్రీరాముడు సీత జాడ అడుగుట. (105, 106)

⑨ విరిగి పడిపోయిన రథభాగములను చూచి శ్రీరాముని సందేహం (124)

⑩ జటాయువుకు శ్రీరాముడు అంత్యక్రియలు చేయుట (186)

(11) కబంధుని స్వరూప వర్ణన (264, 265)

(12) సుగ్రీవునితో చెలిమి చేయమని కబంధుడు రామునితో చెప్పుట (287)

(13) రాముడు పంపా సరస్సు చెంత గాలుల సుమస్పర్శ ననుభవించుట (311)

(14) సీతావిరహార్తుడైన శ్రీరామునిపై మన్మథుని బాణం (332)

## 8.5.4. కిష్కింధ కాండ

నూపురఖండం. (1) రామలక్ష్మణులు హనుమంతుని భుజములపైకెక్కి సుగ్రీవుని వద్దకు వెళ్ళినపుడు హనుమంతుని గమన వేగాన్ని సూచించు అనుకొన్న మాటలు. (119, 120)

(2) రామసుగ్రీవుల మైత్రి - ఇరువురి ప్రతిజ్ఞ (134)

(3) సీత నగలు సుగ్రీవుడు చూపించగా శ్రీరాముడు చూచి సీతను తలచి వగచుట (165)

(4) శ్రీరాముడు సుగ్రీవునితో వాలిని శిక్షింతుననుట (207-210)

(5) 'దుందుభి సాగరుల్లో ఎదిరించుట (228)

(6) వాలిసుగ్రీవుల యుద్ధం. (390, 393-402)

గజపుష్పిఖండం. (7) సుగ్రీవుడు తిరిగి వచ్చి రామునితో అన్నమాటలు (1-3)

(8) సుగ్రీవునికి రాముని అభయదానము - సుగ్రీవుని సంతోషము (9)

(9) సుగ్రీవుడు మరల వాలిని యుద్ధానికి పిలుచుట (42)

(10) సుగ్రీవుడు శ్రీరామునితో అన్న మాటలు (49)

(11) రామబాణ హతుడయిన వాలి రాముని స్తుతించుట (199, 200)

(12) వాలి యెదలో నుండి పెకల్చిన రామబాణాన్ని చూచిన కపుల విస్మయం (306, 308)

(13) వాలి మరణించగా కపుల దు:ఖం. (311 to 314)

(14) లక్ష్మణుడు రాముని గూర్చి అన్న మాటలు (368, 369)

(15) రాముని జూచి తార అన్న మాటలు (375)

(16) తారావిలాపం (396, 398)

(17) అంగదవిలాపం (400)

(18) సుగ్రీవ విలాపం (402)

(19) ఆకాశంలో అప్సరస చేసిన రామస్తుతి (404, 405)

నియమపాలనఖండం. (20) సుగ్రీవుడు కపిసేనలను సమీకరించుట (178-180)

(21) శ్రీరాముడు సీతను స్మరించుట (198, 204)

(22) సుమిత్రుడు సుగ్రీవాంతఃపుర సమీపంలో నిలవగా హనుమంతుడు సుగ్రీవునితో రామలక్ష్మణులను గురించి వర్ణించుట (264)

సమీకరణఖండం (23) సుగ్రీవుడు తూర్పు దిశకు సీతను వెతికేందుకు పోయే

కపులతో చెప్పిన ఆయా దేశాల వివరాలు (62-102)

(24) ఉత్తర దిశను గురించిన వివరాలు చెప్పుట (245-249)

(25) సీతాన్వేషణకై బయలు దేరిన కపివీరుల వీరాలాపాలు (295, 297-299)

(26) రామాంగుళీయకాన్ని హనుమంతునికి ఇవ్వటాన్ని కపివీరులు స్మరించుట (301)

(27) తనకు సకల దేశముల వివరములు తెలిసిన కారణం సుగ్రీవుడు రాముడితో చెప్పుట (305)

(28) ప్రస్రవణాద్రిపై రామచంద్రునితో సుగ్రీవుని వెంటనున్న వినతుడు చెప్పిన మాటలు (327-330)

అన్వేషణ ఖండం (29) సంపాతి తన కథ చెప్పుట. (313-316)

## 8.5.5. సుందర కాండ

పూర్వ రాత్ర ఖండం. (1) హనుమంతుడు సముద్ర లంఘనం చేసేందుకు ఉద్యుక్తుడై సముద్ర దేవతకు వందనం చేయుట. (7)

(2) హనుమంతుని గురించి సిద్ధులు పలికిన పలుకులు (15)

సంధ్యా ఖండం. (3) సముద్రుడి ముందు నిల్చి రాముడు లక్ష్మణుడితో అన్నమాటలు. (236)

(4) విభీషణుడు రాముని శరణు జొచ్చుట (308)

## 8.5.6. యుద్ధ కాండ

సంశయఖండం

1. రావణునికి సారణుడు కపివీరులను వర్ణించి చెప్పుట (110-134)
2. సంపాతి ప్రజంఘుల యుద్ధం (240, 241)
3. నలుడు ప్రతపనుడి కండ్లు పీకి పీడించుట (245)
4. కపిసైనికులు రాక్షసులతో చేసిన యుద్ధవర్ణన (250-254)
5. అంగద ఇంద్రజిత్తుల యుద్ధం (272, 273)

కుంభకర్ణఖండం.

6. నిద్రమేలుకొనిన కుంభకర్ణుడు రావణసభకు పోవునపుడు స్వగతంగా అనుకొన్న మాటలు (232-238)
7. కుంభకర్ణుని గురించి రావణుని స్వగతం (278, 279)
8. కుంభకర్ణుడు యుద్ధానికి రాగా చెల్లాచెదరైన వానరసైనికులకు ధైర్యము చెప్పుట (285-288)
9. సుగ్రీవకుంభకర్ణుల యుద్ధం. (380)

ఇంద్రజిత్ఖండం.

10. అంగద దేవాంతకుల యుద్ధం (21-29)
11. ఇంద్రజిత్తుతో వచ్చిన సైనికులు కపిసైనికులను హతమార్చుట. (133 — 139)
12. హనుమంతుని ఆజ్ఞపై లంకాదహనం (220)
13. దహనకాండ (235-238)

(14) శోణితాక్ష, యూపాక్ష, ప్రజంఘుల యుద్ధం (272)

(15) నికుంభుడు పరిఘ పెరికించుకొనుచు యుద్ధమునకు వచ్చుట. (287-289)

(16) ఇంద్రజిత్తు స్వగతం (350, 351)

(17) ఇంద్రజిత్తు నికుంభిలా హోమ సంకల్పం (353)

(18) సూర్యాస్తమయ వర్ణన (400, 404)

(19) సూర్యోదయ వర్ణన (402, 406)

(20) రాత్రివేళ లక్ష్మణుడు ఇంద్రజిత్తును వధించుట అంతట సూర్యోదయం (408, 409)

ఉపసంహారకాండం: (21) సీత అగ్నిప్రవేశము చేయగా బ్రహ్మాది దేవతలు రాముని స్తుతించుట (183-194)

(96)

## 8.5.7. మధ్యాక్కర రామాయణం.

పై మధ్యాక్కర పద్యాలను రాసిన ఘట్టాలన్నింటిని చూస్తే ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. 'ఈ మధ్యాక్కరలన్నింటిని ఒక చోట రాసి అటూ ఇటూ సంధులను కలిపితే రామాయణ కథాక్రమం అంతా సంక్షిప్తంగా సరిపోతుంది. అంటే దానిని 'మధ్యాక్కర రామాయణం'గా గ్రహించవచ్చు. రామాయణంలోని ప్రతి ఘట్టాలను, కథాక్రమంలో

ముఖ్యమైన ప్రతి మలుపులోనూ మధ్యాక్కరలు ప్రయోగించి మధ్యాక్కరల ద్వారా రామాయణ కథాప్రవృత్త సారాన్ని మనకు లభింపజేశారు.

## 8.6. భాషాఛందోంశాలు

విశ్వనాథ శైలి కఠినమని, పరుషమని, ప్రౌఢమని, క్లిష్ట సమాసపద భూయిష్టమని ప్రసిద్ధి. కాని మధ్యాక్కరలకు సంబంధించినంత వరకు ఒకటి మాత్రము నిశ్చయముగా చెప్పవచ్చు. విశ్వనాథవారు 'రామాయణ కల్పవృక్షం' లోను, 'మధ్యాక్కరశతకా'లలోను తెనుగు నుడికారంతో, లోకోక్తులతో వ్యవహారగత భాషానుకూల శైలిలో రచన చేశారు. దాదాపు అందరు కవులు వదిలిపెట్టిన ప్రాచీన ఛందస్సు మధ్యాక్కరకు గౌరవ ప్రాశస్త్యం కల్పించి మధ్యాక్కర వృత్త పునస్థాపనాచార్యులుగా గణుతికెక్కారు. వారి మధ్యాక్కరలలోని భాషాఛందోంశాల పరిశీలన:-

### 8.6.1. పద్యపాదం రెండు సమభాగాలుగా విరగడం.

'లాక్షణిక లక్షణానికి అనుగుణంగా, నన్నయాదులకు అనుయాయిగా విశ్వనాథ చతుర్థ పంచమ గణాద్యక్షరాలు రెంటిమీద యతిని పాటించి రచన చేశారు. అయినా వారి మధ్యాక్కరల పద్యాలు రెండు సమభాగాలుగా విరిగి

గమన సౌందర్యమును గాన యోగ్యతను కలిగి ఉండటం చాలా చోట్ల గమనించవచ్చు. ఉదాహరణ:-

ఎవ్వడు ప్రమథులనేలి
హేరంబు ప్రేమాంకమెక్కె
నెవ్వని కతమున సామి
దృక్కేళి యింతగా విచ్చె
నెవ్వడు శివఫాల విధ్వళి
హాలాక్షు మొగపెనో వాడు
క్రొవ్వి శివద్రోహ పథము
కానట్టి కాదెద నేను.

బాల. ధనుస్సు. 413.

బాల. ధను. 430, కిష్కింధ. మాఘ్ర. 398, మొ॥ పద్యాలలో ఇటువంటి లక్షణం చూడవచ్చు.

8.6.2. గణానుకూల పద ప్రయోగం.

గణాలకు అనుకూలంగా పదాలను ప్రయోగించడం వల్ల వచ్చే అందాన్ని ఈ క్రింది పద్యా కేరలలో చూడవచ్చు.

ఆర్చిన ఆర్చును వాలి దుమికిన దుముకును పెరిగి
మోచిన నేచును వాలి మొరిగిన నెగురును విష్ణు
చూచిన జూచును వాలి చూచ్చిన జూచ్చును సమత
గ్రాచిన సూరుడై చెలగె గదనాన గమలాప్తసుతుడు.

కిష్కింధ. మాఘ్ర. 394.

వాలి సుగ్రీవుల యుద్ధ సందర్భంలోని పద్యం. ఇట్లాగే

కిష్కింధ. నారాపుర. 11, బాల. ధశాస్త్ర. 473 మొ. పద్యాలలో ఈ లక్షణం చూడవచ్చు.

## 8.6.3. సమాసరచన.

### 8.6.3.1. పరుషాక్షర ప్రయోగం.

సీతారాములు అరణ్యంలో ఉండగా గంగలో జలకాలు ఆడుతున్నప్పుడు రాముడు ఒక మొసలిని చూశాడు. నీటిలో దూకి మొసలి మీదికి పోయి ఘట్టించాడని ఈ మధ్యాక్కర పద్యం దీర్ఘసమాసభూయిష్ఠమై ఉంది.

ప్రళయవేళా పరిభ్రమణ బంధుర బుద్ధ్యాంతర జాత
విలయగదా పాత విధుర వేగ దర్వీకర పుచ్ఛ
కలిత తాడన ఘోర ఘటిత గంగాంబు ఘట వెల్లి గలచి
యులజిచెం గావింప మొసలి యాతని నంతగా తేర.

అయోధ్య. అనసూయ. 33.

ఈ సమాసం దీర్ఘమైనది కావటమే కాకుండా మహాప్రాణఘటితమై ఉండి గంగానదీ జలాలను శ్రీరాముడు అల్లకల్లోలం చేయటంలోని అలజడిని ఉపద్రవాన్ని ధ్వనింపజేస్తోంది. ఇటువంటి ఉద్ధత సన్నివేశంలో ప్ర, భ్ర, ధం, ధ్వా, ఘు, చ్ఛ, ఘో, ఘ మొదలయిన కఠినాక్షరాలు శ్రీరామాయణ పరిణామాలుగా సందర్భోచితంగానూ ఉన్నాయి.

ఆయోధ్య. అభిషేక. 469. మొ|| పద్యాలు కూడా పరుషాక్షర, సంస్కృత పదభూయిష్ఠమైన రచన కలిగినవే.

8.6.3.2. సరళాక్షరాల ప్రయోగం:-

సమాస పద సంభరితాలైనా లలితమైన పదాలతో మృదు మధురంగా రాసిన పాదాలు కూడా విశ్వనాథ రచనలో ఉన్నాయి.

(1) విరదూషణాదుల సంహారం తరువాత మున్యాశ్రమాలలో మొదటి శోభ మళ్ళీ వెల్లివిరిసింది. ఇట్టున్నంలో —

"కలిత వీణారావ మధుర తమ్మరీభా సామగానము"

అరణ్య. పంచ. 458.

(2) అరణ్యంలో సీతాపహరణానికి ముందు రావణుడు సీతను సంబోధించిన సమాసం ఇది —

"భావాంబునిధి సుధాధామ సౌందర్య భూమ!

తారుణ్య లావణ్య సీమ!" అరణ్య. జటా. 47

ఇంకా కిష్కిం. గజ. 368, 199. మొ|| పద్యాలలో కూడా ఇటువంటి సమాసాలు చూడవచ్చు.

8.6.4 వ్యస్తపద రచన.

వ్యస్త పదాలతో, విడివిడి పదాల కూర్పులతో చేసిన రచనను వ్యస్త పద శైలి అనవచ్చు. మనస్తత్వ విశ్లేషణకూ, దైన్యాన్ని వ్యక్తీకరించడానికి, శోకాన్ని, మనస్తాపాన్ని వ్యంజింపచేయటానికి

విశ్వనాథ ఈ శైలిని మధ్యాక్కరలలో పాటించారు.

(1) వాలి సుగ్రీవుల యుద్ధంలో సుగ్రీవుడు వాలితో తన్నులుతిని రాముని సహాయమందక పోవటంతో తిరిగి రాముని వద్దకు వచ్చి చెప్పే మాటలలో దైన్యం గా చరిస్తుంది.

"అవనత వదనుడై యనియె నంబురుహాప్తసుతుండు
తవిలి నీ బాణవేగమును తత్పరతం జూచి జూచి
ఆప్తర! నీ విచట జాలవంచు నందూరాయగ్నిసాక్షికము
నవ్వు చెలిమి నీవు మన్నింపవందునా! అగ్నిహోత్రవయి.

(2) రాముడు చేసిన తప్పును క్షమించమని, ఆ విల్లు పుచ్చి ఉంటుంది చేతపోతే విరుగదా! అని దశరథుడు పరశురాముని ప్రార్థించడంలో పుత్రుని పట్ల తండ్రికి గల ప్రేమ ద్యోతకమవుతోంది. తండ్రి మానసిక స్థితిని విశ్లేషించే మధ్యాక్కర ఇది —

పాతబడి ధనువును నిజము పుచ్చిన బాణాల తేకున్న
విరియునే? పసివాని మీద బెట్టి యీ నేరంబు నీవు
జరిగింతువే? యుభయంబు సంధింపు జమదగ్నితనయ!
యరయంగ నీ దయాధీనమైనది యస్మత్కులంబు.

బాల. ధనుస్సు. 424.

కిష్కింధ. గజపుష్టి. 396, 398, 400, 402 పద్యాలన్నీ శోకాన్ని వ్యక్తీకరించేవే. వాలి మరణానికి తార, అంగద, సుగ్రీవుల విలాపాలివి.

8.6.5. క్రియాపదాధిక్యం:-

క్రియాపద పరంపరను ప్రయోగించి రచించిన మధ్యాక్కరలున్నాయి.

(1) హనుమదాది వానరవీరులు దక్షిణ దిశగా సీతాన్వేషణకు బయలుదేరారు. అప్పుడు వారి చర్యలు ఇలా ఉన్నాయి.

అరచెదరు, కుప్పించి యెగసి యార్తురు హసంబు సేతు
రలుకడ చేతులు చేర్చి యంతంత యుంకి వచ్చెదరు
నలు గాల్పు దురుగాలి జూచి యలుస్త్రై యురవడించెదరు
పటివార శత్రుల ధైర్య భావంబు పరవళ్ళ ద్రొక్కి.

కిష్కిం. సమా. 298.

కిష్కింధ. నూపుర. 396, యుద్ధ. ఇంద్ర. 137 పద్యాలు కూడా దీనికి తార్కాణాలు.

8.6.6. నామపదాధిక్యం:-

నామవాచక ప్రధానమైన మధ్యాక్కర పద్యాల సొగసును విశ్వనాథ చాలా బాగా ప్రదర్శించారు.

" వేదములే, సర్వదేవతలు, వేళలు, వేదాంగములును,
ఋషి మహర్షులు, తపము పైదనున్నట్టి భూతములు . . .

ఉమా. ఉపోద్ఘాత. 468

పద్యంలో సగభాగమో, పద్యమంతానో నామవాచకపదాలను ఉపయోగించి చేసిన రచనలున్నాయి. ఇటువంటి రచనకు మరికొన్ని ఉదాహరణలు. బాల. ధను.407, 426, అయో. ప్రస్థాన.35, అరణ్య. జటాయు,45.

8.6.7. సర్వనామాధిక్యం.

ప్రత్యక్ష వ్యవహారంలో అధికంగా ఉపయోగింపబడే ఇవి సంక్షిప్తతను సమకూరుస్తాయి. సర్వనామాలనధికంగా ఉపయోగించి సౌందర్యాన్ని సాధించిన ఉదాహరణలు కొన్ని:

ఈ పురుషుండు నే స్త్రీయు నిద్దరే యింతియు బతియు
నే పురుషుండు నే స్త్రీయు నెందుకో యేలకో రాదు
ఆ పురుషుండు నా స్త్రీయు నాచేత మోకాల మోవి
నా పరిస్థితులను దక్షిధాన సంధ్యా జీవకళలు.

అరణ్య. జటా. 237.

అయో. మునిశాప.441, బాల. ధనుస్సు.413, అరణ్య. జటాయు. 246 మొదలైన పద్యాలలో కూడా ఈ లక్షణం కనిపిస్తుంది.

8.6.8. సంబోధనలు:-

సంబోధనలు మూడు విధాలు. ఎదుటివాళ్ళ అభిముఖుల్ని చేసికొని విషయనివేదన చేయటం, శోకాన్ని ప్రకటించటం, నీవు అలాచేయాలి, ఇలా చేయాలి అని ఆదేశించటం. అ. ఆర.

ఓ, ఓయి, ఓరి, ఓసి, దాన మొదలైనవి సంబోధనార్థక ప్రత్యయాలు. సంబోధనలో దీర్ఘం వికల్పంగా ఉంటుంది. సంబుద్ధ్యంతమైన నామాలలో సౌందర్యాన్ని సముపార్జిస్తూ రాసిన కొన్ని మధ్యాక్కరలు ఇవి:-

(1) కళ్యాణ రామ! నాగర్భ కందమూలా! కన్యారి తండ్రి!
(బాల. ధనుస్సు. 495)

(2) "..... యోసి! దశరథ ధారుణీశుని యింటి కోడల! ర
మాయుత సంపత్తి యొప్పురాలా! మృగకంఠాంకో వేల!
(అరణ్య. జటాయు. 48)

(3) ఓయి మహాప్రాజ్ఞ! యోయి యోయి లోకోత్తర చరిత!
ఓయి మహాయశ! యోయి యోయి సర్వోన్నత ధర్మ!
(ఉద్యో. పాదు. 473)

(4) హా! హా! పయోధర కైశికా! మనోజ్ఞాకారకా! వి
దేహ రాజ కుమారికా! క్షితి వ్రతతీ విలాసాంగి!
యూహా సౌందర్య రేఖా నవోదయ పూర్ణ్యాహ సౌశీల్యకీ
పాత్రహార్ద్ర భర్తృవ్రతా నియామితాయుంధతీ తుల్య!
(కిష్కింధ. సుగ్రీ. 165.)

ఇవేగాక కిష్కింధ. వియమ. 198, అరణ్య. శబరి. 73, 76 మొదలైన పద్యాలలో కూడా సంబోధనలున్నాయి.

5.6.9. ఆశ్చర్యార్థకాలు

ఆశ్చర్యాన్ని, శోకాన్ని, ఆవేదనను తెలియజేసేందుకు

ఏమి, ఏ, ఓహో, మాయురే, ఎట్టి, కదా మొదలైన అవ్యయాలు గాని, ఏ, ఓ మొదలైన ప్లుతాంతాలు కాని ఉంటాయి. విశ్వనాథ మధ్యాక్కరలలో ఈ ప్రయోగం కూడా చూడవచ్చు.

(1) ఈ యశోకము క్రింద నావరేణ్యుండెవ్వఁడో యేదా
పోయిన వస్తువు వెదుకు పోలిక బాంచియున్నాఁడు
మాయురే! ....... [కల్ప. అరణ్య. శబరి. 75]

(2) లోకంబునందు రాజన్యలోకంబు లోకువై పోయెనే కదా!
(బాల. ధనుస్సు. 499)

అయోధ్య. అభిషేక. 297, కిష్కింధ. సంప్ర. 119 లలో కూడా ఉదాహరణలున్నాయి.

## 8.6.10. అలంకారాలు

(1) వాలి సుగ్రీవుల ద్వంద్వ యుద్ధాన్ని ఉపమాలంకారంలో అత్యంత రమణీయంగా వర్ణించారు విశ్వనాథ.

రెండు భూధరముల వోలె రెండు వారిధరంబులట్లు
రెండు వరాహముల నగ రెండు మృగరాజులట్లు
రెండు వాహినులట్లు రెండు రెండా వార్ధులన్నయట్లు
దండి వీరులు పోరిరన్నదమ్ముల్ ఉద్ధత శౌర్యనిధులు.

వడ్లు దంచిన రీతిగాఁగ బిట్టు ముష్టి ఘాత రావములు
నాడ్లు తాకిన రీతిగాంగ క్ష్మాజమై క్షోణి దేశంబు
గ్రుడ్లు వెళ్ళుక వచ్చునట్లు స్రుద్దుచు గముల బాహ్వాబును
నాడ్లు నేరని రీతిగాగ నుద్ధత యుద్ధ పండితులు

కిష్కింధ· సూ·పుర· 397,398·

మొదటి పద్యంలో వాలి సుగ్రీవులిద్దరూ సమానం అన్న విషయాన్ని స్ఫురింపజేయడానికి రెండు భూధరాలు, రెండు వరాహాలు, రెండు సింహాలు అని పోల్చారు. వారు చేస్తున్న యుద్ధం నుండి వస్తున్న శబ్దాలు వడ్లుదంచినట్లుగా ఉంది. యుద్ధ ప్రదేశమంతా నాడ్లు తాకినట్లుగా ఉంది. అని ఉపమానాలు వాడారు.

(2) కుంభకర్ణుని స్వగతాన్ని మధ్యాక్కరలలో రచించారు విశ్వనాథ. నిద్రనుండి మేల్కొల్పగా లేచి స్నానం చేసి వస్త్ర దుస్తులు ధరించి వెళ్ళిపోతూ ఇలా అనుకుంటాడు —

కొండంత యీదేహమేలాకో మేలుకొని లేచి మేను
గండడౌ దశకంఠునంటగా నుండగా నేమి మేను
చెండుమా జాగ్రత్తపాటునా నీయగా లేదు రావ
కొండొండు చేత దక్షిణం జేయనుంగాక లేదా

(యుద్ధ· కుంభ· 233)

పై పద్యంలో ఏలాకో మేలుకో, అండగానుండెను, పాయగా నేయగా, రక్షనుంజేయును అన్నచోట్ల వృత్త్యనుప్రాసం ఉంది. మేలుకో లేని మేను, ఉండగా నేమి మేను అన్న పదాలలోని అంత్యప్రాసవల్ల శబ్దసౌందర్యం ద్విగుణీకృతమైంది.

**8.6.11.** వృత్తపద్య ఆభాస రచన.

మధ్యాక్కరల పాదాలు అక్కడక్కడ చంపకమాలగానూ, ఉత్పలమాలగానూ, ద్విపదగానూ ఆభాసిస్తాయి. ఉదాహరణకు (1) ఈ క్రింది పాదభాగం చంపకమాలకు సరిపోతుంది.

"ఇతడు మహానుభావుడు కపీశ్వరుడే . . . . .

సుందర. పూర్వరాత్రి. 15

(2) ఈ క్రింది పద్యపాదం ఉత్పలమాల పాదం గా భాసిస్తున్నది.

ఏగడచేత మున్నుంటిప్పుడెందఱో యెందఱో చచ్చిరో

యుద్ధ. సంశయ. 272.

(3) ద్విపద పాదాలుగా చాలా పాదాలు కనిపిస్తాయి.

(a) చనియే మహర్షుల, యజ్ఞశాలలన . . . . . .

అయోధ్య. అభిషేక. 465.

(b) ఇంతగా సత్యపాలనము నీ ధాత్రి . . . . . .

అయోధ్య. పాదుకా. 474.

(4) మధ్యాక్కరల పాదంలో మధురాక్కరల గణాలు కొన్ని చోట్ల కనిపిస్తాయి.

పదిలి మాఱిద్ద ఋగులయు ఋజిమహా భయదనభా ॥

(కిష్కింధ సూక్తి. 395.)

మధురాక్కరల లక్షణాలు పై పాదానికి వర్తిస్తాయి.

## సమీక్ష

రామాయణ కల్పవృక్షంలో మధ్యాక్కరలకు ఒక విశిష్టమైన స్థానమున్నదని చెప్పవచ్చు. బాహిరంగా చూస్తే ఇది పద్య సంఖ్య (308) ద్వారా తెలుస్తోంది. వస్తుపరంగా చూస్తే వర్ణనలకు, కథాగమనానికి, భావ ప్రకటనకు మొ॥ ఇలా ముఖ్య విషయానికి మధ్యాక్కరనుపయోగించారనవచ్చు. భావచ్ఛందో విషయకాలుగా కూడా గణానుకూల పద ప్రయోగాలను, యతిస్థానం దగ్గర విరుపు, సమాసరచన మొ॥ ప్రయోగాలు చేసి మధ్యాక్కరకు వన్నె తెచ్చారు.

# 9. విశ్వనాథ మధ్యాక్కరలు

**9.1. పరిచయం:** నన్నయ, ఎర్రనల తర్వాత విశ్వనాథ సత్యనారాయణ గారు మధ్యాక్కరను చేపట్టి దానికి విశిష్టతను కల్పించారు. మధ్యాక్కర పద్యాలలో పది శతకాలు రచించారు. దీనివలన మారుమూల ఛందస్సును ఎన్నుకోవడంలోనే వారి విలక్షణత గోచరిస్తుంది. ఆయనకు సంప్రదాయంపై ఎనలేని గౌరవం. కాలాతీతమైన పరమాత్మలో. తన ఎదలోని ఆవేదనను జీవుని వేదనగా నివేదించడానికి ఈ మధ్యాక్కర పద్యాన్ని ఎన్నుకున్నారు. అత్యంత పురాతనము. తాను పరమాత్మునికి చేసేది ఆత్మనివేదన. అందుకే పురాతనమై చాలాకాలంగా మరుగున పడ్డ మధ్యాక్కర ద్వారా భగవత్ కైంకర్యం కోసం విశ్వనాథ వారు సహస్రాధిక పద్యాలు రచించినట్లుగా భావించవచ్చు. పూర్వపు శతకాలలాగే ఇవి కూడా ఆత్మాశ్రయ కవితారీతికి చెందినవే. తన గుండె లోతులలోని భక్తి తత్పరతను, అనుతాపాన్ని, వైరాగ్యాన్ని, అద్వైత తత్త్వాన్ని, అంతర్మథనాన్ని ఈ

శతకాలను ప్రకటింపచేసారు. శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం గారి మాటలలో "ఆధునిక యుగంలో మానవుని అంతర్ముఖునిగా చేయడానికి ప్రయత్నించిన రచనలలో "మధ్యాక్కరలు" అనే గ్రంథం అగ్రస్థానం వహిస్తుందనడంలో సందేహం లేదు.[1] మొత్తం పది శతకాలలో నాలుగు విష్ణువునకు, ఆరు శివునకు సంబంధించినవి.

ఈ శతకాల్లో విశ్వనాథ తన ఆత్మానుభూతిని అద్భుతంగా వ్యక్తీకరించారు. వాటికి గల అంతరంగ నిష్ఠతో కూడిన భక్తి, అపారమైన జీవితానుభవం, బహుముఖీనమైన లోకజ్ఞత ఇందులో వెల్లడౌతున్నాయి. ఈ శతక సంపుటాలను కృతిభర్త నాగేశ్వరస్వామి వారు నాలుగు మధ్యాక్కరలు రాసారు. మాటలలో "ఈ పుస్తకము నిల్పవచ్చు వ్రాల్చ వైశిష్ట్యంబు మహిమ" అని చెప్పుకున్నారు. పరిశీలించి చూస్తే వారు మధ్యాక్కరలను

---

1. లక్ష్మీరంజనం వ్యాసావళి. పే. 198

కావలెనని ఎన్నుకున్నట్లు తేటతెల్లమౌతోంది. "సువర్ణా కాళిదాసస్య మంద కాంతా ప్రవల్గతి" అని క్షేమేంద్రుడు చెప్పారు. అలాగే మధ్యాక్కర "విశ్వనాథకట్లు వశమైంది". అని ముళ్లపూడి వారు చెప్పిన మాట సత్యం! ఈ మధ్యాక్కరలలో ప్రతి పద్యంలో భక్తి రసమో, కరుణ రసమో జాలువారుతుంటుంది. భగవంతునితో ప్రత్యక్షంగా సంభాషిస్తున్నట్లు ఈ పద్యాలుంటాయి. కేవలం ఒక తెలిగా తనదైన శైలిలో పద్య నడకను సాగించడం మాత్రమే కాక, గుండెలోతు పొరలలో నుండి భావాలు పొరలి వస్తున్నట్లు విశ్వనాథ మధ్యాక్కరల రచన చేసారు. ఎన్ని యుగాలుగా పరిచయం ఏర్పడి అతి అంతుతేని చనువుగా మారినట్లు విశ్వనాథ భగవంతునితో పరాచకా-లాడుతూనే "వేదాంతములలోని, వేదములలోని విపులార్థ చయము" ను ఈ మధ్యాక్కరలలో వర్ణించారు.

---

1. విశ్వనాథ ~~సూరద~~ మధ్యాక్కరలు, వైశిష్ట్యం — శ్రీ ముళ్లపూడి సచ్చిదానందమూర్తి. విశ్వనాథ శారద -1- పే. 389

విశ్వనాథవారి రచనలలో ప్రాచీనపాకం ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ మధ్యాక్కరలను సామెతలలో, లోకోక్తులలో, తెలుగు నుడికారాలలో ముంచెత్తారు.

"మధ్యాక్కరలలో కవి మనసు విప్పి మాట్లాడినట్లుందని విశ్వనాథ నిరూపించారు. మనవి చెయ్యడానికి, హాస్యం చెయ్యడానికి, కవ్వించడానికి, నవ్వించడానికి, మొరపెట్టుకోడానికి, ముడివేయడానికి, మనసారా మనసు పంచుకోవడానికి, మనసులోని రాపిడిని తెంచుకోవడానికి, శాస్త్ర విశేషాలు చెప్పడానికి, లోకసమాచారం చెప్పడానికి, అర్థించడానికి, అధిక్షేపించడానికి ఆర్తికి, స్ఫూర్తికి మధ్యాక్కరను మనిషి మాధవునితో మాట్లాడే మధుర మార్గంగా మలచి చూపారు విశ్వనాథ వారు."[1]

**9.2. మధ్యాక్కరలు-ప్రణాళిక:-** "విశ్వనాథ మధ్యాక్కరలు' రచన యొక్క పూర్వరంగాన్ని గురించి విశ్వనాథ వారే ఇలా వివరించారు.

"తెనాలివద్ద మున్నంగి యను గ్రామమున్నది. ఆ ఊరిలో

---

1. ముత్యాల ముచ్చట్లు, సుబ్రహ్మణ్యం జి.వి. పే. 175

వేణుగోపాల స్వామి విగ్రహమున్నది. అప్పుడు పెద్దలు వచ్చి నన్ను కోరిరి. ఆ స్వామి వారి మీద నొక శతకము వ్రాసి పెట్టుమని. ఆ శతకమునకు మకుటము "మున్నంగి వేణుగోపాల" అని యుండవలయును. ఏ పద్యానికా చివర ఇది వచ్చుటకు వీలు లేదు. మధ్యాక్కర అయినచో చక్కగా కుదురును. ఇప్పుడు నా కొక చమత్కారమున్నది. మా యూరిలో అనగా నా స్వస్థలమైన నందమూరులో శివకేశవాలయములు రెండును గలవు. శివాలయము మా నాయనగారు నిర్మించిరి. మా స్వామి వారి పేరు విశ్వేశ్వర స్వామి. విష్ణ్వాలయమందలి నన్ను స్వామి వేణుగోపాల స్వామి.... మున్నంగి వేణుగోపాల స్వామిని గూర్చి వ్రాయుచు మనస్సులో మా యూరిలోని సంతాన వేణుగోపాల స్వామిని గురించియు భావించుచునే యున్నాను. మున్నంగి శతకమైపోయినది. మున్నంగి వేణుగోపాల స్వామి వారి చరణ సన్నిధిని ఆ శతకము సమర్పించి వచ్చితిని. కాని శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారు అనగా మా యూరిలోని . స్వామివారు నా ప్రాణముల మీద కూర్చుండిరి. వారిని గూర్చి కూడ మరియొక శతకము వ్రాయనిచో ఆయన నన్ను బ్రతకనీయడే! అయినమాట కాదు. మరల మధ్యాక్కరతో

వ్రాసితిని. ఇంతలో నరసరావుపేట దగ్గర నెకరికల్లు యను గ్రామము కలదు. అందులో భూమిలో పాతిపెట్టబడిన శివాలయమొకటి కన్పించినది. దాని మీద కూడ మరియొక మకుటాంత శతకము వ్రాసితిని. శ్రీశైలము, కాళహస్తి, భద్రాద్రి, తిరుపతి వెంకటేశ్వరస్వామి, మా కులదైవమైన శ్రీ విశ్వేశ్వరస్వామి ద్రాక్షారామ భీమేశ్వర స్వామి - ఈ విధంగా నవి పది మకుటాంత శతకములైనవి. వేయి పద్యములైనవి. దానికి ఢిల్లీలోని కేంద్ర సాహిత్య పరిషత్తు వారు బహుమాన మిచ్చిరి.(1)

### 9.2.1. శ్రీగిరి శతకం :-

విశ్వనాథ వారికి శివుడంటే ఎనలేని భక్తి. వేదములలోని, ఉపనిషత్తులలోని అనేక ఆధ్యాత్మిక విషయములను ఈ పద్యాలలో నిక్షిప్తం చేసారు. ఇందులోని మకుటం "శ్రీశైల మల్లికార్జున మహాలింగ". ఈ మకుటం పాఠం ఒకటి ద్వితీయ గణాంతస్వరమైన గురువుతో ప్రారంభ మౌతుంది. మల్లికార్జున మహాలింగ అనేది కలిసి "జ" అనే

---

1. నేను సాహిత్యరంగాలు, మహతి.

సంయుక్తాక్షరం యతి చెల్లుతుంది. దీన్ని సమర్థంగా నిర్వహించారు విశ్వనాథ.

### 9.2.2. ద్రాక్షారామ శతకం :-

ఇహలోక భోగాలనుండి విముక్తిని కోరుతూ పరమశివుని అనుగ్రహాన్ని ప్రసాదించవలసిందని దైవాన్ని వేడుకున్నారు. విశ్వనాథ ఇందులో. దాక్షి భీమేశలింగ ద్రాక్షారామ సంగ అనేది మకుటం. ఈ మకుటం కూడా పాదంలో ద్వితీయ ఇంద్రగణాంతాక్షరమైన గురువుతోనే ప్రారంభమైంది. కాబట్టి ఈ రెండు శతకాలలో రెండవ ఇంద్రగణం తప్పనిసరిగా 'నగ' 'ర' గణములలో ఏదో ఒకటి అయి ఉండాల్సిన స్థితి ఏర్పడింది. పంచమ గణాద్యక్షరం "క్షే" యతిస్థానమై ఉభయయతి చెల్లడానికి అవకాశం ఏర్పడింది.

### 9.2.3. కాళహస్తి శతకం :-

అద్వైతలక్ష్యం శివకేశవాభేద భక్తి ఇందు ప్రధానం గాు. ఈ శతకంలో శ్రీ కాళహస్తీశ్వరా! మహాదేవ! అనేది మకుటమైంది. పాదం యొక్క ద్వితీయగణం 'శ్రీ' అనే,

గురువుతో అంతమైంది. పంచమ గణాద్యక్షరమైన ప్లుత స్వరయుక్తమైన 'రా' యతిస్థానమైంది. పై రెండు శతకాలలు లాగానే దీనికి కూడా రెండవ ఇంద్రగణం నగ గణములలు ఏదో ఒకటి రావాల్సి వస్తుంది.

## 9.2.4. కులస్వామి శతకం:-

ఇది విశ్వనాథవారి కులదైవమైన విశ్వేశ్వర స్వామిపై వ్రాసిన శతకం. అందులోనూ వారి ఇష్టమైన నందమూరులోని స్వామి కావడం, ఆ స్వామిని వారి తండ్రిగారే ప్రతిష్ఠించడం విశేషం. ఈ శతకంలో అద్వైత భక్తియే ప్రధానాంశం. ఆధ్యాత్మిక శాస్త్రములకు సంబంధించిన ముఖ్యాంశములతో కూడిన పద్యాలెన్నో ఉన్నాయి. ఇందులోని మకుటం "నందమూర్యధిపా! విశ్వేశ్వరా! స్వామి" ఇది రెండో గణాద్యక్షరంతో ప్రారంభమైంది. దీనిలో కూడా పంచమ గణాద్యక్షరమైన ప్లుత స్వరయుక్తమైన 'రా' యతిస్థానమైంది. ఉభయయతి చెల్లడానికి అవకాశం ఏర్పడింది. మకుటంలోని 'విశ్వేశ్వరా కులస్వామి! ఆఖరి పాదంలోని ఉత్తరార్థమైంది.

## 9.2.5. వేములవాడ శతకం:-

అన్ని శతకాలలాగానే ఇందులోనూ అద్వైతభక్తి కనిపిస్తోంది. రాజరాజేశ్వరుని యందు పరబ్రహ్మ లక్షణ ఆరోపింప బడింది. ఇందులోని మకుటం వేములవాడ రాజరాజేశ్వరా! స్వామి!' మకుటం ద్వితీయ ఇంద్రగణాక్షరంతో మొదలౌతుంది. రాజరాజేశ్వరా స్వామి! అను సంబోధన పాదం చివరి ఉత్తరార్థమైంది. పంచమ గణాద్యక్షరమైన 'శ్రీ' యతిస్థానంగా ఉంది. సంధి గణాక్షరం కొలుత్తు - రెండు ఉభయయతి చెల్లుతుంది.

## 9.2.6. నెకరుకల్లు శతకం:-

ఇది కూడా శివపరమైన శతకమే! ఇందులోని మకుటం "నెకరికల్ ప్రాంత సిద్ధేశ్వర మహేశ!" ఇంద్రగణాలు రెండూ ఉపయోగించిన మధ్యాక్కర పాదమే ఈ మకుటం. అంటే ~~సూర్య~~ సూ. 2 ఇం. 1 సూ. ఉన్నాయి. పంచమ గణాద్యక్షరమైన 'సి' యతిస్థానంగా ఉంది. ఈ ఆరు శతకాలు శివపరమైన శతకాలు. హరిహరాద్వైతం పట్ల మక్కువ మాటకు

ఉన్న విశ్వనాథ హరిభక్తియుతులై హరిపరమైన శతకాలను కూడా రచించారు. అందులో మొదటిది.

## 9.2.7. భద్రగిరి శతకం:-

ఇందు పరబ్రహ్మ తత్త్వమే శ్రీ రాముని రూపంగా ప్రతిపాదించబడింది. ఉపనిషత్తులు, యోగశాస్త్ర మర్మాలు ఇందులోని ముఖ్యాంశాలు. విశ్వనాథ వారికి రాముని పట్ల నిరుపమానమైన భక్తి. "రామ" శబ్ద శ్రవణ మాత్రం చేత ఆయన ఒడలు పులకించిపోతుంది. "వ్రాసిన రామచంద్రుకథ వ్రాసితివంచను. పించుకో వృథాయాసము గాక కల్పకథ ఐహికమా పరమా యటంచు నా చేసిన తండ్రి యాజ్ఞమును జీవుని వేదన రెండు నేకమై" అనే పద్యమే ఇందుకు తార్కాణం. కేవలం తండ్రి యాజ్ఞవల్లనే అయి ఉంటే ఇంత అద్భుతమైన రామాయణం వెలువడి ఉండేది కాదేమో! అందుకు జీవుని వేదన తోడయింది కాబట్టే మహాకావ్యం వెలువడింది. రాముడంటే ఆయనకున్న భక్తిని నిరూపించుకోవడానికి - ఇంతకంటే గొప్ప ఉదాహరణ లేదనవచ్చు. "రాముడు నాకు స్నానమగు, రాముడు నాకు జపంబగున్" అన్న మాటలు దశరథుని నోట వెంట వచ్చినా

అది విశ్వనాథ వారి హృదయపు లోతుల నుండి వచ్చిన మాట!
అత్యంత అనన్యమైన భక్తి భావనతో రచింపబడిన శతకం ఇది.
"భద్రగిరి పుణ్య నిలయ! శ్రీరామ" అన్నది ఇందులోని
మకుటం. మొదటి 2 ఇంద్రగణాలు లోపించగా మిగిలిన
సూర్యగణంతో ఆరంభమవుతున్న మత్తకోకిల పాదం ఇది.
పంచమగణాద్యక్షరమైన 'ని' అనే అక్షరం యతిస్థానం. అది
ఇకార స్వర విశిష్టమైన వ్యంజన యతి మాత్రమే చెల్లుతుంది.
ఈ శతకంలో కేవలం 3 చోట్ల మాత్రమే నకార, ణకార
వ్యంజనంతో యతి చెల్లించారు. మిగిలిన అన్ని చోట్లా
నకార వ్యంజనంతో యతి చెల్లించారు.

### 9.2.8. శేషాద్రి శతకం:-

వేంకటేశ్వరా! శేషాద్రి నిలయ అనేది మకుటం.
భగవంతునితో కవి చూపిన అధిక్షేప పూర్వకమైన సంభాషణలు
ఈ శతకమునందు ప్రత్యక్షంగా కనిపిస్తాయి. శతకంలో
చివరిదాకా కనిపించే వ్యాజస్తుత్యలంకారం అధికం వుంది.
తొలి 2 గణాలు లోపించగా మిగిలిన మత్తకోకిల పాదాలే
ఇది మకుటం. పంచమగణాద్యక్షరమైన 'నే' యతిస్థానంలో ఉంది

పదచ్ఛేదాయాసమైన యతిని కూడా కలిగి ఉంది. ఇతర ప్రాస విశిష్టమైన 'చ ఛ జ ఝ శ ష స' లకు యతి చెల్లుతుంది

### 9.2.9. మున్నంగి శతకం:-

నిజాంశి ఈ శతకాలను విశ్వనాథ మొదట రచించినది ఇదే! మున్నంగి స్వామి పెద్దల అభ్యర్థనను మన్నించి రాసిన శతకం ఇది. తరువాత మిగిలిన శతకాలను వరుసగా మద్రాసులోనూ రాశారు. ఈ మున్నంగి వేణుగోపాల! మకుటం పాదంలోని ఉత్తరార్థ భాగం. మద్రాసులు పట్ల విశ్వనాథకు గల ప్రీతి ఇదే కారణమై ఉండవచ్చు. పంచమ గణాదిస్థానమైన 'వే' యతిస్థానమై పదచ్ఛేద విరామం కూడా అయింది

### 9.2.10. సంతాన వేణుగోపాల శతకం:-

ఈ శతకం తమ స్వగ్రామమైన నందమూరులోని సంతాన వేణుగోపాల స్వామిపై రచింపబడింది. వారి శతకాలలో కనిపించే శివకేశవాభేద తత్త్వానికి వారి స్వగ్రామంలోనే నెలకొన్న ఇరువురు దేవతలపై రచింపబడిన ఈ శతకాలే ఉదాహరణ. దీనిలో అద్వైత తత్త్వ జ్ఞానం

ఎక్కువగా కనిపిస్తుంది. దీనిలోని మకుటం నందమూర్తులయు సంతాన వేణుగోపాల! పంచమ గణాద్యక్షరమైన 'వే' యతిస్థానం. దీనివల్ల మున్నంగి శతకంలో ఉన్నవి చాలా పరిమితమైన వ్యంజన యతులు మాత్రమే చెప్పటకు వీలు ఏర్పడింది.

## 9.3. కవితా తత్త్వం:-

భక్తి శతకాలలో తత్త్వ విచారణ ఒక ప్రధానమైన అంశం. "జ్ఞానాదేవతు కైవల్యం" అని ఉపనిషత్తు విదులంటారు. ఎంత ప్రగాఢమైన భక్తి శ్రద్ధలున్నా - ఆత్మ జ్ఞానము లభించక కైవల్య సిద్ధి కలుగదు. అందుకే భక్తి శతకాల్లో భక్తి పారగులైన కవులు ఆత్మ తత్త్వ చర్చను తమ శతకాల్లో ప్రతిబింబింపజేశారు. "వేదాంతములలోని వేదములలోని విమలార్థ చయమును బోధించు నా కైత. (శ్రీగిరి - 15) అని విశ్వనాథ చెప్పారు. "నా బిడ్డ యూకైత పాపమిది కూడ నగజాత స్వామి" (శ్రీగిరి. 77) అని తన కవిత హిమవంతుని కుమార్తె అయిన పార్వతి యని ఆమెను కూడ - అలాగే పరిగ్రహింప వలసినదని ప్రార్థించారు. మరొక చోట పరమేశ్వరుడు తన అంతరంగంలో

నిలచి - వెలికి వచ్చేందుకు ప్రయత్నిస్తుంటే ఆ ప్రయత్నమే సరస్వతిగా తన జిహ్వాగ్రం పైన భాసించిందని అదే పరమేశ్వరుని నివాసస్థానమని చెప్పి. తన నాలుక తుదపైన పరమేశ్వర వాక్యమే ప్రకాశిస్తుందని చెప్పారు. శారదాదేవి పరమేశ్వరుని నుండి బయల్వెడలి తన సన్నిధికి ప్రాకి వచ్చిందని - ఆ కమలాధార వెంట తనను పరమేశ్వరుని చెంతకు చేరనీయవలసిందిగా ప్రార్థించారు. " పరగ నా శారదాదేవి నీ నుండి బయల్వెడలినది. సరసిజభవు రాణి (శ్రీగిరి-100)
భగవంతునికి గోక్షీర సదృశమైన తన కవితను నైవేద్యంగా తన శరీరమును కర్పూర హారతిగా తన జీవితాన్ని అగరు ధూపంగా సమర్పిస్తానని విశ్వనాథ చెప్పారు. (శ్రీకాళ-98)
"వేసనావు పాలూవని నాయకైత నైవేద్య మిచ్చెదన' (శ్రీకాళ-98)
సరస్వతీపాశుపతుల స్వరూపమై ఆవు పాల వంటిదైన తన కవిత తెలుగు కవిత యని - తనివి తీర - తెలుగుకవితలో భగవంతుణ్ణి స్తోత్రం చెయ్యదలచానని విశ్వనాథ అన్నారు.
" కసిదీర నుతియించెద నిన్ను తెలుగు వాక్కేళికల తోడ" (శ్రీగిరి-10)
భగవంతుణ్ణి స్మరించిన తన తలపు గంగ, భగవంతుణ్ణి

చేసుకోవాలన్న తన తపన యమున, తన కవితా శక్తి అంతర్వాహిని యైన సరస్వతి. ఇలా ఈ మూడూ పవిత్రనదుల సంగమక్షేత్రమైన ప్రయాగగా తన మనస్సునని విశ్వనాథ చెప్పిన మాట స్పష్టతరంగా ఉంది.

'నా యెడద ప్రయాగ కోటి పాయలు మూడు గావు! యెప్పుడు
నీ యెడ భక్తి గంగయగు, యమున నీపైన కోర్కి
నా యెదను కవితా సరస్వతియును నంతర్వాహినిగ! (భక్త 38-35)

తన కవిత్వం భగవంతుడు తన అంతరంగంలో నుండి తెలుపుతున్న ప్రవాహం - అని చెప్పిన విశ్వనాథ 'కళ అంటే భగవంతుని కళలు' అనే నానుడికి వ్యాఖ్యానంగా "నాలుక మీద ఉయ్యాలూగు సరస్వతి నా స్వామి రేడు" అన్నారు. (భక్త 38-65).

భగవంతుణ్ణి గురించి తనకు కలిగే భావాలన్నీ మధుకరులుగా వస్తున్నాయని అన్నారు విశ్వనాథ. "మన్నన
మధుకరులుగ భావములు వచ్చెడి స్వామి (భక్త 38-92)
నా పైన మధుకరములను వ్రాయమని నిర్బంధపెట్టెను
స్వప్నమ్ములను నా స్వామి లంభుర స్వనమ్ము వింట (మధు 38-34)
'బాపల దొడ్డ బాపల ప్రదుగు; చింతింత మాధుకరులను నాన

వ్రాసికొనంగనీవె! (వేములవాడ - 8).

'మక్కికరలును నీకు నాకు సంబంధము కలిసి

మక్కికరాలు నేను వేంబవనిమీద మానినను నీ ధ్యానమేమయ్యె!

(వేములవాడ-33).

## 9.4. కావ్యగతవస్తువు

భగవంతుడి మీద పద్యాలు రాసి ఈ విధంగా పాడటం ఎందుకు? అసలు తాను కవిత్వం రాయడం ఎందుకు? అనే ప్రశ్నలకు జవాబులు చెప్పాడు విశ్వనాథ తన ముక్కుకిరలలో! "ఇదియెల్ల నాలోన నేను నాకోసం. మెచ్చెడి యోర్పు" (కులస్వామి.3) తులసీదాసు తన రామాయణ ప్రారంభంలో ఇదే మాట చెప్పాడు. 'స్వాంతస్సుఖాయ' రఘునందనుడి చరిత్ర రాస్తున్నానని చెప్పాడు. అరవిందుడు కూడా ఆత్మానందం కోసం (for self delight - and self pleasure) తన సాహిత్య కావ్యాన్ని రాసినట్లు చెప్పుకున్నాడు. తన కావ్యాన్ని జనులు చదువుతారా చదవరా అనేది తనకు ప్రధానం కాదని కూడా అన్నాడు విశ్వనాథ. 'నా భక్తి రచనలు నావి' అంటూ 'ఇది మెచ్చెదరో! మెచ్చరో! ఇదియును జడివేదరు ఇరువదేలా'

నా కయ్యాలి" (తల్లి. బాల. కల్యాణ.299) అన్నాడు.

పూర్వకాలంలో ఎవరైనా తపస్సు చేస్తుంటే ఆ తపోదీక్షకు భగ్నులు జేసి దేవతలను శాంతింప జేసి విశ్వనాథ రసారామ సంస్థితుడు. దక్షత నాలుగింటు గలదు దేవు పద్యంబులు వ్రాయ (శేఫాలి.-21) అయినా తపోదీక్షా దక్షుడైన తన నుండి "నీలంబులు చేసిన మంచ వృదు మంచ శిశిర వీలతి" (కులస్వామి. 77) అంటారు. ఎందువల్లనంటే - "విశ్వతల్ల నీ దరహాసముల్ (శేఫాలి.35) కాబట్టి "సౌందర్యమనునట్టి నాకు తెలిసిన సరుకు నీనుండి, ఖ్యాతింద వృదు కలుహాసన సరఘరా యైనది" (నందమూరు.2)

## 9.4.1. ఆత్మ తత్త్వం:-

వైరాగ్య బోధకమైన పద్యంగా మధ్యాక్కరను తీర్చిదిద్దిన విశ్వనాథ అనేక వేదాంత విషయాలను తేటకాల్వ సరళంగా వివరించారు. ఆత్మ నిత్యం, దేహం అనిత్యం అని భగవద్గీత చెప్పిన సత్యాన్ని విశ్వనాథ "చినిగిపోయిన పాతగుడ్డ వదలి క్రొంజీర ధరించు

తెలుగున నైనచో (బార్హ ముసలెట్టి దేహంబు విడుట

చిరిగిన గుడ్డపై ప్రేమ యుండదు చెపుట యద్ది

యెటులకైన వేములవాడ రాజరాజేశ్వరా! స్వామి!

అనే పద్యంలో వివరించారు.

మనస్సు పాయలుతోడు గొడ్డు వంటిది. దీనిని నిగ్రహించడం చాలా కష్టం. ఎందుకంటే మనోనిగ్రహానికై ప్రయత్నించేది మరల మనస్సే కదా! తనను తాను నిగ్రహించుకోదు మనసు. " మనసిది యొక పాయలుతోడుగొడ్డు స్రుమహిత సహజము; కనె కదలక యుండేటుయుగడు పట్టుకొనా నెంతువేని

మనసి దింగలు చిట్టు కొట్టు తూప్పలు మోటితే ఫలము
చనదు ముండ్లకు నిట్టు .... (వేకటశతకం-31)

అయితే మనసును నిగ్రహించడం ఎలా? జీవత్వమును వదిలి ఆత్మస్థితిని పొందడం ఎలా? మనసును నియమిస్తేనా ఆత్మ లభించదు. మనసును నిగ్రహించాలంటే అది మనసుకు సాధ్యమైన సంగతి కాదు. నిద్రపోతున్నపుడు మేల్కొనాలంటే నిద్రా సమయంలో ఏలా ప్రయత్నం సాధ్యం కానట్లే జీవ భావనలో ఉన్నపుడు జీవత్వ పరిత్యాగ ప్రయత్నం సాధ్యం కాదు.

'పిచ్చి తాగుదిలిన నాని ఓ స్వామి పండితి కాదు.

పిచ్చి తాగుదరదు పాణనాయక! పెళ్లైన నాని

హెచ్చి నిన్నూహించుచు మనసు చేతనే ఇటు చూవ దివ్వు
చూచ్చిన గాని . . . (శ్రీ 20-92)

దీనికి ఒకటే ఉపాయం. భగవత్కృప. "ఇది చూవదివ్వు చూచ్చిన గాని" పరమేశ్వరానుగ్రహం చేత మాత్రమే జీవునికి జీవత్వము నుండి విముక్తి. అందుకై భగవంతుణ్ణి ప్రార్థించుట మొకటే మార్గం. ఆ భగవంతుని ప్రార్థన కూడా భగవదనుగ్రహ ఫలమే!

**9.4.2. ఆత్మజ్ఞానం:-** పరమాత్మ తత్త్వ వివేచనం చేసిన దాని పర్యవసానంగా-

'ఒకటి నిశ్చయమయ్యె బయట నెచ్చట నుండియో నీవు
ప్రకటన్నైనానేక కథలుగాని రూపాలుగా రావు
ప్రకటమయ్యెలంబు ఫల్గుమంచున బయట రావలయు
(శ్రీ 20-48)

ఒకటి నిశ్చయంగా తేలింది. భగవంతుడు బయట ఎక్కడో లేడు. ఆయన నా లోపలే ఉన్నాడు. జ్ఞాననేత్రం తెరిపిడి పడితే అంతా బ్రహ్మమయంగా కనిపిస్తుందని విశ్వనాథ సిద్ధాంతీకరించారు. "నిదుర ఎరుగని నీవు నాలోన నిదుర పోయెదవు
(శ్రీ 20-53)

అది నాలో దాగి ఉన్న ఆత్మను విచారణ ద్వారానో, ఇతర సాధనల ద్వారానో 'కుదిలించి గట్టెట చేసి' ఆత్మసాక్షాత్కారం పొందాలి అని చెప్పారు విశ్వనాథ.

ఈ జగత్ వైయర్థ్యమెల్ల లోలనాత్మ ఋషులకు భక్తరాజులకి నెంతగా తెలియునో నాకు ప్రభూ! అంత తెలియు (ద్వా.స్థ.-58) ఏలాగంటే 'నినుగూర్చి చదివితి తెలియవచ్చెను నీ స్వరూపంబు ఘనమతైన పెద్దలవలన విన్నాను, కడకు యన్నలకు వినిపింప వలతిని గూడ (నందమూరు-72) అయితే పరోక్ష జ్ఞానమున్నది గాని, ఇంకా అపరోక్షానుభూతి కలుగవలసి ఉన్నదని 'అనుభూతి విభవంబు లేదు (నంద-72) అన్నారు. బ్రహ్మానుభవ ప్రాప్తికై తాను చేసిన వివిధ ఆధ్యాత్మిక సాధనలను గురించి మధ్యాక్కరలలో విశ్వనాథ వివరించారు. ఇవి అన్ని ఆధ్యాత్మిక సాధనామార్గులకు కరదీపికలుగా ఎంతగానో ఉపకరించి మార్గదర్శనం చేస్తాయి. విశ్వనాథ అద్వైతి అయినా, అద్వైత సాధన అయిన ఆత్మ విచారణ ఒకటే కాదు, సగుణ బ్రహ్మోపాసన కూడ ముమ్మరంగా చేశారు.

విశ్వనాథ యుక్తంగా జ్ఞాన పథ విహారి."

"తనలోన తన్నుదా చూసుకోలేక తనకంటె నితర

మునయందు తన్నుదా చూసుకున్నట్లు మరి" స్తే (శ్రీగీ-63)

అది అజ్ఞానమే! "నేనెవడను? ఎక్కడనుండి వచ్చాను' అని విచారించి తెలుసుకోవాలి. ఇలా విచారిస్తున్నప్పుడు ఏదో కొంచెం తెలిసినట్లుంటుంది. అప్పుడు తెలిసిన దానికంటె, తెలియనిదే ఎంతో ఎక్కువగా ఉందని మన అజ్ఞానం మనకు తెలిసి వస్తుంది.

"తెలివి యొకించుకే కలిగిన కొలంది తెలియమి యెరుగ

పలుసులాతుల ఘోరముగ తెలియంగ బడియె' (శ్రీ గాం-69)

ఆధ్యాత్మిక సాధనలో సాగుతున్న వానికి అనుభవంలోకి వచ్చే - ఎంతో లోతైన విషయాన్ని ఈ పద్యాలలో విశ్వనాథ స్పష్టం చేశారు. "నాకు తెలియదు" అని తెలిస్తే అది తెలివే, జ్ఞానమే అని భగవాన్ శ్రీ రమణ మహర్షి ఒక భక్తునికి చెప్పారు. "త్వమేవ అవిద్యా వేత్తాసి" "త్వమేవ, అవిద్యా స్వరూపః" అని మహానారాయణోపనిషత్తులో చెప్పిన మాట ఇక్కడ ఉదహరింపదగినదిగా ఉంది.

"తెలివి యొకింత లేని యెడ దృప్తుడనై --- (భర్తృహరి)

నేనెవరను అని విచారించి తెలుసుకుంటే 'నేను శరీరాన్ని కాదు.

ప్రాణాన్ని కాదు, మనస్సును కాదు, బుద్ధిని కాదు అని ప్రారంభ
దశలోనే తెలియ వస్తుంది. దాన్ని అనుభవంలోకి తెచ్చుకునే
ప్రయత్నమే మిగిలి ఉంటుంది. ఈ విధగా విచారణ చేసుకుంటూ
విశ్వనాథ ఇలా ప్రశ్నిస్తున్నారు. భగవంతుణ్ణి.

'ఈ మేను నిజముగా నాదియైనచో నిది దాని యిష్ట
మేమొ దానిదిగాని, స్వామి; నా మాట యేమియును వినదె
కామమున్ని నాదియా యెవరిదియొ యీ కన్నుల వెల్లు (నే.కం.78)

ఈ దేహంగా, ఈ మనస్సుగా నేను తను అని అన్నప్పుడు "నేనన్నదే లేని
యప్పుడు పాపముల్ నేనేమి సేతు' అని ప్రశ్నిస్తే భగవంతుడు
ఏమంటాడు? 'నేనేమి సేతు పాపముల్, చేసితి నీవ' అంటాడు.
అలా అంటే ఈ దేహం 'నేనన్న భ్రాంతి మాయించు!' అప్పుడు నీవూ
నేనూ ఒకటే 'ఒకటి చేని'లా ఏటుగా ఉంటాము. (నే.కం.ఇల్లు-43)
ఈ విధంగా భగవంతునిలో అనగా ఆత్మలో సంభాషణ
నడుపుతున్నట్లు వద్దూ ఉన్నాడు విశ్వనాథ. అయితే పంచకోశములు
నేను కాదని తోసివేస్తే మిగిలేది ఏమిటి? శూన్యమా?

అంతయు శూన్యంబుగాగ గనిపించినప్పుడు చాల
వింత, శూన్యము గాగ జూచిన యతండు, వాడుండె గాదె (నే.కం. 44)

అంతా శూన్యంగా కనిపిస్తున్నదని చెబితే ఆ శూన్యాన్ని చూసే వాడొకడున్నాడు గదా! దృశ్య విలయం అయిపోవచ్చునుగాని, దృష్ట తానెక్కడికి పోయినాడు? అన్నింటినీ తోసివేసిన పిదప, అన్నింటికీ సాక్షిగా, ఆ సాక్షికి సాక్షిగా నిలచి ఉండే ఎఱుకయే నేను. నేను అంటే సచ్చిదానందం. ఈ అద్వైత సాధనా సారాన్ని 'చూడుండేనాడే' అనే మాటలలో సూచిస్తున్నారు విశ్వనాథ. భగవాన్ శ్రీ రమణమహర్షి బోధించిన సత్యం ఇదే.

భగవంతునికి, సామాన్య మానవునికి మధ్య తేడా రాగద్వేషాల కలితంగా ఉండడం అనే విషయంలో తెలుస్తుందని విశ్వనాథ అభిప్రాయం. కలిమిలేములను మనిషి అభిన్నంగా చూడగలిగిన నాడు ఆ భగవజ్జ్యోతి అవుతాడు అంటాడు విశ్వనాథ.

## 9.4.3. ఆత్మసాక్షాత్కారం:-

మానవుడే మాధవుడు అనే ఉక్తికి మరింత ఉన్నతత్వం కల్పించి భగవంతుని రూపానికి ఆవల వేదన చెప్పి భక్తిరసంలోని బ్రహ్మానంద రూపాన్ని అందరికీ తెలియజెప్పె ప్రయత్నం చేశాడు.

"కన్నులలో నీరు నిలిచి గొంతులో గద్గద్యమెత్తి....

(యమునాం 2-61)

అనే పద్యంలో భగవంతునికి భక్తునికి ఉన్న బాంధవ్యం వర్ణించబడింది. భక్తిప్రాధాన్యంలో శాంతరసంగా కలిగే మార్పులను పై పద్యంలో చక్కగా వర్ణించారు.

"నీపైన మధురోక్తులను ప్రాయుచు నిద్రయు నేను
స్వప్నములోన నా స్వామి అంబర ధ్వనివిన్న వెంట
శ్రీపతి నే వెళ్ళు రావ స్వామి తంత్రీ స్వరాల ద్వార వచ్చు
వేపున తంటుకపోయె మనసంగి వేణుగానలోల!

పురాణ పాత్రలను మానవీకరించి భక్తులు ఆయనలో తన పరివేదనను వెల్లడించటం ద్వారా భగవంతునికి భక్తునికి సాన్నిహిత్యం పెరిగింది. శివభక్తుడైన విశ్వనాథ విష్ణువుపై పద్యాలు రాస్తే వేణుగానలోలుడు రక్షిస్తాడేమోనని శంకిస్తారు. విష్ణుభక్తి తనను చేరనట్లు చెప్పి సాంప్రదాయమైన భక్తి భావాన్ని ప్రకటిస్తారు.

## 9.4.4. ఆత్మానాత్మ వివేకం:-

జీవభావన అంటే దేహాత్మ భావన. ఈ దేహమే నేను అనే భ్రాంతి.

"ఈ శరీరమొసది జీవునకు సహాయమ్ముల ఘనము పిత
దేహమ్ము ..............". నందమూరి-56

"నాయీహ నా సందేహమని కేవలత నాబ్రదుకెల్ల
వ్యయని ఈ మేనిమీద సాధార పడి యుండె నభవ"
శృ 20 - 57

ఇంకా కులస్వామి-7, (ద్వా)త్రిం-91, సందమూరుల-10 మొ॥ పద్యాల లో కూడా ఈ భావం కనిపిస్తుంది.

ఈ శరీరం నా మాట వినదు, నీ మాట వినదు. అని చెబుతూ ఈ దేహాన్ని నాకు లంకించి ఇది చేసే పాపాలన్నీ నా కంటగట్టి చూస్తావేమి? అని పరమేశ్వరుణ్ణి ప్రశ్నిస్తున్నాడు పై (వంద-56) పద్యంలో.

'చలువైన నుదిటి బొండ మీదికి దరిలించి వంగలాడనుచు
నిలువున పెట్టిన పిరిది నామాట నీమాట వినని
కలుచ దేహంబిచ్చి పాపములనంటగట్టనెంచెదవు
. . . . . . . . . . '
వెంకయల్లు-3.

ఈ శరీరం నాది అనుకోవటం మమకారం. ఈ శరీరమే నేను అనుకోవటం అహంకారం దేహాహంభావన.

"ఇది నాది యని కూడ నాదు నా స్వామి యిది నేనయనుట
ఇది యహంకృతి కృతికిని మొదటి రూపము . . . .
వెంకయల్లు-34

సముద్రంలో నుండి బిందె నీటితో వెడలి వచ్చు

నేను వేరు సముద్రం వేరు అనుకున్నట్లు, నిప్పులో నుండి
ఒక నిప్పుకణం పైకెగసి నేను వేరు నిప్పు వేరు అనుకున్నట్లు
తన మూలమును మరచిన స్థితియే జీవత్వం. స్వరూప విస్మృతి
యే జీవత్వం. తానెక్కడినుంచి వచ్చినదో తెలియనితనం, వీన్ని
ఈ రెండింటి ఉదాహరణలతో వివరించారు.

"ఉన్నయా సామ్రాజ్య నమ్ముకొంచి నీకున్నది యెంతో
యున్నచో నీవు సముద్రమా! నే నంభః కణమున్
నన్యా మాదృశాంభఃకణ సహస్ర ముంభోధి యత్తుమి
మెన్నన వేయులవాడ రాజరాజేశ్వరా స్వామి! — (68)

"ఒక నిప్పు కణము నీనుండి చెదరించి యుప్పొంచి....
భద్రగిరి - 97

తాను నిజానికి సచ్చిదానంద స్వరూపమై ఉండి కూడా
తన ఆనంద స్వరూపమును మరచిపోయాడు. ఈ మరపు జీవుని
లక్షణం "ఆనందమును విస్మరించుట జీవదైన లక్షణము"
(వికల. 83)

నందమూరు- 64 మొ॥ పద్యాలలో కూడా ఈ భావాన్ని
చూడవచ్చు.

## 9.4.5. జీవుని వేదన :-

ఇదియెల్ల నాలోన నేను నాకోసమేర్పడ్డది యెట్టు
పదములుగా సృష్టియేల యీరీతి కూడుచున్నదో తెలుపు
వదలని నీపట్టుదలకు సందియ బుద్ధులైపోవు
పదములుగ నందమూర్తులయి విశ్వేశ్వరాంకులస్వామి
(3)

అని విశ్వనాథ చెప్పిన మాట వారిలోని 'జీవుని వేదన'ను వెల్లడిస్తోంది:

''ఒకే దిశలోనుండి తప్పి వదలకయుండగా వలయు''
'(కు. 4) అని చెప్పుచున్నాయన. విశ్వనాథ జీవుని వేదననుగురించి చెబుతూ శ్రీరామరాజుగారు[1] ఎంతో ఆవేశపూరితంగా కూడిన అంశాలు పేర్కొన్నారు. "జీవుడనగా జీవాత్మ. ఉపాధియందుండు ప్రాణము. వేదనకు తపన, బాధ అను సాధారణార్థములతో పాటు జ్ఞానము తెలివి అను అర్థములు కూడ కలవు. ఈ వేదన శబ్దము జీవశబ్దముతో కూడి జీవుని వేదన యనినపుడు దానికి ఆత్మజ్ఞానమనియే అర్థము చెప్పుట సముచితము. ...... ఆత్మానాత్మవివేకముతో

---

① అక్షర విశ్వనాథ - శ్రీరామరాజు, నడుపల్లి. పుట : 30

అంతశ్చైతన్యమును విశ్వచైతన్యముతో కలుపవలెను. ఇట్టి దీక్షయే జీవుని వేదన. ........ సముద్రమునందలి నీరు మేఘ రూపమును ధరించి తిరిగి వర్ష రూపమున జలముగా సముద్రమును చేరినట్లు పరమాత్మ నుండి విడివడిన జీవుడు తిరిగి పరమాత్మను చేరినపుడే జీవునికి శాంతి. విశ్వచైతన్యమున కలియవలెననెడి జీవచైతన్యము యొక్క ఆర్తియే జీవుని వేదన. ..... అఖండానంద స్వరూపమగు ఆత్మతత్త్వము తెలియుటయే, అనగా అనుభవించుటయే జ్ఞానము. తచ్చింతనయే జనన సాఫల్యము. ఇదియే జీవుని వేదన".

విశ్వనాథ మధ్యాక్కరలలో ఉన్న వేలు పద్యాలు ఈ జీవుని వేదనను వ్యక్తీకరించేవే.

కడలియయి పొంగగా వచ్చినదియును వెనుకకు దగ్గినదియు
పడియును నాకు చాటు నిచ్చి బల్లాన బడి వెలానయ్యె
గడుం దెల్పా వేసంబు పొంగె జీవుండుగా నిల్చి పోయె
వెడగయి నందమూర్నిలయ సంతాన వేణుగోపాలా.

(నందమూరు - 61)

అని విశ్వనాథయే జీవ లక్షణాన్ని గూర్చి చెప్పి —

పెను ఘుంఘుం కెరటములు తేపి యొప్పున వీచివెనుకన్న
వననిధినుంచి పోయియున్న అదిగాక, పడియలుం బడలి
నినుకర స్పర్శచే మొగులు వలె మింటికేగెద నిన్ను
నెనసెద వేములవాడ రాజరాజేశ్వరా! స్వామి! (69)

జీవుడైన తాను సూర్యకిరణ స్పర్శ ద్వారా వరల మేఘమై సముద్ర రూపుడైన పరమాత్మలో ఐక్యమవుతానని సముద్రజల దృష్టాంతం ద్వారా చెప్పారు విశ్వనాథ. జీవుడు ఆనందాన్వేషణ చేస్తూ లోకంలో ఆనంద స్థానాలుగా భ్రమసాలపే ఇంద్రియ విషయాలు ధనము, కీర్తి. అధికారం మొ|| వాటి వెంట పరుగెత్తి, పరుగెత్తి చివరకు ఆనందానికి మూలం ఆత్మ (ఆత్మనః కామాయ సర్వం ప్రియం భవతి. బృహదారణ్యకోపనిషత్) అని గ్రహించి స్వస్వరూపాను సంధాన మగ్నుడు కావటమే జీవుని వేదన. అటువంటి జీవుని వేదన విశ్వనాథ మధ్యాక్కరలలోని ప్రతి పద్యంలోనూ కనిపిస్తుంది.

## 9.4.6. ఉపనిషత్ప్రతిపాదిత పరబ్రహ్మ తత్త్వం:-

"స్వీయం పరిచ్ఛేద యుపేత్య బుద్ధ్యా......"[1]

---

(1) ఆదిశంకరులు - శ్లో 192.

అనే ఆదిశంకరుల ఆత్మానాత్మ వివేకాన్ని తెలియజేస్తు
ఉపనిషద్విషయాన్ని —

"అఖిల జాగ్రదవస్థయందు స్వప్నావస్థయందు
జీవుని యనుభవ భేదమింతయు జెందియునాకదె
జీవాత్మ పరమాత్మయన్న భేదము చెందియునాకదె
పొరువైన తెల్వి శ్రీశైల మల్లికార్జున మహాలింగ! (16)

పై పద్యంలో వివరించారు. శ్రీశైల మల్లికార్జునుని అవిర్భావ్యముగా పరబ్రహ్మంగా 'పొరువైన తెల్వి' అనే విశేషణంతో సూచించారు.

నీ మేని కదలికలోని క్రొవ్విళ్ళ నీరధిలోన, నీ మేను
తరగలు తీవ వలయు — (24)

అనే పద్యంలో పరబ్రహ్మం యొక్క అనంత కాంతిమయత్వాన్ని చెప్పారు.

కాళహస్తీశ్వర శతకంలో మల్లికార్జునుడు, బసవన్న, సాయన మొదలైన వారిలాగ మొదట తనను పోల్చుకొని వెంటనే ఆత్మానుభూతులు చెప్పారు. నేను అద్వైతిని అని ప్రకటించుకున్న విశ్వనాథ (కాళహస్తీశ్వర-78) తనది యూర్మీవాదం కాదని పరమాత్మ భావమునే చెప్పారు.

"ఏది తత్త్వదిక్కని, చెప్పినావా యమ నేమ్ముల మునుల్
మూండి చెప్పితి నంటిగాదె యప్పుడెట్లున్నావు, మూర్తి
పాదంబు తోడింద నీవైన పరమాత్మ యాదంబు నుత
శ్రీదీప్త జలజాక్ష వెంకటేశ్వరా! శేషాద్రి నిలయా. (9)

ఇదే పైపద్యంలో భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఆత్మతత్త్వాన్ని బోధించాడు. దాన్ని ఉదహరిస్తూ విశ్వనాథ ఆ మునులు మొదలయిన వారికి నీవు బోధించినపుడు నీరూపం ఏమిటి? అని అంటూ అది అద్వైత స్థితియే అని నిరూపించారు.

పరబ్రహ్మయొక్క తత్త్వాన్ని వర్ణిస్తూ విశ్వనాథ మధ్యాక్కరలలో ఎన్నో పద్యాలు వ్రాశారు. ఆ పరతత్త్వం అవాఙ్మానసగోచరమైనదని ఈ క్రింది పద్యాలలో వివరించారు.

"నీ ముఖము మొగము నీ వెలుగ . . . . ." (నెకరుకల్లు - 51)

ఎంత పొడుగుగాత చూచినను గన్నుల కనుపడవు
వింతగా బుచ్చి చూచినను గుండెలో నింత కన్పడవు
అంతరంగంబుకు గలుకమునకైన నకట్టుపడవు
పేరంతమై యుండి శ్రీకాళహస్తీశ్వరా! మహాదేవ! (80)

"ముఖము మొగంబును లేని వాడవు భూజనుత నీవు . . ."
(వేములవాడ - 7)

"ఈ విట్టివాండ్ర వంటింటయును నిర్ణయించు కొంతొక..."

(కాళహస్తి - 28)

"యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ" (1)

"న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మనో" (2)

అనే ఉపనిషద్వాక్యాల సారాంశాన్ని పై పద్యాలలో మన కవులు అందించారు. పరమేశ్వరుడు నిర్గుణుడు, నిరాకారుడు, అనన్యుడు తనకు ఆయనకు ముఖాలు మొగములు లేవని, అది చెప్పగనుక కన్నులకు కనపడడని, ఆ భగవంతుడు మన కనన్యుడై ఉన్నాడు తనుత్ర ఫలానావిధంగా ఉంటాడని ఊహించటం కూడా మనస్సుకు అందని విషయమని చెప్పారు.

బ్రహ్మనిత్యత్వాన్ని, జగన్మిథ్య అనే విషయాన్ని, ఆత్మజ్ఞానమే మోక్షము వంటి ఉపనిషత్సారాంశాన్ని విశ్వనాథ వ్యవహార శైలిలో కొంత తెల్పించేసారు.

"ఊరకేయుండి నవారిని గాని పోవుట కాక ఎంతలోన
గూరుచుండగ బెట్టుటె పదార్థంబు కారణమనుట

---

(1) తైత్తిరీయోపనిషత్. ఆనందవల్లి. చతుర్థ.

(2) కేనోపనిషత్. ప్రథమ ఖండం.

కొంచెం నీచుగా (దలగాలేవి కాని తెచ్చుకొన్న క్షేమము

శాంభవ్యాముద్ర శ్రీశైల మల్లికార్జున మహాలింగ (37)

ఈ పద్యానికి "అహం వృక్షస్య రేరివ" అనే తైత్తిరీయోపనిషద్వాక్యం మూలం అంటున్నారు ఎన్.ఎస్. రాజుగారు. చరాచర జగత్తనే వృక్షాన్ని అంతర్యామిని ప్రేరేపించువాడు పరమాత్మ. స్థూలశరీరాన్ని పొందిన జీవుడు మాయా ప్రభావంగా ఇంద్రియలోలుడవుతాడు. ఇంద్రియ ప్రవృత్తి ననుసరించి ఇంద్రియలోలుడై మోక్షం పొందలేక పోతున్నాడు.[1]

పరమేశ్వరుని సర్వశక్తిమత్వాన్ని నిరూపించే విషయాన్ని వర్ణించారు ఈ క్రింది మధ్యాక్కరలో.

"ప్రసవబాణుని నీవు చంపగలవు నను బ్రదికింపగలవు.
విసము మెక్కగా గలవు తలమీద నదిదాల్పగలవు
కిసరునా దానికి దీనికిని లేకింగాక యింత
రపియుంతు నందమూర్తిలయా విశ్వేశ్వరా! తులస్వామి!(57)

"త్వమేవ సర్వశక్తిః, త్వమేవ సర్వాధారః, త్వమేవ సర్వేశ్వరః,

---

① 'విశ్వనాథ మధ్యాక్కరలు - వస్తుపరామర్శ' - ఎన్.ఎస్. రాజు.

త్వమేవ సర్వ ప్రవర్తకః ..... త్వమేవ సర్వనియంతా"(1)

ఇత్యాది ఉపనిషద్వాక్యాలకు వ్యాఖ్యాన ప్రాయంగా ఉంది పై పద్యం.

శుద్ధ, సూక్ష్మ, నిరాకార, నిర్వికార, నిరంజనమై సత్తామాత్ర స్వరూపమైన పరమేశ్వర తత్త్వము అచలము.

" మొదల మానవ శిల్పి నిన్ను రాతిరూపున సంతరింప
వెదలోన నెంచుట యెంత యుచితమో యెటులెంగనురాద
కదలని మొదలని నీవు రాతివి గాక యేమగుదు
పెదవిపై చిరునవ్వు కేమి? యన్నంశి వేణుగోపాల." (56)

జ్ఞాని అయినవాడు లోకంలో ఎలా ఉంటాడో వర్ణించే ఉపనిషద్వాక్యాలలో దీనికి సరిపోయిన వర్ణన ఉండటం విశేషం. ఇంకా శ్రీగిరి 66, 67, 70, 71, వేములవాడ - 66, 67, మొ॥ పద్యాలలో పరబ్రహ్మ తత్త్వాన్ని వివరించారు.

## 9.4.7. సృష్టి స్వరూపం :-

సృష్టి అంతా భగవద్రూపమే అని సృష్టి స్వరూపాన్ని కింది పద్యాలలో వివరించారు.

---

(1) మహానారాయణోపనిషత్తు. పూర్వ కాండం. ప్రథమాధ్యాయః

"మంటిలోన గాలిలోన నీటిలోన నిప్పుమంటలోన బయల
మింటిలోన నా గుండెలోన నే వెదకి మేలైన పాటయు
నంటియుండెద దానినంటుచు నినుదునన నావిషయాంతు
నంటిరా స్వామి! శ్రీకాళహస్తీశ్వరా! మహాదేవ! (29)

ఈ సృష్టి అంతటి లోపల వెలుపల శ్రేష్ఠమైన తత్త్వంగల ప్రతిదానిలోనూ భగవద్దర్శనం చేయవచ్చునని విశ్వనాథ అంటారు.

నీలోన నాలోన అంతటా నిత్యప్రత్యక్షమై
అత్యంత సన్నిహితమై ఉన్న పరమాత్మను దర్శించటానికి

క్రన్నన ఇచట బ్రదుకు తోడే యహంకారమ్ము చంపు
కొన్ననాడే తెలవాయె నిన్ను గన్నానగను చెప్పు
మన్నావటే యింక నేనట్టి మోహంబు సర్వింపు
చిన్న పావవెగాత వేయకొనస్వరా! శేషాద్రినిలయా! (95)

ఈ దేహం నేను అనే భావన ఈ జీవాహంకారం నశించాలని విశ్వనాథ నిష్ఠ తెల్పారు. ద్రాక్షా-2 లో శిష్యులకు చేసిన ఈ సృష్టి రహస్యాని గుండు తండ్రి ఎకులవు చతుర్ముఖుల లో ఉందని - ద్రాక్షా-74 లో ఇది అంతర్ముఖమని ఎంతకన్న ఉత్త, నేకరు తత-6 లో ఈ సృష్టి ఎసుకు దిబ్బగా ఉండే చిత్ర పద్ధతి తోక ఉపమానాలలో ఉందని వర్ణించారు విశ్వనాథ.

శ్వేతాశ్వ-37లో నిజంగా ఇలా చెప్తే ఈ సృష్టి సంకల్పానికి సరైన కారణమేదీ లేదని, ఏ విధంగా కార్యకారణ సంబంధాలను కల్పించి సృష్టిని వివరించటానికి ప్రకృతివాదు వాదాలను శాస్త్రాలలో వినిపిస్తున్నారనే తలెత్తుతున్న సంశయాన్ని వెల్లడించారు విశ్వనాథ. సృష్టి అనాది అనీ. అంతం ఉంది అనీ చెప్పబడింది శాస్త్రాలలో. అనాది అంటే ఆదిలేనిది. అంటే పుట్టుక లేనిది. పుట్టని దానికి గిట్టుట ఉండదు. ఈ ప్రశ్నలనే శ్రీర.౦.25 లో చర్చించారు విశ్వనాథ. సృష్టికి కారణం అంతకు ముందు చేసిన కర్మ అని చెప్పజూస్తే ఆ కర్మకు ముందు, మరల ఆ కర్మకు ముందు ఇలా పరంపరగా సాగి జవాబు దొరకని పరిస్థితి ఎదురవుతుంది.

"కాయ మొదలౌ చిత్త మొదలౌ యను ప్రశ్నగానైన సృష్టి
కేయాది లేదు నీకు వలె - - - - - - -" శ్వేతా-72.

భగవంతునికి పుట్టుక లేనట్లుగానే సృష్టికి కూడా ఆది లేదని చెప్పారు. సృష్టి అసలు జరగనే లేదని చెప్పినందున విశ్వనాథ క్రమ సృష్టి వాదాన్ని, యుగపత్సృష్టి వాదాన్ని ఖండించి నట్లైంది. అజాతవాదమును అంగీకరించినట్లైంది. అజాతవాదము ప్రకారము ఏ సృష్టి జరిగేదే లేదు. ఇది మహర్షి. అనుదర్శనము.

"ఇంతగా నీ యదార్థ మరుగు తెలిపియు.... (శ్రీకాళ-5)

అనీ, ఏమియు లేని దానిని గురించి యిదెల్లమున్నదని

యీ మానవుల చేత నిత్యమనిపించు వెంతటిమాయ

స్వామీ! ..... (భద్రగిరి 83) అని సిద్ధాంతీకరించారు

విశ్వనాథ. భగవంతుని మాయాశక్తి విలాసంగా సృష్టి భాసిస్తుందని చెప్పారు. ఇంకా శ్రీకాళ-15, నందమూరు-87, కాక్షా-82, ఫలస్తుతి-72, వేదుల-32 మొ॥ పద్యాలలో కూడా సృష్టి స్వరూపాన్ని గురించి వివరించారు.

## 9.4.8. ఇంద్రియ లోలత:-

'ఇంద్రియములు ప్రవృత్తి మార్గమున చరించునంత వరకు ఆత్మ తత్త్వమవగతము కాదు. ఆత్మజ్ఞానము కొరకు ఇంద్రియములు ప్రాపంచిక విషయములనుండి వెనుకకు మరలి ఆత్మయందు పర్యవసించవలెను. ఇట్లు మనస్సు ప్రధానమైనది. మనోగతమగు కోపము, అహంకారము, కామము అను వానిని నిరోధించి మనస్సును జయించినవానికి శాంతి చేకూరి యోగమలవడును. తద్వారా పరమాత్మానుభవము కలుగును. ఈ విధముగ 'ఈ కోపమోహాహం కారమీ కామము మదియెల్ల....' (42) అనెడి పద్యమున కవి ఇంద్రియ జయాన్ని ప్రతిపాదించుమని చెబుతున్నారు."[1] అని ఇంద్రియసౌఖ్యం

---

[1] అక్షర విశ్వనాథ. శ్రీరామలింగాలు, నేడుపల్లి. పుట: 66

సంబంధి విశ్వనాథ చెప్పిన విషయాన్ని వివరించారు శ్రీరా రాజు గారు. శ్లేషగా మంత్రాన్ని పద్యాలలో కూడా ఇంద్రియ లాలస, ఇంద్రియ నిగ్రహం మొదలైన విషయాలను పరిశీలించవచ్చు. "అన్నిరోగములు కుదిరినవి గాని యీరోగమొకటి చిత్త మొత్తంబైన మదురతేను ...... (భ.ద్ర.20-7) అనే పద్యంలో రోగం అనేది కామభావన, విషయ వాసన, లౌకిక మోహం వేదన అని వ్రాశారు. భద్ర.28-61 లో కామము నరంబు మొదటిది అంటే సృష్టికి మూలం కామమేనని దాన్ని పాతిపెట్టమని బోధిస్తున్నాడు కవి.

ఇంద్రియ విషయాలలో సుఖం లేదని తెలిసినా కూడా మనస్సు వాని వెంటే పరుగెత్తుతూ ఉంటుంది.

"నాకి కెందుకు కుపేదయాని రామచంద్ర! యిది యుసప్పు
కాకరంబని యెరింగియు జుసప్పు నిత్యరాయను పదము
లోకి జనుము కాక యేటికి ద్యాజింప వేనా యొయుగను
నీకొంతి యెయుగను భద్రగిరి తప్పన్న నిలయ శ్రీరామ!(42)

మూల పద్యంలో (వికృత 45) మనోజయాన్ని కోరుకునే వారు కాంక్షలు లేని విషయాలను లోపలకు మూసుకున్నట్లు, ఇంద్రియాలను నివృత్తి మార్గానికి తిప్పుకోవాలని చెబుతూ,

దాని ఇంద్రియ నివృత్తిని అభ్యసించిన తర్వాత పొందుతున్నానని చెప్పారు.

## 9.4.9. జీవుని స్వరూపం:-

జీవుడంటే ఎవరు? అనే ప్రశ్నను తీసికొని విశ్వనాథ సూక్ష్మంగా విచారణ చేశారు.

"జీవుడన్నది గాలియా? ప్రకాశమా? చైతన్యమా? ఈ దేహమైనట్టి బ్రహ్మాండమందిత దేశమా? యెందు కీ వాడు నేకాంకియై చరించెడు నంత యెందులకో వేవేళ్ళ ....... (నందమూరు. 58)

జీవుని స్వరూపమే దుఃఖం. వేదనామయ స్వరూపం. పరమాత్మనుండి వేరయిన ఆత్మయే జీవాత్మ. వేరు కావటం వల్ల మరల తనకు మూలమైన పరమాత్మతో ఐక్యం కావాలనే తపన, తపన ఇదే జీవుని లక్షణం. "దుఃఖానితవద్ధియై నేను..." (శ్రీకృ.) అని జీవుని లక్షణాన్ని వర్ణించారు.

ఇంద్రియ సుఖాలలో, లౌకిక వ్యవహారాలలో కష్టములు, దుఃఖాలు అనుభవిస్తూ కూడ మరల మరల వాని వెంట పరుగెత్తటం మనో లక్షణం. జీవ లక్షణం. ఇంద్రియాలు ఎప్పుడూ బయటికే పరుగెత్తుతుంటాయి. ఇది వాటి లక్షణం. విషయాలలోనే సుఖమున్నదని భ్రాంతి చెంది, మనస్సు వాటివెంట పోయి దుఃఖాన్ని

కాని తెచ్చుకోవటాన్ని ఇలా వర్ణించారు.

"నన్నెంత వ్యష్టిగా చేయుటప్రాకృతి గంతలు కట్టి తనుల
మన్ను తలిర్పించెదు ప్రకృతి తన్నుకట్టి మమత కల్పించి
నిన్ను నమ్మిన దానికెల్ల జేయునే వతే భ్రమల
యున్నదెల్లయందు శ్రీ త్యాగరాజ స్తుత్యులు! మహదేవ! (శ్రీకాశ.61)

ప్రకృతిగా భ్రమించి మన్నుతలంటున్నది జీవుడు. ఆనంద స్థానాలనుకొని దుఃఖకరమైన విషయాలను గ్రహిస్తున్నాడు. ఇది వ్యామోహం. ఈ వ్యామోహాన్ని నిగ్రహించటం చేతకాని స్థితే జీవభావం.

"నీవే దానెత్తికి తెచ్చిన కష్టము నిండైన దుఃఖ
భావంబు పొందుదుగాని తరువాత బరిపెపోయెడిని
జీవునికి ఇగదల్ల సుఖబుద్ధి చెడదు మాంసావయ!
రామేమి! నందమూర్తిలయ! విశ్వేశ్వర! తులస్వామి! (81)

సుఖదుఃఖాలకతీతంగా మానసికస్థితి ఉండటం జీవన్ముక్తి లక్షణంగా వర్ణించారు.

## 9.4.10. యోగవిద్యాసమన్వయం/ప్రకటన:-

ధ్యానం ఆత్మసమీపమందు జరిగే అత్యంత సూక్ష్మ వ్యాపారమని చెప్పబడింది. తాను నిరంతరం భగవద్ధ్యాన మగ్నుడనై ఉంటున్నాననే అవిచ్ఛిన్న తైలధారవంటి ధ్యానం

జ్ఞానసాధనలోనుండగ ఒనాడు విశ్వనాథ్.

"నిన్నుగూర్చిన యోగ కాగడాలవె నలుదిశలనెదికి
మున్ను సర్వ భ్రమణముతో వెదకెదను సీతాపతిమెలు
సన్నుతింపజేసి నన్ను శైల ధామ సుసాంతత్వమెల్ల
చూపినట్లుండె శ్రీశైల మల్లికార్జున మహాలింగ (శ్రీ.శై.80-73)

ధ్యానసమయంలో ఎరుపునలుపు మొదలయిన రంగుల వెన్నెల చిందులు మొ॥వి కనిపించాయి. (నెకెలు.18) కళ్ళు మూసుకొనగానే తెలుపు పసుపు రంగుల రేఖ కనిపిస్తుంది. (వేములు 36) కుంభకం సిద్ధించి కుండలినీ శక్తి మూలాధారం నుండి సుషుమ్నా నాడి ద్వారా పైకి ఎగబ్రాకింది (తులసమ్మ-28) "వెన్నువెంబడి చిత్రముగను దాటెడు" అని చెప్పారు. కండ్లకు వెలుగులు కనిపించా(యి). పూర్ణ(శాస్త్రాలు) వలాయి. (నెకెలు-87) ఒడలు పులకరించింది. సుషుమ్నలో కదలిక తోచింది. ఆజ్ఞా చక్రంలోకి ప్రవేశించా బరువు దించినట్లుగా ఉంది. ఇవి విశ్వనాథ్ వారి అనుభవాలు.

ప్రాణాయామాన్ని కూడా అభ్యసించినట్లు ఈక్రింది పద్యం వల్ల తెలుస్తోంది.

"క్రిందినుంచి గాలిని పైదాక శ్వాస దీర్ఘీకరించి తాను
నిలుచుండినాను! పాము లోకత్వపై నిల్చు చందమున

కాండు వెన్నెముక వెంబడి బిసతంతు ఘ్రాణి యుంటెవని
యుండునా వందమోర్గెలయు విశ్వనాథా! తులస్వామీ! (21)

కుండలిని మూడు స్థాయిలలో పని చేస్తుంది. (1) ప్రాణకుండలిని (2) నాదకుండలిని (3) బోధకుండలిని. ప్రాణాయామము ద్వారా కుంభకాన్ని సాధిస్తే అష్టసిద్ధులు లభిస్తాయి. భగవన్నామ జప, ధ్యాన, సంకీర్తనాదుల ద్వారా నాదకుండలినిని మేల్కొల్పితే మనస్తత్త్వాలు జాగృతమౌతాయి. ఆధ్యాత్మిక తత్త్వవిచారణ ద్వారా బోధకుండలిని మేల్కొంటే చుట్టూ ఉండే జగత్తు చిన్మయంగా ఆత్మరూపంగా గోచరిస్తుంది. విశ్వాత్మ భావన వెల్లివిరుస్తుంది. విశ్వనాథ వారి విషయంలో నాదకుండలిని పూర్తిగా మేల్కొంది. అందుకే ఆయన మహాకవి అయినాడు.

## 9.4.11. భక్తి భావ స్వరూపం :-

"సా త్వస్మిన్ పరమప్రేమరూపా" అని నారద భక్తి సూత్రం. భగవంతుని యెడలగల పరమప్రేమయే భక్తి అని నిర్వచించాం. భగవంతుని యందలి అనన్యప్రేమ కారణంగా చిత్తవృత్తి ఇతరాలను ఆశ్రయించక కేవలము భగవంతుని యందే లగ్నమౌతుంది. ఐహిక పారలౌకిక సుఖాలను చివరకు మోక్షాన్ని కూడా ఆశించకుండా చిత్తము భగవంతుని యందు లగ్నమై

ఉంటుంది. ఇట్లాంటి దేవుని ప్రేమ పూర్వక భక్తి తత్త్వాన్ని విశ్వనాథ తన మధ్యాక్కరలలో ఆవిష్కరించారు. ఇక్కడ భక్తి తత్త్వాన్ని స్థూలంగా పరిశీలించడం జరిగింది.

9.4.11.1. **దాస్య భక్తి :-**

నాగుండె తోసి నీ పాదమూలంబునం బెట్టు మనుము
మూగవారిన శ్రద్ధ సుంత మసలిన మారుపేర బిలువు
దాసులాడితినేని వంద జనకలితట్టొగ్గకు! నీదు
జాగిరి నేను, శ్రీశైల మల్లికార్జున మహాలింగ.
(శ్రీగిరి-6)

తన భక్తి శ్రద్ధలలో ఇసుమంతైనా ఏమరపాటు కలిగితే తనను మారుపేరులో పిలువమని, తనలో దోగిపలాటు ఉన్నాదని తోస్తే వందల జనసెలకైనా తనవైపు చూడనక్కరలేదని చెప్పారు. 'నా తల సర్పమంజీర! నీ పాద నాశ్రితమందు...' (శ్రీగిరి-4) తన తల ఎప్పుడూ శివుని పాద పద్మాల యందే వాలి ఉన్నట్లుగా మనసులో భావించుకుంటూ ఉంటా నన్నాడు. "నేను సాత్త్విక భక్తియుండనక్కఱనే" (మధ్యా. 15) అని తన భక్తి సాత్త్విక భక్తి కాదని చాటి చెప్పుకున్నాడు. మధ్యా. 43 లో నా జీవితం మీకు అంకితం చేశాను. కానీ స

కంటే హీనుడినై మెలగుచున్నాను - ఇది ఆత్మనివేదన
గావించుకున్నాడు.

## 9.4.11.2. సర్వస్వార్పణం:-

భగవత్కృప ఉంటుందని భగవంతుడు భక్తుణ్ణి ఏ రకంగానైనా ఒక రకంగా రక్షించగలడు.

"నీవు నాలో ప్రవేశించుటకు వెంటనే వచ్చెదవుగాని
ఆగామి మున్నగు కర్మలలో నుండి. భూత్రయము నుండి
రావచ్చును శరణాగతుల్ని ప్రమాణ శరీరమునే జూడు
యువతి వేములవాడ రాజరాజేశ్వరా! స్వామి! (23)

భగవంతుణ్ణి తనయందు ప్రవేశింపవలసిందని, తనను పునీతుణ్ణి చేయవలసిందని అర్థిస్తున్నారు.

శ్రీకాళ 16 లో - "హర! నన్ను నేను నీకు సర్వస్వమర్పించిన తప్పటి నుండి, భరియించిన ఇట్టి ఉండదేలాగ బిడియము మన!" అంటారీరయి, నాదేమీ లేదు. ఈ దృష్టిలో సర్వాన్ని భగవంతుడికి అర్పించి నిశ్చింతగా ఉన్న వైనం పై పద్యంలో కనిపిస్తుంది.

## 9.4.11.3. మానస పూజ :-

భగవంతుడికి తన్నుతాను అర్పించుకోవటం, భగవంతుణ్ణే నిరంతరం మనస్సులో అనుసంధానం చేసుకోవటం - ఇది మానస పూజ.

"వచ్చిన నెప్పుమేమయ్యె నీకు గంధపాలయ్యె, నాదు
పుచ్చిన యూరుపులసురు ధూపంబు, పొందమునీవాలె
విచ్చిన యెండవ నైవేద్య, మర్ఘ్యములు....."

నందమూరు - 100.

నందమూరు 8, 22, 25 లలో [illegible]శక్తిని, 20, 73, 85 లలో జ్ఞానశక్తిని ప్రకటించారు. ద్రాక్షారామ 29, 30లలో వినయ భక్తిని, 41,45లలో ప్రగాఢ భక్తిని వ్యక్తీకరించారు. నందమూరు 36, 70లలో పరమాత్మ శక్తి ఉంది.

## 9.4.11.4 శివకేశవాభేదం :-

శివకేశవులకు అభేదాన్ని చెప్తూ చెప్పిన పద్యాలు హరిహరాద్వైత తత్వాన్ని ప్రతిపాదించేట్లుగా ఉన్నాయి. ఈ క్రింది పద్యంలో కృష్ణుణ్ణి, శివుణ్ణి కలిపి వర్ణించారు —

తలమీది వెన్నెల పింఛపు టీకల సురగంగ తరగల తళుకు
కేలి తమాల పిల్లనగ్రోవి పేడిన ఖట్వాంగశకలి
గళమందు రత్నహారముల పోకెడు గండుసర్పముల
విలసిల్లు మేలుకొలుపు మున్నింగి వేణుగోపాల! (86)

పద్య పూర్వార్థంలో కృష్ణుణ్ణి, ఉత్తరార్థంలో శివుణ్ణి వర్ణించారు.

## 9.4.12. లోకవృత్త పరిశీలన:-

సామాన్యంగా లోకంలో జరిగే విషయాలను తీసికొని సందర్భోచితంగా కావ్యంలో ఉపయోగించుకొని కావ్యాన్ని రసవంతంగా నిర్మించటమే లోకవృత్త పరిశీలనం.

(1) "పాము పడగవిప్పి శిరసుపై నీడపట్టిన...."
(శ్రీకాళ-76)

లోకంలో పాము పడగవిప్పి శిరస్సుపై నీడపట్టితే ఆతనికి మేలు జరుగుతుందంటారు. ఈ విషయాన్ని ఆధారం చేసుకొని శివుడికి అన్వయం చేశారు. శివుడికి ఆదిశేషుడు నిత్యమూ పడగపట్టి ఉంటాడు. కనుక ఆయనకు ఎప్పుడూ శుభమే.

(2) ఆదికాలము నుండి భక్తజనుల హస్తామలకము....
(హస్తా-13.

అనే పద్యంలో హస్తామలకము అన్నారు. అంటే అరచేతిలోని ఉసిరికాయ అని అర్థం. చేతికి అందుబాటులో ఉండే వస్తువు, సర్వసామాన్యమై ఉండే విషయం. ఈ లోకోక్తిలోని 'ఆమలక' శబ్దాన్ని చమత్కారంగా కవి తన పద్యంలో వాడుకొన్నారు. పుల్ల ఉసిరికాయ పచ్చడి లాగా నీవు భక్తులకు అందుబాటులో ఉన్నవాడవు. ఆ పచ్చడి భోజనంలో పక్కన తరంగా ఉంటుంది. నీవూ అలాగే ఉంటావని భావించారు. ఇలాగే ఎన్నో లోకోక్తులను, జాతీయాలను, సామెతలను విశ్వనాథ తన కనుకూలముగా మలుచుకొని అర్థము చెప్పి ప్రభువు మనకెవరో వేదాంతాన్ని కవితామయంగా కాంతా సమ్మితంగా మనకందించారు. శ్రీ ఎన్.ఎస్. రాజు గారు[1] తమ గ్రంథంలో ఇలాంటి ఉదాహరణాలనెన్నో ఎత్తిచూపి విశ్వనాథ ఉక్తి వైచిత్రిని వెలికి తీశారు.

**9.4.13. సారాంశం:-** ఈవిధంగా విశ్వనాథ వేదాంతాన్ని కావ్యవస్తువుగా తీసుకొని విశిష్ట ఛందస్సు అయిన మత్తకోకిల పద్యాన్ని సాధనంగా వాడుకొని తన ప్రతి వ్యుత్పత్తి

---

(1) అక్షర విశ్వనాథ. శ్రీరామరాజు, నడుపల్లి.

ఇలా ఆధ్యాత్మిక పద్యకావ్యాన్ని వెలయించారు. అరవిందుని సావిత్రిలా, టాగూర్ గీతాంజలిలా, విశ్వనాథ మధ్యాక్కరలు రాసారు. ఈగ్రంథాన్ని విశ్వనాథోపనిషత్ అనవచ్చు.

1.5. **భాషాఛందో విశేషాలు:—** విశ్వనాథ తన 'మధ్యాక్కరలు' లోని పది శతకాలలోను పంచమగణాద్యక్షరాన్నే యతిగా పాటించారు.

1.5.1. (a) **సమాసమధ్యంలో యతి:—** పంచమ గణాద్యక్షరమే అయినా సమాస పదమధ్యమున యతివేస్తే అది ఒక శోభనిస్తుంది

ఉదా:— "కనవలెనని శ్రావణాంబుధర దాబకమున్న విన్న" (భర్గ-29)

ఇందులో పాదాద్యక్షరమైన 'క' అనే అక్షరానికి యతి చెల్లాలి. పంచమ గణాద్యక్షరం 'క'. అక్కడ గణం ప్రారంభమయింది. కాని అది సమాస మధ్యంలో ఉంది. ఇలాంటి దృష్టాంతాలు విశ్వనాథ రచనలో పుష్కలంగా కనిపిస్తాయి.

1.5.1. (b) **పదాది యతి:-** యతిస్థానం దగ్గర పదం ప్రారంభం కావడం వల్ల పద్యం చదవడంలో సౌలభ్యము, శ్రవణసుభగత్వమూ ఉంటాయి. ఇటువంటి విశ్వనాథ ఎన్నోచోట్ల ప్రయోగించారు.

కులపావని శతకంలోని ఈ కింది పద్యం ఇందుకు తగిన ఉదాహరణ.

"క్రందనకాయ యూడువన మూపిరి కదులబన్నదక
చిందిపోయెదువడ్లి యూహలాక బాలు (చేరుబన్నవన
మందమై బలువలు క్రమ్మవన రుద్రమసల విబ్బోటు
నందునా! కందమూర్తులయు! విశేశ్వరా! కులపావని!" (24).

పాదాద్యక్షరమైన 'క' వర్ణమునకు 'కదుల' శబ్దము లోని మొదటి అక్షరమైన 'క' వర్ణముతో యతి చెల్లినది కనుక ఇది పదాది యతి అయినది. ఇలాంటివి ఇంకా ఎన్నో గలవు.

1.5.2. **పదంచివర యతి:—** యతికి ప్రయోగించిన పంచమగణాద్యక్షరం ఒకపదంలోని చివరి అక్షరమైన పద్ధతి ఇక్కడ కనిపిస్తుంది.

"లోకమ్మాదీ రతిగాగ జరుగుటల్లో గొంత నియమ"

(ప్రౌఢ - 83)

ఇందులో పంచమ గణాద్యక్షరం ఒక శబ్దపు చివరి అక్షరమైంది. ఇది ఒక రచనాశిల్పం.

**9.5.3. పదమధ్యంలో యతి:-**

విశ్వనాథ యతి చెల్లించే విధానం వైవిధ్యంతో కూడుకొని ఉంటుంది. కొన్ని చోట్ల ఆయన యతి చెల్లించవలసిన అక్షరం పదమధ్యంలో వచ్చేట్లు రచించారు.

ఉదా:- "ద్వారకాపుర నే మోసలు పెట్టుకొని చెప్పుదునుక్షేమయుండ్ల"
ఋతు - 39.

ఇక్కడ పాదాద్యక్షరంలో 'చెప్పుదును' అనే పదంలో ఉన్న 'దు' వర్ణముతో యతి చెల్లింది. కనుక యతి పదమధ్యాక్షరంతో చెల్లినట్లయింది. ఈ రకమైన పద్యాలు వారి రచనలో కోకొల్లలు.

ఇలా విశ్వనాథ యతి వేయటంలో ఎన్నో మార్పులు పాఠకులు చూపించారు.

### 9.5.4. సమాస రచన:-

సాధారణంగా విశ్వనాథ వ్యస్తపదాలతో, జీవద్భాషలో రచన సాగించినా సందర్భానుగుణంగా సమాస భూయిష్ఠమైన రచన కూడా చేశారు.

"ఆలోక రమణీయ శ్రావణాంభోధర స్నిగ్ధ మూర్తి"
(శ్రీగిరి. 3).

"మిళిందాంధకార వైరిఘటీ తాశ్లేష మిలన్నవ్యనాళ్లీ
సులలితాకార! ....." [శ్రీగిరి - 50]

వేంకటేశ్వర స్వామిని సంబోధిస్తూ శేషాద్రి శతకంలో రాసిన మొట్టమొదటి పద్యంలోని సమాసం దీర్ఘంగానూ, ప్రౌఢంగానూ ఉంది.

"శ్రీపయోధర సమాశ్లేషరేఖా పరిమళామృత ధు
నీ పోషితాశ్రిత క్షేత్ర భూత మనోహర్య వలయ
ప్రాపిత స్థైర్య భూధరరేఖాక సద్భక్తి భావ కల
-శీకార వలయశ్రీ వేంకటేశ్వరా! శేషాద్రి నిలయ!"
[శేషాద్రి - 1.]

### 9.5.5. వ్యస్తపద రచన:-

విడివిడి పదాల కూర్పుతో చేసిన రచనను

వ్యస్తపదశైలి అనవచ్చు. తన అభిప్రాయాలను మరుగు లేకుండా వ్యక్తీకరించటానికి, మనస్తత్వ విశ్లేషణకూ దైన్యాన్ని, శాంతాన్ని, మస్తాన్ని వ్యక్తీకరించటానికీ, అధిక్షేపించటానికీ వ్యస్తపదశైలిని ఉపయోగించారు.

విశ్వనాథ ఈ శైలిని 'మధ్యాక్కరలు' శతకాలలో అంతటా విరివిగా ప్రయోగించారు. చిన్న చిన్న వాక్యాలు అనేకం ఒకే పద్యంలో ఇమిడి ఉండటం ఈ శైలిలోని విశేషం.

"నేనెంత! నా బ్రతుకెంత! సృష్టిలో నిజము నావంటి
మానవులెన్ని మూడు కాలముల, బుట్టుచు మడియుచున్నారు.
కానగా సర్వదేశముల యందు, జగంబాతే పెద్ద
మానాపమానంబు శ్రీశైల మల్లికార్జున మహాలింగ"

[శ్రీగిరిశతకము -7]

పై పద్యంలో కవి తన నిరహంకారతను వ్యస్తశైలిలో చక్కగా వ్యక్తీకరించారు. ఇంకా ఇటువంటి పద్యాలు చాలా ఉన్నాయి.

ఉదా:- శ్రీకాళహస్తీశ్వరశతకం. 3,12 పద్యాలు.

శేషాద్రిశతకం 51; 59 పద్యాలు.

## 9.5.6. లోకోక్తులు - సామెతలు:-

కవి విశ్వనాథ 'విశ్వనాథ మధ్యాక్కరల'లో రకరకాలైన మహావృక్షులను తనకిష్ట మాత్రగణాలుగా రమ్యంగా తెలుగు పలుకుబడికంటా కుమ్మరించి రచించారు. తెలుగువారి లోకోక్తులు, సామెతలు అత్యంత సహజంగా మధ్యాక్కర ఛందస్సులో ఎలా ఒదిగి పోగలవో ఇందులో ఋజువు చేశారు.

<u>మేకల కేడ్పు మేక్కు తపుట కేడ్పులు:-</u> భక్తుడు మొదట దేవుని రూపాన్ని ధ్యానింపగా అరూపం కనిపించటం మానివేసింది. కనిపించకపోయేసరికి దు:ఖంతో భక్తుని గుండె పగిలిపోయింది. అటువంటివానికి తన కన్నులు గుండె ఉన్నదా? లేదా! అనే దు:ఖం మొదలయింది - భగవద్రూప దర్శనార్థమైన దు:ఖం తనను పట్టింది. ఈ సన్నివేశాన్ని ఒక లోకోక్తితో విశ్వనాథ ఇలా వర్ణించారు -

"గన్నసెనపడిన నీ మూర్తి కనక; <u>మేకల కేడ్పు మేక్కి</u>
<u>తన్నుట కేడ్చిన యట్లు</u> నగ జెవరకు దమరి మాహిలచి
ఆవియు గుండెయు మైన తేనియట్లు గనదునోయమా
సహాయుయాత్మే శ్రీశైల మల్లికార్జున మహాలింగ"
[శ్రీశైల - 45].

**అంగట్లో బెల్లం గుళ్లో లింగానికి నైవేద్యం అన్నట్లు:-**

ఒకసారి వాడు నైవేద్యం కోసం బెల్లం కొనకుండా "అంగట్లో బెల్లం ఉంది. అదే నీకు నైవేద్యం పెట్టాననుకో" అన్నట్లుగా జీవితాన్ని బాగు చేసుకుంటూ దానిని నా మనస్సు నీపై ఉన్నట్లుగా అర్పిస్తున్నానని అంటారు విశ్వనాథ.

"కువికి యంగటి లోన బెల్లమునకు గుడిలోని లింగ
మునకు నైవేద్యమన్నట్లు జీవితమును చేసికొని
మనసు నీపై నున్నయట్లు భిక్షయుంటి....."

[శ్రీకాళ - 95].

ఇలాంటివి అనేకం చూపించవచ్చు. ఉదా:-

'బరవేస్తే ఇన్నమాట కూడా పాలు నట్లు'

[భద్రగిరి - 66].

'కుండల్లో గుర్రాలు తోలుతూ కూర్చోవటం'

[కోలసాలు - 13]

'పెళ్ళి కుదిరింది, తాళం తలకు చుట్టుమన్నాడట'

[శేషాద్రి - 22]

'కౌపీనసంరక్షణార్థం మయం పటాటోపం'

[ద్రాక్షి - 18]

వ్యవహారము నందున్న జీవముగల పలుకుబడులను పుష్కలముగా గ్రహించాలి. లోకజ్ఞుడైన విశ్వనాథ తన మధ్యాక్కరలలో ప్రయోగించారు.

**9.5.7. పలుకుబడులు :-**

"ఎవరిదాకనా యేల నమ్మ్యనీ మీద నెఱ నిలుపలేక
యెవ్వరువారును వీరు నిట్టె వారును నట్టె వారంచు
తపులు మారిన గుండె తోక శివ! పెడదారిబట్టెదను..."

[శ్రీశైల - 64]

వ్యవహారగత వాక్య సౌందర్యానికి పై మధ్యాక్కర పద్యం ఒక చక్కని దృష్టాంతం.

**9.5.8. నుడికారము :-**

"నేనను కొందును దేహబలము కన్నెగడు నిదంబు
వాను నీవను కొందు విధి తప్పుని చద్దిన మంచూ
ఫలాని మెత్తని వాని బట్ట్రి కాని మెత్తబుద్ధియును, న
కాన ....."

[ద్రాక్ష - 21].

తప్పుని చద్దినం, మెత్తని వాణ్ణి బాస్తే మెత్త బుద్ధి అవుతుంది - ఇవి తెలుగు నుడికారాలు. ఇలాంటి

నుడికారముల వలన భావానికి ఒక ప్రౌఢత్వము.
సొగసుదనమూ వచ్చాయి.

## 9.5.9. క్రియాపదప్రయోగం:-

క్రియాపదంతో పాదం ప్రారంభించటం,
ఉచితంగా క్రియా పదాలు వాడటం ద్వారా భావానికి
ఒక మెరుగును, శక్తిని కల్పించారు విశ్వనాథ.

ఉదా:-

"కృష్ణించి పట్టించినావు కాలాని హాలాని సంత
కష్టయు ఘట్టించినావు దుఃఖ దారిద్ర్యంబు వెల్ల
కట్టించి మొట్టించినావు నీ ప్రాణకామలయునందు
నట్టింట మాన్పి కృపతు భర్తృహరి ప్రాణవిలయ శ్రీరామ"

[ భర్తృహరి – 25 ].

## 9.5.10. నామపదాధిక్యం:-

నామవాచక ప్రధానమైన వాక్యాలతో
పద్యాల సొగసును విశ్వనాథ చాలాచోట్ల ప్రదర్శించారు.

ఉదా:- "ఉష్ణాలు, భూకంపములు, సముద్రమ్ము ఉప్పొంగుటలు
ఉప్పెనలు
వృద్ధి, మరణకరంబౌ క్రియలు ....."

[ శైలము ... 94 ].

"దివసములు, మాసములు ఋతువులు యుగములు తెలి కల్పయుగములు
లనుగతి మన్వంతరములు ప్రళయములు ...."

[ద్రాక్షారామశతకం - 74].

## 9.5.11. ఆశ్చర్యార్థకాలు

ఆశ్చర్యాన్ని, శోకాన్ని, ఆవేదనను తెలియజేసేందుకు ఏమి ఏ, ఓహో! నాయకో, ఎట్టి కదా! మొదలైన అవ్యయాలు గాని, ఏ, ఓ మొదలైన స్వరాంతాలు గాని ప్రయోగిస్తారు కవులు. విశ్వనాథ తన మధ్యాక్కరలలో ఇటువంటి శైలి కూడా బాగా ప్రయోగించారు.

ఉదా:- "ఓయి బాబోయి! నా వెంట వ్యాపించుయును నెంత తేజ
కాయట్లే లాగికి పారులుంట కాదోయి నాస్వామి.."

[ఝంఝ - 55]

## 9.5.12. సర్వనామాధిక్యం:-

సర్వనామం అంటే ఏ నామస్థానంలోనైనా ఉపయుక్తమయ్యేది. సర్వనామాల పరిశీలన చూస్తే క్రియాంతాల్లో పురుషలుగా నిలుస్తాయి. మధ్యాక్కరల్లో ఇవి ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. ప్రత్యక్ష వ్యవహారయు

అధికంగా ఉపయుక్తమై సంక్షిప్తతను సమకూరుస్తాయి.
ఇవి అనేక వస్తు వాచకాలకు ప్రతిబింబం వహిస్తాయి.
మధ్యాక్కరల పద్యాలను సర్వనామ సాంప్రాలు కావించి
సౌందర్యాన్ని సాధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి -
విశ్వనాథ రచనలో.

ఉదా:- ద్రాక్షారామ శతకంలోని ఈ పద్యాలు గమనించండి.

"ఇది భార్య, బిడ్డలు వీరు, బంధువితే యెల్లవారు
కదవెడు మేను అయ్యావి యను వెండాక గలుగనందాక
కదలని కొన్నకుక్ పెంచి వింతలు గదలంబు చేమి
యరయదే కలవు భీమేశలింగ! ద్రాక్షారామసంగ!"

[ద్రాక్ష - 89].

"వారు వారెవ్వరో నాకు దెలియదు వారుపూనిన శ
రీరాలలో జుట్టు లోకము నాయూ శరీరంబునకు, న
రింకబ్బూ నేనా! యుదిల నకు బ్రమింతు మాయా వి
చారదళ్ళమున భీమేశలింగ! ద్రాక్షారామసంగ!"

[ద్రాక్ష - 90].

నేకరు కల్లు శతకం లోని ఈ క్రింది పద్యం
కూడా గమనించదగినదే.

"ఇది నాదియని కూడ గాదు నాసామి యిది నీదె యనుట
ఇది యహంకృతికిని మెరతిరూపము యిది మాయ యనుట
తరచలించి చెప్పు పునాది పడద్రోయు, గట్టి కమ్మెక
చెదరని నేనుగా నెకరుత కేలక్ ఎంత సిద్ధాన్త హేళి!"
[నెకరు కల్లు శతకం - 34].

పై పద్యంలో 'ఇది' అనే సర్వనామాన్ని విశ్వనాథ వారు ఎంత సమర్థంగా ఉపయోగించుకున్నారో!

9.5.13. అన్యభాషాభాగాలు.

ఇదే విధంగా క్రియా విశేషణాలు, అవ్యయాలు, సముచ్చయాలు, ఆమ్రేడితాలు, కృదంతాలు వ్యక్తివాచకాలు మొదలయిన వాటిని ప్రయోగించి మధ్యాక్కరల రచనకు వన్నె తెచ్చారు విశ్వనాథ

# ఇతరులు - మధ్యాక్కరలు

ఆధునిక కాలంలో విశ్వనాథ సత్యనారాయణ మధ్యాక్కరలో పలు ప్రయోగాలు చేయడం, కల్పవృక్షాది కావ్యాల్లో వీటిని విస్తారంగా వాడటం చాలామంది సాహితీవేత్తలను ఆకర్షించింది. దీని ప్రేరణతో భిన్న అంశాలకు వాహికగా మధ్యాక్కరను ఉపయోగించి ఆధునిక సంక్లిష్ట జీవితాన్ని కూడా ఈ పద్యం ప్రతిఫలించగలదని నిరూపించారు. జాతీయోద్యమం ఉధృతంగా సాగుతున్న రోజుల్లో జాతి చైతన్యానికి ఆదర్శంగా నిలిచిన బాపూజీ వంటి మహాపురుషుల ఆత్మకథలు రాసిన తెలుగు కవులు కూడా మధ్యాక్కరను వాడుకున్నారు. ఉదాహరణకు 'బాపూజీ ఆత్మకథ'ను రాసిన తుమ్మల సీతారామమూర్తి చౌదరి దేశవ్యాప్తంగా జరిగిన మతకల్లోలాలను, అల్లర్లను, గాంధీ హత్యను మధ్యాక్కరలలోనే రచించారు.

ఆధునిక కాలంలోనే మనోవ్యథను ఆవిష్కరించడానికి, స్మృతికావ్యాలకు, సామాజిక చిత్రణకు మధ్యాక్కరను ఉపయోగించిన సందర్భాలు కనిపిస్తాయి.

భావకవులు, అభ్యుదయ కవులు అనే పరిమితులకతీతంగా అందరూ ముద్రాంకితాలను ప్రయోగించడం వారి విస్తృతికి నిదర్శనం. ఏ భావాన్నైనా ఈ పద్యం తనలో ఇముడ్చుకోగలదనే విషయాన్ని ఇది నిరూపిస్తుంది.

విశ్వనాథ మొదలుకొని ఆధునిక కవులలో చాలామంది భక్తి నివేదనకు వాహికగా ఈ పద్యాన్ని వాడారు. భగవంతునికీ భక్తునికీ మధ్య అనుసంధానంగా ముద్రాంకితం నిలవడం అందరిలోనూ కనిపించే సామాన్య విషయం. పద్యకవిత్వం కొనసాగినంత కాలం ముద్రాంకితం కొనసాగుతుందనడానికి నిదర్శనంగా కొందరు రచించిన కావ్యాలను పరిశీలించడం జరిగింది. 1. స్తుతి 2. భక్తి 3. సామాజిక 4. చారిత్రక 5. ముక్తకాలు.

## 10.1. మధ్యాక్కర - సామాజికాంశం - తుమ్మల.

10.1.1. పరిచయం:- శ్రీ తుమ్మల సీతారామ మూర్తి గారు అభినవ తిక్కన బిరుదాంకితులు. మహాత్మా గాంధీ "ఆత్మకథ"ను కావ్యంగా క్రీ॥శ॥ 1951 వ సంవత్సరంలో వెలువరించారు. తరువాత "మహాత్మకథ" పేరుతో ఒక స్వతంత్ర కావ్యాన్ని వెలువరించారు. కట్టమంచి రామలింగారెడ్డిగారు వీరిని మహాత్ముని ఆస్థాన కవిగా పేర్కొన్నారు. విశ్వనాథ వారు తుమ్మల వారిని గూర్చి ఇలా చెప్పారు.

" ఈ కవి అచ్ఛశీలుడు. అమృత హృదయుడు. అదర్శ బుద్ధి. ఈయన పాండిత్యమును, కవితాశక్తిని ప్రకాశింపజాలవు సూర్యుని దివ్వెపెట్టి చూపుట. ఈయన కవిత్వము వెన్నెల వలె మెఱుపువలె చెలగుచున్నది. కేవల రామణీయకమై అలా చదివిన కొలది చూచిన కొలది హృదయంగమమై యలరారును. ఈయన తెలుగు నుడికారమునందు చక్కని పట్టుగల కవి. మఱియు ఉక్తి వైచిత్ర్యము కలవాడు. ఆంధ్ర పద్య రచనాశిల్పములోని మెలకువలు ఈ కవిగారికి తెలియును."

---

① రాష్ట్రగానము. సత్యనారాయణా. విశ్వనాథ. పీఠిక.

విశ్వనాథ వారే మరల తుమ్మల కవితాశక్తిని గూర్చి ఇలా ప్రశంసించారు. "చౌదరిగారు నిర్దుష్టమైన సుష్టుభాష వ్రాసెడి కొలది మంది లో నొకరు. వీరిది మిక్కిలి సంప్రదాయ సిద్ధమైన భాష. వీరి కవితా శక్తి శబ్దమును విడిచి బిందువు వ్రాయకుండు పాఠకుని విపరీత బుద్ధి మీద వీరి కవితాశక్తి ఆధారపడి యుండు"(1)

తెలుగుదనం ఉట్టిపడే తుమ్మల అసలు సిసలైన తెలుగు ఛందస్సు మధ్యాక్కరను అభిమానించారు. 'మహాత్మ కథ' లో తుమ్మల మొత్తం 72 మధ్యాక్కరలు రచించారు. గాంధీజీ కాంగ్రెస్ పార్టీ లోనికి ప్రవేశించి క్రియాశీలుడైన నాయకునిగ పైకెదిగిన నాటి నుండి గాంధీజీ హత్యా దినం వరకు (1919 నుండి 1948 వరకు) సాగిన భారత జాతీయ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, దేశ విభజనానంతర స్వతంత్ర భారత చరిత్ర ఈ గ్రంథస్థ విషయాలు. ఆనాటి సంక్షుభిత దేశ రాజకీయ పరిస్థితులను, గాంధీజీ నిర్వహించిన సత్యాగ్రహోద్యమాన్ని తుమ్మల అనితర సాధ్యం, వాస్తవా

(1) శబల సత్యనారాయణ విశ్వనాథ పీఠిక.

దర్శనీయములు అనేక రీతిలో వర్ణించారు. వారి కథ బృహత్ప్రబంధాలలో అనేకమైన మధ్యాక్కరల పద్యాలున్నాయి. మధ్యాక్కరలలో యతుల లాక్షణికుల నిర్దేశానుసారం చతుర్థ గణానికి యతి వేయకపోవటం విశిష్టతరమే. నన్నయ తన భారతంలో ప్రయోగించకపోయినా యతులకూడా పంచమగణాదిలోనే యతిని ప్రయోగించారు. లక్ష్య పరిశీలనం చేస్తూనే సంప్రదాయ గౌరవంతో నన్నయ భారత ప్రయోగాన్ని ప్రమాణంగా స్వీకరించారు. చాలా పద్యాలలో చతుర్థ గణాదిలో కూడా యతినివేయటం చూస్తే లాక్షణికుల మర్యాదను కూడా ఉత్తమతర యతుల స్థానానికి మన్నించారనవచ్చు.

జాతీయోద్యమ కాలం నాటి రాజకీయ పరిస్థితులను మధ్యాక్కరలలో వర్ణించారు. ఉదాహరణకు నౌకాళీ దురంతాలను. బోసరుల ౧౯౪౬ అల్లర్ల గురించి, నౌకాళిలో దీక్ష హిందువులకు ధైర్యం చెప్పటానికి దేశ విభజనకు కారణమైన ముస్లిం లీగ్ ను గురించి, గాంధీజీ దారుణ హత్యను గురించి మధ్యాక్కరలలో చెప్పారు.

## 10.1.2. నాటి రాజనైతిక స్థితి - నౌకాలీ దురంతాలు:-

ఆనాటి దేశ రాజకీయ స్థితిని చుక్కల భూపాల (గుప్త) గారు వర్ణించారు. ఏమీ దాచలేదు. ఎవరినీ కించపరచలేదు. బెంగాలు ప్రాంతానికి అప్పుడు సుహ్రావర్దీ ముఖ్యమంత్రి. 16.8.46 నాడు ముస్లిం లీగ్ ప్రత్యక్ష చర్య (Direct action)కు దిగింది. నౌకాలీలో ముస్లిం దుండగులు నిరపరాధులైన హిందువుల కుత్తుకలు త్రెంచారు. మతం మార్చారు. మానినులను పరాభవించారు. దేవాలయాలను ధ్వంసం చేశారు. ఇండ్లు కాల్చారు. సొమ్ము దోచారు. హిందువుల, సిక్కుల, క్రైస్తవుల యెడ ఆనాడు ముస్లిం దుండగులు కావించిన అకార్యాలు ఇస్లాం చరిత్రకు మాయని మచ్చలు. ఇంత జరుగుతున్నా సుహ్రావర్దీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. అటువంటి స్థితిలో మహాత్ముడు తాను స్వయంగా బెంగాలు ప్రాంతాన్ని సందర్శిస్తానని ప్రకటించాడు. అయితే గాంధీ అనుయాయులు గాంధీని రావద్దని బ్రతిమాలారు.

'ఓ తండ్రి దావాగ్ని కడుపు నల్లాడుచున్న నౌఖాళి
కే పోరతమ్ము నీ ప్రబుద్ధ మూర్తి వాంఛలమే; దుర్మార్గ
చింత వాడులు నిన్న ప్రేరమ్ము జీవన వనా చెదరని
మా తిప్పతెప్పరుం బకరని వెలుగు పై నెయ్యురని. (పుట 298)

అయితే నేను ఉద్యమంలోకి పదపడమంటున్నారని చెప్పి గాంధీజీ నౌఖాళికి వెళ్లారు.

**10.1.3. బీహారులో అల్లర్లు:-** బీహారులో అల్లర్లు మొదలైనాయి. ఇది విన్న గాంధీజీ 'బీహారులో శాంతి నెలకొనకపోతే "కేవలాహారము విడువబడునే కాందును" అని ప్రాయోపవేశం చేస్తానని ప్రకటించారు. అది విని నెహ్రూ పటేలు ఉభయులు ప్రాయోపవేశం మానుడని ప్రార్థించిన తీరు ఈ క్రింది పద్యాలలో వర్ణితమైంది.

'ఓ మహాత్మా ప్రాయోపవేశమానకు మానకుము; శాంతి
పోయిన వానికి నీ త్యాగముల ప్రభుత్వమదేల
శ్రీయేల జీవితమేల సాహసిద్ధి సిద్ధికై శ్రమకు
ఈ యుగమున కన్నుగంటిరా యెవరి శక్తుతు తగుడు"-(పుట 299)

తరువాత గాంధీజీ పూర్తి ఉపవాసాన్ని అర్థోపవాసంగా పరతీసుకున్నారు.

## 10.1.4. నౌకాళీలో హిందువులకు అభయ దానం :-

నౌకాళీలో శరణార్థి శిబిరాలలో తల దాచుకుంటున్న హిందూ బంధువులలో బాపూజీ తాను రామ నామ జపం చేస్తానని చెప్పినమాటలు ఈ కింది ముక్త్యాకరలలో వర్ణితమయ్యాయి.

"ఈ వంగ భూమి ప్రశాంతము శాంతి యేర్పడు దనుక
నా వచ్చు కార్యంబు ఫలియించదు మాట నమ్ముడు; భయము
నావలకిం(ద్రోసి రామ నామము నాత్మ జపింపు
డే వంతయున దూలింపు మంత్రమిదే యీయు జెండు".(పుట.300)

ఆపదలను తొలగించుటకు అదే మార్గమవుతుందని ధైర్యం చెప్పినట్లు ఈ కింది ముక్త్యాకరలలో వర్ణింపబడింది.

'ఆపన్న హిందువులార! ధైర్యమును వహించుడు వ్ర
దా పాకర్మకుడు నాకు నేన త్రాపని తలచి యేకా కి
నై పరమేశ్వరు నమ్మి నేడిటు చేరు వెలసినాడ!
మీ పీడ తొలగునందాక విల్లు విడనాడినియందు"(పుట.306).

## 10.1.5. ముస్లింలీగ్:-

దేశవిభజనకు కారణమైన ముస్లింలీగ్ చేసే దుష్కృత్యాలు సమస్తమూ బాపూజీకి తెలుసు. ఆయన

ఇలా చెప్పారు.

"ముందుగా దుండగములకు దొరకని ముస్లిముల తోడ

సంధియపుడెనిందు, వేడ్క సైనమూశ్రవృత్తి విడువక

చిందులు త్రొక్కుచున్నదియది మనము చిత్తముతో తెలిసి

తొందరపడరాదు, చేయరాదు దుండుడుకు చెయ్యములవి

— (పుట: 386)

అలవోకగా నవ్వులాడుగా భారతావనిం జొచ్చి

నెలవంక పడగ నెత్తి తిమికరణము నెంచి భారతము

గెలువ మతి పగటు రంగులు మెట్టినే దలపడిన

నిలువు వాడెవ్వడు మన ముందుట ఫాలనేత్రుడనే దలతు"

—(పుట: 380).

దేశంలో ముందుగా మత కలహాలను రేపింది ముస్లింలీగే అని బాపూజీ చెప్పారు. "హంస్ కే లియే పాకిస్తాన్. లడ్ కే లేంగే హిందుస్తాన్" అని పాకిస్తాన్ ముస్లింలు ఇచ్చిన నినాదాన్ని విన్న బాపూజీ "యుద్ధానికే దిగితే ఆ ఫాలాక్షుడు కూడా మనల్ని రక్షించలేడు" అని హెచ్చరించారు. ఈ భావం పై మధ్యాక్కరలలో వెల్లడి అయింది.

## 10.1.6. గాంధీజీ దారుణ హత్య:-

30-1-1948 నాడు ప్రార్థనా సమావేశానికి గాంధీజీ వచ్చారు. అప్పుడు ప్రజా సమూహము నుండి ఒక యువకుడు (గాడ్సే) జనులను త్రోసుకుంటూ వచ్చాడు. మను ఆపినా ఆగక, ఆమెను పక్కకు నెట్టి బాపూజీ సమీపానికి వచ్చాడు. నమస్కారం చేయటానికి వంగినట్లుగా వంగి జేబులో నుండి పిస్తోలు లాగి పటపట ముమ్మారు పేల్చాడు. రెండు గుండ్లు గాంధీజీ పొట్టలో దూరాయి. ఒక గుండు గుండెల్లో దూరింది. ఈ సన్నివేశాన్ని వర్ణించే సందర్భంలో వరుసగా మూడు ముత్యాల సరాలు రాసి తుమ్మల 'మహాత్మకథ' అనే గ్రంథాన్ని ముగించారు. తరువాత కేవలం ఒక ఆటవెలది మాత్రమే రాశారు.

"మూగిన పిదర్నొకతన బ్రాగాక మూకెదుటేక
నేగుదీనులగని కుంది కృబుసము వీడి మహాత్మా
దే గుండు నెండకు వానకు జంకి నిరవు గావించె
నా గుండెపై గుప్పె కదనితమ్మునింక యెన్నాళ్లుంటు

ఈ గడ్డ వారి నెత్తురును కండల నెముకల గుడిచి
ఏగు నాంగ్లేయుల నెదిరించి మార్కొని వదిలెడు గుండ్ల
కే గుండె నొడ్డి బాపూ మహాదాస్య విముక్తి జేసె
నా గుండెపై గాల్చె నతని తమ్ముండ యున్న గోడ్సెమ్మ.
ఏ గుండె సత్యాహింసల తపో వజ్రంబులున్న నాళ్ళస్సె
నే గుండె దీక్షా పాశ శిఖర ముద్భవించుచు నేర్చె
నే గుండె విశ్వ హర్షమున నార్ద్రత నెనసి జాల్వారె
నా గుండెపై గాల్చె నతని తమ్ముండ యున్న గోడ్సెమ్మ (పుట 404)

గాంధీజీని అతి దారుణంగా హత్యగావించిన ఘట్టంలో వరుసగా కరుణారసాత్మకంగా వ్రాసిన మూడు పద్యాలు కలవి. 'పేదరికం కూడా తింగా మారెడు పాట పేరుకే కూడా చేసి దీనులను చూసాం. కొల్లాయిగుడ్డ మాత్రమే కట్టు కొన్న మహాత్ముని చూస్తూ ఎండకెండింది. వానకు తడిసింది. చలికి వణికింది. అట్టి గుండెకు గురిపెట్టి కాల్చాడు ఒక హిందూ సోదరుడు. భారతీయుల నెత్తురును కండలను ఎముకలను ఫ్రేల్చుకొని తిని మత్తెక్కిన ఆంగ్లేయుల నెదిరించి నిల్చి, వారు వదలిన గుండ్లకు తన గుండె నొడ్డి నిల్చిన బాపూజీ స్వాతంత్ర్యాన్ని తెచ్చారు.

అట్టి గుండెకు గుడిగట్టి తన వంటి దెబ్బ బంధువు - ప్రియ సోదరుడు, ఒక హిందూ యువకుడు. సత్యాగ్రహ సమర తరాల నిర్ఘాతాలను ఏ గుండె ఇన్నాళ్ళూ సహించిందో ఏ గుండె బిడ్డ ముద్దైన అనేక ఉపవాస వ్రత దీక్షలను సహించిందో, ఏ గుండె విశ్వ సౌభ్రాతృ భావనతో ప్రేమార్ద్రమై వెల్లివిరిసిందో ఆ గుండెను తన తూటాకి ఎర చేసాడు ఒక హిందూ యువ సోదరుడు. ఈ భావాలు మధ్య్య కవులలో గాంధీయుగం తమ్ములవారి ప్రత్యేకత. కరుణరస శక్తి కిరణాలు మధ్యకవులకు మిగిలిన సత్యం తెలిసి పై మధ్య్య కవులు వెళ్ళి చేస్తున్నారు.

## 10.2. మధ్యాక్కర - సాంఘిక కోణం - ఆరుద్ర

**10.2.1. పరిచయం :-** విశ్వనాథ వారి మధ్యాక్కరల తరువాత సామాన్య పాఠకునికి ప్రీతం మధ్యాక్కర ఛందాన్ని పరిచయం చేసిన వారు ఆరుద్ర. ఆరుద్ర 61వ దశకంలో మధ్యాక్కరలు రాసినట్లుగా వారి శ్రీమతి రామలక్ష్మి గారి మాటలను బట్టి తెలుస్తోంది. "మధ్యాక్కరలు వరుస పాడుకానేందుకు బాగుంటుందని దానిని ఛాందస వాదులు - బాలా కర్కశమూ చెవికింపుగాని భాషలో రాసి - ఆ ఛందస్సుపై ఆధునికుల అభిమానం అభిమానం చూరగొనకుండా చేశారని భావించారేమో ఆరుద్ర. వీటిని రచించారు"(1) "ఆరుద్ర ముద్ర అనగానే చటుక్కున చాలా మంది అంత్యప్రాస అనేయడం తథ్యం. అదొక పార్శ్వం మాత్రమే. అయితే ఏమిటంటే కొత్తగా చూడటం. కొత్తదనం కోసం చూడటం. అలా చూడడంలో ఆరుద్ర కంటికి మధ్యాక్కర ఒక దేశి ఛందం కనబడింది."(2)

---

(1) ఆరుద్ర సమగ్ర మధ్యాక్కరలు. నా మాటగా ఒక రెండు మాటలు - రామలక్ష్మి. కె. పుట. xi

(2) ఆరుద్ర సమగ్ర మధ్యాక్కరలు. ఆరుద్ర పాయవృత్త శ్రీకాంతశర్మ ఇంద్రగంటి పుట. vi

"నన్నయ పక్షపాతిగా పేరుపడిన విశ్వనాథ సత్యనారాయణ ఆ ఇష్టం చేతనే కాబోలు మధ్యాక్కర ఛందాన్ని ఇష్టపడ్డారు. ఇష్టపడి తను రామాయణ కల్పవృక్షంలో వాడటంతో తృప్తిపడక ప్రసిద్ధ దేవుళ్ళపేర మధ్యాక్కర శతకాలు వ్రాశారు. వాటికన్నింటిని విశ్వనాథ మధ్యాక్కరల పేర ఒక పుస్తకంగా అచ్చువేయగా దానికి కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమతి వచ్చింది. (1965) ఈ సందర్భంలో ఆరుద్ర దృష్టికి మధ్యాక్కర చేరింది. విశ్వనాథతో ఆయనకుండే ప్రతిపక్షత్వం కూడా ఇందుకు కారణం కావచ్చు. శుభ్రంగా చక్కని పాటవకం ఉన్న దేశిఛందాన్ని పద్య శిల్పపు మూసలో బంధించారు. మధ్యాక్కర శుద్ధత్వానికి ఛాందసులు అన్యాయం చేశారని ఆయన భావించారు. తనుతనే తన మధ్యాక్కరలకు శుద్ధ మధ్యాక్కరలని ఆరుద్ర పేరు పెట్టుకున్నారు."(1)

విశేషం ఏమిటంటే విశ్వనాథకూ, తనకూ సిద్ధాంత వైరుధ్యం ఉన్నా ఆ కారణంగా ఇరువురూ సాహిత్యరంగంలో ప్రతిపక్షులే అయినా ఆరుద్రను విశ్వనాథ వారు,

---

(1) ఆరుద్ర శుద్ధ మధ్యాక్కరలు. (ఆరుద్ర వ్రాలు ముద్ర). శ్రీకాంతశర్మ. ఇంద్రగంటి. పుట. vi

విశ్వనాథ వారిని ఆయన మెచ్చుకోకుండా ఉండలేరు ముఖ్యంగా ఆయనకు విశ్వనాథపై గౌరవం ఎక్కువ. గురుభావం ఉన్నదంటే అతిశయోక్తి కాదు. అందుకే తొలిమెరుపుగా ఈ శుద్ధ మధ్యాక్కరలను ఆయన విశ్వనాథకే అంకితం ఇచ్చారు. గ్రంథారంభంలో విశ్వనాథ ఫొటో - దాని క్రింద రెండు మధ్యాక్కరలు —

"తెలుగు సాహిత్యమ్ములోన
తెలివి తేటల గొప్ప ఖని
పలుకునైతే రుద్రవీణ
పసిడి గుండెల వెన్నెలాడ
— తొలువల్లె పలువల్లె గాదు
చిగురించు శ్రీ విశ్వనాథ
కళలు నిండిన కావ్య తరువు
తల పండినా నాకు గురువు"

"చిన్ననాడే క లక్ష్యమ్మో
తెలువారు నేను నవ్యశక్తో
చిన్నబుద్ధి వాడైన నరుడు
పున్నమి నా కంటి వేడుకలము

ఎన్నడను మీం దెబ్బదీస్తే
కోరం జిక్కైన తెలుగాక్షి
విజ్ఞానామగు 'పుస్తకమ్మ
విశ్వనాథా అందు, కొమ్మా"

ఆయనకు కవిత్వంలో కొత్త ప్రయోగాలంటే ఇష్టం. కవిత్వం అంటేనే నవ్యతలేక కూడదు కాన్నది. అపురూపత, అపూర్వత దాని ముఖ్య లక్షణం. ఈ లక్షణాలు గల ఆయన ప్రాచీనమైన మధ్యాక్కర వెలుగులోకి తెచ్చి ఆధునిక సామాజిక సమస్యలను ఇతివృత్తంగా స్వీకరించి వానిని మధ్యాక్కర ద్వారా ప్రకటించి, మధ్యాక్కర గేయమే గాని పద్యం కాదని చెప్పి

"గేయమే ముందు పుట్టింది పోయెగా జాతి వచ్చింది.
వేయి పేరుల లక్షణమ్ము, వెనుక వచ్చిన దుప్పి కొమ్ము
వేయి వేయని నాటు పాట, దేశీయ సంపదల మూట" - (52)

అని చెప్పారు.

**10.2.2. గణయతి ప్రాసలు:-** నన్నయ భట్టుకు భిన్నంగా చతుర్థ గణాద్యక్షరాన్ని యతిగా వేసుకొని లయానుబద్ధంగా ఉన్నప్పుడు నడకే సాగించారు ఆయన. నన్నయ విశ్వనాథులు

మధ్యాక్కరల పద్యాన్ని సాధించక వీరు ఆరుద్రకు
అభ్యంతరంగా మారింది. మధ్యాక్కరల పద్యం తన
సహజమైన పాటతనాన్ని విడిచి పెట్టటం ఎందుకు?
అని ఆరుద్ర అభిప్రాయం. ఆరుద్ర మాటల్లోనే —

"అదిగో నన్నయ్యగారు
అక్కరలతో విరచించినారు
పాదాంత విశ్రాంతి లేదుగ
పాడేటప్పటి బాధపడుత
ఈ దేశి ఛందస్సులోని
ఇంపైన గతి తాళ్ళి పోని
ప్రాదుర్భవించింది నవత
పాడుకో ఆరుద్ర కవిత" (1)

మధ్యాక్కరల సొగసుగా ఉండాలంటే —

"పదమూడు మాత్రలున్నట్టి
పాదార్థముల వల్ల పెట్టి
తుది ప్రాసలందులో నిలుపు
తూకాన అవి రెండు కలుపు
మొదలట్లు చాలు ప్రాస వుంచు
మధ్యనా నాల్గాల విరుచు

కుదురైన అందాల గణములు
కూర్చవే మధ్యాక్కరలు"- (5)

మధ్యాక్కర రచన ఇలా సాగాలని చెప్పారు. అంటే మధ్యాక్కర పాదం రెండు సమభాగాలుగా విరిగి ఒక్కొక్క సగంలో 13 మాత్రలుండాలి. రెండు పంచమాత్రా గణములు 1 సూర్యగణం [5+5+3] అయితే 13 మాత్రలవుతాయి. వాటికే అంత్యప్రాస నిలపాలి. చతుర్థ గణాద్యక్షరంలో యతి వేయాలి. నాలుగు పాదాలకు ప్రాస ఉండాలి. అలా రాస్తే మధ్యాక్కర తనదైన అందాన్ని నిలుపుకుంటుందని ఆరుద్ర అభిప్రాయం.

ఇంద్రగణాలలో ఐదు మాత్రలు లేని 'భ నల' గణముల పై ఒక్కొక్క లఘువు చేరిస్తే అవి పంచ మాత్రా గణాలు అవుతాయనీ, అలా చేయటం వల్ల సొగసుగా ఉంటుందనీ చెప్పారు.

"భగణమ్ముపై నొక్క లఘువు
పొందు కొలుపుకు మరింత బిగువు
నగణమ్ము లఘువులు రెండు
నడకన్నదే వేర్పు కానందు.

సొగసుగా ఇంద్రగణమందు
చొప్పించుకొని మాత్రలైదు
బిగువుగాను శుభలక్షణాలు
చెప్పరా మధ్యాక్కరాలు" (7)

అయితే సహజంగా ఐదుమాత్రలున్న ఇంద్రగణాలు వేసి చేసిన పద్యరచనలోని నడకకూ, నాలుగు మాత్రలున్న ఇంద్రగణాలకు లఘువు చేర్చి ఐదు మాత్రల గణంగా (చంద్రగణంగా) చేసి రాసిన పద్యపు నడకకూ కొంత తేడా ఉంటుంది. పద్యాన్ని పాడేటప్పుడు ధార కొంత కుంటుపడినట్లుంది.

మధ్యాక్కరకు వాడే గణాల విషయం ఆరుద్ర మరొక మార్పును కూడా సూచించారు. కన్నడంలో 'గగ' 'స' లగా: ఈ మాదిరిదాని కూడా సూర్యగణ స్థానంలో వాడి కన్నడ నియమాలు పాటించి వస్తున్నారు ఆరుద్ర. అంతేగాకుండా మధ్యాక్కరలో ప్రాసయతిని లాక్షణికులు అంగీకరించలేదు. కాని ఆరుద్ర ప్రాసయతిని వాడితే మధ్యాక్కరకు ఘాలు బట్టినట్లుంటుందని అన్నారు.

"నన్నపార్యుని అక్కరగములు
కన్నడము నుండి దిగుమతులు

చెన్నుగా ప్రభాషలోన
ఉన్నట్టి నియమాలు తేనా!
ఎన్నగా 'గగ' 'లగా' 'స' గణం
తిన్నగా చెప్పుతే పుసుతాం
వన్నెగల ప్రాసయతి పూలు
మన్నించు మధ్యాక్కరలు (6).

పై పద్యంలో మధ్యాక్కర వృత్త రచనకు అరుద్ర సూచించిన మార్పులన్నీ కనిపిస్తాయి.

(అ) పంచమాత్రా గణాలు మాత్రమే ఇంద్రగణాల స్థానంలో ఉన్నాయి. ఉదా:- 'నన్నపా' 'ర్యుని ఆడే'. ఇవి 'ర' 'సల' అనే ఇంద్రగణాలు.

(ఆ) 'భ' 'నల' ఈ గణాలు చతుర్మాత్రా గణాలు. వీనికి మరొక లఘువు చేర్చమని అరుద్ర సూచించారు. ఇందులో అదే చేశారు. 'తిన్నగమల', 'సుందిదిగ', 'వన్నెగల', 'ప్రాసయతి' ఇవి 'భల' ములు. చంద్రగణాలు.

(ఇ) రెండేసి అర్ధపాదాలకు అంత్యప్రాస పాటబడింది. 'అక్కిగయు- దిగమయు'. ఇలాగే ఇగిలిన పాదాలు.

(ఈ) సూర్యగణం స్థానంలో 'గగ' 'స' గణాలు ప్రయోగించ బడ్డాయి. 'తేనా' ఇది 'గగ', 'సుగుణం' ఇది సగణం 'లగ' కూడా వాడవచ్చని చెప్పినా ఎరుకు ప్రయోగించలేదు.

(ఉ). ప్రాసయతి ప్రయోగింపబడింది. నన్న, కన్న, చెన్న ఉన్న, ఎన్న, తన్న, వన్న మన్నం — ఇవి.

(ఊ) యతిస్థానం పొల్లవగణం మొదటి అక్షరం. అక్కడే ప్రాసయతి ఇవా.

ఇలా లాక్షణికులు చెప్పిన గణాలను, యతి నియమాన్ని కొద్దిగా మార్పులు చేసి ప్రాసయతి అంత్యప్రాసలను అదనపు నియమాలుగ విధించి మధ్యాక్కరల 'స్వరూపాన్ని ఈ మూలగ్రంథంగా మార్చివేశారు ఎరుకు. ఇలా చేయడం వల్ల మధ్యాక్కరకు నన్నయ విశ్వనాథులు కూర్చిన పద్యత్వం పాటు, హాయిగా సాఫీగా పాడుకొనే గేయత్వం సిద్ధించింది. ఆలాపనా తత్త్వంతో పాటు, ఆపాత మాధుర్యం కూడా తోడై బంగారానికి తావి అబ్బినట్లుంది.

రమ్యమైన మధ్యాక్కరలను చేపట్టి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు దానిలోని గమనాన్ని, అందాన్ని తనిపించనీయకుండా చేశారని ఆరుద్ర అన్నారు.

"శాశ్వతా అవశిలత నేడు
సాతూళ్లు చేపట్టినారు
గమ్యమూ గమకమ్మూ వీరు
కటు కటూ తనిపించనీరు" (3)

నన్నయ వల్ల "పాటేటి లయ బోధపడక", "ఈ దేశి ఛందస్సులోని ఇంపైన గతి తొలచె పరవి" అని చెప్పి, ఆరుద్ర మధ్యాక్కరలోని గమన సౌందర్యాన్ని విశ్వనాథ "కటు కటూ తనిపించనీరు" అని విమర్శించారు.

## 10.3.3. ఇతివృత్తం:-

శుద్ధ మధ్యాక్కరలతో ఆరుద్ర సమకాలీన సామాజిక రాజకీయ పరిస్థితుల మీద మంచి అవగాహనతో కూడిన సద్విమర్శలు ఎన్నో చేశారు. వీటిలో అధిక్షేపం ఉంది. విసుర్లు ఉన్నాయి. హితోక్తులున్నాయి. తాను స్వీకరించిన ఇతివృత్తాన్ని గురించి ఆరుద్ర ఇలా చెప్పారు.

"కూనలమ్మ పదాలలోని
కూర్పుక దినిలో నీతి

వీనులకు విందు లారగించి
ప్రేమజీవి జగతిలో పెంచి
దానవత్వము వేగద్రుంచి
ధర్మపథమే అనుసరించి
మానవుల మంచినే ఎంచి
మది మీటు కవితా విపంచి (8)

తాను లోగడ రచించిన కూనలమ్మ పదాలలో లాగానే వీనిలా కూడా వీటిని కూర్పటం, జగత్తులో ప్రేమను పెంచటం దానవత్వాన్ని త్రుంచటం. ధర్మపథాన్ని అనుసరించటం. మానవుల మంచిని గూర్చి తలంచటం- ఇవీ ఆరుద్ర తన ఇతివృత్తంలో లక్ష్యంగా పెట్టుకున్న విషయాలు. అధర్మాన్ని రూపుమాపి, ధర్మాన్నీ, నీతిని ప్రేమనూ పెంచి మానవ కళ్యాణాన్ని సాధించే అంశాలు రాస్తానని చెప్పాడు.

### 10.3.3.1. గతమంతా నిస్సారం:-

ఈ సందర్భంగా ఆరుద్ర ప్రాచీన భారతీయ సమాజంలో తనకు నచ్చని అనేక అంశాలను నిస్సంకోచంగా ఖండించారు. పాతదంతా నిస్సారమే నని

ప్రకటించారు. పూర్వకాలం నాటి మన సమాజం మూఢాచారాలకు, నీతి బాహ్యమైన సిద్ధాంతాలకు నిలయమైనదని నిరూపించారు.

"నిస్సారమైనట్టి గతము
నీతిమాలిన పాడు మతము" (54)

"పూర్వసంఘమది నాకు నెరువు
పురుగులకు పాములకు ఇరవు" (౧)

"కాల్చిన కాల్చని భాష
కాపెట్టు గుర్రాల హేష" (౧)

పై పద్యాక్షర పద్య పాదాలలో పూర్వ సంఘం పట్ల ఆరుద్ర అభిప్రాయం వ్యక్తమౌతున్నది.

## 10.3.3.2. విగ్రహారాధన ఒక వెర్రి:-

మన పురాణాలలోని దేవీ దేవతల స్వరూపాలు కొన్ని జంతువుల తలలతో ఉండేటట్లు వర్ణించారు. అలాగే మనదేశంలో విగ్రహారాధన ఉంది. దానిని గురించి ఆరుద్ర ఇలా అన్నారు.

"జంతువుల తలలున్న సురలు
చలనమ్ము లేనట్టి తరులు

వింతగా కనిపించును కాళ్ళు
వెర్రిమానవుల చేష్టలు (12)

పై పద్యపాదాల వలన ఆరుద్రకు విగ్రహారాధన నచ్చని విషయమని వ్యక్తమౌతున్నది.

**10.3.3.3. సీతాపరిత్యాగం అన్యాయం**

అగ్ని ప్రవేశం చేసిన తరువాత స్వీకరించిన సీతను మరల ఎవరో ఏదో అన్నారని శ్రీరాముడు నిండు చూలాలిని, ఏమి స్థితి కూడా గమనించకుండా అడవికి పంపాడు. ఇది అన్యాయమంటూ ఆరుద్ర —

"ఏమిటో ఎప్పుడో అంటే
ఎక్కడో ఎందుకో వింటే
అనుకొని సీతమ్మ తల్లి
అగ్నిలో దూకదా మళ్ళి
నీమాన నీతిగా నడిచే
నిండు చూలాలినే విడిచె
రామరాజ్యానిదా పరువు
రమణులకు న్యాయమే కరువు (26)

## 10.3.3.4. పాండవులది ధర్మయుద్ధం.

ఇక భారత గాథపై కూడా ఆరుద్ర విమర్శనాస్త్రాన్ని సంధించాడు. ధర్మరాజు భార్యను పణంగా పెట్టి జూదమాడినవాడు. శిఖండిని అడ్డం పెట్టుకొని అర్జునుడు భీష్ముని పడగొట్టాడు. అబద్ధమాడి ద్రోణాచార్యుణ్ణి హతమార్చారు. ఇది పాండవుల నిర్వాకం. వీరిని మన కవులు పొగడుతూ కావ్యాలు రాశారు - అని ఎత్తిపొడిచారు ఆరుద్ర.

"ఆడంబరపు జూదగాడు
ఆలినే పణమొడ్డినాడు.
పేడివాడిని పెట్టినారు
భీష్ముణ్ణి పడగొట్టినారు.
జాడిము కల్లరుల కరణి
బావ చంపిరి శస్త్రగురుని
గోడాడి రంతే పాండవుల
గొప్పగా పొగిడేరు కవులు (21)

## 10.3.3.5. సత్యవ్రతం శాపమయింది

హరిశ్చంద్రుడి గాథలను గురించి చెబుతూ,

హరిశ్చంద్రుడి? సత్యవ్రతం పాపమై కూర్చున్నదనే విషయం అందులో చెప్పబడిందా అని ప్రశ్నించారు ఆరుద్ర.

"ఋషుల ఇద్దరి మధ్య వారు
ఒకరు ఋజుమార్గ వర్తనుడి వీరు
విషమింప జేసెనే పాపం
విలువైన సత్యమే పాపం
'ఋషుల' బాధించె ఇతరత్ర
ఈ హరిశ్చంద్రుని చరిత్ర (66)

అయితే పద్యం చివర కథలోని ఒక నీతిని కూడా చెప్పారు ఆరుద్ర. అది ఏమంటే—

"ఋషికైన తప్పు పడరాదు
ఋషికోపదగ్ధ మోక్షమే లేదు" (66)

**10.3.3.6. గంగాజలమే పవిత్రమా?**

గంగానదిలోని నీరు మాత్రమే పవిత్రమని ఎంచుతారెందుకు? ఏ నీళ్ళయినా పవిత్రమేనని గంగానది జలాల పావిత్ర్యాన్ని ప్రశ్నించారు ఆరుద్ర.

"నీవున్న చిపలో తాకును
నీరుమాత్రమె మోక్షమునకు

నావనీతపు జలమనంగ
శైల వాల్గా ఖేమ్ము గంగ
లావణ్య దేహా హృత్తాలు
లహరులున్నయల దైవతాలు
జీవనాధారమౌ నదులు
శ్రీ మన్నార పొన్నా నిధులు (16)

జీవనాధారమైన నీరు ఏ నదికి చెందినదైనా పవిత్రమే అనీ, పావిత్ర్యం ఏ ఒక్క నదికో పరిమితం కాదనీ భావం.

10.3.3.7. రామదాసు సర్కారు సొమ్ము కైంకర్యం చేయుట:.

భద్రాచల రామదాసు సర్కారు ద్రవ్యాన్ని తీసి రామునికి కైంకర్యం చేసిన సంగతి ప్రస్తావిస్తూ

"తురక వానిపాకు దామం
దాస్యభక్తిని పరువు క్షేమం" (64)

అని ఆరుద్ర సున్నితంగా ఎత్తిపొడిచారు.

"మాయ జ్యోతిష్యాల లాజ్జు" (22) అని జ్యోతిశ్శాస్త్రం మిథ్య అని కూడా ఆరుద్ర విమర్శించారు.

### 10.3.3.8. ముక్తికై కాశీలోనే మరణించనక్కరలేదు :-

"కాశీలో మరణిస్తేనే ముక్తి" అని చెబుతారెందుకు? భూమిపైన ప్రతి అంగుళము పవిత్రమైనదే. 'నీ యున్కే నాకు వారణాసి' అన్నారు అరుద్ర - "కాదా ముంగిటి వారణాసి" అని ధూర్జటి కాళహస్తీశ్వర శతకంలో చెప్పినట్లుగా.

"దేవుడిచ్చితే వెలసె నగుచు
తెలివిహీనులు భ్రాంతిపడుచు
చావుకోసము వలస పోవు
పరమతంబువనేలు భూమి
ఈ వసుంధర మేనుపైన
ఏ నాకట అంగుళంబైన
పావనమ్మే! పుణ్యవహము
వారణాసే పుణ్యగృహము (50).

కనుకే 'ముక్తి' కోసం కాశీకి పోయి మరణించనక్కరలేదనీ, పావనమైన భూమాత మేను మీద ఎక్కడ కన్నుమూసినా ఒక్కటేనని అరుద్ర భావన.

ఈ విధంగా ఆరుద్ర మనదేశంలోని గతం అంతా నిస్సారమైనదని చెప్పారు. మన ప్రాచీన భారతీయ సమాజం 'నాచుపట్టిన చెరువు, పురుగులకు దోమలకు ఇరవు' అన్నారు. విగ్రహారాధన తగదన మన్నారు. పురాణేతిహాసాలలోని లోపాలను ఎత్తి చూపారు. మూఢ నమ్మకాలను అధిక్షేపించారు. 'పురాణమిత్యేవ నసాధు సర్వం' అని కాళిదాసు చెప్పినట్లుగా "పాతది అంతా గొప్పది అని అనుకో నక్కరలేద"ని మరియు చెడ్డల విసర్జన అవసరమని ఉద్బోధించారు. ఇందుకు మధ్యాక్కర ఛందస్సును గేయాత్మకమైన వాహికగా ఆరుద్ర స్వీకరించారు.

### 10.3.3.9. మావో శత్రువు దొంగల పాలింబాడు:-

ఆరుద్ర అంతేటితో ఆగలేదు. మార్క్సిజాన్ని, అందులోనూ ముఖ్యంగా చైనా కమ్యూనిజాన్ని తూర్పారబట్టాడు. మావో సే టుంగ్ చైనాలో విప్లవోద్యమాన్ని నడిపి పదవిని సంపాదించి తనకు వ్యతిరేకులైన వారిని మూకుమ్మడిగా సంహరించి హంతకుడై దుష్టనాయకుడని నిశితంగా విమర్శించాడు.

"విశ్వాస ఘరము కోరు కొనుము
విప్లవం వర్ధిల్లనుము
శాశ్వతముగా పదవి గొనుము
శ్రామిక నియంతృత్వమనుము
విశ్వసించని వాళ్ళ చంపి
విరసించు రక్తంపు రొంపి
ప్రశ్నపుట మావో సి టుంగు
ప్రాణాంతకపు వెదురు బొంగు"(23)

శ్రామిక నియంతృత్వ స్థాపన పేరిట రక్తపు టేరులు పారించిన 'మావోసే టుంగ్'ను 'ప్రాణాంతకపు వెదురు బొంగు' అన్నారు ఆరుద్ర.

### 10.3.3.10 మార్క్సిజం ఒక ఎండమావి

కమ్యూనిష్టులకు భారతీయుల హృదయమేమిటో అర్థమే కాలేదని, మార్క్సిజం అనేది ఎండమావిలా నీరుందని భ్రమిసి పోవటం లాంటిదని, అది శాంతిని పరిహాస్తే లావేళ్ళ సంపు అని వర్ణించారు ఆరుద్ర. ఒక మధ్యాక్కరలో —

"ఎండమావుల వేటబోలు
ఈ నగాబాటి నకిలి పాలు
వండి పెట్టిన మార్క్సిజమ్ము
వడ్డించగా తెలిసె దుమ్ము
బాండు ముదిరిన రంగు మార్పు
బాక్షేలు తింటి పరిమార్పు
ఇండియా ఎద తెలియుటేదు
ఈనాటి ఎర్ర కామ్రేడు" (49)

మార్క్సిజాన్ని భ్రమలు పరచటంలో కొంత కుట్ర ఉందనే సూచన ఈ పద్యంలో ఉంది. "దండయాత్రలు చేసి మా వాళ్ళ" అని చైనా భారతదేశం మీదికి దండెత్తి కొంత భూభాగాన్ని ఆక్రమించుకున్న విషయాన్ని గుర్తు చేశారు రచయిత- ఇంకా ఎన్నో కలవు.

10.3.3.11. సామాజిక సమస్యలు

పై విషయాలే కాకుండా, బ్రతుకు రాజకీయాలు, అమెరికా సామ్రాజ్యవాదపు చెత్త గడులు, మొరార్జీ విత్త మంత్రిగా ఉన్నప్పటి బంగారు

కల్లోలాలు విధానం 'బిటూ' రాజకీయాలు, పాకిస్తాన
ప్రధాని భుట్టో కూతురు నటి మొదలైన
అంశాలెన్నో శుద్ధ మధ్యతరగతులలో వర్ణింప
బడ్డాయి. ప్రభుత్వం పన్ను విధించే విధానం
మొగ్గల్ని కోసుకోని పూల మొక్కల్ని విరుచుకున్న
పోలి" ఉండకూడదు. "భాగ్యుల్ని వాంఛించాలి
చెట్లు ఒగ్గి పారేసాకరించుకున్నట్లు" ఉండరాదనీ చెప్పారు
ప్రొ హిరాబప్పన్. దాంగసాని రమ్మకాలు
వరకట్న సమస్య, కులతత్వం. రాజకీయాలలో
కుళ్ళు, మనుషుల్లో ఉండే ద్వేషాగ్ని, తిరుపతి
యాత్రల పేరిట మోసాలు, ఆంధ్రాలో రాష్ట్ర.
మనిషుల వలపులు, భోటానలాపైపాలు, సార్థ
పరుశైన రాజకీయ నాయకులు, మొరటు భర్తలు,
కాంప్లెక్సు కొడుకులు, ఇరాకెళ్ళు రేటుల పేషంట్లు
రోగాలు హరించే క్వాక్ డాక్టర్లు, పిసినిగొట్టులైన
ధనికులు, అందగత్తెల బిరాబూపలు, గర్విష్ఠి
భార్యలు, మదిగట్టు కన్న ముని బ్రమ్మీలు, తెలగని
మూఢ విశ్వాసాలు, క్షీలవ్యాదయం - ఇలా అనేక సామాజిక
సమస్యల్ని శుద్ధ మధ్యతరగతులలో విమర్శించారు రచయిత.

## 10.3.4. ఉపసంహారం:-

"అన్యదేశ్య పదాలు చూసి. అవతలకు గిరవాటు వేసి" న వాళ్ళ పలుకులు అందరికీ అర్థం కావనీ, "స్వత్వమిచ్చిన సవతి తల్లి, సొంత తల్లి! అనుగు చెల్లి, ధన్యవాదము చెప్ప వయ్యా!" అని అన్యభాషా పదాలను స్వీకరించమని అన్నారు. (228)

అన్యభాషా పదాలను స్వీకరించటమే కాదు, తెలుగు భాషా పదాల విషయంలో కూడా వ్యాకరణాలనీ, ఛందస్సులనీ, అరసున్నాలనీ, శకట రేఫలనీ కాలక్షేపం చేయకుండా స్వేచ్ఛగా వ్యవహారంలో సహజంగా ఉన్న పదాలను చక్కగా వాడుకోవలెనంటూని కూడా ఆరుద్ర ఉద్బోధించారు.

"నీ పుట్లో అరసున్న ఉందా?
వెర్రి శకటము రెక్క ఉందా?
ఏ పదం వ్యుత్పత్తి చెల్లా
అన్యదేశ్యం మనకు దిక్కా
ఈసడిచి వర్జించు వాళ్ళు
ఇతరులకు పదవిచ్చువాళ్ళు

వ్యాపకం వ్యాకరణ వృత్తి

జ్ఞాపకాలకు అంతవఱకే" - (63).

"రుద్ర శుద్ధ మధ్యాక్కరలు" అనే కావ్యం పరిమాణంలో చిన్నదయినా (67 పద్యాలు మాత్రమే) నాణ్యతలో, నవ్యతలో, ఇతివృత్త వైవిధ్యంలో, ఛందః ప్రయోగంలో అపూర్వమైనది.

# 11. మధ్యాక్కర - ముక్తకాలు - జి.వి. సుబ్బారావు

## 11.1. పరిచయం

వేదనా మధ్యాక్కరలను రాసిన కవి శ్రీ జి.వి. సుబ్బారావు. 361 పద్యాలున్న ఈ కావ్యాన్ని చదివితే విశ్వనాథ మధ్యాక్కరలు తలపుకు వస్తాయి. ఇది ఆయన ప్రమాణ (గ్రంథం)లా కనిపిస్తుంది. ఆ విషయం ఆయనే చెప్పారు. విశ్వనాథ సత్యనారాయణ గారు తనకు గురువు గారని వారు మధ్యాక్కరలకు అపూర్వ గౌరవం కల్పించారని "ఆ గౌరవంతో ఆ మక్కువతో నా ఊహలగా నాలుగు కొన్నిటిని మధ్యాక్కరలలో వ్రాస్తున్నాను"[1] అని చెప్పారు. వారు తన కవితా వస్తువును గురించి ఇలా చెప్పారు. "నా జీవుని వేదన, నా హృదయంలో ఆర్తి, కొంత విషాద ఛాయలతో కొంత భక్తి తత్త్వంతో ఈ కవితలు కూడు కట్టాయి. వేదనా మధ్యాక్కరలుగా రూపొందాయి. ఇందులో వస్త్వైక్యం. క్రమ పరిణామం లాంటివేమీ లేవని చెప్పవచ్చు. కేవలం భావావేశంలో, రసార్ద్ర చిత్తంలో పరువులెత్తిన కవితా స్రవంతి ఇది"

---

1) వేదనా మధ్యాక్కరలు : సుబ్బారావు. జి.వి. పీఠిక.

2) " " " తొలిపలుకులు.

ఆధ్యాత్మిక భక్తి భావాలు. హృదయ వేదన ఈ మధ్యా క్కరలలో వర్ణించినట్లు తెలుస్తుంది. అందు చేతనే వీటిని 'ముక్తకాలు'గా గ్రహించటం జరిగింది.

**11.2. ఇతివృత్తం** కవి రామాయణ మూర్తి అంటూ జానకి అన్నా భక్తి భావన మెరుగు. జానకి బాధామయ గాధయే రామాయణం. అందుకే రామాయణంలో సుబ్బారావుగారికి విషాదమే అధికంగా గోచరించింది.

"వేదనా మధ్యాక్కరల నివేదింతు హైదితకృథముగా" అని రాశారు. 'వేదనా భీనమ్మె హృదయ వీథుల మెరల విషాద గాథగా -' (10) అనీ "బాధారం కథా వరిత్య ...."(13) 'వ్యథల పుట్టిల్లు సీతమ్మ' —(26) అనీ. తన వేదనకు బాధకు ప్రకటించారు.

పై మధ్యాక్కరలను పరిశీలిస్తే రామాయణంలోని సీత పాత్ర అనుభవించిన బాధను వేదనకు కవి సుబ్బారావుగారు 'రసబంధుర కావ్య నిర్ఘరిగ' వ్రాయ నిశ్చయించినట్లు తెలుస్తుంది.

### 11.2.1. సీత వగపు

"శ్రీరామ నీ సీత వగపు చిత్రించు శోకార్ద్ర కథగ" -(34)

అనే మధ్యాక్కర పాదంలో తన సంకల్పాన్ని శ్రీరామునికి కవి విన్నవించుకున్నారు. ఈ పాదంలోని పదాలు ప్రతి గణానికి విరగటం వల్ల, పూర్వోత్తర పాద భాగాలలో ఒకే రకమైన సూర్యేంద్ర గణాలను ఉపయోగించటం వల్ల పద్యపు నడకకు అందం చేకూరింది.

### 11.2.2. వైరాగ్య భావన

"మమతల బంధాల పాశమాత్ర మ్మగాదు! నీ చరణ
కమలాప్త భృంగ ఝంకార గాన నిర్ఝరుల గ్రోలంగ
తమి దీర శ్రవణేంద్రియమ్ము ధన్యమ్ము నొందంగలేని
భ్రమల పుట్టిల్లిగా జీవము ప్రారబ్ధ కర్మమ్ము రాము! (135)

ఈ పద్యంలో గాఢమైన వైరాగ్య భావన కవి హృదయాన్ని చీల్చుకొని బయటకు వచ్చి కళ్ళకు కనిపిస్తుంది. రామ నామామృత పాన మత్తతలో, మమకారాలు, స్నేహ బంధాలు అన్నీ పాశాలుగా ఉండలేవని కవి అన్నారు.

### 11.2.3. అరిషడ్వర్గాలు

"చుట్టు ముట్టిన క్రోధ కామ లోభాల మోహాల్ని ఎదవ

పట్టుక వ్రేలాడెనే ప్రపంచమ్మె భాగ్యమ్మనుచు
నట్టేట ముంచితివి కనికరాన్న నిశ్శంక కుండ నిక
కట్టడి సేయరా మనసు శ్రీ కాలకంఠ నిష్టుక –(159).

ఈ పద్యంలో అరిషడ్వర్గాలు మానవుని ఏలా పట్టి పీడిస్తాయో. భగవంతుని సాన్నిధ్యం లభించకుండా చేసేందుకు ఎన్ని ఆటంకాలు సృష్టిస్తాయో చెబుతూ తన మనస్సు వాటి బారికి పోకుండా కట్టడి చేయవలసిందని నివేదించుకుంటాడు కవి.

11.2.4. బంధవిముక్తి . క్రింది పద్యంలో బంధవిముక్తికై కవి పడే ఆరాటం వ్యక్తమౌతుంది.

"తాప త్రయమ్ములో బ్రతుకులాగక తనువులెన్నాళ్ళు
పాప కూపమ్ములోన త్రగ్గుచున్నాళ్ళు? భవబంధముక్తి
కై పనిగట్టి భక్తి ధర్మముల పాయు కాన్యతపము
శ్రీ పతిని రసార్ద్ర రమ్య సుమమాల సేవించుటెప్పుడు? (176)

11.2.5. ఆర్తి తన జీవితంలో మలిసంధ్యలు అలముకొన్నాయని తాను కొడిగట్టిన దీపమువలె సిద్ధముగా నున్నానని. రాముడు ఇంకెప్పుడు తనపై దయ చూపుతాడో కదా! అని ఆర్తితో కవి భగవంతుని వేడుకోవటం ఈ క్రింది పద్యంలో వర్ణితం ఆయింది.

కాడిగట్టి (అరి)వోయెడిని కోదండరాము నా బ్రతుకు
దగాలు బయలు దేరక కవితా రసమ్ము ఘటించి కథల
మరచెదనా జననీ మహాగత వేదనా ధనముల
మరి గట్టి కూర్చుండ నన్ను మన్నింపవేమి రామ! (193)

## 11.2.6. కుబ్జ దృష్టాంతం

విశ్వనాథ సత్యనారాయణ గారు 'ఒకటి దానికి మై కొంకిబికి సరి చేయుట టాక గొప్ప గాదు.... అని తన ముద్రాక్షరాలతో అన్నారు. ఆ అంశాన్ని తీసుకొని విషయాన్ని విస్తరించి కవిగారు కింది ముద్రాక్షరాల అన్నారు.

'కొంకి బింకి మేని సుందరిని మధుర కోమలాంగుల
చక్కదనమ్ముగా దాని కుబ్జ సర్వాంగ సౌందర్య శ్రీని
వికసింప జేసినా వంటి నా మనో విహంగమ్ము దాని
ప్రకటింపకే నీ క్షేత్ర సంద్రిగంధాల ప్రజ్ఞా మరీచి. -(198).

## 11.2.7. వినయం

శాంతమే?, విశ్వనాథ, పుట్టపర్తి మొదలైన మహాకవులెందరో రామకథను రసరమ్యంగా రచించగా వారికంటె తక్కువ కవిత్వానైపుణ్యం గల నేను రచించే సీతారామాంజనేయ రా ఖండనకు రుచిస్తుందా? అని ఎంతో వినయపూర్వకంగా అడిగి, ఈ కింది పద్యంలో

ప్రసిద్ధ కవుల కవిత్వాన్ని మనస్ఫూర్తిగా మెచ్చుకొని కవి తన వినయాన్ని ప్రకటించాడు.

"ఆదికవి మహర్షి కల్పవృక్ష కావ్యస్రష్ట విశ్వ
నాథ సత్య కవియు పుట్టపర్తి ఆప్రియ రామ
గాథ రసార్ద్ర రమ్యముగ రాయుచు తృప్తి పడక
న్నాది పిపాసనా గాథ రాయుచున్న రఘురామ" (221)

**11.2.8. హాలాహలపానం** తన మనస్సు పాలసముద్రం. తనలోని సత్యసద్భావనలు దేవతలు. దుర్భావములు దైత్యులు. తాను మనస్సును మథించాడు. మనస్సు లో నుండి విషం పొంగి పైకి వచ్చింది. అమృతపు జాడయే లేదు. ఆనాడు క్షీరసాగర మథన సమయంలో హాలాహలం పుట్టి హాహాకారాలు చెలరేగితే శివుడు దాన్ని మింగాడు. తనలోని శంభుడు ఇపుడు ఈ విషాన్ని మింగుతాడా? అని సంశయిస్తున్నారు కవి ఈ క్రింది పద్యంలో –

"హాలాహలము పుట్టంగ, చెగసె 'హాహాకార' మంత
కేళి వినోదుడై శివుడు – ముద్దగా గొంతు మ్రింగె!
నా లోని శంభుండు కృప దలచి, మ్రింగునా విషమెల్ల!
హాలా సుధా తరంగముల తేలి లో, తేలు ముద్దు మానె? (210).

11.2.9. హరిహరాద్వైతం విశ్వనాథ లాగానే ఈకవికి కూడా శివకేశవుల పట్ల అభేదభావన ఉందని కింది పద్యం వల్ల తెలుస్తుంది.

దక్షిణామూర్తి యంచార్య దాక్షిణ్యమలవిగానట్టి
శిక్షా స్ఫూర్తిని తెల్పు కవన శిల్ప ప్రభను వెలిగించు
అక్షీణ కారుణ్య మూర్తి యనా రాఘవస్వామి రసము
లక్ష్యము గ నిల్పు కవిత లానంద ఘనులానల్పు" -(305).

శివకేశవాభేద తత్త్వాన్ని సమర్థిస్తూ జ్ఞాన భిక్షకై ఇరువురినీ అర్థిస్తారు కవి.

11.2.10. ఆత్మనింద

చదువులో ప్రతిభలో వెలిగి యశమేమి సాధింపలేదు
పదవిలో పైపైకి ప్రాకి సంపత్తి ప్రాప్తింపలేదు
హృదయములో పొంగి భక్తి కవితగా స్రవింపలేదు.
వ్యథలలో తమములో మునిగి బ్రతుకంత వ్యర్థమైనిచ్చె.

అంటూ కవి. చదువు, ప్రతిభ, యశస్సు, పదవి, సంపద, భక్తి, కవిత్వం, ఏవీ లేక దుఃఖంలో అజ్ఞానంలో కొట్టుమిట్టాడగా తన జీవితం వ్యర్థమై పోయిందని బాధపడటం పై మనోజ్ఞ రాగాలు కనిపిస్తుంది.

## 11.2.11. మధురభక్తి

మగ మహరాజు నేననుచు మగసిరి నింపమ్ము దృష్టి
పొగరులో వయసందు ప్రాజ్ఞపురుషస్థితి వృద్ధచింతనల
నగులుతా వార్ధక్యవేళ పంజరస్థ శుకమ్ము నసుబు
"మగటిమి పరమాత్మ నీది! మగువ నేనని తెల్సెనికపై" -(355)

ఈ పద్యంలో కవి తాను 'మెండుగా నేనే మగసిరి కలవాడనని భ్రమించాను కానీ, తరువాత చివరకు భగవంతుడే పురుషుడు తాను స్త్రీ అనే భావన కుదురుకున్నది." అని చెప్పటంలో మధురభక్తి వ్యక్తమౌతుంది.

## 11.3. కావ్యహేతువులు:

కవికి ఉండవలసిన లక్షణాలను జి.వి. గారు ఈ క్రింది పద్యంలో రాశారు.

"కేవలమ్మొక ప్రతిభయె కీర్తి కేతన మెగురంగ
జేయనీయదు సంప్రదాయ పూర్వకమ్మైన పాండిత్య
మీ యుత: సుధలనంది ధ్వనియింప రసార్ద్ర కావ్యమ్ము
భావనా మధుర మైత్రమ్ముల పండునా నీదు కరుణను" -(294)

"ప్రతిభతో విద్వత్తు కల్పి రామకథా సుధలను క
వితగా రసార్ద్ర గాథలుగ విప్పింతు నయ్య శ్రీ రామ

జీవనమ్ము తపముగా జేయు జన్మాంతరంబైన విధికి
బ్రతుకు లొంగుబాటు కవిత రాణింపదయ్యె నేనాడు (308)

'ఆర్తి యొక్కటి చాల దధికమైన భక్తి రసార్ద్రతలును
స్ఫూర్తి నొసంగు ప్రతిభయు సుందర భావనా గరిమ
మూర్తిమంతములైన ముగ్ధ మోహనమ్మైన విన్యాస
కృత్యలందించు గాని కవికి మరెట్టి మార్గమ్ము లేదు' (310)

కవి అయిన వాడికి ఆర్తి ఉన్నంత మాత్రాన చాలదు. భక్తి రసార్ద్రత ఉండాలి. భావనాబలంతో కూడిన ప్రతిభ ఉండాలి. వ్యుత్పత్తి ఉండాలి' అని చెప్పారు

**11.4. విశ్వనాథ ఛాయలు**

ఈ కావ్యంలోని మొదటి పద్యం చివరి పద్యం చదివితే విశ్వనాథ వారి మధ్యాక్కరలలోని పోకడలే స్ఫురణకు వస్తాయి.

'శ్రీధవా! భూపతే! వశీకరణైక మహత్వ
గాంధా సుధాబ్ధీ! ధను: ప్రగాఢ హేలా విలాస శ్రీ
ధరా! ధరిత్రీ సుతా మానసాహ్లాద రూపా! నమోస్తు
వేదనా మధ్యాక్కరల నివేదింతు కవితా తపమ్ము' - (1)

శ్రీ లాస్యహేలా వినోద! సుకవితా శ్రీవత్సరూప
శేషాసగిరినాథ! పద్మభవ! సురగణసేవితాధవ!

కైలాస ఘనశిఖా నృత్యలీలా వికాస పరాబ్ధ
కేళీ జగత్సృష్టి కార్య దీక్షా ప్రకీర్తితానందా" — (361)

**ఆరుద్ర సూక్తి** ఈ కింది పద్యం చదివితే ఆరుద్ర రాసిన 'తమ్ముడూ! నీ వెక్కదల్చుకున్న రైలు ఎప్పుడూ ఒక జీవిత కాలం లేటు' అనే వచన పద్యపాదం స్ఫురణకు వస్తుంది.

"మిగిలె పాతికనిరైలునెక్కగా మేటి తెరువ లేక 'లేటు'
నగ నాక జీవిత కాలమైననెట్లు? బ్రతుకు తెరువు
వెనుక బండ్లను నిండి యుండె! వార్ధక్య జీవన రథము
నాగిల సారథి లేని యట్టి నూత్న మార్గమున నిత్తె!

**నవీనత** మధ్యాక్కరలలో అన్యభాషా పదాలు వాడటం మధ్యాక్కరలు రాసిన ఆధునిక కవులలో కనిపిస్తుంది. జి.వి. సుబ్బారావు గారి "త్రాసు రాళ్ళు లమ్మదగ్గ నిలాబి" (357) "బిళ్ళల బూడ్లో" (358) వంటి ప్రయోగాలు మధ్యాక్కరలకు నవీనతను కూర్చాయి.

**ముగింపు** పద్య కవిత్వంలోనూ రచనా వ్యాసంగాన్ని ప్రారంభించిన జి.వి. సుబ్బారావు మధ్యలో వచన కవిత్వం వైపు మొగ్గి మళ్ళీ పద్య కవిత్వంలోనే స్థిరపడ్డారు.

జీవుని వేదన, హృదయార్తి, భక్తి భావాలను ప్రకటించటానికి మధ్యాక్కరలను ఆశ్రయించారు. ఒక కవిలో జరిగిన ఈ క్రమ పరిణామం కూడా మధ్యాక్కర పద్యానికున్న ఆదరణకు, వైశిష్ట్యానికి ఒక సాక్ష్యం.

# 12. మధ్యాక్కర - స్మృతి కావ్యం - నాయని సుబ్బారావు

**12.1. పరిచయం** పేరెన్నికగన్న భావకవుల్లో నాయని సుబ్బారావు ఒకరు. ఆయన రాసిన ప్రతి మధ్యాక్కర పద్యంలోను ఆయన ఆవేదన బాధ కనిపిస్తాయి. మాతృవియోగం వల్ల కలిగిన దుఃఖంతో నాయని "మాతృగీతాలు" అనే కావ్యాన్ని రాశారు. తరువాత కాలంలో తన ఏకైక పుత్రుడైన మోహనకృష్ణుని మరణం నాయనిసుబ్బారావు గారికి అంతులేని దుఃఖాన్ని మిగిల్చింది. వారి హృదయ వేదన 'విషాదమోహనం' అనే 225 మధ్యాక్కరలతో కూడిన విషాద కావ్యంగా రూపుదిద్దుకుంది. గుండెలు కదిలించే ఎన్నెన్నో వేదనలనూ సంఘటనలనూ తలుచుకొని తన తనయునికోసం తల్లడిల్లిపోయిన నాయని తన దైన్యాన్నీ, ఆవేదననూ, కన్నీళ్లనూ మూటకట్టి మధ్యాక్కర పద్యాలలో లోకానికి అందించారు. ఈ కావ్యం పాఠకుని కంట నీరు పెట్టిస్తుందనడంలో సందేహం లేదు. రామాయణంలో శ్రీరామచంద్రుని వియోగాన్ని దశరథుని కుంగదీసినట్లే నాయని వారిని పుత్రవియోగాన్ని నిష్ఫల దుఃఖ పరవశులను చేసినట్లు ఈ మధ్యాక్కర కావ్యం వల్ల తెలుస్తుంది.

## 12.2. శోకవిహ్వలత

"ఇకనేమి వెలుగురా తండ్రి హా లక్ష్మీశా జీవితాంధి
కకు సంధ్యతమసి రాక్షసియు పెట్టెను కఠిన కరాళ
వికట దంష్ట్రలు గ్రుచ్చి మృత్యునసర్ప విధులు వెలుకు
నికనే యమునావాస్య మెంకు లేవే విధియు బాలు నాకెల్లను!"

అని తను కంటి వెలుగైన కుమారుని మరణముతో తన జీవితమే అంధకార బంధురమైనదని వాపోయిరి. కవి చనిపోయిన తన కుమారుని ఒక మధ్యాక్కర పద్యంలో ఇలా ప్రశ్నించారు.

"పోయిన సూర్యుండు వచ్చు పోయిన చంద్రుండు వచ్చు
పోయిన పదునారు కళలు పూర్తిగా విధునకు వచ్చు
పోయిన తారకలు మినుకు పూవుల గుత్తులై వచ్చు
పోయిన మోహనా వినయభూపతా తిరిగి రాకేమి!"

ప్రకృతిలో పోయిన వస్తువులన్నీ తిరిగి వస్తున్నాయి గాని తన కుమారుడు మాత్రం తిరిగి రావటం లేదని వాపోయారు.

తమకంటె చిన్నవాడు మరణిస్తే తమనే ముందుగా ఎందుకు తీసుకొని పోలేదని మృత్యుదేవతను నిందించటం లోకసహజం. ఈ కింది పద్యంలో —

"దానధర్మ దయాపరుడవు నిన్నెట్టి దాయగా మయము
ప్రాణ కారణమేమొ శోచదస్వల్ప బుద్ధికి నాకు
ఏనాడు కాలు విరిగియు పోనేతినపుడె పోగన్న
నీనాడు లేకుండె గదర దుర్భరమ్మాయె యుర్వి నాకు."

అని అనటంలో కుమారుని మరణం తాను సహింపలేక ముందుగా తానే లోకాన్ని వీడకపోతిని గదా! అని తన వేదన వెలిబుచ్చారు.

123. సర్వత్రపుత్రదర్శనం భక్తునికి భగవంతుడు సర్వత్ర కనిపించును. ఆ భావాన్ని ధ్వనింపజేస్తూ పోయిన కుమారుడు తనకు అంతటా కనిపిస్తున్నాడని, సృష్టి సమస్తం తన కుమారుడై మోహనమయమై పోయిందని అన్నారు కవి.

"నిదుర లోపల నీవు! స్వప్న వీధిలో నీవు! కనువిప్పు
నెదురుగా చిరునవ్వు లొలుక బిలుచుచు నీవు! కన్మూయ
కుదురుగా మకరిన సింహపీఠిపై కొలువుండి నీవు
మరగేల దైనిక కార్యజాతంపు మలుపుల నీవు."

"చదువుతో తెలుచు పాత్రమ్ము పారటుల సందులనీవు
చెదిరిన దృష్టితో నస్పుటమ్ముగా చికురు జీరలుగ
పదిలమ్ము కారవద్దు ముద్రశాస్త్ర పంక్తుల నీవు
మది నంతరించెడు భావములు విప్పు మడతలనీవు"

కవికి పాఠ్యమున తన కుమారుని రూపమే సర్వత్ర దర్శన మిస్తోంది. తన కుమారుడు తప్ప ఇతరమేమీ లోకంలో కనిపించటం లేదని పై పద్యాల వల్ల తెలుస్తోంది.

12.4. కరుణ వార్ధక్యంలో ఏకైక పుత్రుని కోల్పోయిన ఆ దంపతుల పుత్రశోకం, హృదయ విదారకమైన దయనీయ దశ ఈ క్రింది పద్యాలలో వ్యక్తీకరించబడింది.

"అన్నమున్న ముందర కూర్చుండి మోహమడు రాడేమి
అన్నానికని యులపాటు చూపున నన బాబు యెంత
ఉన్నట్లున్నానకు నాకు కానని దురదృష్ట భూతాపమేమెంత
నన్నము మ్రింగుడు పడక నిన్నెరిగి యున్నవాడ యిట్లు?"

ఇట్టువంటిదే మరొక పద్యం :—

"ఒకరి నాకరు బాబు కానుచు సంతాపయుత వీక్షణములు
ఒకరి నాకరు పిల్చి పలకరింపుకోసు వ్యాకులగుచు
ఒకరి మే నాకరు నిమురుచు దురదృష్ట మెరుగు హస్తములు
ఒకరి కాశనమ్ముల నాకరు పెదవులుమా ఒదిగ్గెదము."

12.5. ఛందోనిర్వహణ. ముక్తక కవుల ఛందస్సును నాయని నన్నయ శైలిలో మలిచారు. పంచమ గణాద్యక్షర యతిని పాటించారు.

"చెదరిన దృష్టిలో / నవ్వులు పువ్వుగా / మనకు జీవితము
వదిలి యశోకాంతారవత్స / ముద్రాక్షర / పంక్తులుగ నీవు
మదినంకురించెదు / భావముల విను / మధురల నీవు
కుదురుగా మన్ననస్పందన పీఠిపై / కొలువుండి నీవు?"

193 పద్యాలలో 5వ గణాద్యక్షరంతో యతిమైత్రి చెల్లించారు. 49 పద్యాలలో నాల్గవ గణాద్యక్షరంతో యతిమైత్రి పాటింప చేశారు. 'పాలించ మోహనా వినయభూషణా! లీలగ రావేమిరా!' అనే మకుటంతో '9' పద్యాలు రాశారు. ఇక తొమ్మిది పద్యాలు 4 గణాద్యక్షర యతిమైత్రి కలిగినవే. '27' పద్యాలు "ప్రళయ కాళికాకార్ణవమున ........ అనే పద్యం నుండి "ఆత్మభూ లోకనద్దై ......" అనే పద్యం వరకూ 'నారాయణుండు' అనే పదాన్ని మకుటంగా చేసి రచించారు.

— · —

# 13. మధ్యాక్కర భక్తికావ్యం సుప్రసన్న

**13.1. పరిచయం** కవి, సుప్రసిద్ధ విమర్శకులు అయిన డా॥ కోవెల సుప్రసన్నాచార్య గారు మధ్యాక్కర పద్యంలో 'పాంచాల రాయ శతకం' రచించారు. విశ్వనాథ ప్రభావ ముద్ర అధికంగా ఉన్న కవులలో ఈయన అగ్రశ్రేణికి చెందినవారు. అందుచేతనే విశ్వనాథవలెనే మధ్యాక్కర ఛందస్సు నెన్నుకొని పాంచాల రాయ స్వామిపై ఈ శతకాన్ని కమనీయమైన రసవత్కావ్యంగా వెలయించారు. దీనిలో భావం గాఢమైనది; గూఢమైనది.

**13.2. ఛందస్సు** ఈ మధ్యాక్కరలలో లక్షణకర్తలు చెప్పినట్లుగా రెండు ఇంద్రగణాలు, ఒక సూర్యగణం, మరల రెండు ఇంద్రగణాలు ఒక సూర్యగణం ప్రతిపాదంలో ఉన్నప్పటికీ ఇంద్రగణాల స్థానంలో అక్కడక్కడ భలము, నలలమూ వాడటం జరిగింది. "స్వభావతః ఇంద్రగణాలు పంచమాత్రా గణాలు (భగణము, నలలమూ తప్ప) ఐతే పద్యం చదివే ధారలో భలము, నలలము కూడా సహజంగా ఒదిగి పోతూ ఉన్నవి." (1) అని కవి భూమికలో చెప్పారు.

1. పాంచాల రాయ శతకం : సుప్రసన్న. కోవెల. పుట - 3.

లాక్షణిక సంప్రదాయాన్ని బట్టి యతి చతుర్థగణాది యందే ఉపయోగించబడటం చూస్తే యతి విషయాల్లో విశ్వనాథ పద్ధతిని అవలంబించలేదని తెలుస్తుంది. యతిస్థానంలో ఉన్న ఈ మౌలిక వ్యత్యాసం వల్లను, భల, నలలములను కూడా వాడటం వల్లను సుప్రసన్న మధ్యాక్కరలు ఏకరకమైన గమన సౌందర్యాన్ని కలిగి ఉన్నట్లు తెలుస్తుంది. అయితే సుప్రసన్న మాటలలోనే చెప్పాలంటే 'ఈ శతకం వచనంగానూ, పద్యంగానూ నడిచే ఛందస్సు.'(1) ఈ శతకానికి మకుటం 'పాంచాలరాయ' - మధ్యాక్కర పాదంలోని ఉత్తరార్ధంలో చివరి ఇంద్రగణ సూర్యగణాలు.

## 13.3. ఆత్మపరిచయం

ఈ శతకంలో తనను గురించి తాను స్వామికి పరిచయం చేసుకుంటూ :—

"నెటు చేయి వేసిన తాత హేలా కవిత్వాభిరాము
ఇటు చేయివేసిన తాత యధ్యాత్మ తత్త్వ విద్యానిధాను
ఓటుల నా తల్లిదండ్రులిర్వురి చెట్లు మధుర ఫలములు
చిటిలింక మధువే నా కానా చేకొమ్మ పాంచాలరాయ!" (2)

అని కవి తన పితామహ మాతామహుల వ్యక్తిత్వాల ప్రభావం ఎలాంటిదో ఈ పద్యంలో వ్యక్తీకరించారు.

(1) పాంచాల రాయ శతకం - సుప్రసన్న కొరవెల భూమిక పుట-2.
(2) పాంచాల రాయ శతకం - సుప్రసన్న కొరవెల. పద్యసంఖ్య - 18.

పితామహులు కోయిల్ కందాడై రంగాచార్య స్వామి వారు ఉభయ వేదాంత ప్రవర్తకులు. విశిష్టాద్వైత విద్వాంసులు. వాక్ప్రవాహ మాధుర్యం చేత తెలుగుదేశాన్ని ప్లావితం చేసిన శ్రీ పన్యాసకేసరులు. మాతామహులు తంగూల లక్ష్మీనరసింహాచార్యుల వారు. చతుర్విధ కవితాధురీణులు. జ్యోతిష్య శాస్త్ర ప్రవీణులు. వీరి సంతానమైన తన తల్లిదండ్రులనుండి ప్రభవించిన తాను ఒక 'మకరంద బిందువు' నని చెప్పారు.

## 13.4. విశ్వనాథ ప్రభావం

తన "జీవితాన్ని పాలించిన వ్యక్తులు ప్రధానంగా అరవిందులది. విశ్వనాథ సత్యనారాయణగారిది" అని సుప్రసన్న చెప్పారు.

"ఆహవనీయ వాగ్విభవాభిరామ సందీప్తి
సాహిత్యమై, విశ్వనాథ సత్యనారాయణ కావ్య
మాహేయి పల్లని నీకు మసలంగ నా యీ ప్రబంధ
మూహాల మధుర పయస్సు లాదవించు, పాంచాల రాయ" ①

## 13.5. స్వామి ప్రథమదర్శనం

కవి పాంచాలరాయ స్వామిని ప్రప్రథమంగా క్రీ.శ. 1970వ సంవత్సరంలో అనుకోకుండా దర్శనం చేసుకున్నట్లు భూమికలో రాసారు. ఆనాటి నుండే

① పాంచాల రాయ శతకం - సుప్రసన్న కావేల. పద్యసంఖ్య (104).

ఆ స్వామి దివ్యసౌందర్యం ఆయన మనస్సుపై చెరగని ముద్ర వేసింది. దీనినే ఒక మధ్యాక్కరలో ఇలా వర్ణించారు.

"ఎన్నడు వినుటయే కాని, ఎన్నడు కనుటయే లేద,
ఎన్నడు కాంచుట కాద. ఎన్నడూహించుట లేద
ఎన్నాళ్ళకెన్నాళ్ళకబ్బెనిటేమి దివ్యదర్శనము.
కన్నుల పండువ గాగ, కరుణాబ్ధి పాంచాలరాయ. ①

నిన్ను గురించి వినటమే గాని. చూడనే లేదు. చూడటం కుదర లేదు. ఊహించను కూడా లేదు. ఇప్పటికి లభించింది - నీ దివ్యదర్శనం. కన్నుల పండుగగా ఉంది' అని అంటారు కవి. ఎన్నడు అనే పదం పున: పున: ప్రయోగించబడి పద్యానికి ఒక క్రొత్త నడక వచ్చింది.

## 13.6. అర్చావతారం.

తాను ఈ శతకంలో వర్ణించ దలుచుకున్న పాంచాలరాయ స్వామి యొక్క అర్చావతార వైభవాన్ని కవి ముందుగా చెప్పారు. స్వామిని

"నాయమ పేరు, కాపురమైన నావేల్పు" - (108)
"పంచధా రూపిత వైభవ" (79)
"అర్చావతారము ప్రు" (5).

① పాంచాలరాయ శతకం : సుప్రసన్న కోవెల. పద్యసంఖ్య - 1.

అని కవి సంబోధించాడు. పాంబాలరాయ స్వామి క్షేత్రం 'హావేలి వాయంపేట'. ఈ గ్రామం వరంగల్లు నగరానికి ఏడెనిమిది మైళ్ళ దూరంలో ఉంది. ఇందలి ఆలయం క్రీ.శ. 11వ శతాబ్దంలో నిర్మింపబడిందని ఐతిహ్యం ఉంది. భగవద్రామానుజుల వారు ఈ ఆలయాన్ని దర్శించారనట్లు చెబుతారు. పాంబాలరాయ స్వామి మూర్తి శ్రీమన్నారాయణమూర్తి. 'పంచధా రూపిత విభవుడు' స్వామి. శ్రీవైష్ణవ సంప్రదాయంలో భగవత్తత్త్వం పంచధా నిరూపితమవుతుంది. శ్రీ వైకుంఠంలో పరవాసుదేవ తత్త్వం మొదటిది. రెండవది వ్యూహం. మూడవది రామకృష్ణాద్యవతార వైభవం. నాల్గవది సర్వజీవుల హృదయాలలో అంతర్యామిగా ఉన్న భగవంతుని రూపం. ఐదవది అర్చావతారం. ఇది ప్రతిమ రూపంలో సాధకులకు నిత్యం సన్నిహితంగా ఉండే మూర్తి. సాధకులకు అర్చావతారాన్ని కీర్తించటంలో ఉన్న ఔచిత్యం ఇంకాక చాటు లేదు. అందువల్లనే ఆళ్వారులు, ఆచార్యులు శ్రీరంగం మొదలైన దివ్యక్షేత్రాలలో ఉన్న భగవన్మూర్తులను స్తోత్రం చేశారు. కవి ఈ శతకంలో శ్రీమన్నారాయణ మూర్తి యొక్క అర్చావతారాన్ని అనగా పాంబాలరాయ

స్వామి విగ్రహ సౌందర్యాన్ని వర్ణించారు. మత్స్యకర్ర పద్యాలలో. అందుకే 'అద్భుత వారము' అని సంబోధించారు. ఈ శిలా విగ్రహం నిలుచున్నట్లు చెక్కబడింది. ఏ శిల్పి చెక్కాడో గాని ఉలి తాకిడితో నీవు శిలా నుండి తేలి వచ్చావు. ఆనాడు స్తంభం లోపల దాచిపెట్టబడిన వాడిలాగా ఉంది నరసింహ స్వామి హిరణ్యకశిపుడి చేతి తాకిడికి తేలి పైకి రాలేదా? అని చమత్కరించారు కవి.

"ఏ చతుర్వింశతి మూర్తి శ్రేష్ఠులో ప్రథమాంశవతారము
దాచిన వేళ, ఏ శిల్పి శాలయముతి తాకిడి లోన
తేలి వచ్చితా శిల నుండి. తేకువైన నరసింహ మూర్తి
దాచిన యట్లు స్తంభాన తరలదే, పాంచాల రాయ" - 14.

## 13.7. స్వామి స్వరూపం

పాంచాల రాయని విగ్రహానికి ఊర్ధ్వ ముఖైన కుడి ఎడమ చేతులలో శంఖ చక్రాలు, క్రింది కుడి ఎడమ చేతులలో పద్మము గద ఉన్నాయి. స్వామి మూర్తిపైన ప్రభావళిలో దశావతారాలు చెక్కబడ్డాయి. క్రింది భాగంలో విగ్రహానికి ఎడమవైపున ఒక చామర గ్రాహిణితో పాటు లక్ష్మీదేవి, కుడివైపున మరొక చామర గ్రాహిణితో పాటు గరుడుడూ ఉన్నారు. స్వ

విగ్రహ సౌందర్యాన్ని , అలాగే విష్ణు మూర్తి సౌందర్యాన్ని మధ్యాక్కరలలో వర్ణించారు.

స్వామి 'సౌందర్య సరసీ తరంగ సంవల్గ దళితాశక్తి ముగ్ధ సుందరమైన' రూపం (2). అది వేయి పిల్లుల వేయి కథల వేయి వేషముల దార అలుకు ప్రేమోను రూపం. (86). స్వామి కంటి చివరలయందు 'వెమలు పింఛియను విచ్చిన' (7) యట్లుగా ఉంది. అధరముపైన చంద్ర కాంతులు సముభంగ కృత్యకమాదికల్పుంది. స్వామి శరీర కాంతులు చూడగా 'యమునా తరంగముక్ పొంగి యూ.వరాచెనా? (7) అనిపిస్తుంది స్వామిని దర్శించినంత తడవ్వా -

" మిము చూచు చక్కనంతసేపు. మా రూప సౌందర్యరేఖ
విమల నేత్రాంచలాల దీర్ఘ విస్ఫుట ఝర్యత్న తరంగ
జమిలిగా గయాయమునల సంగమునకూ నా మీద పర్వ
నమరు సరస్వతి పొంగుతై లోన పొంచాలరాయ' (11)

ఆయన సౌందర్యరేఖ గంగా యమునలుగా తనమీద ప్రవహించినట్లు, లోన సరస్వతి పొంగి వరద్దై పారినట్లు అనిపిస్తుంది

13.7.1. **దశావతారాల తోరణం** స్వామి మూర్తి పైన ప్రభావళిలో దశావతారాలు చెక్కబడి ఉన్నాయి. స్వామీ! నీవు పది అవతారాలెత్తావు. నిజమే. అయితే ఇలా నీవు అవతారము లెత్తావన్న సంగతిని ప్రకటించుకోవలెనా? తోరణంవలె కట్టుకొని పైన? మాంసము తిండే ఏగులు మెడలో వేసుకోవలెనా!" అని చమత్కారంగా ప్రశ్నించారు. క్రింది మధ్యాక్కర పద్యంలో కవి.

"ఇల మాంసమును దిను వారి తెమ్ముల పేర్వ నవలెనా,
తల మీద వరుస నవతార దశకము తోరణ గట్టి
వెలయింపు కొంటి. విడివేయి వెర్రి పోలుబ్బ దైవంబ
యల సీ దళాబలి రామ! సుమధుర ధులికి! పాలాలరాయ" – 16.

13.7.2. **స్వామి విభవం**

(అ) పాలబాల రాయస్వామి వైభవాన్ని వర్ణిస్తూ 'లక్ష్మీ దేవి ఒక ప్రక్కన గరుత్మంతుడు ఒక ప్రక్కన నీ పాదముల చెంత నిల్చి ఉన్నారు స్వామీ' అని ఈ క్రింది పద్యం రాశారు.

"అమృతాంశు వెకుదగ్ని పుట్టు కల్పక్ష్మి తానొక వంక
అమృతము దివినుండి తెచ్చు నండజపతి యొక వంక

అమృతనదీ జనుస్థానువైన మా వంశ్యులనాట్లు
రక్షించు మా పెమ్మసింగ దాయు!. ఆనంద పెంచాల రాయ! - 6

క్షీర సాగర మథన సమయంలో అమృతాంశుడైన చంద్రుని తరువాత లక్ష్మీదేవి పుట్టింది. అందువల్ల ఆమె 'అమృతాంశుని తోడబుట్టు కంజాక్షి'. స్వర్గం నుండి అమృతం తెచ్చినవాడు గరుత్మంతుడు. విష్ణు పాదాబ్జజాత గంగ కనుక, విష్ణువు అమృతనదీ జనుస్థానుడు. ఆయన అమృత రూపుడు. అమృతదాయి. ఇలా విష్ణుమూర్తికి సంబంధించినదంతా అమృతమయమే. ఈ మధ్యాక్కర పాదాలలో యతిస్థానమైన చతుర్థ గణాద్యక్షరమునకు ముందు పదచ్ఛేదాత్మక విరామం కూడా పాటింపబడటం విశేషం. ద్వ్యక్షర ప్రాస వల్ల, అన్ని పాదాలలోను అకారయతి వల్ల పద్యానికి సొగసు వచ్చింది. మొదటి రెండు పాదములలో అంత్యప్రాస వల్ల, వ్యస్తపద బాహుళ్యం వల్ల పద్యానికి వన్నె చేకూరింది.

(6). కవి రెండు మధ్యాక్కర పద్యాలలో పెంచాల రాయ స్వామిగా వేంచేసియున్న విష్ణుమూర్తి తన విన్నపం వింటాడో లేదో అనే సందేహాన్ని తెలియజేస్తున్నారు.

భోగ భాగ్యాలతో తులతూగుతున్న నాయక వైభవం ఇలాగుంది మరి.

"నెలవు పాలకడలి, ఆకాశ వ్యాప్త ఖగమ్ము వాహనము
నెలత శ్రీదేవి, కౌస్తుభము నీ నగ, బంగారు కేడెపు
గలిగిన సుతుడు నీవంటి ఘనునకు నా మొర చెవుల
కెక్కకుల కేలు జోడ్చునయ్య కృపారస! పాంబాల రాయ!" -61

"నాలుగు వేదముల నిగమ నాదమ్ము విన్పించు నాకట
చాలుగా నారద ముఖ సంకీర్తనారావ మొకట
లోలోన మంత్ర వర్ణావళుల స్పష్ట వృత్తములందు
నేతల నా పిల్పు విందు వేవేళ పాంబాల రాయ!" -62

(౩) స్వామి వైభవాన్ని ఇలా వర్ణిస్తూనే ఒక మహాకవిలా కవి చమత్కారంగా విష్ణుమూర్తి నివాస స్థానమైన క్షీరసాగరమును 'వట్టి పాలకడలి' గా వర్ణించి ఒక అద్భుతమైన ఉపమానాన్ని చెప్పాడు.

"ఏనాడు దైత్యులాదిత్యులమృత పిపాస మథించి
లోని మహావెల్లను సామ్ములనేగాని సుధ త్రావి, వట్టి
దైన పాలకడలిని విడవడు నిట్టి గట్టితి వహము
తేని యొకండదెలా నిట్టిరితిగా. పాంబాల రాయ! -80

"క్షీర సాగర మథన సమయంలో దేవతలు, రాక్షసులు అందులోని మహాలు, సాములు అన్నీ తీసుకున్నారు. అప్పటికి

లాగి వేశారు. పాలబీడం వట్టదై పోయింది. లోపల ఏమీ లేదు. ఇటువంటి దానిలో నీవు ఇల్లు కట్టుకున్నావు. అహంకారము లేని భక్తుల హృదయంలోనే నీవు వచ్చి ఉంటావు కదా! అలాగే తనదైకదంతా పోగొట్టుకున్న పాలబీడం కూడా నీకు నిలయమైంది." అహంకార మమకారములు లేకుండా భగవంతునియందు మొత్తం పాలు నిచ్చిన భక్తుని హృదయంతో పాలబీడం పోల్చబడింది.

13.7.3. స్వామి చిరునవ్వు కవి స్వామి చిరునవ్వును ఎంతో అందంగా వర్ణించారు.

'పలుకక ముత్యాల జారు పదునన్నయేళ్ళున్న నీదు
సెలవుల పారలాడు నవ్వు చిన్నారి తరగల –(13)
'చిరునవ్వు లొలుకు మా మోము –(3)
'పలుమారు మరి మరి చూడ –(3) గా
'ఆనంద పులకాంబు భంగాల మునిగి పోదుము' –(13)

అనీ 'మలగి పోవును మాదు దుఃఖముయ వారి రాశి' –13 అని చెప్పి స్వామి చిరునవ్వు ఎయొక్క హృదయలోకి వాత్సల్య కలిపి పొంగు–(13) గా "తలంచిక సాగుండెలోని తల్లిగా సాక్షాత్కరించిందని చెప్పారు.

## 13.7.4. స్వామి చరణ యుగళం

(అ) తాంబాలరాయని పదకమలముల దీధితులను సుప్రసన్న పద మధ్యాక్కర పద్యాలతో చెవిటి తీర, మధుర రక్తిభావ సంయుతంగా వర్ణించారు. "స్వామీ నీ పదములను ఎదుకేసిన వారికి గంగానది తీరము గోచరిస్తాయి. లక్ష్మీ దేవి పాల దీప్తులు స్ఫురిస్తాయి." (21) "లక్ష్మీదేవి నీ అడుగులలో అడుగుగా నడుస్తుండగా మంత్రవర్ణాకృతి శ్రీకైన వైనతేయుడు వాహనమై ఇమ్ముగ నిను వహించాడు. మేము నీకు దూరంగా ఉన్నాము. మా దారి ఎరుగము. నీ పాదాలే మాకు దారి చూపే దివ్వెలు." (22)

"పిల్లు కామున్ని తిరునడి ఘళ్ళు దివ్వెలుగ మమ్ము" (22).

(ఆ) "మహేశ్వరి, మహాలక్ష్మి, మహాకాళి, మహాసరస్వతి పుష్టే చాల్లు నీ పాదపద్మములు. అవే సకల రాజ్యయములు పట్టి ఇచ్చే చాల్లు." (23). 'ఓ స్వామీ! ఉపనిషత్తులు 'బంగారు తామరలే నీదు శ్రీపాదములు" సౌందర్యాన్ని వర్ణించాయి. 'నీ పాద ద్వయం కూర్మమత్స్యంలా వెలిగే ద్విదళ పద్మం' (24).

(ఇ) తాంబాలరాయా! అలనాడు రామావతారంలో జనకుడు నీకు పాదుకలు ఇచ్చాడు. వానితో పాటు సీతను

ఇచ్చాడు. జానకి నీవెంట అడవికి వచ్చింది. పాదుకలను
నీవు గద్దెపైకి ఎక్కించి రాజ్యపాల్యత్వం ఇచ్చావు. పాదుకల
పాటి భేదము దక్క మాకు మాతృశ్రీ సీతమ్మ. పానకే. నీవు
శరణాగత రక్షణ దక్షుడవు గదా! ఆ లక్షణం పాదుకలను
కూడా లభింప జేసెను. (25). భగవంతుని పాదుకల
మాహాత్మ్యాన్ని గురించి మధురమైన ఊహ చేసారు కవి.

"జనకుడిచ్చినవా పాదుకలు జానకీదేవి తోడుగను
వనసీమగ జానకి రాజ్యపాల్యత్వ మిడిత పాదుకల
వెనగాదా నీవికి తల్లి శ్రిత శరణాగత చరణము
లను వదించు గాంచ పాదుకే లభయమా! నీకు పాదాలరాయా! 25.

(ఈర). భగవంతుని పదవిన్యాసంలోని సొగసులను, కవి
మధ్యాక్కరలో ఇలా సొగసుగా వర్ణించారు

"అడుగు వేసెడి సొగసేమొ ఆనాటి మునులకు తెలియు
అడుగు తీసెడి సొగసేమొ ఆనాటి సురలకు తెలియు
తడబడు అడుగు లందియల ధ్వని యేమొ తల్లికి తెలియు
అడుగు జాడలు మిగిలె మాకు హృత్సీమ! పాంచాల రాయ! (26).

"శ్రీరాముని చరణ సంచలన సౌందర్యాన్ని ఎరిగినారు
ఆనాడు ఆయనను అరణ్యవాసము నందు సందర్శించినట్టి
మునులు. క్షీర సాగరంలా అద్భుతంగా ఉన్న అపురూపమైన

వస్తువులుగా. ఆ కృత్యాన్ని వెలికితీయలేనటువంటి సొగసును ఎఱుగనివారు ఆకాశ దేవతలు. వడలేని ఆటలలో పరుగులు తీస్తున్నప్పుడు చిన్ని కృష్ణుని అందియల మ్రోతల సొగసులు ఎఱుగరని చెప్తున్నాడు. మాకు మిగిలినవి ఆ నీ అడుగుజాడలు మాత్రమే. ఆ నీ అవతార కథల స్మృతులు మాత్రమే. ఈ పద్యంలోని 'అడుగు జాడల సొగసేమి', 'అడుగు వేసెడి సొగసేమి' అనే పదాలు రత్నాక్షర వ్యంజకాలు. ఈ మధ్యాక్కర రచన ఎంతో సరళ సుందరము.

(౭). కవి, భగవంతుని పాదం ఇంకా ఎంత గొప్పదో మహా మధురమైన మధ్యాక్కర పద్యంలో "బలి దంభము నణగించిన యడుగు, బండి రక్కసి కూల్చిన యడుగు, వలచిన భక్తుల నేత్ర వనజాల మధువానికి నెలవు, జలతాల దయ జాలువారి జాహ్నవి పొంగిన యడుగు" (27) అని వర్ణించారు. 'బండి రక్కసి కూల్చిన యడుగు' అంటే కృష్ణావతారంలో శకటాసురుని సంహరించిన పాదం.

(౮). శ్రీరాముని అడుగు సోకగానే శిల స్త్రీ అయింది. శ్రీరాముని చరణములు తాకి శరణు వేడగానే విభీషణునకు రాజ్యాభిషేకమైంది.

విష్ణు పాదోద్భవ అయిన గంగ పాపహరిణి అయింది. కేవలం అడుగున బడి ఉన్నాము. మనుష్యులు కావాలను "అంటారు" కవి

"అడుగు తాకిన శిలలోన ఆత్మ చైతన్యము పొంగ
అడుగు అంటిన యమునకు నలుపే కడు పర్వము సెలగ
అడుగున బాధమిన నాగు విషము కాదే హారతిగాగ
అడుగు దారము చేయు బ్రోవుమా! చక్రి పాంచాల రాయ!(29).

'అడుగుదారము' అనగా కింది దారము అని అర్థం ప్రార్థించే వారము అని కూడా సూచితం. అడుగు అనే పదంతో ద్వ్యక్షర ప్రాస, ఉప్పొంగ, సెలగ, గాగ, ఇలా అంత్యప్రాసలతో కూడిన అద్భుత భగవంతుని 'అడుగును' గురించిన అద్భుత రచన.

(ఋ) :- "ప్రణవనాదం బుజ బద్ధ రమ్య పరిమళ లహరి
వెను వెంట సాగిన వేద వేదాంత వాఙ్మయములు చేరుకొను
జాడ్లు' అయిన భగవంతుని పదయుగళిని, నా

తనుదెప్పలార్చక, ఎదద కరుగనీ,(30) అనే "సిరిలోడి మీ చరణ యుగళ సేవ యే మాకు శరణమ్ము"(74) అనే శరణాగతే నాంది నారు కవి.

ఈ పద్యాలు పాంచాల రాయ పాదారవింద

మకరంద మత్త మధుకరాయమాణ మానసుడైన కవి హృదయంలోని భక్తి పారవశ్యతకు ప్రతీకలు. కవితా సుధా ధారలు జాలువారే రమ్య రస గుళికలు.

13.7.5. స్వామి కృపామూర్తి. పెంచాలరాయ స్వామి యొక్క కరుణామయ స్వభావాన్ని వర్ణిస్తూ "దయ దయ దయ యయము మేము దక్కాల చేరగారం. నభయ నభయ నభయము మంచు నాత్మ నాకు గూడు కట్టెదవు"(41) "ఊరా మూర్తిపై శ్రీ దేవి లోని కృప పొంగి రూపుగా నెల్లు"(44) "నమ్మిక గల్గించుచుండె"(42) నని వర్ణించారు కవి. "సతి మైత్రిని మనసు గల్గు శృతి గమ్య"(94) అని సంబోధించి, "నీ కంటి నిదలలోన నేటికి వసతి కల్పించె"(46) నని అంటారు. లక్ష్మీదేవి విష్ణు భగవానుని హృదయంలో నుండి పొంగి పొరలి వచ్చిన కృపాగుణం మూర్తీభవించినట్లుందని చెప్పటంలో విశిష్టాద్వైత సంప్రదాయ సారాన్ని వివరించినట్లుంది.

13.7.6. శరణాగతి.

(అ) క్రింది మధ్యాక్కరలో కవి పెంచాలరాయని వేడుకొనే తీరు సుందరతరంగా ఉంది.

"పెంచాలరాయ! సందేహపడిన నా గుండె లోపల నా

కించుక ఇరుల తొలగించవే దయయను దివ్వె
నించవే నా మది దుఃఖ నిలయాత్మలో ఎద. బ్రతుకు
సంచల మాధుర్య దీప్తి పంచవే పంబాల రాయ!" (10).

"తొలగించవే" "నించవే" "పంచవే" అనే పదాల ప్రయోగం వల్ల మధ్యాక్కరకు ప్రత్యేకమైన నడక వచ్చింది. కవి హృదయంలోని ఆర్తి ఆ మాటల ద్వారా వెల్లడి అయింది.

(ఆ) మరో మధ్యాక్కరలో కవి ఇలా ప్రార్థిస్తారు.

"పరమపద విభు! నాయూహ పొంగించవే, శ్రీ వైకుంఠ
పురగోపురోత్తర దివ్యభోగమ్ము స్ఫురియించుగాక
గరుడ పక్షాంచల పవన కలన స్పృశించెడుగాక
విరజ తుంపరలు లాగ పల్లవించగా పంబాల రాయ!" (66).

(ఇ) తాను వరదలో కొట్టుకొని పోవువాని పోలికే నుంటినని (77) "కాత్సులవైక నటునటు కదలింపకే" (77) కనీ, "అనన్య శరణు" నని (78) "ఊరావరుక ముళ్ళు బంధమునిప్పిడి వేల్పు" (106) నీకు 'మంగళము' అనుగాక అని శరణాగతి వర్ణించారు.

సుబ్రహ్మణ్య శాస్త్రి గారు తన కవిత్వం ఎలాంటిదో, మధ్యాక్కరలలో వివరించారు. "నీరూప

శీఘ్ర నాం తెంబడి వచ్చుచున్న" "నవ్య రమ్యార్క దీప్తి" (98).
"పాప ఘోర తమస్సు తొలగిన యున్నది దారి నిడుమిక"
"చూపించు బారు దీపము" (99) "సుస్థిరమైన సత్య
పదనాన బారు దివ్వె" "మెరుపులై మ్రోగెడి" "బారుగంట"
(99) "ఈశ్వ శలాకమ్ము నీ పాకీల చారణము" (98)
"సాత్ర్య రత్నము" (87).

ఇలా అనేక రకాలయిన భావనలు
వర్ణనలు మధ్యాక్కర పద్యాలలో వెల్లడి యయ్యాయి.

# 14. మధ్యాక్కర - భక్తికావ్యం - బాలయ్య

A: 14.1. పరిచయం:- డా॥ దాశరథుల బాలయ్య శ్రీ వాసర జ్ఞాన సరస్వతీ దేవికి నీరాజనాలర్పిస్తూ 'శ్రీ వాసర జ్ఞాన సరస్వతీ మధ్యాక్కరలు' అన్న ఒక శతకాన్ని వెలువరించారు. అంతేగాక యాదగిరి లక్ష్మీనృసింహ స్వామిపై కూడా '40' మధ్యాక్కరలు రాసి, వాటికి గానానుకూలత కల్పించారు.

విశ్వనాథ సత్యనారాయణగారు వేములవాడ, తిరుపతి, శ్రీశైలం మొదలయిన క్షేత్ర స్వాములపై మధ్యాక్కరలు రాశారు. కాని వాసర వాగ్దేవిపై రాయలేదు. అందుచేత ఆదేవిపై నేను మధ్యాక్కరలు రాసినట్లు డా॥ బాలయ్య తెలియజేశారు.

'శ్రీ విశ్వనాథుండదేల నీదు చారిత్రంబు వ్రాయదివి
భావించలేదు. మధ్యాక్కరలు వేయి వ్రాసియు, గాన
భావింతు నిన్ను మధ్యాక్కరలతోన బాలయాఖ్యుండ
నీవిధి జ్ఞాన సరస్వతీ! వాసరేశ్వరీ! దేవి!

కాలాన్ని అనుసరించి డా॥ కోవెల సుప్రసన్నాచార్య గారి 'పాంచాలరాయ శతకం' తరువాత వెలువడిన మధ్యాక్కర కావ్యమిది.

1. శ్రీ వాసర జ్ఞాన సరస్వతీ మధ్యాక్కరలు:-

**4.2. ఛందో నిర్వహణ:-** మధ్యాక్కరల ఛందస్సులో రాసిన ఈ శతకంలో యతిని నన్నయ, విశ్వనాథుల మార్గంలో పంచమ గణాదియందే ప్రయోగించారు. ఈ మధ్యాక్కరలలో గేయ లక్షణం ఎక్కువగా కనిపిస్తుంది. వీటిని పాటగా పాడుకోవచ్చు. అందుకే "పొంగులు కలవాడు పట్టి నీ మీద పద్యములు వ్రాసి" అనే "నా కంఠనాళంబు లుబికి పాడుకొన్నాను నీలోతి" అని చెప్పారు కవి. వాసర క్షేత్రంలో వెలసియున్న జ్ఞాన సరస్వతిపై తనకు ఇంత భక్తిభావన ఉన్నదన్న మాటే తనకు తెలియదని, ఇంతలో ఈ మధ్యాక్కరలు తనలో నుండి వెల్లుబికి వచ్చాయని ఇది తనకే విచిత్రమని పేర్కొంటూ కవి చెప్పారు.

"ఇంతగా నీ మీద భక్తి యున్నట్లు తెలిసి నే నెఱుంగ
నింతగా నీమీద మనసు పొంగు నంచు నే నెఱుంగ
నింతలో మధ్యాక్కరలు వ్రాయుట ఓ రీతి విచిత్ర
మెంతేని జ్ఞాన సరస్వతీ! వాసరేశ్వరీ! దేవి!
ఓ తల్లి! నేనే వ్రాసిన ఈ మధ్యాక్కరలను స్వీకరించి
నా జన్మ సఫలం చేయవలసింది" అని కవి కోరుకున్నారు.

"దయగల దానివే తల్లి నీవు నాపలుకులో నిల్చు

నయముగా మధ్యాక్కరలు కొన్నైన నాచేతనింద
కయి సేసి కాని నాదు జన్మ సఫలమ్ముగా విందునైతి
న్వ యమునండ, జ్ఞాన సరస్వతీ! వాసరేశ్వరీ! దేవి."

ఈ మధ్యాక్కరలలో మకుటం "జ్ఞాన సరస్వతీ! వాసరేశ్వరీ! దేవి!" పాదంలో మొదట ఇంద్రగణం వదలి పెడితే మిగిలిన గణాలన్నీ మకుటానికి సరిపోతున్నాయి. యతి స్థానంలో తీ అనే అక్షరం ఉంది. సరస్వతీ! అనేది సంబోధన. తీ! అనే అక్షరం కాకు స్వరయుక్తమైనందున దీనికి స్వరయతిగాని, వ్యంజన యతిగాని కూర్చవచ్చు. దీనిని 'కాకుస్వరవళి' అని అప్పకవి చెప్పాడు. ఈ మధ్యాక్కరలలో ఎక్కువగా అచ్చునకే యతి చెప్పబడినది.

## 14.3. దేవీ స్వరూపం

(అ) వాసర క్షేత్ర స్వామిని అయిన సరస్వతీదేవి స్వరూపాన్ని కవి 'పూర్ణచంద్రముఖి'గా 'హంసయాన'గా వర్ణించారు.

"శ్రీ పద్మజ క్షేత్ర! వాణీ! భారతీ! శ్రీ శారదాంబ!
ఓ పూర్ణచంద్ర ముఖీ! జగన్మాత! ఓ హంసయాన!
ఓ పరమేశ్వరీ! కావవే యంచు నాడి నిన్నుఁ దలతు
వేమార. జ్ఞాన సరస్వతీ! వాసరేశ్వరీ! దేవి!"

సరస్వతీమాతకు ఒక చేతిలో వీణ ఉంది. మరొక చేతిలో పుస్తకం ఉంది. ఆమె హంసవాహనారూఢయై ఉంది. మందస్మిత వదనారవిందయై ఉంది.

"ఒకచేత వీణ ధరియించి చిరుకన్నెలాలుకబోలియు వేరొ
నొకచేత బొత్తము గొనుచు సంభ్రమై నాప్యారి రావె
ప్రకటించు నీ వేలు వరము సకలసౌభాగ్యంబు తీవె
యికనాకు జ్ఞానసరస్వతీ! వాసరేశ్వరీ! దేవీ!"

"శరజ్జ్యోత్స్నా శుద్ధాం శశియుత జటాజూట మకుటాం
వరత్రాస త్రాణ స్ఫటిక ఘటికా పుస్తక కరాం" అంటూ శ్రీ శంకరులు 'సౌందర్యలహరి'లో దేవి యొక్క సరస్వతీ రూపాన్ని వర్ణించారు. ఈ వ్యాఖ్యలను చదువుతుంటే శంకరుల శ్లోకం స్మృతి పథాన మెదలక మానదు.

(6) సరస్వతి విద్యారూపిణి. ఆమె సకల విద్యలకు అధిష్ఠాన దేవత. అందుచేత—

"విద్యయె నావంటివాని రక్షింపు, చేయు నీ కరుణ
విద్యయె నను బోలువాని పోషించి పెంపు నోసేయు
విద్యయె తేకున్న నేను వెఱ్ఱిని, విద్యచే జగము
వొద్యమా జ్ఞాన సరస్వతీ! వాసరేశ్వరీ! దేవి!" అని చెప్పారు కవి.

**14.4. దేవీ స్తుతి.** సరస్వతి ఉపాసన వల్ల మేధ, ప్రజ్ఞ ధారణ మొదలైన శక్తులు లభించి అంతకు ముందు వినని విషయాలు కూడా స్ఫురిస్తాయని శాస్త్రాలలో చెప్పబడింది. కవి ఈ పద్యాలలో సరస్వతిని ఇలా ప్రార్థించారు.

"ఘల్లు ఘల్లు మనవలె నెదను నీ అందెరవంకెల స్వనము
పలుకు బులుకన త్రోంగవలెను లలిత సప్తస్వరాల వీణియ
నలరగావలె మృదు భావములు శబ్దార్థములలందు
వెలసి మా జ్ఞాన సరస్వతీ! వాసరేశ్వరీ! దేవి!"

"నా నాలిక మీద నీ పాద మంజీర నాదాలు వెలయ
నీ నేత్రములలోని చలువ వెన్నెలలే నిమ్మన కురియ
మేను మేనెల్ల తూగంగ పులకించి మిన్నులంటులయ
దీవించ జ్ఞానసరస్వతీ! వాసరేశ్వరీ! దేవీ!"

కవి సరస్వతీదేవి ఉపాసనా ఫలితంగా తనకు కలిగిన అనుభవాన్ని ఈ పద్యాలలో వివరించారు. "నా అజ్ఞానం తొలగిపోయింది. నీ వెలుగు కనిపిస్తోంది. ఎటు చూసినా నీవే ఉన్నావు. నా హృదయంలో వెన్నెల కాచాయి. ఆనందానుభవం కలిగింది"

"నా కంట చీకటి పొరలు తొలగెనీ నాడు . నీ వెల్గ

నాకు గర్వప్పుడు నుండే, నేను చూచినను నీవే యమునా"!
"మానుక హృదయ గహ్వరము నందున మస్తిష్క ఫలంబై
నా మోహాతిమిరము తొలగ నీ జ్యోతి నాలోన దాచె
నీ సేవ నీకన్నే పాలునావు! బ్రాహ్మీ! పాహ్యమహా!
వేదవంత! జ్ఞాన సరస్వతి! వాసరేశ్వరి! దేవి!
"ఆనంద మకరందమాయె! నాకు బ్రహ్మానందమాయె"

డా॥ బాలయ్య రచించిన "జ్ఞాన సరస్వతి మధ్యాక్కరలు" కవితా-శరత్పూర్ణ చంద్రికలలోన తరగనటు కవి చేసిన సుందరమైన రచన.

**B యాదగిరి లక్ష్మీ నృసింహ మధ్యాక్కరలు**

డా॥ బాలయ్య రచించినవే "యాదగిరి లక్ష్మీ నృసింహ మధ్యాక్కరలు కూడా! వానిలో పంచమ గణాక్షరం కాక, చతుర్థ గణాక్షరాన్ని యతిగా వాడి 'భల, కలల' గణాలను కూడా వాడారు. ఇది పాడుకోవటానికి ఇంకా అనుకూలమైన రచన.

"జై జై యాదక్షేత్రేశ! జై జై మార్తాండ తేజ
జై జై ఉగ్రనృసింహా! జై జై జ్వాలానృసింహ
జై జై యోగనృసింహా! జై జై గండభేరుండ
జై జై ప్రహ్లాద వరద! శ్రీ యాదగిరి నారసింహా!"

సుందరము గాలిగోపురము. సుందరము సింహ ద్వారము
సుందరము రత్నమండపము. సుందరము నృత్యచిత్రములు
సుందరము శిల్పవైభవము. సుందరము నీదు మందిరము
చిందిరాను కాంతులెల్లపుడు శ్రీ యాదగిరి నారసింహా".

"ధగ ధగను మణికిరీటంబు ధగ ధగను శంఖ చక్రములు
నిగ నిగను పట్టె నామములు నిగ నిగను పట్టు ధోవతియు
ఘుమ ఘుమను గంధ వాసనలు ఘుమ ఘుమను కర్పూరపు హారతి
జగమంతా వెలుగొందు నాడు శ్రీ యాదగిరి నారసింహా!"

"నరసింహా యని కంటే చాలు నశియించు గ్రహ బాధలెల్ల
నరసింహా యనినంత చాలు నశియించు యమ బాధలెల్ల
నరసింహా యని కలంత చాలు నశియించు సర్వదు:ఖములు
స్థిరమైన శాంతి లభియించు శ్రీ యాదగిరి నారసింహా".

ఇలా భక్తి ఉద్రేకంతో దివ్యావేశంతో కవి మధ్యాహ్న కీర్తనలో చేసిన నృసింహ స్తోత్రం నిత్య పారాయణ యోగ్యంగా ఉంది. నృసింహోపాసన వల్లనే కవి యిలా రాయగలుగా ఉన్నాడు నిజం. ఈ సందర్భంలో కవి ఇలా అన్నారు.

"ఉదయమున్నె నాడు [illegible] ఓ స్వామి, నిను మేల్కొలిపితిని
మధ్యాహ్న సాయంతనమున మూడు గంటలు జపించితిని.

అదేపనిగ పది వత్సరంబులు లక్ష్మీశ్వరిని జపించితిని
"చెదరని దేవుడు నిగ్రహము శ్రీ యాదగిరి నారసింహా". ఈ
మహాత్మ్య కీర్తనలను చదివినా, వినినా "వారి పుణ్యకమలమందు
వారు సమృద్ధమ్ము జూతారు" అని కవి చెప్పిన మాట నిజం.
చక్కని ధారాశుద్ధి, కవితావేశం,
గానయోగ్యత కలబోసుకున్నది ఈ యాదగిరి లక్ష్మీ
నృసింహ మహాత్మ్య కీర్తనలు.

# 15. మధ్యాక్కర - భక్తికావ్యం - శాంతిశ్రీ

**15.1. పరిచయం:-** జంధ్యాల వెంకటేశ్వర శాస్త్రి గారు 'సత్య సాయి మధ్యాక్కరలు' అనే శతకాన్ని రచించారు. ఇది భక్తి ప్రధానమైన శతకం. వీరు 'కరుణశ్రీ' జంధ్యాల పాపయ్య శాస్త్రిగారి వంశంలో మరొక కవిగా ప్రసిద్ధికెక్కిన వారు. "శాంతిశ్రీ పద్యం కరుణశ్రీ పద్యం లాగా లాస్యం చేయదు. కాని మంద మందంగా సుందరంగా నడుస్తుంది. కరుణశ్రీ పద్యం చమత్కారి. శాంతిశ్రీ పద్యం సుకుమారి. ఉద్వేగం లేని గతిశీలం, వక్రత లేని ప్రసాదం అనుప్రాసల కోసం, అంత్యప్రాసల కోసం అంగలార్చని అణకువతనం అడుగడుగునా సవ్వడి లేని సౌకుమార్యం శాంతిశ్రీ పద్యశాంత స్వభావాన్ని వ్యక్తీకరిస్తున్నాయి" (1)

**15.2. ఛందస్సు:-** శాంతిశ్రీ మధ్యాక్కరను తమ భావాలకు వాహికగా గ్రహించారు. మధ్యాక్కర ప్రయోగంలో అంతకు ముందు జరిగిన ప్రయోగాలన్నింటినీ పరిశీలించటమే కాకుండా, మధ్యాక్కరలోని ఒడుపులన్నింటినీ చాలా చక్కగా చేజిక్కించుకున్నారు. ఇందులో వారు విశ్వనాథను అనుసరించినా తమ ప్రత్యేకతను నిలుపుకున్నారు. ఈయన నన్నయ యతి, విశ్వనాథ యతి, సంయమగణాదిని ఎంపిక చేశారు.

(1) ముత్యాల ముచ్చట్లు: సుబ్రహ్మణ్యం. జి.వి. పుట: 174.

**15.3. కవితాతత్త్వం:-** శాంతిశ్రీ ఈ శతకంలో తనలోని అంతర్వేదనను ఆర్తిగా రసార్ద్రంగా వ్యక్తం చేశారు.

"ఇది కవిత్వంబు కాదయ్య నా వెర్రి ఎడదలో బాధ
ఇది కావ్య మగుటయు నీ కటాక్షమ్ము ఇందివరాక్ష
ఇది కల్పనము చేసి నా కొసంగిన ఈశుండవీవు
సదయుండవన నీకె స్వామి! జయ సత్యసాయి నమోస్తు

'నా వెర్రి ఎడదలో బాధ' అనే మాటలలో జీవని వేదనయే ఇలా కవితారూపంగా వ్యక్తమయిందని కవి చెప్పారు.

**15.4. ఆధ్యాత్మిక భావలహరి:-** మధ్యాక్కర పద్యాలు మధురంగాను ఆలాపనాస్వాదంగానూ ఉంటాయి. శాంతిశ్రీ గారు ఈ మధ్యాక్కర పద్యాలలో భక్తి, జ్ఞాన, వైరాగ్య భావాలనెన్నింటినో చక్కగా వెలువరించారు.

**15.4.1. భక్తి:-**

'నవవిధ భక్తి పద్ధతుల నీకర్పణలు సేయనాకు
అవకాశమిమ్మని ప్రార్థనమ్ము చేస్తు కొనయ్యా! కన్నయ్య!
అవిరళమ్మునగ నాకు మధుర భక్తి రసామృతంబిమ్ము
పవిత్ర స్వరూప! మా స్వామి! జయ సత్యసాయీ! నమోస్తు."

15.4.2. జ్ఞానం:-

ఈ ద్వంద్వాల జంజాల మాతే తెగపోగుచున్నదీ బ్రతుకు
దివ్యంగా ఒకసారి ఒక మహోన్నత స్థితి చేరు. అంత
చైతన్యమనే వెల్లువ నిలుంటుకొనుము ప్రశాంతి స్వరూప
సద్విద్యాదులు తేల? నాంతోడ! జయసత్యసాయీ! నమోస్తు.

15.4.3. వైరాగ్యం:-

నా మనస్సొక కోతికంటె చపలమైనది రామా! నీదు
నామ సూత్రముతో కట్టివేయ యత్నము చేసితిని
ఏమౌను? నీ కృపా వీక్షణమున్ననే కదా ఫలము
స్వామి! దయాక్షీరవారి! జయసత్యసాయీ! నమోస్తు.

## 15.5. సత్యసాయి మాహాత్మ్యం:-

ప్రశాంతి నిలయం ఆనంద ప్రశాంతి సరోవరం. అందులో విహరించే రాజహంస భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారు. వారు పరమానంద స్వరూపులు. ఆ ఆనంద ప్రశాంతి సరోవరంలో విహరించి తరించాలని జీవహంసలు తండోప తండాలుగా వస్తుంటాయి. వారిలో 'శాంతిశ్రీ' ఒకరు. అందువల్లనే —

"పరమలానంద ప్రశాంతి మానస పుష్కరిణికల
మృదుల శాంతిశ్రీ మరాళి విహరింపనిమ్ము నన్నే"

అన్నారు కవి. పుట్టపర్తిలో చేరిపోయిన్నా

శ్రీ సత్యసాయి బాబా వారు భక్తులకు తల్లి, తండ్రి, గురువు, దైవం సమస్తమూ.

"తల్లివందురు కొందరు మరి కొందరు తండ్రివందురు జ
గన్నాల కాని స్త్రీ పురుష భేదమ్ము కలద నీయందు
తల్లివై లాలింతు వెంటాం తండ్రివై దండింతు వంతె
చెల్లని మా తల్లి! తండ్రి! జయ సత్యసాయీ! నమోస్తు.

సరళము, మధురము, సరసము అయిన భావాన్ని మైనంలా మలచి అలవోకగా మధ్యాక్కర పద్యగతిలో శిల్పం చెక్కిన నేర్పరితనం ఈ మధ్యాక్కరలో మనకు కనిపిస్తుంది. "జయ సత్యసాయీ! నమోస్తు!' అన్న మకుటంతో రాసిన ఈ శతకం శాంతిశ్రీ సాయి చరణాలకు చేసిన శరణాగతి. మనిషి మాధవునితో మాట్లాడే మధుర మార్గంగా మలచిన మధ్యాక్కర వృత్త రచన.

# 16. మధ్యాక్కర - చారిత్రకం - వెంకయ్య

**16.1. పరిచయం:-** మధ్యాక్కర ఛందస్సులో వినూత్న ప్రయోగాలు చేసిన రచనల్లో దాసెఫ్రాండి వెంకయ్య 'జాగృతి' వార పత్రికలో మధ్యాక్కర పద్యాల్లో రాసిన చారిత్రక పద్యకథలు విశిష్టమైనవి. వెంకయ్య తన మధ్యాక్కరల్లో లాక్షణిక నియమానికి విరుద్ధంగా యతి ప్రాసలపై దృష్టి నిలపకపోవడం కనిపిస్తుంది. ఇటువంటి మాట ఇష్టదైవము అనే కవితలో యతి ప్రాసలు వాడటం విశేషం. యతి పంచమ గణాదిపై ఉంది. ఈ కవి తాను వ్రాసిన కొన్ని మధ్యాక్కర పద్యాలలో ప్రాసయతిని కూడా వాడటం చూస్తే కొత్త ప్రయోగాలు చేయటంలో ఆయనకున్న ఆసక్తి ద్యోతకమౌతుంది. జాగృతిలో ప్రచురితమైన పద్యం ఇది-

కసిగలవారు కొందరు పరుల పేరిట కల్పనైరి
దిసమొలవారు కొందరు పరుల పేరిట తప్పుచైరి
దెసలేని వారును తప్ప పసలేని వారును తప్పరె
విసమానమున బాంగెలా కవికుల పాంసులయం, ము. ౧.

## 16.2. చరిత్ర నుండి ఒక సువర్ణపత్రం:-

"బాలుడైనంత మాత్రాన పౌరుషమున్న నేమి కాదువా?" (1)

అనే శీర్షిక కలిగిన ఒక చారిత్రక కథను మధ్యాక్కర పద్యాలలో

(1) 'బాలుడైనంత మాత్రాన పౌరుషమున్న నేమి కాదువా' వెంకయ్య, దాసెఫ్రాండి. జాగృతి. దీపావళి ప్రత్యేకసంచిక. పుట: 18,19.

వెంకయ్య రాశారు. తొమ్మిదేళ్ళ జొరావర్ సింగ్, ఏడేండ్ల ఫతేసింగ్ - వీరిరువురు గురుగోవింద్ సింగ్ బిడ్డలు. ఔరంగజేబు పాలనలో సర్హింద దుర్గాధిపతి అయిన 'సంజిం' అనే నవాబు "మతం మార్చుకొనము, ప్రాణాలిస్తాము" అని అన్న ఆ ఇరువురిని గోడలో పూడ్చిపెట్టి సజీవ సమాధి చేసిన గాథ ఇది. వీరరస పూరితము, కరుణారస భరితము అయిన ఈ కథను వెంకయ్య 152 మధ్యాక్కర పంక్తులలో రాశారు. మధ్యాక్కర ఛందస్సు అయినా ఇది పద్యమాలికగా రాసిన రచన. పాదనియమము లేకుండా ప్రాస నియమము లేకుండా ఈ కవి మధ్యాక్కర గణాలలో పాదములను రచించారు. ప్రతిపాదము లోనూ, యతి వేయాలనే నియమం కూడా కవి పెట్టుకోలేదు. అలవాటుగా యతి పడితే పడింది లేకపోతే లేదు. దీనిపై బండి నాగరాజు[1] తమ అభిప్రాయాన్ని ఇలా వ్రాశారు. "ఛందో రీత్యా ఇది ఒక మంచి విశేషమైన ప్రయోగం. గణ నియమం గాని, పాదాలకు మాత్రం పరిమిత సంఖ్యం గాని లేని శుద్ధ వచనం వచన కవిత్వమే. దానిని వచన పద్యం అనటానికి వీలులేదు. గణ నియమం లేకుండా, వచనమూ కాకుండా

---

① బాలుడైనంత మాత్రమున . . . . . శిల్పవిశేష ప్రయోగం. నాగరాజు, బండి. జాగృతి.

మధ్యస్థంగా ఉండే వచనపద్యం పద్ధతి ఒకటున్నది. మాత్రల పరిమితి లేని పాదాలకు నియతం. పాద సంఖ్యానియమం ఐచ్ఛికం. పద్యం అంటే పాదనియమం కలది అన్నమాట. పాదనియమం గణాలవల్ల ఏర్పడుతుంది. మాత్రలవల్ల ఏర్పడేదాన్ని వచనపద్యం అంటాము. రెండేసి పాదాలకు ఒకటిగా గాని, సరిపాదాలకు వేరే బేసి పాదాలకు ఒకటిగా గాని 'పాదానికి ఇన్ని మాత్రలు' అనే నియమంతో రచన చేస్తే దాన్ని వచనపద్యం అంటాము. ఇప్పటి మన రచయితలలో వచన పద్యాలలో పై రెండురకాల పద్ధతులూ కలగా పులగమై, అస్తవ్యస్తంగా, అవ్యవస్థితంగా ప్రచురింపబడుతున్నాయి. యతి ప్రాసల పాటింపు లేని పద్యం (Blank verse) మరొక తరగతి అవుతున్నది. దీనిక్రిందికి వచ్చేదే వెంకయ్య రచన. కవి యతి ప్రాసలు పాటించలేదు. మన లాక్షణికులు వృత్తాలలో పాదానికి పది అక్షరాల లోగా ఉన్న వాటికి యతులు వేయనక్కర లేదని, అంతవరకు వాటికి 'నియతి ఛ్ఛందము' అని పేరు పెట్టారు. దీనికే Blankverse అని, అనియతి ఛ్ఛందము అని పేరుపెట్టుకోవచ్చు. సంస్కృతంలో తెలుగులో మాదిరి యతిప్రాస నియమం లేనేలేదు."

వెంకయ్య వ్రాసిన పద్యకథలోని అంతిమ పంక్తులు —

"శ్రీ చెన్నై తమ్ములు భరతాంబకు నయన తారకలు
తేనెలు మూసిరి శాశ్వతముగ కనరేరు వారినింకెవరు
ముద్దులొలికెడు వారి మధుర మధురమౌ ప్రియవచనములు
వినగలరెన్నటికింక వీనులవిందుగానెవరు
తల్లిదండ్రుల ప్రేమ నడుమ అల్లారు ముద్దుగా పెరిగి
అచ్చట్లు ముచ్చట్లు తీర అల్లరి చేసిరో లేదో
ముద్దు ముచ్చటలెల్ల తీరకనే పరిణమించినది
కన్నతల్లికి చెప్పరెవరో తన నోము పంటలనిట్లు
నేడిలా ఘోరమ్మురనియు సజీవ సమాధి యైరనియు
ఇది సహింపగరాని కడుపు కోతయై ఉవ్వెత్తై గుండె
తెప్పగా తూలిపోయినది ప్రాణాలు కోలుపోయినది
ఆ మాతృ హృదయమును లోని అగ్ని చల్లార్పు వారెవరో!"

ఈ పద్య పాదాలలో యతి కొన్ని పాదాలలో 4వ గణాద్యక్షరంగాను, కొన్ని పాదాలలో 5వ గణాద్యక్షరంగాను, కొన్ని చోట్ల అసలు యతి చెల్లకపోవడం కనిపిస్తుంది. ప్రాసయతి కొన్ని చోట్ల కనిపిస్తుంది. దీనిబట్టి వీరు యతి నియతి పాటించే ఉంటాలో ఇచ్ఛికత, అసలు పాటించలేకపోవడం కనిపిస్తున్నాయి. వీరు లాక్షణిక నియమాన్ని ఉల్లంఘించడం వల్ల కొన్ని చోట్ల యతి, ప్రాస, ప్రాసయతి కనిపిస్తాయి.

## 16.3. అన్నదమ్ముల వీరగాథ :-

గురుగోవింద సింగు కొడుకులు అజిత్‌సింగ్, ఝుఝార్ సింగ్. వీరు 16, 14 ఏళ్ళ వయసుగలవారు. యుద్ధంచేస్తూ ప్రాణాలర్పించారు. వారి వీరగాథ ఈ కథలో వర్ణింపబడింది. ఇందులో '63' మధ్యాక్కరల పాదాలున్నాయి. పెద్దకుమారుడు అజిత్‌సింగ్ యుద్ధం చేస్తూ మరణించాడు. తండ్రి అయిన గురుగోవిందసింగ్ కూడా యుద్ధరంగంలో పోరాడుతున్నాడు. కుమారుడి వీరమరణాన్ని తండ్రి చూచాడు. యుద్ధం చేస్తూనే ఒక దీర్ఘనిశ్వాసం విడిచాడు. మౌనంగానే తన కుమారునికి వీడ్కోలు ఇచ్చాడు -

"నాముద్దు పట్టి జీవితము ధర్మరక్షణ తత్పరతముగ
బలిగారె ధర్మము నేడు బలి అయ్యె నాకుమారుడును
బలిగారె దేశము నేడు బలిదాన మొసగినాడతడు.
ధన్యము వాని జీవనము ధన్యము దేశమాత యును
ధన్యము నా జీవితము తండ్రినిగాన ఆతనికి"

ఓ అజితసింహమా! నాకు ప్రియతమ పుత్రుడవీవె

---

1 అన్నదమ్ములు. మధ్యాక్కర పద్యకథ. వెంకయ్య దొనెపూడి. జూపూడి (2.4.1973)

నా తన్యమిన్యవు నీవు నా కంటిపాపవు నీవు
నాయెద నువ్వింగె నాయి స్వాతంత్ర్య సమర యజ్ఞమున
ఆత్మార్పణ మొనరించినట్టి నీ జీవితమొక
ప్రేరణ నాసగు దేశమున మిగిలిన యువక శక్తులకు.

## 16.4. బాజీ ప్రభువు:-

దీనిలో 166 మధ్యాక్కర పాదాలున్నాయి. కవి ఇందులో రౌద్ర భీభత్స రసపూరితమైన యుద్ధవర్ణనలు చేశారు. బాజీప్రభు దేశపాండే ఛత్రపతి శివాజీ అనుచరులలో ఒక మహావీరుడు. ఒకసారి మొగలు సైన్యం తరుముతుండే తప్పించుకొని శివాజీ సైన్యంతో సహా సురక్షితమైన విశాలగఢం అనే కోటకు బయలు దేరి వెడుతున్నారు. మొగలు సైన్యం ఒక మహాసాగరం పొంగి వచ్చినట్లు మీదికి వచ్చి పడుతున్నది. అప్పుడు బాజీప్రభు దేశపాండే కొండల నడుమ ఒక ఇరుకు దారి దగ్గర ఏబదిమంది సైనికులను తోడుగా పెట్టుకొని నిల్చున్నాడు. మొగలు సైనికులు వస్తుంటే వారిని చీల్చి చెండాడుతూ, వారిని ముందుకు రానీయకుండా ఎదురొడ్డి నిల్చాడు. విశాలగఢం నుండి శివాజీ క్షేమవార్త ఫిరంగుల మోతద్వారా తనను వినిపించే వరకూ

---

① బాజీ ప్రభువు. వెంకయ్య, దానేకుండి. జాగృతి (10.9.1973)

వారం రోజులూ నేలపై పోరాడు. శరీరం అంతా రక్తసిక్తమై అవయవములు అన్నీ ఖండింపబడుతున్నా అలాగే ప్రాణవాయువు ఉన్నంతవరకూ పోరాడి ప్రాణాలు వదిలాడు. ఆ వీరగాథను వెంకయ్య ఈ మధ్యాక్కరలలో వర్ణించిన తీరు రసస్ఫోరకంగా ఉంది. అందులో నుండి కొన్ని పంక్తులు—

"సాహస నిర్భర ధైర్య శౌర్య ధీ పరిణతి కల్గె
అసమాన బాహా విహార విక్రమ స్ఫురణము జూపు
వీరవరుడు బాజీ ప్రభుని యుద్ధ మహా పరాక్రమము
వీక్షించె కమల బాంధవుడు విస్మయోత్ఫుల్ల నేత్రముల
వీక్షించె వీర లోకములు విస్మయ స్ఫురదపాంగముల
వీక్షించు సకల దేవతలు విస్మయ స్తిమిత లోచనుల్
"బాజీ శరీరము నుండి దూకెను రక్త నిర్ఝరులు
ప్రతి రక్త బిందువు నేలపై బడినట్లు పుష్పముగ
క్రొంతళ్ళై మును భీషణ పరాక్రమ నృత్యము సేయ
కాంతులతో ప్రభుని నిరుపమ ప్రగల్భతై తన పులకరింతలకు
చిత్తములు సంతోషమొకటి చెప్పరాని వినగ దేవతలు
శివశైల క్షేత్రములు చూపించినవి సర్వేంద్రియములు సైతమును
పోరాటము తెలుపు చూపించినవి ప్రభుని సంతోషము కొరకు
కనకకణముల చూపించినది ప్రభుని సంతోషము కొరకై

ప్రతి రోమ కూపము కూడ ప్రభుని సంకేతము కొరకె
విప్పాలప్పై నిరీక్షించె వివశమ్మై ప్రతి నిమేషమును

## 16.5. ఇష్టదైవము దేశమాత:-

ఈ తరానికి ఇష్టదైవం దేశమాత కావాలి - అని స్వామి వివేకానందుడు చెప్పిన మాట. ఇది దృష్టిలో ఉంచుకొని వెంకయ్య మధ్యాక్కర ఛందస్సులో 18 పద్యాల కవిత వ్రాసారు. అందులో కొన్ని -

"ఇష్టదైవము దేశమాత కావలె నేటి తరమ్మునకు
ఇష్ట కామ్యార్థము లొసగు నీ దేవి ఈనాడు మనకు
సర్వలోకము లెల్ల స్వీయముగా సాక్షాత్కరించె
సర్వ దేవతా గణముల ఆలయమౌ పరమావతారమగు
శర్వాణి వాణి వైష్ణవి సకల దైవ సమ్మేళనమగు
ఉర్విలో భరతాంబ ఈమె సేవయే ఉత్తమ పూజ"

## 16.6. రమణా స్తుతి:-

రమణా స్తుతి అన్న పేరిట తాము రచించిన ఆధ్యాత్మిక పద్య కావ్యంలో వెంకయ్య ఇతర ఛందస్సులతో పాటు మధ్యాక్కర ఛందస్సులో కూడా 68 పద్యాలు రాసారు. ఆ పద్యాలలో యతిప్రాసలు పాటించారు. అయితే చతుర్థ గణానికి యతి ప్రయోగించారు. పద్యాల నడక

వచన తుల్యంగా ఉండటం వీటిలోని ప్రత్యేకత. భగవాన్ శ్రీరమణ మహర్షి బోధించిన ఆత్మ సాధనను గురించి వివరిస్తున్న ఈ క్రింది పద్యం ఒక చక్కని ఉదాహరణ –

తాను తానుగ నిలుచుట ప్రదక్షిణము, మొదటి తలపు
నేన నెడి యహం మతిని తృణీకరించుట నతి, సతత
మౌనమే స్తోత్రము, తనను మరువని ఎరుక జపమిది
జ్ఞాన నిష్ఠ. రమణ ఆత్మ సాధన అరుణాచల శివ.

(శ్రీరమణస్తుతి - పుట: 15)

## 16.7. సారాంశం :–

పాద సంఖ్యా నియమాన్ని వదిలిపెట్టి, యతిని విచ్ఛిత్తమొనరించుకొని మధ్యాక్కర ఛందః పాదాలలో చారిత్రక వీరగాథా రచన సాగించారు. కొన్ని పాదాలలో 4వ గణాక్షరమున, కొన్ని పాదాలలో 5వ గణాక్షరమున, కొన్ని పాదాలలో ప్రాస యతి, కొన్ని పాదాలలో అసలు యతి పాటించకపోవడం, అనేక ప్రయోగాలు యతి విషయంలో చేశారు. ఈ విధమైన ప్రయోగం మధ్యాక్కర ఛందస్సులో ఒక గొప్ప మలుపు. వృత్త పద్య మాలికలున్నట్లుగానే మధ్యాక్కర పాదమాలికలు రచించటం తెలుగు ఛందస్సులో చేసిన కొత్త ప్రయోగం.

–o–

# సింహావలోకనం

తెలుగు సాహిత్యం మొత్తంలో మధ్యాక్కర వాడిన తీరును పరిశీలిస్తే ఈ పద్యానికేదో విశేషం ఉంది ఉంటుందని ఊహించడం సహజం. అందుకే "వేదన, విషాదం మొదలైన భావాలకిది అనుకూలం. వంటి అభిప్రాయాలు అక్కడక్కడ కనిపిస్తాయి. ఈ పరిశోధన ఫలితాంశం మాత్రం వేరుగా ఉంది. ఒక నిర్దిష్ట భావ ప్రకటనకు ఒకే పద్యాన్ని, వృత్తాన్ని వాడటం అంటూ ఎక్కడా లేదు. మధ్యాక్కర విషయంలో జరిగింది కూడా అదే! నన్నయ ప్రబోధానికి, స్తుతికి, వేదనకు, వినయానికి, సన్నివేశ వర్ణనకి మధ్యాక్కరను వాడాడు. విశ్వనాథ దాన్ని అందిపుచ్చుకొని లక్షణపరంగా మరింత సులువు కల్పించి, ఆత్మనివేదనకు ప్రధాన సాధనంగా ఈ పద్యాన్ని వాడాడు. రామాయణ కల్పవృక్షంలో భిన్న సందర్భాల్లో ఈ పద్యం ప్రయోగించడం కనిపిస్తుంది. యుద్ధవర్ణనలు, పాత్రల మానసిక వేదన వర్ణించడం - అనే రెండు సందర్భాల్లో మధ్యాక్కర వాడకం మిగిలిన వాటికన్నా ఎక్కువ. ఒక్కొక్క కవి ఒక్కొక్క ప్రయోజనం కోసం మధ్యాక్కర వాడుకోవడం మరో విశేషం. సామాజిక అవమానాల్ని

మళ్ళీ చూడడానికి అయిదు మధ్యాక్కరలు. ప్రయోగిస్తే విషాదం, భక్తి, వైరాగ్యం, వేదన మొదలైన భావాల ప్రకటనకు నాయని, సుప్రసన్న మొదలైన వారు మధ్యాక్కరని వాడారు. పరిణామశీలత కలిగిన దేనైనా నవ్యమైందేనని భావిస్తే మధ్యాక్కర తెలుగు సాహిత్యంలో నిత్యనూతనంగా కొనసాగుతూనే ఉంది. లాక్షణిక నియమాల మిగిలిన పద్యాలకన్నా - మధ్యాక్కరకు సరళం. అందువల్లే ఇది ఇప్పటికీ కవుల భావప్రకటనకు వాహికగా నిలవగలుగుతోంది.

#

# ఉపయుక్త రచనల సూచి


1. అప్పకవి, కాకునూరి. అప్పకవీయం. వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు. 1966.
2. అనంతామాత్యుడు. ఛందోదర్పణం. వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్. మద్రాసు. 1968.
3. అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి. తెలుగు ఛందోవికాసం అనుబంధంతో వేమ. కులపతిసమితి, వరంగల్. 1962.
4. అరుద్ర. అరుద్ర పద్యమాన్యకవితలు. స్త్రీశక్తి ప్రచురణలు, మద్రాసు. 1999.
5. —— సమగ్రాంధ్ర సాహిత్యం. ఎమ్. శేషాచలం అండ్ కో, మద్రాసు. 1990.
6. కమలాదేవి, బుర్రా. ఛందోహంసి. విశాఖపట్నం. 1962.
7. కవిత్రయం. ఆంధ్ర మహాభారతం (సంశోధిత ముద్రణం) ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రచురణ, హైదరాబాదు. 1968-73.
8. కోదండ రామయ్య, టి. దేశి కవితా వ్యాప్తిలో పాల్కురికి సోమన పాత్ర.
9. క్షేమేంద్రుడు. సువృత్త తిలకం.

10. గౌతమరావు, జువ్వాడి. విశ్వనాథ కవితా వైభవం. యువభారతి ప్రచురణలు, సికింద్రాబాదు. 1974.

11. జయకీర్తి. ఛందోఽనుశాసనం. జయదామక్ ప్రచురణలు

12. తమ్మయ్య, బండారు. మార్గ-దేశి కవితలు

13. తిమ్మకవి, కూచిమంచి. లక్షణసారసంగ్రహం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణలు, హైదరాబాదు. 1971.

14. తిమ్మకవి, లింగమగుంట. సులక్షణ సారము. వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు. 1972.

15. దొరస్వామిశర్మ, రావూరి. తెలుగు భాషలో ఛందోరీతులు. మద్రాసు. 1962.

16 —— 'విశ్వనాథవారి ప్రయోగ దక్షత'. భారతి. జనవరి. 1962.

17. నరసింహరావు, వి.వి.ఎల్. నన్నయ కవిత్వము - అక్షర రమ్యత. శ్రీ విశ్వేశ్వర పబ్లికేషన్స్, విజయవాడ 1977.

18. నరసయ్య, సంగనభట్ల. తెలుగులో దేశి ఛందస్సు - ప్రారంభ వికాస దశలు. ఆనందవర్ధన ప్రచురణలు, ధర్మపురి. 1991.

19. నాగవర్మ. ఛందోంబుధి.

20. నాగరాజు, బండి. 'నన్నయ మధ్యాక్కర' భారతి. సెప్టెంబర్. 1962

21. —— 'బాలుడైనంత మాత్రమున..... ఒక విశేష ప్రయోగము. జాగృతి.

22. —— 'జాతిపద్యము - అంతరాక్కర'

23. —— 'అక్కరల నడకలు'

24. —— 'శ్రీ వేంకటేశ్వరము - మధ్యాక్కరలు'.

25. నారాయణరావు, చిలుకూరి. 'మాత్రాఛందస్సులు' గిడుగు వేంకట రామమూర్తి సప్తతితమజన్మ సంచిక. నవంబరు 1933.

26. —— 'నన్నయ యతులు'. భారతి. జూన్ 1927.

27. నారాయణరెడ్డి. సి. 'మాత్రాఛందస్సులు - పుట్టుపూర్వోత్తరాలు'. స్రవంతి. అక్టోబరు. 1959.

28. పద్మబాల, ఎ. విశ్వనాథ మధ్యాక్కరలు - సమీక్ష. సమాలోచన.

29. పింగళుడు. ఛందశ్శాస్త్రం.

30. పెద్దన, చిత్రకవి. లక్షణసార సంగ్రహం.

31. పెద్దన, విన్నకోట. కావ్యాలంకార చూడామణి. వేదం వేంకటరాయ శాస్త్రి అండ్ బ్రదర్స్, మద్రాసు. 1972.

32. ప్రభాకరశాస్త్రి, వేటూరి. 'తెనుగు ఛందము'. తెలుగు మెరుగులు. ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు. 1948.

33. —— 'నన్నయకు పూర్వపు ఛందస్సు'. రాజరాజ నరేంద్ర పట్టాభిషేక సంచిక.

34. బాలయ్య, దాశరథుల. జ్ఞాన సరస్వతీ మధ్యాక్కరలు. తిరుమల ప్రింటర్స్, సిద్దిపేట. 1990.

35. —— యాదగిరి లక్ష్మీనృసింహ మధ్యాక్కరలు. మూసీ. (మే, జూలై, ఆగస్టు) 1998.

36. భరతముని. నాట్యశాస్త్రం.

37. మాధవశర్మ, పాటిబండ. ఆంధ్ర మహాభారతం - ఛందశ్శిల్పం. అభినవభారతి ప్రచురణలు, సికింద్రాబాదు. 1966.

38. మస్తాన్ రెడ్డి, చేరెడ్డి. భారతపద్యశిల్పం. ఉషాలతా ప్రచురణలు, నరసారావుపేట. 1989.

39. యాస్కముని. నిరుక్తం.

40. రవికుమార్, సూర్యదేవర. భీమకవి కాలం. భారతి అక్టోబరు. 1983.

42. రామకృష్ణారావు, పంతరంగం. 'ఉదాహరణ కావ్యములగణాలు - పరిశోధకుల వింతవాదాలు' భారతి మే. 1969.

43. రామకృష్ణయ్య, కొరాడ. దక్షిణ భాషా సారస్వతాలు - దేశి. కొరాడ ప్రచురణాలయం, మద్రాసు. 1954.

44 రామరాజభూషణుడు. కావ్యాలంకార సంగ్రహం (సంశోధకం సూర్యనారాయణ వివరణ) ఎం. శేషాచలం అండ్. కంపెనీ, మద్రాసు. 1976.

45. రాజగోపాల నాయుడు, పి. 'పాటలలో ఛందస్సు' భారతి ప్రచురణలు, గిరింపేట, చిత్తూరు. 1971

46. రాధాకృష్ణ, బూదరాజు (సం). ప్రాచీనాంధ్ర శాసనాలు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణ.

47. రాజగోపాలరావు, టి. 'ఛందశ్శాస్త్రమున నేను కనిపెట్టిన నూతన విషయాలు' ఆంధ్రపత్రిక, ఉగాదిసంచిక. 1911.

48. లక్ష్మీరంజనం, ఖండవల్లి. విశ్వనాథ మధ్యాక్కరలు. స్రవంతి, ఏప్రియల్, 1963.

49. విద్యాధరి, జి. 'సరస్వతీ మధ్యాక్కరలు - ఒక పరిశీలన' స్రవంతి, నవంబరు. 1994.

50. వెంకటకృష్ణారెడ్డి, దేవరపల్లి. 'గణకవి అక్కరలు'. భారతి కార్తీకం. సర్వధారి.

51. వెంకట సీతాపతి, గిడుగు. ఉత్తరాలు-1. భారతి, ఆశ్వయుజం, 1924.

52. ——— ఉత్తరాలు-2. కార్తీకం, 1924.

53. ——— తెలుగు ఛందోరీతులు. విశాలాంధ్ర ప్రచురణలు 1961.

54. వెంకటయ్య, దావెపూడి. కాంజీ ప్రభువు. జాగృతి. 1971.

55. ——— 'సత్యభామా సాంత్వనం'. జాగృతి. 1971

56 ——— "బాహ్యశక్తి నంత మాత్రమున పౌరుషమునకేమి కొదువ". జాగృతి. దీపావళి ప్రత్యేకసంచిక, పరీధావి

57. ——— 'ఈశ్వరానికి ఇష్టదైవం'

58. వేంకటావధాని, దివాకర్ల. నన్నయ భారతం

59. ——— 'కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ'. ప్రతిభా లహరి. యువభారతి ప్రచురణలు, సికిందరాబాదు.

60. వేంకటశాస్త్రి, జంధ్యాల. 'సత్యసాయి మహాత్మ్యకిరణాలు.

61. శార్ఙ్గదేవుడు. సంగీతరత్నాకరం. ఆంధ్రప్రదేశ్ సంగీత సాహిత్య అకాడమీ.

62. శివరామకృష్ణ, చిత్తాపూరి. 'ఛందస్సు శాస్త్రం'. సమాలోచనం సెప్టెంబరు. 1982.

63. శ్రీరామమూర్తి, ధూళిపాళ్ళ. 'జీవుని వేదన.' భారతి. ఆగస్టు. 1956.

64 —— 'జీవుని వేదన'. భారతి. జూన్. 1963

65. శ్రీకృష్ణమూర్తి, వేదుమూరి. (సం). వ్యాసరచనల సూచి.

66. శ్రీకాంతశర్మ, ఇంద్రగంటి. 'ఆరుద్ర వేలుముద్ర'. ఆరుద్ర శుద్ధ మధ్యాక్కరలు. స్త్రీ శక్తి ప్రచురణలు, మద్రాసు. 1999.

67. శ్రీరామరాజు, నడుపల్లి. 'విశ్వనాథ మధ్యాక్కరలు తత్త్వ వివేచన'. ఆంధ్రక. ఫిబ్రవరి. 1999.

68. —— 'విశ్వనాథ మధ్యాక్కరలు - వ్యవహారభాష' ప్రసన్న భారతి. ఏప్రిల్. 1995.

69. —— 'విశ్వనాథ మధ్యాక్కరలు - వస్తుపరామర్శ'.

70 —— తెలుగులో ఛందోవిశేషాలు. శ్రీసాహిత్యసాయి ప్రచురణలు, హైదరాబాదు. 1985.

71. —— అక్షర విశ్వనాథ. వాక్కవి ప్రచురణలు, హైదరాబాదు. 1997.

72. సత్యనారాయణశాస్త్రి, మధునాపంతుల. 'మానవుడు - మధ్యాక్కరలు.' భారతి. 1982.

73. సచ్చిదానందమూర్తి, వజ్ఝల. 'విశ్వనాథ మధ్యాక్కరల వైశిష్ట్యం'. విశ్వనాథ-శారద-1. విశ్వనాథ సత్యనారాయణ స్మారక సమితి, హైదరాబాదు. 1982.

74. సత్యనారాయణ, విశ్వనాథ. కల్పవృక్ష రహస్యాలు. ఎ.ఎస్. ఆండ్ కో, గుంటూరు. 1976.

75 —— రాష్ట్రగానము - జీవిత.

76 —— నన్నయగారి ప్రసన్న కథా కలితార్థ యుక్తి

77. —— శ్రీమద్రామాయణ కల్పవృక్షం. విశ్వనాథ పబ్లికేషన్స్, విజయవాడ. 1992.

78. —— విశ్వనాథ మధ్యాక్కరలు. శ్రీరామ ముద్రణ

79. —— నేను - నా సాహిత్యరచనలు. మహతి. యువభారతి ప్రచురణ.

80 సర్వోత్తమరావు, కె. దాక్షిణాత్య దేశిచ్ఛందోరీతులు - తులనాత్మక పరిశీలన. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రచురణ, తిరుపతి. 1967.

81. సీతారామమూర్తిచౌదరి. తేనెసోనలు. బాలాజీ ఆర్ట్ ప్రెస్.

82. సూర్యప్రకాశ రెడ్డి. ఎమ్. 'తెలుగు ఛందము - పరిణామ ఛందము'. తెలుగు విద్యార్థి. జూలై. 1994.

83. సంపత్కుమార, కోవెల. తెలుగు కన్నడ ఛందోరీతుల - ఏకత్వంలోని భిన్నత్వం. భారతి. జనవరి. 1975.

84. —— ఆంధ్ర మహాభారతం. అనుశాసనికపర్వం పీఠిక. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రచురణ

85. —— తెలుగు ఛందోవికాసం. కులపతి సమితి ప్రచురణ, వరంగల్. 1962

86. —— తెలుగు ఛందస్సుపై కొన్ని వెలుగులు

87. సుబ్బారావు, జి.వి. కులశ్యాల మబ్బుల్లో. 6వ భాగం. జి.వి.యస్. షష్ఠిపూర్తి ప్రచురణలు, హైదరాబాదు. 1996.

88. సుబ్రహ్మణ్యం, కోవెల. పంబాల రాయశతకం, బాలాజీ ప్రింటింగ్ ప్రెస్, వరంగల్. 1977.

89. సుబ్బారావు, రాయని. విషాద మోహనం. శివాజీప్రెస్. సికింద్రాబాదు. 1970.

90. సామవన, పాలపర్తి. పండితారాధ్య చరిత్ర

91. సోమయాజులశర్మ. జి.వి.యస్.యస్. రామాయణ కల్పవృక్షం - మధ్యాక్కరలు! సమాలోచనం. సెప్టెంబరు. 1983.

92. హనుమంతరావు, కాకూరి. వాఙ్మయసమారాధన.

93. చంద్రావతీ సాంస్కృతిక సదస్సు. సంపుటి.12 ఓంసాయి గ్రాఫిక్స్. సికింద్రాబాదు. 1998.

94. త్రివేణి. జానపదగేయ సంకలనం.

95. అమరకోశం.

96. మార్గదేశి కువింటాభేదం. కుమారసంభవం పీఠిక.

1. అన్నపూర్ణోపనిషత్
2. అమృతనాదోపనిషత్
3. కేనోపనిషత్ - ప్రథమఖండం
4. తైత్తిరీయోపనిషత్ - ఆనందవల్లి - చతుర్థ
5. నారద పరివ్రాజకోపనిషత్
6. బృహదారణ్యకోపనిషత్
7. మహానారాయణోపనిషత్ - పూర్వకాండం
8. ముండకోపనిషత్
9. మహోపనిషత్
10. వాల్మీకి రామాయణం
11. శ్వేతాశ్వతరోపనిషత్